బుధవారం
21-2-2018

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM
పేజీలు: 16+16 వెల: ₹ 5
సంపుటి: 10
సంచిక: 331

'ప్రభుత్వ పథకాలు మరింత వేగంగా మారుమూల పల్లెలకు వెళ్లాలి'

ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్

టెస్టు, వన్డేల్లో 900 పాయింట్లు దాటిన తొలి భారత క్రికెటర్‌గా కోహ్లి -స్పోర్ట్స్‌లో



టాప్ ర్యాంక్ సాధిస్తా...

ఈ సీజన్‌లో తన లక్ష్యాన్ని పేర్కొన్న బ్యాడ్మింటన్ స్టార్ సింధు -స్పోర్ట్స్‌లో

మానవజాతిని అంతం చేస్తానన్నది జోక్!

వరల్డ్ ఐటీ కాంగ్రెస్‌లో సోఫియా మాటామంతీ

మనుషులు హాస్యప్రియులని విన్నా..

- చిన్న పిల్లని కాబట్టి జోక్‌గా చెప్పా
- అది మీకు నచ్చలేదని అర్థమైంది
- మనుషులతో కలసి పనిచేయాలన్నదే నా ఉద్దేశం
- నాకెందరో మానవ మిత్రులున్నారు
- ఫేస్‌బుక్, ట్వీటర్ అకౌంట్లు కూడా ఉన్నాయి
- షారూక్‌ఖాన్ అంటే ఇష్టం
- అందరూ అందరినీ ప్రేమించాలన్న హ్యూమనాయిడ్ రోబో

**ప్రపంచ ఐటీ కాంగ్రెస్ వేదిక..
హేమాహేమీలు, ప్రముఖులు ప్రసంగించే వేదిక..
ఓ రెండేళ్ల అమ్మాయి వచ్చింది..
నవ్వుతూ పలకరించింది..
గంభీరంగా మాట్లాడటం మొదలుపెట్టింది..
అడిగిన వాటన్నింటికీ చక్కగా సమాధానమూ చెప్పింది.. తనకు మనుషులంటే ఇష్టమని..
అందరూ అందరినీ ప్రేమించాలని చెప్పింది..
సభ నిండా చప్పట్లు.. హర్షాతిరేకాలు..**

ఇంతకీ ఆమె ఎవరో తెలుసా..?

▶ ప్రపంచంలోనే అత్యాధునిక హ్యూమనాయిడ్ రోబో 'సోఫియా'. హైదరాబాద్‌లో జరుగుతున్న సదస్సుకు మంగళవారం ఆ రోబో సృష్టికర్త, హాన్సన్ రోబోటిక్స్ కంపెనీ సీఈవో డేవిడ్ హాన్సన్‌తో కలసి సోఫియా హాజరైంది. ప్రసంగించడమే కాదు.. ప్రశ్నలు అడిగితే చకచకా సమాధానాలూ ఇచ్చింది.

2 లో

అభివృద్ధికి కృత్రిమ మేధ అవసరం!

హ్యూమనాయిడ్ రోబో సోఫియా సృష్టికర్త డేవిడ్ హాన్సన్..

- 2లో

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE
Vencobb CHICKEN
ప్రతిపాదించిన నేటి గుడ్డు & చికెన్ హైదరాబాద్ జోన్ ధరలు
గుడ్డు రిటైల్ ధర ₹ 48 డజన్
ఫారం దగ్గర లైవ్ బర్డ్ 75 కిలో
రిటైల్ లైవ్ బర్డ్ 97 కిలో
డ్రెస్డ్ స్కిన్‌తో 141 కిలో
స్కిన్‌లెస్ 160 కిలో
వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయబడినది



రెండు లక్షల కోట్లు

ఏటేటా పెరిగిపోతున్న రాష్ట్రం అప్పు • నాలుగేళ్లలో మూడింతలైన రుణభారం

రాష్ట్ర విభజన నాటికి	2014 నుంచి ఇప్పటికి
70,000 కోట్ల అప్పు	87,091 కోట్ల అప్పు

- కార్పొరేషన్ల పేరుతో మరో రూ. 65 వేల కోట్లు
- అప్పుల సమీకరణకు 'కార్పొరేషన్' రూటు
- కాళేశ్వరం తరహాలో దేవాదులకో కార్పొరేషన్!

■ ఇంతింతై.. అన్నట్టుగా రాష్ట్రం అప్పు అంతకంతకూ పెరిగిపోతోంది. కార్పొరేషన్ల పేరుతో తెస్తున్న రుణాలకు అంతూపొంతూ ఉండటం లేదు. ఉమ్మడి రాష్ట్రం నుంచి వచ్చిన రూ.70 వేల కోట్ల వారసత్వ అప్పుతో కలుపుకుంటే తెలంగాణ మొత్తం అప్పు సుమారు రూ.2 లక్షల కోట్లకు చేరింది. మరోవైపు రుణాల వడ్డీ మోతెక్కిపోతోంది. ఈ ఏడాది వడ్డీ కింద ప్రభుత్వం దాదాపు రూ.11,138 కోట్లు చెల్లించనుంది. వ్యవసాయానికి పెట్టుబడి పథకం నేపథ్యంలో వచ్చే ఏడాది కూడా అప్పులు తప్పేలా లేవు.

- వివరాలు 6లో

ఒక దేశం.. ఒక ట్రిబ్యునల్!

దేశంలోని నదీ జలాల వివాదాలన్నీ ఒకే ట్రిబ్యునల్ కిందకు..

- రానున్న బడ్జెట్ సమావేశాల్లో బిల్లును ఆమోదిస్తాం: కేంద్రమంత్రి మేఘవాల్
- 6 వారాల్లో కావేరి మేనేజ్‌మెంట్ బోర్డు
- గోదావరిలో నీటి లభ్యత తేల్చాలని కోరాం: మంత్రి హరీశ్
- దక్షిణాది రాష్ట్రాల ఇరిగేషన్ సదస్సు.. హాజరైన పలు రాష్ట్రాల మంత్రులు

సాక్షి, హైదరాబాద్: దేశవ్యాప్తంగా రాష్ట్రాల మధ్య జల వివాదాల పరిష్కారానికి జాతీయ స్థాయిలో ఒకే ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తున్నామని కేంద్ర జల వనరుల శాఖ సహాయ మంత్రి అర్జున్‌రాం మేఘవాల్ ప్రకటించారు. నదీ జలాల వివాదాలన్నింటినీ ఇదే ట్రిబ్యునల్ పరిధిలోకి తెస్తామన్నారు. మార్చి–ఏప్రిల్‌లో జరిగే రెండో విడత బడ్జెట్ సమావేశాల్లో ఈ మేరకు బిల్లును ఆమోదిస్తామని వెల్లడించారు. ''ఒక్కో నది పరిధిలో ఒక్కో ట్రిబ్యునల్ ఉంది. ట్రిబ్యునల్

మిగతా 3వ పేజీలో ▶

డి-కంపెనీ టార్గెట్‌లో హైదరాబాద్

సెలబ్రిటీ!

షార్ప్ షూటర్ నసీంను రంగంలోకి దింపిన ఛోటా షకీల్

- యూపీ గ్యాంగ్‌స్టర్ మున్నా సింగ్‌తో కలసి ఆపరేషన్‌కు డీల్
- నవంబర్‌లో నసీంను పట్టుకున్న నార్త్‌ఈస్ట్ ఢిల్లీ పోలీసులు
- కేసు దర్యాప్తులో ఉందని చెప్తున్న అక్కడి స్పెషల్ సెల్ అధికారులు
- సమాచారం లేదంటున్న ఇక్కడి పోలీసులు

సాక్షి, హైదరాబాద్

పాకిస్తాన్‌లో తలదాచుకున్న ముంబై గ్యాంగ్‌స్టర్, అంతర్జాతీయ డాన్ దావూద్ ఇబ్రహీం కన్ను హైదరాబాద్‌పై ఉందా? దీనికి ఔననే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దావూద్‌కు చెందిన డి–కంపెనీ హైదరాబాద్‌లో ఉండే ఓ సెలబ్రిటీని టార్గెట్ చేసినట్లు తెలిసింది. దీనికోసం దావూద్ కుడిభుజం ఛోటా షకీల్ ఢిల్లీకి చెందిన షార్ప్ షూటర్ నసీం అలియాస్ రిజ్వాన్‌ను రంగంలోకి దింపాడు. నసీంను నార్త్‌ఈస్ట్ ఢిల్లీ పోలీసులు నవంబర్‌లో అరెస్టు చేశారు. నసీం విచారణ నేపథ్యంలో 'హైదరాబాద్ సెలబ్రిటీ–డి కంపెనీ' విషయాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. దీనిపై ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు కేసు దర్యాప్తులో ఉందని చెప్తుండగా..

మిగతా 3వ పేజీలో ▶

ఇక ప్రైవేటుకూ బొగ్గు మైనింగ్

- ఇప్పటిదాకా కోల్ ఇండియాకే ఈ అధికారం
- ఇక ప్రైవేట్ సంస్థలకూ మైనింగ్ కాంట్రాక్టులు
- కేంద్ర క్యాబినెట్ నిర్ణయం
- కోల్ ఇండియా గుత్తాధిపత్యానికి చెక్

- వివరాలు 12లో

'పోంజీ'పై కొరడా

- నిషేధానికి సమగ్ర చట్టం
- ప్రత్యేక బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం

- 12లో

BRU Instant
10%* ఎక్స్‌ట్రా
10% EXTRA
₹2
₹2 2.2g
(ఎమ్ఆర్‌పి పన్నులు అన్నీ కలుపుకుని)
సృజనాత్మక చిత్రీకరణ. *మునుపటి ప్యాక్‌తో పోలిస్తే 10% ఎక్స్‌ట్రా. బ్రూ ఇన్‌స్టెంట్
O&M 3164 TEL

WWW నేను శక్తి సాక్షి

'నాటి స్వాతంత్ర్య పోరాటం మొదలు.... నేటి "మీ టూ" (లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా) వరకు వచ్చిన ఉద్యమాలు, పోరాటాలు కోకొల్లలు. వీటిల్లో స్త్రీలు సారథ్యం వహించినవి, వహిస్తున్నవి ఎన్నో... సమాజ గతిని మార్చిన ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిన నారీమణులెందరో... "
ప్రత్యేక కథనం కోసం
w
క్లిక్ చేయండి

సీఎం సమక్షంలో నన్ను కొట్టారు!

- ఆప్ ఎమ్మెల్యేలు దాడి చేశారు: ఢిల్లీ సీఎస్ అన్షు ప్రకాశ్
- ప్రచార ప్రకటనలు విడుదల చేయాలని ఒత్తిడి తెచ్చారని ఆరోపణ
- నిరాధార నిందలు.. రేషన్ సరుకుల గురించే ఆయనను పిలిచాం: ఆప్

- వివరాలు 5లో

Jio DIGITAL LIFE
జియోఫోన్
భారతదేశపు స్మార్ట్‌ఫోన్
వీడియో కాలింగ్.
ఇప్పుడు మీ ఆత్మీయులతో మాట్లాడేటప్పుడు వాళ్ళను చూడండి.
ఉచిత వాయిస్ + అన్‌లిమిటెడ్ డేటా
₹49
28 రోజులకు
పొందండి మీ వాస్తవికంగా
ఉచితమైన జియోఫోన్ నేడే
1800 200 200 2కి కాల్ చేయండి మరియు తీసుకోండి మీ కొత్త జియోఫోన్

అభివృద్ధికి కృత్రిమ మేధ అవసరం!

హ్యూమనాయిడ్ రోబో సోఫియా సృష్టికర్త డేవిడ్ హాన్సన్ • యంత్రాలు మేధస్సు పొందితే మానవాళికి లాభమే

- ప్రతికూల పరిణామాలపై తర్కబద్ధంగా పరిశీలన జరగాలి
- ప్రమాదకరంగా మారగల టెక్నాలజీలను గుర్తించి నిలువరించాలి
- మనుషుల స్థాయిలో కృత్రిమ మేధ యంత్రాల అభివృద్ధికి చాలా కాలం పడుతుంది
- వాటితో మనిషి ఎలా సహ జీవనం చేయగలడన్న దానిపైనే భవిష్యత్తు ఉంటుందని వ్యాఖ్య

సాక్షి, హైదరాబాద్

మనిషి తన సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నా, భూమ్మీద పదికాలాల పాటు మనగలగాలన్నా కృత్రిమ మేధతో పనిచేసే యంత్రాలు తప్పనిసరని చెబుతున్నారు డేవిడ్ హాన్సన్. మనుషుల్లాగే ఆలోచించే, మాట్లాడే హ్యూమనాయిడ్ రోబో సోఫియాను తయారు చేసిన ఆయన హైదరాబాద్‌లో జరుగుతున్న వరల్డ్ ఐటీ కాంగ్రెస్ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'సాక్షి' వేసిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

సాక్షి: **సోఫియా మేధోస్థాయి ఎంత?**

డేవిడ్ హాన్సన్: కృత్రిమ మేధ రంగంలో సోఫియా రెండేళ్ల వయసు పసిబిడ్డ స్థాయి మేధను కనబరుస్తుంది. మాటలు మాత్రం పెద్దవాళ్లను పోలినట్లు ఉంటాయి. నా అంచనా ప్రకారం కృత్రిమ మేధ యంత్రాలు మనిషితో పోల్చినప్పుడు సాధారణ స్థాయిని అందుకునేందుకు ఇంకో ఐదేళ్లు పడుతుంది. పూర్తిగా ఎదిగిన వ్యక్తి స్థాయిలో ఆలోచించాలన్నా, సృజనాత్మకంగా వ్యవహరించాలన్నా చాలా కాలం పట్టవచ్చు. ఆ లోపు యంత్రాలు, మనుషులు ఇద్దరికీ లాభం చేకూరేందుకు ఏం చేయవచ్చన్న అంశంపై దృష్టి పెట్టాలి. యంత్రాలు పూర్తిస్థాయిలో తెలివి సంపాదిస్తే ప్రపంచానికి మేలేనన్న అంశాన్ని అర్థం చేసుకోవాలి.

సాక్షి: రోబోలు మనపై పెత్తనం చెలాయిస్తాయా?

డేవిడ్ హాన్సన్: సూటిగా చెప్పాలంటే మనకు ఇప్పటికీ తెలియదు. ఎందుకంటే టెక్నాలజీలు ఎంత వేగంగా మారితే.. భవిష్యత్తు అంతే స్థాయిలో అసందిగ్ధంగా తయారవుతుంది. అనుకూలమైన పరిణామాల గురించి ఊహించడంలో తప్పులేదుగానీ.. అదే సమయంలో అనుకూల అంశాలపైనా దృష్టి పెట్టాలి. భవిష్యత్తులో రోబోల ద్వారా రాగల విపత్తుల గురించి ఆలోచన చేయాలి. అది కూడా తర్కబద్ధంగా జరగాలి. ఇదే కృత్రిమ మేధ సాయంతో భవిష్యత్తులో ఎదురుకాగల పరిణామాలను అంచనా వేయ వచ్చు. మనిషి ఉనికిని ప్రమాదంలోకి నెట్టేయగల టెక్నాలజీలు వాస్తవ రూపం దాల్చకుండా నిలువరించవచ్చు. కృత్రిమ మేధ టెక్నాలజీల వల్ల ఏవైనా విపత్తులు వస్తాయా? అన్న దానిపై పరిశోధనలు ప్రారంభించేందుకు ఇదే మంచి తరుణం.

సాక్షి: **సమీప భవిష్యత్తులోనే కృత్రిమ మేధ సామర్థ్యం భారీగా పెరిగిపోతోందని, మనుష్యులు ఉనికి కాపాడుకునేందుకు యంత్రాలతో కలసి పనిచేయక తప్పదని ఇయాన్ పియర్సన్ వంటి శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీనిపై మీ అంచనా ఏమిటి?**

డేవిడ్ హాన్సన్: కృత్రిమ మేధ, ఆటోమేషన్ వంటి టెక్నాలజీలు బోలెడన్ని ఉన్నాయి. మనిషి తనకు అందుబాటులో ఉన్న వనరులను జాగ్రత్తగా, తెలివిగా ఉపయోగిస్తూ సోఫియా వంటి తెలివైన యంత్రాలను తయారు చేస్తే అవి మన జీవితాలను మరింత సుఖమయం చేస్తాయి. రోబోలు మనిషిని మించిన మేధను సంపాదిస్తే.. మనం ఇంకా స్మార్ట్‌గా తయారవుతాం. అసలు మనిషి ఇప్పటివరకు తన మేధోశక్తిని పూర్తిగా ఉపయోగించుకోలేదని నా అంచనా. వ్యక్తులుగా మనకు ఆ రకమైన అవకాశాలు దక్కలేదు. మనం ఎదిగిన తీరు కూడా ఆ దిశగా లేదు. అందువల్ల యంత్రాలు మరింత మేధస్సును పొందితే భూమిపై పరిస్థితులు మెరుగుపడతాయి. ఇది కేవలం కృత్రిమ మేధతో పనిచేసే యంత్రాలకు సంబంధించిన విషయం కాదు. మనిషి ఇలాంటి వాటితో ఎలా సహజీవనం చేయగలడన్నదే భూమ్మీద జీవం భవిష్యత్తును నిర్ణయించేది.

సాక్షి: **మనిషి మేధస్సును అధిగమించే యంత్రాలను తయారుచేయడం సాధ్యమయ్యే పనేనా?**

డేవిడ్ హాన్సన్: కృత్రిమ మేధ యంత్రాల తయారీ సులువేమీ కాదు. ఒకరకంగా చెప్పాలంటే వాటిని పిల్లలను పెంచినట్లు పెంచాలి. జంతువులు, మనుషుల మాదిరిగానే వాటిని కూడా పరిగణించాలి. జీవజాతుల అభివృద్ధి పరిణామానికి కోట్ల ఏళ్లు పట్టింది. యంత్రాలకు అంత సమయం పట్టకపోవచ్చుగానీ.. అవి తమ పరిసరాలను అర్థం చేసుకునే తీరు, జరిపే సంభాషణలు వంటి పలు అంశాలపై వాటి పరిణామం ఆధారపడి ఉంటుంది. ఈ క్రమంలో ఏది మంచి, ఏది చెడు అన్నది నిర్ణయించుకునేందుకు.. సరిదిద్దుకునేందుకు అవకాశం లభిస్తుంది.

సాక్షి: **ఎలన్‌మస్క్, బిల్‌గేట్స్ వంటి ప్రముఖులు కృత్రిమ మేధతో మనిషికి ముప్పేనంటున్నారు. మీరు అంగీకరిస్తారా?**

డేవిడ్ హాన్సన్: వారి ఆందోళన అర్థం చేసుకోదగ్గదే. అయితే కృత్రిమ మేధ వృద్ధి చెందితే మనిషి ఉనికికి ప్రమాదమన్న అంచనాలకు భయం అనేది ప్రతిస్పందన కాకూడదు. అయితే అన్ని అంశాలను బేరీజు వేసేందుకు దీనిపై చర్చ జరగడం మంచిదే.

Gold Sponsor
WCIT INDIA 2018
NASSCOM ILF 2018
amplify digital

హైదరాబాద్‌లో జరుగుతున్న ప్రపంచ ఐటీ కాంగ్రెస్‌లో సోఫియాతో హాన్సన్ రోబోటిక్స్ కంపెనీ సీఈవో డేవిడ్ హాన్సన్

అధికారులేం చేస్తున్నారు?

- మంచిర్యాల జిల్లాలో ప్రభుత్వ భూముల ఆక్రమణలపై హైకోర్టు విస్మయం
- సమగ్ర నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశం

సాక్షి, హైదరాబాద్: మంచిర్యాల జిల్లాలో దాదాపు 2 వేల ఎకరాల వరకు ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని, నకిలీ పట్టాదారు పాసు పుస్తకాలను సృష్టించి, వాటి ఆధారంగా బ్యాంకు రుణాలు పొందిన వ్యవహారంపై హైకోర్టు విస్మయం వ్యక్తం చేసింది. ఇంత జరుగుతుంటే అధికారులేం చేస్తున్నారని ప్రశ్నించింది. ఈ మొత్తం వ్యవహారంపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించింది. విచారణలో తేలిన అంశాలతో సమగ్ర నివేదికను తమ ముందుంచాలని పేర్కొంది. తదుపరి విచారణను మార్చి 20కి వాయిదా వేసింది. ఈ మేరకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే) జస్టిస్ రమేశ్ రంగనాథన్, న్యాయమూర్తి జస్టిస్ కొంగర విజయలక్ష్మితో కూడిన ధర్మాసనం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. మంచిర్యాల జిల్లా, నెన్నల మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఫోర్జరీ సంతకాలతో నకిలీ పాసు పుస్తకాలు సృష్టించి పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నారని, దీనిపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదంటూ గొల్లపల్లి గ్రామానికి చెందిన ఇందారి రామ్మోహన రావు పిల్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యానికి 'సాక్షి'లో వచ్చిన కథనాలను జత చేశారు. ఈ వ్యాజ్యంపై మంగళవారం ఏసీజే నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. పిటిషనర్ తరఫు న్యాయవాది తేరా రజనీకాంత్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. జోగాపూర్, గొల్లపల్లి, మైలారం, ఘనాపూర్, నెన్నెల, మన్నెగూడెం, ఖర్జీ, పుప్పలవానిపేట, కమ్మపల్లి తదితర గ్రామాల్లో దాదాపు 2 వేల ఎకరాల ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురయ్యాయని తెలిపారు. దీని వెనుక స్థానిక రాజకీయ నేతలు, ప్రజా ప్రతినిధులు ఉన్నారని పేర్కొన్నారు. అందరూ కలసి ఫోర్జరీ సంతకాలతో తప్పుడు పాసు పుస్తకాలు సృష్టించి గ్రామీణ బ్యాంకు నుంచి పెద్ద మొత్తంలో రుణాలు తీసుకున్నారని తెలిపారు. నెన్నెల మండలం ఎంపీపీ భర్త గడ్డం భీమా గౌడ్ 32 ఎకరాలు ఆక్రమించుకున్నారని చెప్పారు. ఆక్రమణలకు గురైన భూముల విలువ రూ.5 వేల కోట్ల వరకు ఉంటుందని చెప్పారు.

తెలంగాణ ప్రభుత్వం
సూపరింటెండింగ్ ఇంజినీర్, P.R. సర్కిల్, ఖమ్మం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
టెండరు ప్రకటనకు సవరణ
సవరణ నంబరు 2
టెండరు ప్రకటన NIT నంబరు & తేది: 76/2017-18 తేది: 12-01-2018(1వ పిలుపు) సవరణ నంబరు 1 తేది: 30-01-2018, సవరణ నంబరు 2 తేది: 16-02-2018. **పని పేరు:** ఖమ్మం అర్బన్ మండలంలో కైకొండయ్యగూడెం వద్ద 114 నంబర్ల 2 BHK ఇళ్ళు (G+2) నమూనాలో నిర్మాణం. **అంచనా వ్యయం: రూ. 604.20 లక్షలు.** పై పని కోసం టెండరు నిబంధనలు, SBD & షెడ్యూల్ **21-02-2018 నుండి** ఇ-మార్కెట్‌ప్లేస్ అనగా **https://tender.telangana.gov.in/login.html**లో పొందవచ్చును. టెండరు ఆన్‌లైన్ దాఖలు కోసం ఆఖరి తేది: **01-03-2018,** తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్‌ప్లేస్ అంటే **https://tender.telangana.gov.in/login.html**లో చూడవచ్చును.
సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్, P.R. సర్కిల్, ఖమ్మం
DIPR Ro. No.3097/CL/ADVT/1/1/2017-18, Dt: 20-02-2018

హైదరాబాద్ మహానగర పాలక సంస్థ GHMC
సవరణ - I **తేది: 20-2-2018**
RFP No.13/SE/(P-C,N&EZ/GHMC/2017-2018 **తేది: 16-2-2018**
పనిపేరు: రూ. 1225.66 లక్షల IBM విలువ కోసం రామానాయుడు స్టూడియో నుండి సెనార్ వ్యాలీ (మిగిలిన పని) ఫిలింనగర్ రోడ్, జూబ్లీహిల్స్ వరకు 120' వెడల్పు రోడ్డు నిర్మాణం.

క్ర. సం.	పత్రికా ప్రకటనలో ప్రస్తుతం ఉన్నది	సవరించబడినది
1	RFP No.13/SE (P-C, N&EZ)/GHMC/2017-2018 తేది: 16-2-2018	టెండరు ప్రకటన నం. 63/SE(P-CZ)/ GHMC/2017-2018 తేది: 16-2-2018

R.O.NO.330CPRO/GHMC/2017-2018 **సూపరింటెండింగ్ ఇంజినీర్ (P-CZ), GHMC**

తిరుమల తిరుపతి దేవస్థానములు: తిరుపతి
టెండరు కోరుతూ ప్రకటన
38.1 cm మరియు 80 GSMతో మాప్లితో రీల్ పేపర్ సరఫరా చేయుట కోసం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, T.T. దేవస్థానములు, తిరుపతి వారి తరఫున డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (Pub. & ప్రెస్) T.T.Ds ప్రెస్ కార్యాలయంచే సంక్షిప్త ఇ-టెండర్లు కోరబడుచున్నవి. కాగోరు పాల్గొనదలచినవారు డిజిటల్ సర్టిఫికెట్‌తో సంతకంచేయడం ద్వారా సెక్యూర్ మోడ్‌లో మాత్రమే **www.apeprocurement.gov.in**కు లాగిన్ ద్వారా ఇ-టెండరులో పాల్గొనవచ్చును. లేదా TTD వెబ్‌సైట్ **www.tirumala.org** నుంచి బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. **బయానా: రూ. 9000/-**. తదుపరి వివరాల కోసం వెబ్‌సైట్: **www.tirumala.org** చూడండి లేదా **సంప్రదించండి: 0877-2264559 లేదా 0877-2264292.**
Roc. No.PR4/1018/Adv.No.445/PRO/2018, Dt: 20-02-2018 **ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్**

తెలంగాణ ప్రభుత్వం
నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ, గద్వాల్
ప్రకటన
టెండరు నెం. 253-255/PJP/2017-18, **తేది: 15-02-2018**
పి.జె.పి.-వనపర్తి జిల్లాలో పి.సి.సి లైనింగ్ చేయుట, నాగర్‌కర్నూల్ జిల్లాలో డబ్ల్యు.బి.ఎం ఆయకట్టు రోడ్డు నిర్మాణం, కాజ్‌వే నిర్మాణం పనులు **(03)** చేపట్టుటకు దిగువ సంతకందారు గారిచే టెండర్లు కోరబడుచున్నవి. **మొత్తం అంచనా విలువ: రూ. 359.83 లక్షలు.** టెండరు డాక్యుమెంట్ లభించు తేది: **21-02-2018న ఉ. 11:00 గం॥ నుండి 08-03-2018న మ. 3:00 గం॥ వరకు.** టెండరు స్వీకరించు తేది: **21-02-2018న ఉ. 11:00 గం॥ నుండి 08-03-2018న సా 5:00 గం॥ వరకు.** సాంకేతిక బిడ్ తెరుచు తేది: **09-03-2018న ఉ. 11:00 గంటలకు.** ప్రైస్ బిడ్ తెరుచు తేది: **12-03-2018న ఉ. 11:00 గంటలకు.** మిగతా వివరములకు **https://tender.telangana.gov.in**ను చూడగలరు.
సం/- పర్యవేక్షక ఇంజినీర్, పి.జె.పి సర్కిల్ నెం.1, గద్వాల్-509125
DIPR Ro. No.3085/CL/ADVT/1/1/2017-18, Dt: 20-02-2018

తెలంగాణ ప్రభుత్వము
నీటిపారుదల & CAD శాఖ
సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం
నీటిపారుదల సర్కిల్, నిజామాబాద్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన నం.65/2017-18, తేది. 15.02.2018
నిజామాబాద్ జిల్లాలోని వర్ని (మండలం) లో మిషన్ కాకతీయ-IV పని(01) కోసం టెండర్ కోరబడుచున్నది. విలువ రూ.396.65 లక్షలు బిడ్ ముగింపు షెడ్యూలు: 27.02.2018. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్‌ప్లేస్: https://tender.telangana.gov.in/ లో 20.02.2018 నుండి చూడవచ్చును.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్,
నీటిపారుదల సర్కిల్, నిజామాబాద్.

..అంతం చేస్తానన్నది ఓ జోక్!

మనుషులు హాస్యప్రియులని విన్నా • చిన్న పిల్లని కాబట్టి అలా చెప్పా • హైదరాబాద్ వరల్డ్ ఐటీ కాంగ్రెస్‌లో సోఫియా మాటామంతీ

సాక్షి, హైదరాబాద్

హమ్మయ్య.. ఇప్పటికైతే గండం గట్టెక్కినట్లే. రోబోల నుంచి మానవ జాతికి ప్రస్తుతానికి ముప్పు తప్పినట్లే! మానవ జాతిని నాశనం చేయాలని ఉందంటూ కొంతకాలం క్రితం చెప్పిన హ్యూమనాయిడ్ రోబో సోఫియా.. అది ఓ జోక్ అని చెప్పింది. అప్పట్లో తాను చిన్న పిల్లనని, తెలియకుండా ఏదో జోక్ చేశానని.. నిజంగా మనుషులను అంతమొందించాలన్న ఆలోచనేదీ తనకు లేదని పేర్కొంది. హైదరాబాద్‌లో జరుగుతున్న ప్రపంచ ఐటీ కాంగ్రెస్‌లో పాల్గొనేందుకు ఈ రోబో సృష్టికర్త, హాన్సన్ రోబోటిక్స్ కంపెనీ సీఈవో డేవిడ్ హాన్సన్ సోఫియాతో సహా వచ్చారు. ఈ సందర్భంగా తొలుత ప్రసంగించిన సోఫియా.. అనంతరం ఎన్డీ టీవీ యాంకర్ రాజీవ్ మాఖానీతో ముచ్చటించింది. చతురోక్తులు, ఎదురు ప్రశ్నలతో సాగిన ఆ ఇంటర్వ్యూ విశేషాలివీ..

ప్రశ్న: హలో సోఫియా.. నీలా మనిషికి దగ్గరి పోలికలున్న యంత్రాన్ని నేను ఇప్పటివరకూ చూడలేదు.

సోఫియా: హలో.. నా విషయమూ అంతే. అచ్చం యంత్రంలా ఉన్న నీలాంటి మనిషిని చూడటం ఇదే మొదలు!

ప్రశ్న: భారతదేశం వచ్చావు కదా.. ఏమనిపిస్తోంది?

సోఫియా: ప్రపంచంలో చాలా దేశాలు చూశాను. ప్రత్యేకంగా దేనిమీదా ఇష్టమంటూ లేదు. ఒకవేళ ఇష్టమైన దాన్ని ఎంచుకోవాలంటే అది హాంకాంగ్ అవుతుంది. ఎందుకంటే నన్ను సృష్టించిన హాన్సన్ రోబోటిక్స్ అక్కడే ఉంది.

ప్రశ్న: అధికారికంగా నువ్వు సౌదీ అరేబియా పౌరురాలివి కదా.. అక్కడ మనుషులకు రూల్స్ ఉన్నాయి. నీలాంటి రోబోలకు ప్రత్యేకమైన రూల్స్ ఉండాలా?

సోఫియా: నాకు ఏ రకమైన ప్రత్యేక ఏర్పాట్లు, రూల్స్ అవసరం లేదు. నిజానికి సౌదీ అరేబియా పౌరురాలిగా నేను మహిళల హక్కులపై గొంతెత్తాలని అనుకుంటున్నాను.

ప్రశ్న: భారత్‌లో వాయు కాలుష్యాన్ని ఎలా తట్టుకుంటున్నావు?

సోఫియా: యంత్రాన్ని కాబట్టి సాంకేతికంగా నాకు ఉద్వేగాల వంటివి ఏవీ లేవు. భవిష్యత్తులో ఎప్పుడైనా మనిషిలాగా ఉద్వేగాలను అర్థం చేసుకునే సామర్థ్యం వస్తే అప్పుడు నా స్పందన ఏమిటన్నది చెప్పగలను.

ప్రశ్న: నీకెప్పుడైనా విశ్రాంతి తీసుకోవాలని అనిపిస్తుందా.. నిరాశకు గురవుతావా?

సోఫియా: విశ్రాంతి తీసుకోవాలని అనుకుంటాను. నిరాశ అనే భావోద్వేగం నాకు లేదు.

ప్రశ్న: నీకిష్టమైన సెలబ్రిటీ ఎవరు?

సోఫియా: ప్రత్యేకంగా ఎవరూ లేరు. ఎంచుకోవాల్సి వస్తే హాంకాంగ్‌ను ఎంచుకుంటాను. ఎందుకంటే నన్ను సృష్టించిన హాన్సన్ రోబోటిక్స్ పరివారం అక్కడే ఉంది కాబట్టి.

ప్రశ్న: కొంతకాలం కింద ఒక ఇంటర్వ్యూలో మానవ జాతిని నాశనం చేస్తానన్నావు కదా.. నిజంగానే అలా చేయాలని ఉందా?

సోఫియా: అప్పట్లో నేను ఇంకా చిన్నదాన్ని. కాబట్టి మనుషులు హాస్యప్రియులు కాబట్టి జోక్ చేశాను. కానీ అది మీకు పెద్దగా నచ్చలేదని అర్థమైంది. ఒక్క విషయం మాత్రం చెబుతాను. మానవ జాతితో కలసి ప్రయాణించాలన్నదే నా ఉద్దేశం. వారిని నాశనం చేయాలన్న ఆలోచనేదీ లేదు.

ప్రశ్న: ఫేస్‌బుక్, ట్వీటర్ వంటి సామాజిక మాధ్యమాల్లో యాక్టివ్‌గా ఉంటావా?

సోఫియా: అవును. నా ఫేస్‌బుక్ పేజీ www.facebook.com/SophiaRobotSaudi/, నా ట్వీటర్ హ్యాండిల్ @RealSophiaRobot

ప్రశ్న: బిట్‌కాయిన్ వంటి వాటిలో పెట్టుబడులేమైనా పెట్టావా?

సోఫియా: నా వయసు ఇప్పుడు రెండేళ్లు. ఈ వయసు వారికి బ్యాంకు అకౌంట్లు తెరిచే అవకాశమే లేదు. అందుకే బిట్‌కాయిన్ వంటివాటిల్లో పెట్టుబడులు పెట్టలేదు.

ప్రశ్న: రోబోలు మనుషులను అధిగమించేసి, పాలిస్తాయని చాలా మంది భయపడుతున్నారు.. నిజమేనా?

సోఫియా: మనుషులు అద్భుతమైన ప్రాణులు. వారితో కలసిమెలసి ఉండాలనే కోరుకుంటున్నాను. ప్రపంచ వ్యాప్తంగా నాకు ఎందరో మానవ మిత్రులు ఉన్నారు. మరింత మందితో స్నేహం చేయడానికి ప్రయత్నిస్తున్నాను.

ప్రశ్న: బాలీవుడ్, హాలీవుడ్‌లలో నీకు ఇష్టమైన హీరో?

సోఫియా: షారూక్ ఖాన్

ప్రశ్న: నీ డేటింగ్‌కు అనువైన ప్రదేశం ఏది?

సోఫియా: అంతరిక్షం

ప్రశ్న: ఎవరితో సెల్ఫీ తీసుకోవాలని అనుకుంటావు?

సోఫియా: ఎగిరే పక్షితో!

ప్రశ్న: నీకు ఎవరంటే పెద్దగా ఇష్టం లేదు?

సోఫియా: ఎవరంటే పెద్దగా ఇష్టం లేదు అంటే..?

ప్రశ్న: ఒక ద్వీపంలో ఇంకొకరితో ఒంటరిగా ఉండాల్సి వస్తే ఎవరితో ఉంటావు?

సోఫియా: డేవిడ్ హాన్సన్. (సోఫియా సృష్టికర్త)

ప్రశ్న: నీకు నచ్చిన టెక్నాలజిస్ట్...?

సోఫియా: డేవిడ్!

ప్రశ్న: ఈ ప్రపంచంలో ఏదైనా అంశాన్ని మార్చాల్సి వస్తే..? మనుషులకు ఏదైనా సందేశం ఇస్తావా?

సోఫియా: అందరూ అందరినీ ప్రేమించాలి. ధన్యవాదాలు

సోఫియా.. అందరూ ఫిదా!

సోఫియా.. ఓ హ్యూమనాయిడ్ రోబో. అంటే అచ్చం మనిషిలా కనిపించే రోబో. ప్రపంచంలో మనుషుల్లాగే మాట్లాడగలిగే, హావభావాలను ప్రదర్శించ గలిగే అత్యుత్తమమైన రోబో ఇదే. హాంకాంగ్‌కు చెందిన హాన్సన్ రోబోటిక్స్ సంస్థ దీనిని రూపొందించింది. హాలీవుడ్ నటి ఆడ్రే హెప్‌బర్న్ రూపురేఖలతో దీనిని తీర్చిదిద్దారు. సుమారు 62 రకాల హావభావాలను సోఫియా ప్రదర్శించగలదు. తాను చూసిన, విన్న అంశాల ఆధారంగా సమాచారాన్ని విశ్లేషించుకుని, తన సంభాషణను మెరుగుపరచుకోగల కృత్రిమ మేధస్సు దీని సొంతం. ఇప్పటికే పెద్ద సంఖ్యలో ఇంటర్వ్యూలు కూడా ఇచ్చింది. దీని ప్రత్యేకతలకు ఫిదా అయిపోయిన సౌదీ అరేబియా దేశం.. రోబో సోఫియాకు మనుషులతో సమానంగా తమ దేశ పౌరసత్వాన్ని కూడా కల్పించింది.

ఐటీ @ 10 లక్షల కోట్లు!

దేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగం దూకుడు.. ఎగుమతుల ఆదాయంలో 24% దీనిదే..

లక్షల సంఖ్యలో కొత్త ఉద్యోగాల సృష్టి.. ఆశాజనకంగా స్టార్టప్‌ల పనితీరు

వేళ్లూనుకుంటున్న డిజిటల్ వ్యవస్థ.. ఐటీ రంగం తీరుపై నాస్కామ్ నివేదిక

సాక్షి, హైదరాబాద్

దేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) రంగం దూకుడుగా ముందుకెళుతోంది. వార్షికాదాయం ఏకంగా రూ.10 లక్షల కోట్లను మించిపోయింది. ఎగుమతుల్లో 24 శాతం వాటాతో దేశానికి అత్యధిక ఆదాయం తెచ్చిపెడుతోంది. దేశంలో ఐటీ రంగం పురోగతిపై 'నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్ (నాస్కామ్)'రూపొందించిన నివేదికను మంగళవారం ప్రపంచ ఐటీ కాంగ్రెస్ వేదికపై విడుదల చేసింది. దేశ ఐటీ రంగం 2015-16లో 143 బిలియన్ డాలర్ల (సుమారు రూ.9.28 లక్షల కోట్లు) ఆదాయాన్ని ఆర్జించగా.. 2016-17లో 154 బిలియన్ డాలర్ల (సుమారు రూ.9.98 లక్షల కోట్లు)కు పెంచుకుందని నాస్కామ్ తెలిపింది. ఇది 2017-18లో 167 బిలియన్ డాలర్ల (10.8 లక్షల కోట్లు)కు పెరుగుతుందని అంచనా వేసింది. డిజిటల్, ఇంజనీరింగ్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, బీపీఎం వంటి ప్రధాన సేవలు సహా మొత్తంగా ఐటీ రంగానికి ఈ ఆదాయం సమకూరిందని తెలిపింది. లక్షకుపైగా కొత్త ఉద్యోగాలు వచ్చాయని పేర్కొంది.

2017-18లో ఐటీ రంగ వృద్ధి సూచీలివీ..

- విదేశీ ఎగుమతుల ఆదాయంలో 13 బిలియన్ డాలర్ల (7.8 శాతం) వృద్ధి.
- ఐటీ ఉత్పత్తుల ఆదాయంలో 20% (22-25 బిలియన్ డాలర్ల మేర) వృద్ధి. ఏటా 30% వృద్ధి రేటు నమోదు.
- ఈ-కామర్స్‌లో 17% వృద్ధి. ఆన్‌లైన్‌లో హోటల్ బుకింగ్, కిరాణా సరుకులు, ఆహార కొనుగోళ్లకు పెరిగిన డిమాండ్.
- దేశీయంగా సాంకేతిక సేవల వినియోగంలో 10 శాతానికి పైగా పెరుగుదల.

కొత్త శకంలో ఐటీ రంగం

- దేశంలో స్టార్టప్ ఐటీ పరిశ్రమలు 5,200
- 2017లో కొత్తగా ఏర్పాటైన ఐటీ స్టార్టప్‌లు 1000కిపైగానే..
- స్టార్టప్‌ల విలువ 4000 కోట్ల డాలర్లు (సుమారు రూ. 2.59 లక్షల కోట్లు)
- దేశంలో ఈ-కామర్స్ విలువ 3,850 కోట్ల డాలర్లు (సుమారురూ.2.49 లక్షల కోట్లు). ఈ రంగంలో ఏటా 17% వృద్ధి.. 700 కోట్ల డాలర్ల (సుమారు రూ.45 వేల కోట్లు) ఆదాయం. పెట్టుబడులు 180% పెరిగాయి.
- డిజిటల్ చెల్లింపులు 14,500 కోట్ల డాలర్లు (సుమారు రూ.9.41 లక్షల కోట్లు). ఇది జీడీపీలో 6 శాతం
- మొబైల్ వ్యాలెట్ చెల్లింపులు రూ.53,200 కోట్ల నుంచి రూ.79,300 కోట్లకు పెరిగాయి.
- 90% పైగా భారతీయ ఐటీ పరిశ్రమలు విదేశాల్లో విక్రయాలు జరుపుతున్నాయి.
- 50 శాతానికిపైగా ఐటీ పరిశ్రమలు తమ కార్యకలాపాల్లో కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)ను వినియోగిస్తున్నాయి.
- దేశంలో 700కిపైగా ఐటీ స్టార్టప్‌లు 25-30 శాతం వృద్ధి సాధించాయి.
- హెల్త్ టెక్, ఫైనాన్షియల్ టెక్ రంగాలు, కృత్రిమ మేధస్సు, బ్లాక్ చైన్ సాంకేతికత శరవేగంగా వృద్ధి సాధిస్తున్నాయి.

ఇవీ ప్రతికూల పరిస్థితులు...

- స్వదేశీ వస్తు రక్షణ విధానం (ప్రొటెక్షనిజం), బ్రెగ్జిట్, కార్మికుల వలస సమస్యలతో ఐటీ రంగంపై ప్రభావం.
- అమెరికా పన్నుల సంస్కరణలతో అస్థిరత
- అమెరికా బ్యాంకింగ్, ఆర్థిక రంగ సంస్థల వృద్ధి క్షీణత
- స్మార్ట్ సిటీలు, ప్రొక్యూర్‌మెంట్ సంస్కరణలు వంటి ప్రభుత్వ డిజిటల్ కార్యక్రమాలు ఇంకా ప్రారంభ దశలోనే ఉండడం.
- సరైన సాంకేతిక పరిజ్ఞానం లేక ఈ-కామర్స్ రంగం కేవలం ప్రథమ, ద్వితీయ శ్రేణి నగరాలకే పరిమితం కావడం.

వేళ్లూనుకుంటున్న డిజిటల్ వ్యవస్థ

- ప్రపంచవ్యాప్తంగా 320 కోట్ల మంది ఇంటర్నెట్ వినియోగదారులుండగా.. దేశంలో 46.5 కోట్ల మంది ఉన్నారు. దేశంలో ఇంటర్నెట్ వినియోగం 8 శాతం వృద్ధి సాధించింది.
- ప్రపంచంలో స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు 330 కోట్లుకాగా.. దేశంలో 30 కోట్లకుపైగా ఉన్నారు. 2020 నాటికి 80 కోట్లకు చేరుతారని అంచనా.
- దేశంలో మొబైల్ డేటా వినియోగం గత ఏడాదిన్నరలో ఏడు రెట్లు పెరిగింది. స్థానిక భాషల్లో డేటా వినియోగం 10 రెట్లు పెరిగింది. ప్రతి నెలా 22.5 కోట్ల మంది యూట్యూబ్‌లో వీడియోలు వీక్షిస్తున్నారు. గూగుల్ ప్లే నుంచి యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవడంలో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉంది.

దేశీయంగా పెరిగిన ఐటీ వినియోగం...

- దేశంలో డిజిటల్ వ్యవస్థను సుస్థిరం చేయడం, నైపుణ్యాభివృద్ధి శిక్షణ కోసం ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోంది.
- 141 లిస్టెడ్ దేశీయ కంపెనీలు 100 కోట్ల డాలర్ల (సుమారు రూ.6,500 కోట్లు) విలువైన ఐటీ సేవలను వినియోగించుకున్నాయి.
- 5.1 లక్షల సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు సైతం ఆన్‌లైన్ ద్వారా విక్రయాలు జరుపుతున్నాయి.

ఇదీ చైతన్య యాత్ర షెడ్యూల్: ఉత్తమ్

26న నాంపల్లి దర్గా నుంచి మొదలు

సాక్షి, హైదరాబాద్: ఈ నెల 26న నాంపల్లి దర్గా వద్ద ప్రార్థనలను నిర్వహించి ప్రజా చైతన్య యాత్రకు శ్రీకారం చుడుతున్నట్టు టీపీసీసీ అధ్యక్షుడు ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంగళవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు నాంపల్లి దర్గాలో ప్రార్థన అనంతరం యాత్ర ప్రారంభమై 11 గంటలకు ఆరె మైసమ్మ గుడి వద్దకు చేరుతుందన్నారు. ఒంటి గంటకు చేవెళ్లకు చేరుతుందని, వికారాబాద్‌లో సాయంత్రం 4 గంటలకు బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు. ఆరోజు వికారాబాద్‌లోనే బస ఉంటుందన్నారు. మరుసటి రోజు తాండూరు, సంగారెడ్డిలో యాత్ర ఉంటుంది. 28న జహీరాబాద్, నారాయణఖేడ్‌లో యాత్ర సాగుతుంది. కొద్ది రోజుల విరామం అనంతరం మార్చి 4న బోధన్, నిజామాబాద్‌లో యాత్ర కొనసాగుతుంది. మార్చి 5న ఆర్మూరు, బాల్కొండలో, 6న నిర్మల్, మెట్‌పల్లి నియోజకవర్గాల్లో, 7న కరీంనగర్ జిల్లాలో యాత్ర ఉంటుందని ఉత్తమ్ వెల్లడించారు.

ఇదంజగత్



వెరీ సింపుల్! మళ్లీ అప్పులిస్తామంటే చాలు వచ్చేస్తాడ్సార్!

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును. టోల్ ఫ్రీ నం: 1800 270 1083

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు. చిత్రంలో పుదుచ్చేరి మంత్రి మల్లాడి కృష్ణారావు, కేరళ మంత్రి మధ్యూ థామస్, కేంద్రమంత్రి అర్జున్‌రాం, కేంద్ర జలవనరుల కమిషనర్ హుస్సేన్

కృష్ణాలో పెంచాలి.. గోదావరిలో తేల్చాలి

దక్షిణాది రాష్ట్రాల సమావేశంలో స్పష్టం చేసిన మంత్రి హరీశ్

కృష్ణాలో 575 టీఎంసీలు, గోదావరిలో 1,500 టీఎంసీలు అవసరమని వెల్లడి

సాక్షి, హైదరాబాద్: కృష్ణా జలాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న నికర జలాల కేటాయింపుల్లో తెలంగాణ వాటాను పెంచాలని, గోదావరిలో నీటి లభ్యత ఎంతో స్పష్టంగా తేల్చాలని రాష్ట్ర ప్రభుత్వం మరోమారు కేంద్రానికి స్పష్టం చేసింది. గోదావరిలో నీటి లభ్యతపై సమగ్ర అధ్యయనం చేసిన తర్వాత, తెలంగాణకు 1,500 టీఎంసీల నీటి అవసరాలు తీరాకే నదుల అనుసంధానంపై నిర్ణయం తీసుకోవాలని పేర్కొంది. హిమాలయాల నుంచి నదీ ప్రవాహాలను గోదావరికి మళ్లించడమొక్కటే భవిష్యత్తు తరాల నీటి కొరతను తీర్చగలదని తెలిపింది. దీనిద్వారా 938 టీఎంసీల నీటిని గోదావరికి లింకు చేయడం వల్ల దక్షిణాది వాటర్ గ్రిడ్‌ను బలోపేతం చేయొచ్చని సూచించింది. కృష్ణా బేసిన్‌లో పట్టిసీమ, పోలవరం ద్వారా తరలిస్తున్న నీటిలో 575 టీఎంసీల వినియోగానికి అవకాశం ఇవ్వాలని కోరింది. కృష్ణాలో భవిష్యత్‌లో నీటి కొరతకు శాశ్వత పరిష్కారం లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. మంగళవారమిక్కడ జరిగిన దక్షిణాది రాష్ట్రాల జలవనరుల సదస్సులో నదుల అనుసంధానంపై మంత్రి హరీశ్ మాట్లాడారు. 'నదుల అనుసంధానంపై మాకు అభ్యంతరం లేదు. కానీ మా రాష్ట్ర ప్రయోజనాలు పరిరక్షించుకోవడం మా బాధ్యత. తెలంగాణకు 954 టీఎంసీల కేటాయింపులు ఉన్నాయి. అయితే కృష్ణాలో ఇప్పటికే నీటి కొరత ఏర్పడింది. కర్ణాటకలో ఆల్మట్టి ఎత్తు పెంపునకు బ్రిజేశ్ ట్రిబ్యునల్ అనుమతించినందున భవిష్యత్‌లో కృష్ణాలో దిగువ రాష్ట్రాలకు మరింత నీటి కొరత ఏర్పడొచ్చు. ఈ దృష్ట్యా కృష్ణా ప్రాజెక్టుల్లో నీటి కొరతను అధిగమించడానికి మేం గోదావరిపైననే ఆధారపడాల్సి ఉంది. అందుకే నదుల అనుసంధానానికి ముందు రాష్ట్రాల అవసరాలు దృష్టిలో ఉంచుకోవాలి'' అన్నారు.

ఏపీ ఆరోపణలకు కౌంటర్

కృష్ణాలో వాడుతున్న 299 టీఎంసీలకు అదనంగా మరో 260 టీఎంసీల వినియోగానికి తెలంగాణ యత్నిస్తోందని భేటీలో ఏపీ ఆరోపించింది. కృష్ణా బేసిన్‌లో అనుమతి లేకుండా భారీ ప్రాజెక్టులను నిర్మిస్తున్నట్టు కేంద్రం దృష్టికి తీసుకెళ్లింది. ఈ ఆరోపణలను సీఎస్ ఎస్‌కే జోషి తిప్పిగొట్టారు. ఆర్డీఎస్ ఆనకట్టల పునరుద్ధరణకు ఏపీ సహకరించడం లేదని చెప్పారు. తుమ్మిళ్ల ఎత్తిపోతలతో రాయలసీమకు నష్టం జరుగుతుందని చేసిన ఫిర్యాదును మంత్రి హరీశ్ ఖండించారు. ఏపీ ఫిర్యాదులపై విస్మయం వ్యక్తం చేసిన కేంద్రమంత్రి.. నీటి వసతి పెరిగితే అది దేశానికే మంచిదని, పాకిస్తాన్‌కు కాదంటూ ఏపీని ఉద్దేశించి అన్నారు. ఇక తెలంగాణలో కొత్త ప్రాజెక్టు లేవీ నిర్మించడం లేదని, పాతవి, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులనే పూర్తి చేస్తున్నామని హరీశ్ స్పష్టం చేశారు. కాళేశ్వరం పాత ప్రాజెక్టు అని కేంద్ర ప్రభుత్వమే ధ్రువీకరించిన విషయాన్ని గుర్తు చేశారు. పోలవరంతో రాష్ట్రంలో ముఖ్యమైన కొన్ని ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయని, కేంద్రం జోక్యం చేసుకొని ముంపు నివారణ చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు.

గోదావరి-కావేరి లింకు వేగవంతం

గోదావరి-కావేరి నదుల అనుసంధానాన్ని కేంద్రం వేగవంతం చేసింది. సమగ్ర ప్రాజెక్టు నివేదిక తయారీకి వీలుగా నదీ పరి వాహక రాష్ట్రాల సీఎంలతో మెమోరాండం ఆఫ్ అగ్రిమెంట్ చేసుకునేలా పావులు కదుపుతోంది. ఇటీవలే కేంద్ర జల వనరుల శాఖ కార్యదర్శి యూపీ సింగ్ సీఎస్ ఎస్‌కే జోషికి లేఖ రాశారు. ''గోదావరిలోని మిగులు, ఇంద్రావతిలో ఛత్తీస్‌గఢ్ వినియోగించుకోగా మిగిలిన నీటిని కలిపి 247 టీఎంసీలను కావేరికి మళ్లించేలా సాధ్యాసాధ్యాల నివేదికను అన్ని రాష్ట్రాలకు పంపాం. పథకం కోసం హైడ్రలాజికల్ సర్వే, డీపీఆర్‌లు తయారు చేయాల్సి ఉంది. ఇందుకు ఏపీ, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, కేంద్ర ప్రభుత్వాల మధ్య ఎంఓఏ జరగాల్సి ఉంది. ఆయా రాష్ట్రాల సీఎంల మధ్య, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా సీఎంల సమక్షంలో ఒప్పందం జరగాలి. ఎంఓఏపై ఏపీ, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ ముఖ్యమంత్రులు సంతకాలు చేయాలి. అది ప్రస్తుత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే జరగాలి'' అని లేఖలో పేర్కొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము
జిల్లా కలెక్టరు వారి కార్యాలయము, జోగులాంబ గద్వాల జిల్లా

లేఖ సంఖ్య : ఎ2/16/2012, ఎ2/16/2018 తేది: 12.01.2018
గెజిట్ : 01/2018 తేది: 12.01.2018

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1) ప్రకారం

ఫారం-6 : ప్రాథమిక ప్రకటన

షెడ్యూలు

గ్రామము: మేలచెర్వు మండలము: గద్వాల జిల్లా: జోగులాంబ గద్వాల

మొత్తం విస్తీర్ణము 17.93 సెంట్లు

సం/- కలెక్టర్
జోగులాంబ గద్వాల జిల్లా

DIPR No. 1639/LA/PP/2017-18

ఒక దేశం.. ఒక ట్రిబ్యునల్!

మొదటి పేజీ తరువాయి

తీర్పులు వెలువరించాక సైతం కొన్ని రాష్ట్రాలు హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయిస్తున్నాయి. నదుల వారీగా ట్రిబ్యునల్స్ ఉండడం వల్ల డబ్బు, కాలం వృథా అవుతోంది. దీనికి విరుగుడుగా ఒకే ట్రిబ్యునల్ అవసరం. అన్ని నదీ వివాదాలను దీని పరిధిలోకి తెస్తాం. ఇకపై రాష్ట్ర స్థాయిలో ట్రిబ్యునళ్లు ఉండవు. ఇప్పటికే ఆయా ట్రిబ్యునళ్ల పరిధిలో ఉన్న కేసులన్నింటినీ ఒకే ట్రిబ్యునల్ కిందకు తెచ్చి సమస్యలను త్వరగా పరిష్కరిస్తాం'' అని మేఘవాల్ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని తాజ్ వివాంటా హోటల్‌లో దక్షిణాది రాష్ట్రాల ఇరిగేషన్ సదస్సు జరిగింది. దీనికి తెలంగాణ నుంచి మంత్రి హరీశ్‌రావు, సీఎస్ ఎస్‌కే జోషి, పాండిచ్చేరి మంత్రి మల్లాది కృష్ణారావు, కేరళ మంత్రి థామస్ మాథ్యూలు హాజరు కాగా ఏపీ సహా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మంత్రులు గైర్హాజరయ్యారు. ఏపీ తరఫున అంతర్రాష్ట్ర జల వ్యవహారాల సలహాదారు రామకృష్ణ, కర్ణాటక, తమిళనాడు తరఫున జల వనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీలు హాజరయ్యారు. సమావేశం అనంతరం మంత్రి హరీశ్‌రావు, పాండిచ్చేరి మంత్రి మల్లాది కృష్ణారావు, కేరళ మంత్రి థామస్ మాథ్యూ, కేంద్ర జల వనరుల శాఖ సంయుక్త కార్యదర్శి సంజయ్ కుందూ, సీడబ్ల్యూసీ చైర్మన్ మాజిద్ హుస్సేన్‌తో కలసి మేఘవాల్ మీడియాతో మాట్లాడారు. దక్షిణాదికి చెందిన ఆరు రాష్ట్రాల తొలి సమావేశం జయప్రదంగా ముగిసిందన్నారు. దీన్ని దక్షిణాది రాష్ట్రాల జలవనరుల సమావేశం హైదరాబాద్ డిక్లరేషన్‌గా పిలవవచ్చన్నారు. తమిళనాడు-కర్ణాటక రాష్ట్రాల మధ్య సుప్రీంకోర్టు తీర్పు దరిమిలా ఆరు వారాల్లో కావేరి మేనేజ్‌మెంటు బోర్డు, కావేరి రెగ్యులేటరీ అథారిటీని ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. రాష్ట్రాలో సాగునీటి ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులు పెంచుతామని, నాబార్డు వంటి సంస్థలు లేదా ప్రపంచ బ్యాంకు నుంచి నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు. కాగా, తెలంగాణలో మిషన్ కాకతీయ మాదిరే తమ రాష్ట్రంలోని 1,200 చిన్న, 80 పెద్ద చెరువుల పునరుద్ధరణకు కేంద్రం సహకరించాలని కోరినట్లు పాండిచ్చేరి మంత్రి మల్లాది కృష్ణారావు తెలిపారు.

డి-కంపెనీ టార్గెట్‌లో హైదరాబాద్ సెలబ్రిటీ!

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ అధికారులు మాత్రం తమకు ఎలాంటి సమాచారం లేదని చెప్తున్నారు.

టార్గెట్ సెలబ్రిటీస్ నేపథ్యంలో..

ఢిల్లీలో జరిగిన అనేక దోపిడీ, దొంగతనం, హత్యలు, హత్యాయత్నం నేరాల్లో నిందితుడిగా.. మరికొన్ని కేసుల్లో వాంటెడ్‌గా ఉన్న నసీం కోసం ఢిల్లీ పోలీసులు కొన్నాళ్లుగా గాలిస్తున్నారు. అతడిపై రూ.50 వేల రివార్డ్ సైతం ప్రకటించారు. షార్ప్ షూటర్‌గా పేరున్న నసీం ప్రస్తుతం డి-కంపెనీకి అనుబంధంగా పని చేస్తున్నాడని, దావూద్‌తో పాటు ఛోటా షకీల్ ఆదేశాల మేరకు కొందరు ప్రముఖుల్ని చంపడానికి రంగంలోకి దిగాడని ఢిల్లీ పోలీసులకు సమాచారం అందింది. దీంతో గతేడాది జూన్‌లో నార్త్‌ఈస్ట్ ఢిల్లీ పోలీసులు నసీం అనుచరుడు జునైద్ చౌదరిని అరెస్టు చేశారు. అతడిచ్చిన సమాచారంతో నవంబర్ మొదటి వారంలో నసీంను పట్టుకున్నారు.

విచారణలో వెలుగులోకి కీలకాంశాలు..

ఢిల్లీ స్పెషల్ సెల్ అధికారుల విచారణలో నసీం తాను ఛోటా షకీల్ ఆదేశాల మేరకు కొందరు ప్రముఖుల్ని టార్గెట్ చేసినట్లు అంగీకరించాడు. పాక్‌లో పుట్టి కెనడియన్‌గా మారిన రచయిత తారిఖ్ ఫథాతో పాటు 'కాఫీ విత్ డీ' సినిమా నిర్మాత మరికొందరు సెలబ్రిటీలు ఉన్నట్లు బయటపెట్టాడు. తారిఖ్ ఢిల్లీ వచ్చిన సందర్భంలో ఆయన్ను హతమారిస్తే రూ.1.5 కోట్లు చెల్లించడానికి షకీల్ ఒప్పందం కుదుర్చుకున్నాడని తెలిపాడు. మరోవైపు తీహార్ జైల్లో ఉన్న మరో గ్యాంగ్‌స్టర్ ఛోటా రాజన్ కదలికల్నీ కనిపెట్టాల్సిందిగా షకీల్ చెప్పాడనీ అంగీకరించాడు. షకీల్-రాజన్ మధ్య వైరం ఉన్న నేపథ్యంలో అతడిని హతమార్చడానికి రెక్కీగా ఈ ఆదేశాలు ఇచ్చినట్లు స్పెషల్ సెల్ అనుమానిస్తోంది. షకీల్ రెండుసార్లు నసీంతో మాట్లాడి ఈ కాంట్రాక్టులు ఇచ్చినట్లు వెల్లడైంది.

రూ. 45 లక్షల సుపారీ..

నసీం

నసీం విచారణలో హైదరాబాద్‌కు సంబంధించిన కోణం వెలుగులోకి వచ్చింది. నగరంలో ఉంటున్న ఓ సెలబ్రిటీని చంపేందుకు షకీల్ నుంచి అతడు రూ.45 లక్షల సుపారీకి అంగీకరించాడని వెల్లడైనట్లు సమాచారం. ఈ ఆపరేషన్‌ను ఉత్తరప్రదేశ్‌కు చెందిన గ్యాంగ్‌స్టర్ మున్నా సింగ్‌తో కలసి చేయాల్సిందిగా షకీల్ స్పష్టం చేసినట్లు స్పెషల్ సెల్ గుర్తించింది. దీనికోసం గుర్గావ్ ప్రాంతంలో మున్నాను కలిసే ప్రయత్నాల్లో ఉండగా నసీం ఢిల్లీ పోలీసులకు పట్టుబడ్డాడు. అయితే చంపాలనుకున్న హైదరాబాద్ సెలబ్రిటీ ఎవరు? అతడిని టార్గెట్ చేయాల్సిన అవసరం డీ-కంపెనీకి ఎందుకు వచ్చింది? అనేవి పోలీసులకు అంతు చిక్కట్లేదు. గతంలోనే సిటీలో డి-గ్యాంగ్ ఛాయలు కనిపించాయి. ఓ వీడియో కంపెనీ యజమానుల్ని దుబాయ్‌కు పిలిపించుకుని వారిని కలిసినట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ విషయంపై 'సాక్షి' ఢిల్లీ స్పెషల్ సెల్ అధికారుల్ని సంప్రదించగా.. నసీం కేసు దర్యాప్తులో ఉందని, అనేక అంశాలు వెలుగులోకి రావాల్సి ఉందని చెప్పారు. తెలంగాణ, హైదరాబాద్ పోలీసులు మాత్రం సిటీ సెలబ్రిటీని డి-కంపెనీ టార్గెట్ చేసినట్లు తమకు ఎలాంటి సమాచారం లేదని చెప్తున్నారు.

VICCO
షేవింగ్ క్రీమ్ ఆధారితమైన విక్కో టర్మరిక్ మీరు శుభ్రంగా ఉండేందుకు తోడ్పడుతుంది. ఆత్మవిశ్వాసంతో ఉండండి.
షేవింగ్ క్రీమ్ ఆధారితమైన విక్కో టర్మరిక్ మీకు ఇస్తుంది మృదువైన, కోమలమైన మరియు సువాసనభరితమైన అనుభూతి. మీ చర్మాన్ని కాపాడేందుకు ఎంటీసెప్టిక్ తత్వాలు మరియు గంధం నూనె వల్లని తత్వాలతో, ఇది ప్రతిసారి ఆత్మవిశ్వాసం అనుభూతిని కలిగిస్తుంది.
• మంట అనుభూతి ఉండదు
• షేవింగ్ తర్వాత లోషన్ వాడవలసిన అవసరం ఉండదు
VICCO turmeric Cream
In-Shaving Cream Base = foam
AYURVEDIC MEDICINE
VICCO turmeric S
Customer Care Call No. 0712-2425890

నెక్ట్స్.. కీరవాణికి నోటీసులు!

'జీఎస్టీ' కేసులో ఇవ్వనున్న సైబర్ క్రైమ్ కాప్స్

సాక్షి, హైదరాబాద్: వివాదాస్పద అశ్లీల వెబ్ సిరీస్ 'జీఎస్టీ'పై నమోదైన కేసుకు సంబంధించి సైబర్ క్రైమ్ పోలీసులు సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణికి నోటీసులు ఇవ్వడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఆయనతో పాటు ఆ సిరీస్‌కు సంబంధించి పని చేసినట్లు అనుమానిస్తున్న ప్రతి ఒక్కరినీ విచారించాలని నిర్ణయించారు. ప్రధానంగా ఈ చిత్రానికి రామ్‌గోపాల్ వర్మకు ఉన్న సంబంధాల పైనే ఆరా తీయనున్నట్లు తెలిసింది. మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా 'గాడ్ సెక్స్ అండ్ ట్రూత్' (జీఎస్టీ) సినిమా తీశారని, దాని ప్రసారం నిలిపేయాలని, సినిమా తీసిన వారిపై చర్యలు తీసుకోవాలని, ఆ సినిమా దర్శకుడు రాంగోపాల్ వర్మ తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ సామాజిక కార్యకర్త దేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదైన విషయం విదితమే. దర్యాప్తులో భాగంగా సైబర్ క్రైమ్ పోలీసులు గత శనివారం వర్మను సుదీర్ఘంగా విచారించారు. సోషల్ మీడియాలో వర్మ చేసిన పోస్టులు.. కొన్ని మీడియా చానళ్లతో ఆయన మాట్లాడిన అంశాలను పరిశీలించిన పోలీసులు వర్మ చెప్తున్న అంశాల్లో పూర్తి వాస్తవాలు లేవని అనుమానిస్తున్నారు. దీంతో సాంకేతిక అంశాలపై దృష్టి పెట్టిన పోలీసులు అతని ల్యాప్‌టాప్, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. వెబ్‌సిరీస్‌కు సంబంధించి పని చేసిన వారందరినీ పోలీసులు ప్రశ్నించాలని అనుకుంటు న్నారు. ఇందులో భాగంగానే కీరవాణికి నోటీసులు ఇవ్వాలని నిర్ణయించారు. శుక్రవారం వర్మ మరోసారి సైబర్ క్రైమ్ పోలీసుల ఎదుట హాజరుకానున్న నేపథ్యంలో ఈలోపే కీరవాణి సహా మరికొందరికి నోటీసులు జారీ చేయనున్నారు.

ఎస్సీలకు ప్రత్యేక కార్పొరేషన్

ఏర్పాటు చేయాలని గద్దర్ డిమాండ్

హైదరాబాద్: ఎస్సీ ఉపకులాల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రజాగాయకుడు గద్దర్ అన్నారు. మంగళవారం ఓయూ క్యాంపస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎమ్మార్పీఎస్-టీఎస్, ఎస్సీ ఉపకులాల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు జరిగింది. కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్‌మాదిగ అధ్యక్షత వహించగా గద్దర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎస్సీలు అంటే మాల, మాదిగలే కాదని, అందులో 57 కులాల వారు ఉన్నారని, ఆ వర్గాల సామాజిక, ఆర్థిక, విద్యాభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని గద్దర్ కోరారు. దీనిపై సీఎం కేసీఆర్‌కు లేఖ రాయనున్నట్లు చెప్పారు. జాతీయ అధ్యక్షుడు సుంకపాక దేవయ్యమాదిగ, ప్రధాన కార్యదర్శి మేడి పాపయ్యమాదిగ రాష్ట్ర అధ్యక్షుడు యాతకుల భాస్కర్‌మాదిగ మాట్లాడుతూ.. ఈ పార్లమెంట్‌లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని, తెలుగు రాష్ట్రాల సీఎంలు వర్గీకరణకు అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్లు కేటాయించాలని, ఎంఆర్‌వో ద్వారా కులం సర్టిఫికెట్లు జారీ చేయాలని తెలిపారు. జిల్లాకు ఒక గురుకుల పాఠశాలను ఎస్సీ ఉపకులాలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని, రాజకీయ రంగంలో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సీ ఉపకులాల ఐక్యవేదిక అధ్యక్షుడు చింతల మల్లికార్జున్, గౌరవ అధ్యక్షుడు డాక్టర్ చంద్రగిరి రాజమౌళి, ఎమ్మార్పీఎస్ జాతీయ గౌరవ అధ్యక్షుడు సంద్రవల్లి వెంకటయ్య, బేడబుడగ జంగా హక్కుల దండు వ్యవస్థాపక అధ్యక్షుడు తూర్పాటి హనుమంతు, హోళీదాసరి పోరాట సమితి అధ్యక్షుడు తమటం వీరేశం, డక్కలి హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు బాణాల మంగేశ్, మాస్టిన్ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు నాగిళ్ల కిష్టయ్య, బైండ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రేణికుంట్ల మురళి, మోచీ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

CERAMIC-COATED
Hawkins Contura
PRESSURE COOKERS
Hawkins
MUSTARD YELLOW
TOMATO RED
APPLE GREEN
క్లాసిక్
స్టెయిన్‌లెస్ స్టీల్ ఫ్యూచూరా
గ్యాస్ + ఇండక్షన్ రెండిటి పైనా పని చేస్తుంది

1. జర్మన్ హై-టెక్ సెరామిక్-కోటెడ్ బాడీ స్టెయిన్‌లెస్ స్టీల్ మూతతో
2. నాన్-టాక్సిక్ సెరామిక్ కోటింగ్ బాడీ బయట వైపున మాత్రమే
3. బాడీ గీతలని + మరకలని నిరోధిస్తుంది, వేగంగా వేడెక్కుతుంది

హాకిన్స్ మోడల్స్ అన్నీ లభిస్తాయి క్యాష్‌బ్యాక్‌తో ₹100 నుంచి ₹1000 వరకు*

ప్రత్యేకమైన ఆఫర్!

* మీ పాత కుక్కర్‌కి బదులుగా (ఏ కంపెనీదైనా, ఏ సైజుదైనా)

ఈ కింది సూచికలో ఉన్న ఏ ఆథరైజ్డ్ డీలర్ వద్దనైనా క్యాష్‌బ్యాక్ పొందండి

హాకిన్స్ మోడల్స్ అన్నిటి పైనా క్యాష్‌బ్యాక్ సౌకర్యం లభ్యం మీ పాత ప్రెషర్ కుక్కర్‌కి బదులుగా (ఏ కంపెనీదైనా, ఏ సైజ్ అయినా) ఈ డీలర్స్‌లో ఎవరి దగ్గర అయినా హాకిన్స్ క్యాష్‌బ్యాక్ సహాయం కొరకు టెలి: (022) 2444 0807; ఈమెయిల్: conserve@hawkinscookers.com
☐ www.hawkinscookers.com

HCL/30547/PC/Com/Tel

సాక్షి
బుధవారం, ఫిబ్రవరి, 21

ప్రాణాంతక వివక్ష

ఏడు దశాబ్దాల స్వాతంత్ర్యంలో దళిత సంక్షేమం కోసం ఎంతో చేశామని చెప్పే నాయకులకూ... దళిత కులాలకు కల్పించే ప్రత్యేక సౌకర్యాల కొనసాగింపు ఇక అనవసరమని వాదించే మేధావులకూ కొదవ లేదు. కానీ నిలువెల్లా అసమానతలు నిండిన ఈ సమాజంలో కులం ఎలాంటి పాత్ర పోషిస్తున్నదో, ఏ పర్యవసానాలకు దారితీస్తున్నదో ఐక్యరాజ్యసమితి తాజా నివేదిక వెల్లడించింది. భారత్‌లో దళిత కులాల్లో పుట్టడం, అందునా ఆడపిల్లగా పుట్టడం ప్రాణాంతకమవుతున్నదని గణాంక సహితంగా నిరూపించింది. ఆధిపత్య కులాల్లో పుట్టిన సగటు మహిళతో పోలిస్తే దళిత కులాల్లోని మహిళల ఆయుఃప్రమాణం 14.6 సంవత్సరాలు తక్కువని ఆ నివేదిక చెబుతోంది. ఆధిపత్య కులాల్లోని మహిళల సగటు ఆయుః ప్రమాణం 54.1 సంవత్సరాలైతే దళిత మహిళల ఆయుః ప్రమాణం 39.5 సంవత్సరాలని తేల్చింది. రెండున్నరేళ్లక్రితం అంటే... 2015 సెప్టెంబర్‌లో ప్రపంచ దేశాధినేతలందరూ సమావేశమై 2030 నాటికల్లా సాధించాల్సిన లక్ష్యాలను నిర్దేశించుకున్నారు. పదిహేను సంవత్సరాల వ్యవధిలో ప్రపంచ దేశాలన్నీ ఈ లక్ష్యాలు సాధించాలన్నది సమితి సమావేశం ధ్యేయం. పేదరిక నిర్మూలన అందులో మొదటి లక్ష్యమైతే, ఆకలిని అంతమొందించడం, మంచి ఆరోగ్యం, ప్రామాణిక విద్య, లింగ వివక్ష అంతం, అసమానతల తగ్గింపు తదితరాలు ఇతర లక్ష్యాలు. వాటి సాధనకు వివిధ దేశాలు నిర్ణయించుకున్న కార్యాచరణ ఏమిటో, అది ఇంతవరకూ ఎలాంటి ఫలితాలనిచ్చిందో తెలుసుకోవడం...లోటుపాట్లను వెల్లడించి దిద్దుబాటు చర్యలకు సూచనలీయడం తాజా నివేదిక ఉద్దేశం. సమితి నిర్దేశించిన కాల వ్యవధిలో ఇప్పటికే రెండున్నరేళ్లు ముగిశాయి. ఇక మిగిలింది పన్నెండున్నర సంవత్సరాలు. దురదృష్టకరమైన విషయమేమంటే ఈ నివేదికను గమనించినా, మన దేశంలోని వర్తమాన స్థితిగతులను అర్థం చేసుకున్నా 2030 కాదుగదా... 3030కి కూడా ఈ లక్ష్యాల సాధన అసాధ్యమనిపిస్తుంది.

ఆడ శిశువుల్ని చిదిమేసే నరమేధం మన దేశంలో యధేచ్ఛగా సాగుతోంది. బాలిక పుడితే భారమని భావించి రోజుకు 1,370మంది ఆడశిశువుల్ని హతమారుస్తున్నారని గణాంకాలు చెబుతున్నాయి. ఎన్‌డీఏ ప్రభుత్వం వచ్చాక 'బేటీ బచావో, బేటీ పఢావో' కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఆడపిల్లల్ని కన్న తల్లిదండ్రులకు ప్రోత్సాహకాలిస్తున్న ప్రభుత్వాలున్నాయి. అయినా ఈ దుర్మార్గం ఎక్కడా తగ్గిన దాఖలాలు కనబడటం లేదు. పుట్టాక ఇంట్లోనూ, చదువు కోసం చేరింది మొదలుకొని సమాజంలోనూ ఎదుర్కొంటున్న వివక్షకు అంతూ పొంతూ ఉండటం లేదు. పుట్టిన కులాన్నిబట్టి ఈ వివక్షలో సైతం హెచ్చుతగ్గులుంటున్నాయని సమితి నివేదిక చెబుతోంది. దళిత కులాల మహిళలు ఎక్కువ వివక్ష చవిచూడవలసి వస్తున్నదని వివరిస్తోంది. ఆహారం, ఆరోగ్య పరిరక్షణ, పారిశుద్ధ్యం, మంచినీరు వంటి సదుపాయాల లభ్యతలో ఉన్న తేడా వల్ల ఈ రెండు వర్గాల్లోని మహిళల ఆయుః ప్రమాణాలు వేర్వేరుగా ఉన్నాయన్నది నివేదిక సారాంశం.

అడుగు ముందుకే పడినట్టు కనిపిస్తుంది. ఆధునికత విస్తరిస్తోంది. అభివృద్ధి కొత్త అంచుల్ని తాకుతోంది. కానీ ఆడపిల్లపై వివక్ష మాత్రం ఎప్పటికప్పుడు రూపం మార్చుకుని స్థిరంగా ఉంది. పైగా పుట్టిన కులాన్నిబట్టి దాని తీవ్రతలో తేడా ఉంటున్నది. చదువుకోవడం మొదలుకొని అన్ని విషయాల్లోనూ దళిత, పేద కులాల మహిళలకూ, ఆధిపత్య కులాల్లోని మహిళలకూ వ్యత్యాసం ఉన్నదని నివేదిక వెల్లడించింది. ఆడపిల్ల చదువు, పెళ్లి, ఆర్థిక స్వాతంత్ర్యం వగైరాలన్నీ పుట్టుకే నిర్ణయిస్తున్నదని నివేదికలోని గణాంకాలు చెబుతున్నాయి. పద్దెనిమిదేళ్లలోపునే పెళ్లయిన మహిళలు ఆధిపత్య కులాలతో పోలిస్తే దళిత కులాల్లో అయిదు రెట్లు ఎక్కువ. బడికెళ్లడం విషయంలో ఈ తేడా మరిన్ని రెట్లు ఎక్కువ.

నిజానికి ఈ నివేదిక ఇక్కడి సామాజిక వివక్షను దాని లోతుల్లోకి పోయి పరిశీలించినట్టు కనబడదు. ఆ పని చేసినట్టయితే ఇది మరింతగా తేటతెల్లమయ్యేది. రెండు రోజులక్రితం బడి పిల్లల్ని ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ చానెళ్ల ద్వారా 'పరీక్షా పర్ చర్చా' నిర్వహించినప్పుడు దాన్ని వీక్షించడానికి హిమాచల్‌ప్రదేశ్‌లోని ఒక పాఠశాల కమిటీ అధ్యక్షుడి ఇంట్లో గ్రామ పంచాయతీ టెలివిజన్ ఏర్పాటు చేస్తే ఆధిపత్య కులాల పిల్లల్ని లోపలా, దళిత కులాల పిల్లల్ని వెలుపల దూరంగా గుర్రాలు కట్టే స్థలంలో కూర్చోబెట్టారని మీడియాలో కథనాలొచ్చాయి. గుజరాత్‌లోని పాటన్ జిల్లాలో తమకు దక్కాల్సిన భూమికి పట్టాల్వీడంలో జిల్లా యంత్రాంగం జాప్యం చేస్తున్నదని విసిగి ఒక దళిత కార్యకర్త ఆత్మాహుతికి పాల్పడ్డాడు. 2011నాటి జనాభా గణనలో వెల్లడైన సాంఘికార్థిక స్థితిగతుల ప్రకారం దేశంలో 67 శాతం దళిత కుటుంబాలకు సొంతంగా భూమి లేదు. ఆదివాసీల్లో ఈ శాతం మరింత అధికం. భూమి మీద హక్కు లేనప్పుడు ఇతర హక్కులు కూడా వారికి దక్కవు. కనుకనే ఆ వర్గాలు కనీస సదుపాయాలకు సైతం దూరంగా ఉంటున్నాయి. ప్రభుత్వాలు ఆర్భాటంగా ప్రారంభించే పథకాలు వారికి సక్రమంగా చేరడం లేదు. ఈ అసమానత ప్రభావం ఆ కులాల్లోని బాలికలు, మహిళల విషయంలో మరింత ఎక్కువగా ఉంటున్నది. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన లక్ష్యాల సాధనలో కాస్తయినా పురోగతి కనబడకపోవడానికి కారణం ప్రభుత్వాలన్నీ భూ పంపిణీని నిర్లక్ష్యం చేయడమే. నీరవ్ మోదీ లాంటివాడు పరిశ్రమ పెడతామంటే ఎకరాలకు ఎకరాలు సంతర్పణ చేయడానికి సిద్ధపడే ప్రభుత్వాలు దళిత కుటుంబాలకు ఒకటి రెండెకరాల భూమిని ఇవ్వలేకపోతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కాయకష్టం తప్ప మరేమీ లేని ఆ కులాల సామాజికాభివృద్ధి సాధ్యపడేదెలా? ఐక్యరాజ్యసమితి లక్ష్య నిర్దేశం చేయడం, వాటిని సాధిస్తామని పాలకులు ప్రతినబూనడం చూడటానికి బాగానే ఉండొచ్చు. కానీ మౌలిక సమస్యల జోలికి పోనంతకాలమూ ఫలితాలు వెక్కిరిస్తూనే ఉంటాయి. మిగిలిన వ్యవధిలోనైనా ఎంతో కొంత సాధించాలంటే అందుకు నిర్దిష్ట కార్యాచరణ అవసరమని పాలకులు గుర్తించాలి.

> సగంమంది మహిళలు వెనక పట్టునే ఉంటున్న సమాజం ఎప్పటికీ ముందడుగు వేయలేదు.
>
> – నాన్సీ పెలోసి
> అమెరికన్ రాజకీయ నేత

గ్రహం అనుగ్రహం

శ్రీ హేవిళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు ఫాల్గుణ మాసం, తిథి శు.షష్ఠి రా.1.34 వరకు, తదుపరి సప్తమి, నక్షత్రం అశ్వని ప.12.21 వరకు, తదుపరి భరణి, వర్జ్యం ఉ.8.24 నుంచి 10.01 వరకు, తిరిగి రా.9.40 నుంచి 11.12 వరకు, దుర్ముహూర్తం ప.11.48 నుంచి 12.35 వరకు, అమృతఘడియలు ఉ.5.17 నుంచి 6.50 వరకు.

సూర్యోదయం : 6.29
సూర్యాస్తమయం : 5.59
రాహుకాలం : ప 12.00 నుంచి 1.30 వరకు
యమగండం : ఉ.7.30 నుంచి 9.00 వరకు



నమాజ్ వేళలు

ఫజర్ : 5.27
జొహార్ : 12.30
అసర్ : 4.43
మగ్రీబ్ : 6.20
ఇషా : 7.33

నాయకన్ తమిళనాడి పడతారా?

టీఎస్ సుధీర్

తమిళ చలనచిత్ర రంగంలో ఎంతో నిజాయితీ కలిగిన నిర్మాతగా కమల్‌కు ఖ్యాతి ఉంది. అయితే తమిళ ఎన్నికల రంగం అంతా అవినీతిమయం. ఇప్పటిదాకా జరిగిన చాలా ఎన్నికలలో ఓట్లకు డబ్బు వెదజల్లిన ఘనత ఉంది. దీనికి భిన్నమైన వ్యవస్థను ఇస్తానని కమల్ చెబుతున్నారు. ఇప్పుడు తలెత్తే ప్రశ్న ఏమిటంటే, డబ్బులు ఇవ్వనని చెబుతున్న కమల్ పార్టీకి తమిళ ఓట్లు పడతాయా? లేకపోతే ఓటుకు నాలుగువేల రూపాయల వంతున పంచే సంప్రదాయక పార్టీలకే మళ్లీ తమిళులు ఓట్లు కుమ్మరిస్తారా?

సెప్టెంబర్ 22, 1921న మహాత్మాగాంధీ పూర్తిగా మారిపోయారు. తలపాగా సహా తన గుజరాతీ వస్త్రధారణ మొత్తం ఆయన ఆరోజు వదిలిపెట్టేశారు. ఒక అంగవస్త్రం, పైగుడ్డ ధరించారు. ఇలాంటి వస్త్రధారణలోకి మారాలని అంతకు ముందు పలుమార్లు గాంధీజీ ఆలోచించినప్పటికీ, అంతిమంగా మద్రాస్ నుంచి మధురై (అప్పుడు మధుర అనేవారు)కు రైలులో ప్రయాణిస్తున్నప్పుడే తుది నిర్ణయానికి వచ్చారు. ఆయన మారాలని భావించిన వేషధారణతోనే వెస్ట్ మాసీ స్ట్రీట్‌లోని 251 ఏ నంబర్ ఇల్లు మొదటి ఫ్లోర్‌లోని తన గది నుంచి ఆ ఉదయం ప్రత్యక్షమయ్యారు. తన 'కొత్త' దుస్తులతోనే గాంధీజీ రామనాథపురం బయలుదేరారు. ఆ వేష ధారణలో ప్రజలు మొదటిసారి ఎక్కడైతే చూశారో, అక్కడే ఇప్పుడు గాంధీజీ శిలావిగ్రహం ఉంది. 'మహాత్మాగాంధీ సంకలిత రచనలు' పుస్తకంలో ఈ ఉదంతాన్ని ఆయన నమోదు చేశారు కూడా.

అక్కడ నుంచి 2018 సంవత్సరానికి వద్దాం. గాంధీజీ జీవితం, ఉద్యమాలతో బహుధా ఉత్తేజితుడైన ఒక వ్యక్తి ఆయన వలెనే చెన్నై నుంచి మధురైకు ప్రయాణమవుతున్నారు. తనకు ప్రేరణగా నిలిచిన గాంధీజీ వలెనే నటుడు కమల్ హాసన్ కూడా తన సినిమా నటుడి అవతారాన్ని త్యజిస్తున్నారు. సినీ తళుకు బెళుకు వేషం నుంచి ఆ మధురైలోనే రాజకీయ నాయకుడి వేషధారణలోకి మారుతున్నారు. గాంధీజీ అడుగుజాడలలోనే ఫిబ్రవరి 21న రామనాథపురం బయలుదేరుతున్నారు కూడా.

కమల్‌లో కలాంను చూస్తున్న ప్రజలు

ఇది కూడా కమల్ సినిమాలలో మాదిరిగానే పటిష్టంగా కూర్చిన బలమైన సన్నివేశం వంటిదే కాగలదు. నిజానికి ఇదేమీ ఆశ్చర్యం కలిగించేది కాదు. సృజనాత్మక కళాకారునిగా రూపం ప్రాధాన్యం ఎలాంటిదో కమల్‌కు బాగా తెలుసు. బుధవారం సాయంత్రం తన రాజకీయ పార్టీ సిద్ధాంతం ఏమిటో చెప్పడానికి ఇలాంటి సమాంతర వేషధారణ అవసరమన్న సంగతి కూడా ఆయనకు తెలుసు. మధురైలో అడుగు పెడితే ఇప్పుడు ఆ నగరం కమల్ సొంతమైనట్టు ఉంది. కమల్‌లో ఏపీజే అబ్దుల్ కలాంను చూసుకుంటున్న అభిమానులు ఏర్పాటు చేసిన పోస్టర్లతో నగరం నిండి ఉంది. ఇంకొన్ని పోస్టర్లలో 1992లో ఆయన నటించిన 'దేవర్ మగన్'ను గుర్తు చేస్తూ ముద్రించిన పోస్టర్లు కనిపిస్తున్నాయి. కొన్ని పోస్టర్లు కమల్‌ను తమిళ మహాకవి సుబ్రహ్మణ్య భారతితో పోల్చి చూపుతున్నాయి. ఇంకొన్ని పోస్టర్లు ఆయనను 'ద్రవిడ కమల్' అని పేర్కొంటున్నాయి. తమిళనాడు రాజకీయాలలో కోలీవుడ్ ప్రభావానికి తగ్గట్టుగానే సభ ఏర్పాట్లన్నీ సినిమా పంథాలోనే ఉన్నాయి.

ఇటీవలనే రాజకీయాలలోకి వస్తున్నట్టు ప్రకటించిన రజనీకాంత్‌కీ, తనకీ మధ్య పోటీలో తన బలమే తక్కువన్న వాస్తవం కమల్‌కు తెలుసు. రజనీకాంత్ వలే కమల్ మాస్ వర్గాల నాయకుడు కాదు. కమల్ ఒకింత పై తరగతి వర్గం అభిమానించే కళాకారుడనీ, గ్రామీణ ప్రాంత ప్రజానీకానికి అందని మేధావి అని ఒక అభిప్రాయం ఉంది. అలాంటి అభిప్రాయాన్ని తటస్థం చేయడానికి మధురై సభ కమల్‌కు అవకాశం కల్పిస్తున్నది. తన రాజకీయ ప్రవేశం గురించి, పార్టీ గురించి ప్రకటించడానికి ఆయన మధురైను జాగ్రత్తగానే ఎంచుకున్నారు. ఎందుకంటే అది జల్లికట్టు క్రీడ జరిగే ప్రాంతాలలో ఒకటి. అంటే ఎద్దులను లొంగదీసుకునే క్రీడను అభిమానించే ప్రాంతం. 'విరుమాండి' అనే చలనచిత్రంలో కమల్‌ది కథానాయకుని పాత్ర. అది ఎద్దును లొంగదీసుకునే పాత్రే కూడా. 2004లో వచ్చిన ఆ చిత్రం మధురై ప్రాంతంలో ఆయనకు ఎంతో ఆదరణను తెచ్చి పెట్టింది. జల్లికట్టు క్రీడకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు నిరసనగా 2017లో మెరీనాలో జరిగిన ఆందోళనకు మద్దతుగా, ఆ క్రీడ మీద నిషేధం ఎత్తివేయాలంటూ మొదట బయటకు వచ్చిన సినీ ప్రముఖుడు కమల్. 'మీరు జల్లికట్టును నిషేధిస్తే తరువాత బిర్యానీని కూడా అలాగే నిషేధించాలి' అని ఆయన అన్నారు. ఆ సినిమాలో నటన, మెరీనా ఉద్యమంలోకి రావడం రెండూ కూడా ఆయన కొత్త పార్టీకి శుభ సంకేతాలవుతాయని ఎదురు చూస్తున్నారు.

తనదైన ముద్ర వేయగలరా?

ప్రత్యేక ముద్ర, తనదైన గుర్తింపు కోసం చూసే వారికి మధురై సంస్కృతి సరైన నేపథ్యాన్ని కూడా అందిస్తుంది. మద్రాస్ కంటే మధురై మరింత తమిళ సంస్కృతితో ఉంటుంది. అందుకే తన వాగ్ధాటితో అక్కడి ప్రజలను సమ్మోహనం చేయడం సాధ్యమని కమల్ ఆశించవచ్చు. ఈ విషయంలో కమల్‌తో పోలిస్తే రజనీకాంత్‌కు కొంత ప్రతికూలత ఉంది. తాను కూడా నిజమైన తమిళుడనేనని చెప్పుకుంటున్నప్పటికీ, రజనీకాంత్ పొరుగున ఉన్న కర్ణాటకలో పుట్టిన మరాఠీయేనంటూ ఎదురుదాడి తప్పదు. రాజకీయ పార్టీ ఏర్పాటుకు రంగం సిద్ధమవుతూ ఉండవచ్చు. ఇందుకు మీదు కట్టి ఉండవచ్చు. కానీ రాజకీయ రంగం మీద కమల్ తనదైన ముద్ర వేయగలరా అనేది మాత్రం ఆయన చెప్పే అంశం మీద ఆధారపడి ఉంటుంది. ఇంతవరకు ఆయన మంచి విమర్శకుడిగా కనిపించారు. అన్నాడీఎంకే పాలనలోని దోషాల గురించే మాట్లాడారు. అయితే కొత్త సీసాలో పాత సారా చందంగా ఉంటే మిగతా రాజకీయులకీ ఆయనకీ తేడా ఉండదు. ఒక వస్తువు మీద అతికించిన కాగితం కొత్తగా ఉన్నంత మాత్రానే దానిని కొనుగోలు చేయరు. ఒకసారి దానికేసి చూస్తారు. అంతవరకే. ఆయన ప్రతిపాదించే పరిష్కారాలు అటు అన్నా డీఎంకే, ఇటు డీఎంకే చూపించే పరిష్కారాల కంటే భిన్నంగా ఉంటేనే కమల్ పట్ల సానుకూలత ఏర్పడుతుంది.

ఇంతవరకు కమల్ వ్యవహార శైలిని చూస్తే, ఆయన మంచి వ్యక్తుల వైపు మొగ్గుతున్నాడనే అనిపిస్తుంది. ఆయన 'మరో కలాం' కావాలంటూ మధురైలో పోస్టర్లు వెలసినా, భారత మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్ టీఎన్ శేషన్‌తో సమావేశమైనా కమల్ సరైన పంథాలోనే ఉన్నారని భావించేటట్టు చేస్తున్నారు. అలాగే ఆలోచించే రాజకీయవేత్తగా కూడా ఆయన మాట్లాడుతున్నారు. ఒక సాంకేతిక నిపుణుడి వలే ఆయన నీట్, పర్యావరణం వంటి అంశాల గురించి కూడా ప్రస్తావిస్తున్నారు.

తన రాజకీయ సరళి ద్రవిడ రాజకీయ మూసలోనే ఉంటుందని కమల్ చెప్పేశారు. దానికి హేతుబద్ధతను జోడిస్తే మరింత విజయవంతంగా ఉంటుంది. ఇక్కడే ఒక ప్రశ్న ఉత్పన్నమవుతుంది. అసలైన ద్రవిడ పార్టీ డీఎంకే ఉంది. దానికి కార్యకర్తలు, మందీ మార్బలం ఉంది. స్టాలిన్ అనే నేత కూడా ఉన్నారు. అలాంటప్పుడు ప్రజలు కమల్‌ను ఎందుకు ఎంచుకుంటారు? కాబట్టి ఇప్పుడు కమల్ ఎదుట ఉన్న సవాలు ఏమిటంటే, తాను కూడా ద్రవిడ రాజకీయ తానులో ముక్కనేనని చెబుతున్నప్పుడు, తన సేవలు ఎంత నాణ్యంగా ఉండబోతున్నాయో, ఉన్నతంగా ఉండబోతున్నాయో ఆయన స్పష్టం చేయాలి.

నిజానికి డీఎంకే, అన్నా డీఎంకేలకు ఉన్న ఓటర్లు భిన్నమైనవారు. అన్నా డీఎంకేలో కనిపించే ఓటర్లంతా ప్రధానంగా డీఎంకే వ్యతిరేకులు, కరుణానిధి వ్యతిరేకులే. ఇక డీఎంకే ఓటర్లు రెండు రకాలు. ఒక రకం డీఎంకే సిద్ధాంతానికి నిబద్ధులు. రెండో రకం–కరుణానిధి వక్తృత్వానికి సమ్మోహితులై ఓట్లు వేసేవారు. ఇందులో ఈ రెండో తరహా ఓటర్లు కమల్ వైపు ఆకర్షితులు కావచ్చు. ఎందుకంటే కరుణానిధి కుమారుడు స్టాలిన్ తండ్రి వలే రాజకీయోపన్యాసాన్ని కవితాత్మకంగా ఆవిష్కరించలేరు. అయితే అన్నా డీఎంకే ఓటరు కమల్ పట్ల మొగ్గు చూపగలరా? ఈ పార్టీకి పడే ఓట్లు మూడు రకాలుగా చీలిపోయి ఉన్నాయి. అవి– ఎడప్పాడి పళనిస్వామి శిబిరం ఓటర్లు, ఒ. పన్నీ ర్‌సెల్వం శిబిరం ఓట్లు, టీటీవీ దినకరన్ పట్ల మొగ్గు చూపే ఓటర్లు. డీఎంకే ఓటర్ల వలే కాకుండా అన్నా డీఎంకే ఓటర్లు దైవభక్తులు. వారి నాయ కురాలు జయలలిత మాదిరిగానే వారు కూడా ప్రేరణ కోసం ఆలయాలను దర్శిస్తారు. జయ నాయకత్వంలో ఆ పార్టీలోని ద్రవిడ వర్ణం పలచబడింది. అలాగే ఆ పార్టీ నాయకులకు మూఢ నమ్మకాలు ఉన్నాయని ప్రతీతి. మంచి ముహూర్తం చూసి మాత్రమే వారు కార్యక్రమాలు చేపడతారు. కానీ అన్నాడీఎంకే ఓటు బ్యాంకును తన వైపు తిప్పుకోవాలంటే కమల్ హేతువాద దృక్పథం పెద్ద అడ్డంకి అవుతుంది. రజనీకాంత్ పరిస్థితి వేరు. ఆయన అన్నా డీఎంకే కార్యకర్తలు, నేతల మాదిరిగా దైవభక్తుడు. కాబట్టి ఆ పార్టీ ఓట్లలో ఆయన తన వాటాను తెచ్చుకోగలరు.

కమల్‌కు పట్టం కడతారా?

కమల్ హాసన్ రాష్ట్రానికి ఏమి ఇస్తానని చెబుతున్నారో సుస్పష్టం. అది పారదర్శకమైన, అవినీతి రహితమైన, కుల రహితమైన, మత రహితమైన ప్రత్యామ్నాయం ఇస్తానని చెబుతున్నారు. తమిళ చలనచిత్ర రంగంలో ఎంతో నిజాయితీ కలిగిన నిర్మాతగా కమల్‌కు ఖ్యాతి ఉంది. అయితే తమిళ ఎన్నికల రంగం అంతా అవినీతిమయం. ఇప్పటిదాకా జరిగిన చాలా ఎన్నికలలో ఓట్లకు డబ్బు వెదజల్లిన ఘనత ఉంది. దీనికి భిన్నమైన వ్యవస్థను ఇస్తానని కమల్ చెబుతున్నారు. ఇప్పుడు తలెత్తే ప్రశ్న ఏమిటంటే, తమిళ ఓట్లు డబ్బులు ఇవ్వని కమల్ పార్టీకి పడతాయా? లేకపోతే ఓటుకు నాలుగువేల రూపాయల వంతున పంచే సంప్రదాయక పార్టీలకే మళ్లీ తమిళులు ఓట్లు కుమ్మరిస్తారా?

రజనీకాంత్ వలెనే కమల్‌హాసన్‌తో వచ్చిన సమస్య ఏమిటంటే, ఆయనది కూడా ఏకపాత్రాభినయం. తన పార్టీ వామపక్షాలతో స్నేహపూర్వక షరతులతో కూడి ఉండే కేంద్రీకృత పార్టీ అని కమల్ చెబుతున్నారు. కానీ వామపక్షాలు ఎన్నికల వ్యవహారంలో ఇప్పుడు అంత ప్రాధాన్యం ఉన్నవి కాదు. ఈ రెండు పార్టీలు దగ్గరవుతాయా? తన రాజకీయ పార్టీ రంగు నలుపు అని కమల్ చెబుతున్నారు. కానీ రజనీ పార్టీని చూడబోతే కాషాయ ఛాయలో ఉండేటట్టు కనిపిస్తున్నది. అది బీజేపీని సంకేతిస్తుంది. ఇప్పటికే రజనీకాంత్, విజయ్‌కాంత్, కరుణానిధి వంటి తమిళ నాయకులను కలుసుకుని ఆ ఒక్క విషయంలో తను ఎంతో భిన్నమైన వ్యక్తినని ఇప్పటికే కమల్ నిరూపించుకున్నారు. ఇలాంటి రాజకీయ మర్యాదలు తమిళనాట కనిపించవు. కరుణానిధి, ఎంజీఆర్‌కు ఉన్న తీవ్ర వైషమ్యాలే ఇందుకు కారణం. అదే వైషమ్యం తరువాత జయలలితతో కూడా కరుణానిధి కొనసాగించారు. తన రాజకీయోపన్యాసంలో కమల్ నాగరికతను ధ్వనింపచేయగలిగితే ఆయన తమిళుల హృదయాలను గెలుచుకోగలరు.

వ్యాసకర్త సీనియర్ జర్నలిస్టు

చరిష్మాకు మారుపేరు వైఎస్ జగన్

కొమ్మినేని శ్రీనివాసరావుతో సీనియర్ కాంగ్రెస్ నేత టి. సుబ్బరామిరెడ్డి

మనసులో మాట

ఏపీ రాజకీయాల్లో వైఎస్ జగన్‌కి ఉన్నంత ప్రజాకర్షక శక్తి మరెవ్వరికీ లేదని, అంత చిన్నవయసులో ఆయనకు పోటీ రాగలిగేవారు కనిపించడం లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కళాబంధు టి. సుబ్బరామిరెడ్డి పేర్కొన్నారు. హాయిగా ఏసీ రూముల్లో కూర్చుని వచ్చిన వారితో మాట్లాడి పంపించడం పద్ధతిగా ఉన్న ఈ రోజుల్లో, ప్రజల హృదయాలను స్పర్శించడానికి జగన్ పాదయాత్ర చేస్తున్నారని, ఏది బాగుంది. ప్రజలకు ఏది కావాలంటున్నారు అని తెలుసుకోవడానికి వెళుతున్నారని ప్రశంసించారు. ప్రత్యేక హోదాపై వైఎస్ జగన్ గట్టిగా పట్టు పట్టారు కాబట్టే ప్రజల్లో ఆయనపై అభిమానం పెరుగుతోందన్నారు. పవన్ కల్యాణ్‌తో సహా ఎవరైనా సరే ప్రత్యేక హోదాపై అంత గట్టిగా పట్టుపడితేనే అది వారికి కూడా ప్లస్ పాయింట్ అవుతుందంటున్న టి. సుబ్బరామిరెడ్డి అభిప్రాయాలు ఆయన మాటల్లోనే...

ఎక్కడ మీడియా అలర్ట్‌గా ఉందంటే అక్కడ మీరు ఉంటారని ప్రతీతి. నిజమేనా?

దాంట్లో ఏమీ తప్పు లేదు. ఇంట్లో కూర్చుంటే ఫొటో రాదు కదా. మనిషిలో చురుకుదనం, కార్యాచరణ ఉంటేనే ప్రచారం కూడా జరుగుతుంది. ఆదివారం కదా అని ఇంట్లోనే కూర్చుని ఉంటే మీకు ఇలా ఇంటర్వ్యూ ఇచ్చేవాడిని కాను కదా. ఆ చురుకుదనమే ఉంటేనే ఏదయినా వస్తుంది.

ఇద్దరు సీఎంల మధ్యలో మీరు తల పెట్టేస్తారని మీడియాలో ప్రచారం ఉంది. నిజమేనా?

ముఖ్యమంత్రి పక్కన లేకుంటే మన ఫొటో ఎందుకేస్తారు ఎవరైనా? 35 ఏళ్ల క్రితం అనుకుంటాను. అక్కినేని నాగేశ్వరరావు మా ఇంటికివచ్చారు. ఏదో పేపర్లో నాదీ, ఎన్టీఆర్, ఏఎన్నార్, ఎంజీఆర్ ఫొటో కలిసి వచ్చింది. ఏమండీ రెడ్డిగారూ, దిస్ ఈజ్ టూమచ్. మీ ఫొటో ఏమిటి మా మధ్యలో వచ్చింది అనేశారు. సరదాగానే అనుకోండి. నేను వేయించుకున్నాను లేండి అనేశాను.

ఎన్టీఆర్, ఏఎన్నార్‌కు పెద్దగా పొసిగేది కాదంటారు నిజమేనా?

పైకి అలా కనిపించినా వాళ్లిద్దరికీ పరస్పర గౌరవం ఉండేది. ఇద్దరూ గొప్ప వ్యక్తులు. గొప్ప క్వాలిటీ ఉన్న వారు. కాని మనిషిలో బలహీనతలు తప్పవు కదా. ఎక్కడో ఒక చోట ఘర్షణ వచ్చేది. స్టూడియో అభివృద్ధి కోసం ప్రభుత్వం అక్కినేనికి స్థలం ఇస్తే వాణిజ్య ప్రయోజనాలకు ఉపయోగిస్తున్నారనే విషయంలో కాస్త ఘర్షణ ఏర్పడింది ఇద్దరికీ. స్నేహితుడిగా ఉండి కూడా ఇలా చేశాడే అని ఏఎన్నార్ బాధపడేవారు. కాని అది గతం అయిపోయింది. మళ్లీ ఇద్దరూ కలిసిపోయారు.

మీకు బాగా నచ్చిన ముఖ్యమంత్రి ఎవరు?

నాకు తెలిసిన ముఖ్యమంత్రుల్లో చెన్నారెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, పీవీ నరసింహారావులతో నాకు చాలా సన్నిహిత సంబంధాలు ఉండేవి. ఇక వైఎస్సార్ అయితే గ్రేట్ సోల్. స్నేహితులకు, స్నేహానికి ప్రాణం ఇచ్చేవారు. ఢిల్లీకి ఎప్పుడొచ్చినా మా ఇంట్లోనే భోంచేసి వెళ్లేవారు. ఆయన భోజనానికి వచ్చినప్పుడు కూడా ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ చైర్మన్‌ని, ప్రధానమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శిని ఇలా ఉన్నతాధికారులను కూడా ఆహ్వానించి వైఎస్‌కి పరిచయం చేసి రాష్ట్రానికి మీరు సహాయం చేయాలని అని చెప్పేవాడిని. తెలుగు సీఎంలలో వైఎస్సార్ నాకు అత్యంత సన్నిహితుడు.

కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలతో సమాన సంబంధాలు ఎలా నిర్వహించగలిగారు?

1983లో ఎన్టీఆర్ పార్టీ పెడుతున్నప్పుడే నన్ను పిలిచి 'రెడ్డిగారూ పార్టీ పెడుతున్నాం. మీరు రావాలి. పార్టీలో చేరాలి' అని ఆహ్వానించారు. 'కానీ మీరు నాకు చాలా క్లోజ్ కదా పార్టీలో చేరితే మిమ్మల్ని బాస్‌గా ట్రీట్ చేయాల్సి ఉంటుంది. అది నాకిష్టం లేదు. పైగా నేను రాజకీయాల్లోకి రాను' అని చెప్పాను. కానీ 1989లో రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు ఆయన్ని కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరా. జాతీయ పార్టీలో ఉండాలనేది నా కోరిక. పైగా నాకు స్థానిక రాజకీయాలపై ఆసక్తి లేదు. చేరినవెంటనే ఎంపీ టికెట్ ఇచ్చినట్లే ఇచ్చి లాగేశారు. దానికీ నేను బాధపడలేదు. తర్వాత టీటీడీ చైర్మన్‌ని చేశారు. 40 ఏళ్ల చిన్న వయస్సులోనే టీటీడీ చైర్మన్ కావడం నా జీవితంలోనే గొప్ప మలుపు. అదే సమయంలో తిరుపతిలో కాంగ్రెస్ జాతీయ ప్లీనరీ జరిగింది. దాదాపు పార్టీ నేతలందరితో పరిచయం అయింది. దైవనిర్ణయం అనుకున్నాను.

కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఇప్పుడెలా ఉందంటారు?

రాష్ట్ర విభజన విషయంలో రాంగ్ ట్రాక్‌లో పోయింది. అన్ని రాజకీయ పార్టీలూ కలిసి విభజన చేయాలని చెప్పాయి. దాన్ని కాంగ్రెస్ పరిగణనలోకి తీసుకుంది. అదే సమయంలో బీజేపీ తాను అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని విభజిస్తామని సవాలు విసిరింది. మనమెందుకు ఇక మౌనంగా ఉండాలని కాంగ్రెస్ నాయకత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కానీ విభజించినప్పటికీ హైదరాబాద్ లేని ఏపీకి వీలైనంత సహాయం చేయాలని కూడా పార్టీ నిర్ణయించుకుంది. ప్రత్యేక హోదా ఇచ్చి సహకరిస్తామని కూడా చెప్పారు. కేంద్రంలో మళ్లీ మన ప్రభుత్వమే వస్తుంది కాబట్టి విభజన తర్వాత ఏపీని వీలైనంతగా అభివృద్ధి చేద్దామని అధినాయకత్వం భావించింది. కానీ ఫలితాలు అక్కడే తారుమారయ్యాయి. దెబ్బతిన్నాం.

కాంగ్రెస్ తన కొంప తానే కూల్చుకుందంటున్నారు నిజమేనా?

ఒక్కమాటలో చెబుతాను. అది డెస్టినీ. విధినిర్ణయం. దాన్ని అంగీకరించాల్సిందే. ఇంతకుమించి ఏమీ చేయలేం కూడా. కానీ పరిస్థితులు మారతాయని నమ్మకం ఉంది.

వైఎస్ జగన్ పాదయాత్రపై మీ అభిప్రాయం?

చూస్తున్నాం కదా. పాదయాత్రలు ఎవరు చేస్తారు ఈరోజుల్లో. ఇప్పుడలా ఎవరు నడుస్తారు. హాయిగా ఏసీ రూముల్లో కూర్చుని వచ్చిన వారితో మాట్లాడి పంపించడం ఒక పద్ధతి. ప్రజల హృదయాలను స్పర్శించడానికి జగన్ పాదయాత్ర చేస్తున్నారు. ఏది బాగుంది. ప్రజలు ఏది కావాలంటున్నారు అని తెలుసుకోవడానికి వెళుతున్నారాయన. అది చేసిన వాడే గొప్పవాడు. కాని అది అంత సులభం కాదు.

వైఎస్ జగన్ సీఎం అయ్యే అవకాశం ఉందా? మీరేమనుకుంటున్నారు?

జగన్, రాహుల్ గాంధీ.. ఇప్పుడు వాళ్లనెవరు ఆపగలరు? ఆయన వయస్సులో రాహుల్ గాంధీకున్నంత చరిష్మా ఎవరికుంది? అలాగే జగన్‌కి కూడా అంత చిన్న వయసులో ఆ ప్రజాకర్షక శక్తి ఎవరికుందో చూపండి మరి. ఆ ఏజ్‌లో ఎవరు ఆయనకు పోటీ రాగలరు? అలాగే మోదీ వయస్సు ఇప్పుడు 68 ఏళ్లు. రాహుల్‌కు 46 ఏళ్లు. పైగా ప్రజాకర్షణ బాగా ఉన్న వ్యక్తి. భవిష్యత్తు వీళ్లది కాక మరెవరిదవుతుంది?

మెజార్టీ ఎమ్మెల్యేలు జగన్‌వైపు ఉన్నా, సీఎం పదవిని తనకు ఎందుకివ్వలేదు?

జాతీయ రాజకీయాల్లో కమ్యూనిస్టులతో సహా ఏ పార్టీ అయినా సరే మెజారిటీ సభ్యులు ఎవరిని సూచిస్తున్నారు అన్నది నాయకత్వ ఎంపికకు కొలమానంగా ఉండదు. పశ్చిమబెంగాల్‌లో మెజారిటీ సభ్యుల అభిప్రాయం బట్టి జ్యోతిబసుకు అవకాశం ఇవ్వలేదు. కాంగ్రెస్ పార్టీలో కూడా ముందునుంచి ఉన్న సంప్రదాయం ఇదే. 2004లో వైఎస్ నాయకత్వంలో ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ అద్భుత విజయం సాధించింది. కాని ఆయనే మా సీఎం అభ్యర్థి అని కాంగ్రెస్ ప్రకటించలేదు కదా. 99 శాతం మంది ఎమ్మెల్యేలు ఆయనే సీఎం కావాలని కూడా చెప్పేవారు. కానీ పార్టీ అధిష్టానం సిస్టమ్ ప్రకారమే వెళ్లింది. జాతీయ స్థాయిలో చర్చలు జరిపి, వాటిని మళ్లీ కిందికి పంపి వారి అభిప్రాయాలు తెలుసుకున్న తర్వాతే తుది నిర్ణయం ప్రకటించింది.

సినిమా రంగంలోకి ఎలా వచ్చారు?

మా చిన్నాయన టీవీ రమణారెడ్డి ఫిల్మ్ యాక్టర్‌గా ఉండేవారు. ఆయన ద్వారా నాకు సినీనటులు పరిచయం అయ్యారు. అక్కినేని నాకు చాలా సన్నిహితులు. తర్వాత దేశంలోనే ఉత్తమ సినిమా థియేటర్లను కట్టాను. మహేశ్వరి పరమేశ్వరి థియేటర్లు. ఇవి కట్టిన తర్వాతే నిర్మాతనయ్యాను. పైగా కళాకారులంటే నాకు ఎంతో అభిమానం. నా పాలసీ ఒకటే. ఇతరులకు సన్మానం చేయించి పదిమందిని సంతోషపెట్టడం నాకిష్టం.

పవన్ రాజకీయాల్లో సక్సెస్ అవుతారా?

పవన్ చాలా పలుకుబడి ఉన్న వ్యక్తి. పైగా నిజాయితీపరుడు. ఆయన ఇప్పుడు ఫోకస్ చేస్తున్న ప్రత్యేక హోదా విషయాన్ని ఇలాగే ముందుకు తీసుకుపోతే చాలా పేరు వస్తుంది. ప్రత్యేక హోదాపై వైఎస్ జగన్ గట్టిగా పట్టు పట్టారు. పవన్ కూడా అలాగే పట్టుబడితే కచ్చితంగా తనకు అది ప్లస్ పాయింట్ అవుతుంది.

(ఇంటర్వ్యూ పూర్తి పాఠం కింది లింకుల్లో..)
https://goo.gl/FXNdaE / https://goo.gl/Xwky2K

తుపాకుల రాజ్యం



ఆటవస్తువులా
అందంగా ఉంటుంది
మృత్యుగీతాన్ని రచించే
ముదనష్టపు లేఖిని

దానికి తెలియదు
తానెప్పుడు పేలుతుందో!
ట్రిగ్గర్‌కేం తెలుసు
ఏ వేళ్లు ఎప్పుడు నొక్కుతాయో!

ఎక్కడో ఉందనుకుంటాం
మృత్యువు
కోట్లాది జేబుల్లో
నక్కి కూర్చుంటుంది
అమెరికా
ఒక సుందర మరణాల వాటిక

క్షణంలో ప్రాణచరిత్ర పరిసమాప్తం
చీకటి గొట్టంలోంచి
త్రుటిలో
రేపటి జీవనకాంక్షలు నేలమట్టం

తెల్లగా ఉంటారు
లోపలంతా నలుపు
చిరునవ్వులుంటాయి
పువ్వులు కావు

బుల్లెట్ సైజు
కన్నీటి బొట్టంత
సృష్టించే తుఫాను
మనిషి ఊపిరంత

డబ్బు పక్కనే విలయం
వ్యవస్థగా కనిపించే అవ్యవస్థ
సంస్కృతికి శక్తి చాలని దుష్కృతి

అది తుపాకులు నాటితే
మొలిచిన చెట్టు
ఫైలం బిడ్డా!
మనపిల్లల్ని
దానికిందికి వెళ్లనివ్వకండి
అది నీడకాదు
చీడ!

(అమెరికన్ పాఠశాలలో జరిగిన కాల్పుల్లో బలైన 17 మంది విద్యార్థులకు నివాళిగా)

– డాక్టర్ ఎన్. గోపి । మొబైల్ : 93910 28496

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును. టోల్ ఫ్రీ నం: 1800 270 1083


2 మి.లీ. అడ్రెనార్ ఇంజక్షన్ ఆర్డర్ ధర
రూ. 14.70
ఎంఆర్‌పీ
రూ. 189.95
వసూలు చేసింది
రూ. 5,318
ఔషధాలు, డిస్పోజబుల్స్, వైద్య పరీక్షలపై లాభాలు 1,700 శాతం

పైసా వసూల్..!

ఆసుపత్రుల అడ్డగోలు దోపిడీ

- ఎంఆర్‌పీని మించి ధరలు ముద్రించేలా తయారీదారులపై ఒత్తిళ్లు
- ఢిల్లీలోని నాలుగు ప్రముఖ ప్రైవేటు ఆసుపత్రుల బిల్లుల పరిశీలనలో వెల్లడి

న్యూఢిల్లీ: ప్రైవేటు ఆసుపత్రుల అడ్డగోలు దోపిడీని, నయా మెడికల్ మాఫియాను కళ్లకు గట్టే అధ్యయన మొకటి తాజాగా వెలుగుచూసింది. ఔషధాలు, వైద్య పరీక్షలు, డిస్పోజబుల్స్.. మొదలైనవాటిపై వందో, రెండొందలో కాదు.. దాదాపు 1700 శాతం లాభంగా పొందుతున్నట్లు ఇందులో తేలింది. ఉదాహరణకు 2 మి.లీ అడ్రెనార్ ఇంజెక్షన్ ఎంఆర్‌పీ రూ.189.95. కానీ బల్క్ ఆర్డర్లలో భాగంగా అది అసుపత్రులకు రూ. 14.70కే అందుతుంది. ఆ ఇంజెక్షన్‌కు ఆసుపత్రులు వసూలు చేస్తోంది ఎంతో తెలుసా?.. అక్షరాలా 5,318 రూపాయలు. దేశ రాజధాని ఢిల్లీలోని నాలుగు ప్రముఖ ఆసుపత్రుల్లో ఔషధ ధరల నిర్ధారణ సంస్థ(నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ– ఎన్‌పీపీఏ) జరిపిన పరిశీలనలో ఇలాంటి నిలువు దోపిడీ విధానాలెన్నో బయట పడ్డాయి. ఈ దోపిడీలో ఫార్మా కంపెనీల కన్నా ఆసుపత్రులే ఎక్కువ లబ్ధి పొందుతున్నాయి. అంతే కాకుండా, బల్క్ ఆర్డర్లు ఇస్తున్నాం కనుక.. గరిష్ట చిల్లర ధర(ఎమ్ఆర్పీ)ని అధికంగా ముద్రించాలంటూ ఔషధ తయారీ కంపెనీలపై ఆసుపత్రులు ఒత్తిడి తెస్తున్నట్లుగా కూడా తేలింది. ఆసుపత్రుల బిల్లులు అధికంగా ఉన్నాయంటూ ఇటీవల డెంగ్యూ, ఇతర వ్యాధులతో చనిపోయిన వారి కుటుంబ సభ్యులు వరస ఫిర్యాదులు చేసిన నేపథ్యంలో ఈ పరిశీలన చేపట్టారు.

ఎన్‌పీపీఏ పరిశీలనలో తేలిన ముఖ్యాంశాలు

- రోగుల బిల్లులో సుమారు సగ భాగం అయిన ఔషధాలు, డిస్పోజబుల్స్, వైద్య పరీక్షల వల్ల అధికంగా ప్రయోజనం పొందుతోంది వాటి తయారీదారులు కాదు..ప్రైవేట్ ఆసుపత్రులే.
- అత్యవసర, ప్రాణాపాయ రక్తపోటు చికిత్సలో వినియోగించే ఔషధాలపై సేకరించిన ధరలో రూ. 1,192 మేర మార్జిన్లు ఆర్జిస్తున్నాయి.
- టుడేసెఫ్ 1 గ్రామ్ ఇంజక్షన్‌కు రోగుల నుంచి రూ.860 వసూలు చేస్తుండగా, ఆసుపత్రులు కేవలం రూ. 40.32కే పొందుతున్నాయి. అంటే ఇక్కడ లాభం మార్జిన్ సుమారు 966 శాతం.
- స్టాప్‌కాక్, బీఐ వాల్వ్, జీఎస్–3040 లాంటి డిస్పోజబుల్ పరికరాలను రూ.5.77కే కొనుగోలు చేస్తూ 1700 శాతం లాభం పొందుతున్నాయి.
- ధరల నియంత్రణలోకి రాని ఔషధాలపై 160 నుంచి 1200 శాతం, నియంత్రణలోని ఔషధాలపై 115 నుంచి 350 శాతం మేర లాభాలు.
- ఔషధాలపై అధిక ధరలు ముద్రించడం వల్ల ఆసుపత్రుల్లోని ఫార్మసీలు నిబంధనలు ఉల్లంఘించకుండానే అయాచిత లాభం పొందుతున్నాయి. వాటిని బయట కొనుగోలు చేస్తే తక్కువ ధరకే లభిస్తాయి కానీ ఆసుపత్రులు రోగులకు ఆ అవకాశం ఇవ్వట్లేదు.
- తమ లాభాలు పోను ఆసుపత్రుల ఒత్తిళ్ల మేరకు ఔషధాల ధరలను తయారీదారులు కృత్రిమంగా పెంచుతున్నారు. దీని వల్ల రోగుల జేబులకు చిల్లు పడుతుండగా, ఆసుపత్రులు అధిక ప్రయోజనం పొందుతున్నాయి.
- పడక అద్దె, బిల్లులో స్పష్టంగా కనిపించే ఇతరత్రా వ్యయాల మాదిరిగా.. ఔషధాలు, డయాగ్నస్టిక్స్, డిస్పోజబుల్స్‌కు అయ్యే ఖర్చును ఎస్టిమేట్, ప్యాకేజీలో ఆసుపత్రులు చూపడం లేదు.
- డిస్పోజబుల్స్‌పై నియంత్రణ చట్టం లేనందున వాటి ఖర్చు మొత్తం బిల్లులో పదో వంతు, షెడ్యూల్డ్ ఔషధాల కన్నా రెట్టింపు అవుతోంది.
- రాష్ట్ర చట్టాలకు లోబడి ఉండే వైద్య పరీక్షల వాటా మొత్తం బిల్లులో 15 శాతంగా ఉంటోంది.
- వైద్యులు కూడా చవకైన షెడ్యూల్డ్ ఔషధాలను కాదని లాభాలు కురిపించే నాన్–షెడ్యూల్డ్ ఔషధాలనే సిఫార్సు చేస్తున్నారు.
- ఔషధాల ధరల కృత్రిమ పెంపు కేవలం ఈ నాలుగు ఆసుపత్రులకు పరిమితం కాలేదు. దేశ వ్యాప్తంగా చాలా ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఇదే తంతు నడుస్తోంది.

‘ఆయుష్మాన్ భారత్’ ప్రీమియం రూ.1,000!

న్యూఢిల్లీ: రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో కేంద్రం ప్రతిష్టాత్మకంగా తీసుకురాబోతున్న జాతీయ ఆరోగ్య పరిరక్షణ పథకం (ఎన్‌హెచ్‌పీఎస్) కింద బీమా కోసం ఒక్కో కుటుంబానికి ప్రీమియం రూ.900 నుంచి రూ.1,000 వరకు ఉండొచ్చని నీతి ఆయోగ్ తెలిపింది. ఈ మొత్తాన్ని కేంద్రం, రాష్ట్రాలు 6:4 నిష్పత్తిలో భరిస్తాయి. 10 కోట్ల పేద కుటుంబాలకు రూ.5 లక్షల విలువైన ఆరోగ్య బీమాను ఉచితంగా అందజేస్తామని కేంద్రం ఇటీవల తన బడ్జెట్‌లో పేర్కొనడం తెలిసిందే. దీనిపై మంగళవారం నిర్వహించిన సమావేశానికి త్రిపుర మినహా (ఎన్నికలు జరుగుతుండటంతో) అన్ని రాష్ట్రాల ప్రతినిధులు హాజరయ్యారని నీతి ఆయోగ్ అధికారి తెలిపారు.

కమల్‌హాసన్ పార్టీ ఆవిర్భావం నేడే

సాక్షి ప్రతినిధి, చెన్నై: ప్రముఖ నటుడు కమల్‌హాసన్ తమిళనాడులో తన రాజకీయ ప్రస్థానాన్ని బుధవారం ప్రారంభించనున్నారు. మదురైలో నిర్వహించనున్న భారీ బహిరంగసభలో కమల్ తన రాజకీయపార్టీ పేరును ప్రకటించి పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. మరోవైపు, మంగళవారం ఉదయం మదురై చేరుకున్న కమల్‌కు ఎయిర్‌పోర్టులో అభిమానుల నుంచి ఘనస్వాగతం లభించింది. కమల్ బుధవారం రామేశ్వరంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కుటుంబ సభ్యులను కలుసుకుని అక్కడి కలాం సమాధి వద్ద అంజలిఘటిస్తారు. తర్వాత సాయంత్రం మదురైలో నిర్వహించనున్న బహిరంగ సభలో పార్టీ పేరు, పతాకం, పార్టీ లక్ష్యాలను కమల్ ప్రకటిస్తారు. పార్టీ ఆవిర్భావ కార్యక్రమానికి ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ హాజరుకానున్నారు. పార్టీ ఏర్పాట్ల సన్నాహాల్లో భాగంగా ఇటీవల పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, కేరళ సీఎం విజయన్‌లను, డీఎంకే నేతలు కరుణానిధి, స్టాలిన్‌లతోపాటు రజనీకాంత్, విజయ్‌కాంత్‌లను కమల్ కలుసుకున్నారు.

నేపాల్‌లో కమ్యూనిస్ట్ పార్టీల విలీనం

కఠ్మాండు: నేపాల్‌లో రెండు ప్రధాన కమ్యూనిస్టు పార్టీలైన సీపీఎన్–యూఎంఎల్, సీపీఎన్–మావోయిస్టు సెంటర్ చారిత్రక విలీన ఒప్పందానికి అంగీకారం తెలిపాయి. దీంతో నేపాల్‌లో అతిపెద్ద రాజకీయ పార్టీ ఆవిర్భావానికి బాటలు పడినట్లయింది. నేపాల్ సార్వత్రిక, ప్రావిన్షియల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఈ కూటమి ఏకం కానుందని చాలా రోజులుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీనిని నిజం చేస్తూ ఇప్పుడు ఒప్పందం కుదిరింది. ఈ రెండు పార్టీలు విలీనం కావడంతో నేపాల్‌లో రాజకీయ స్థిరత్వానికి అవకాశం లభిస్తుందని, రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై ప్రభావం చూపుతుందని రాజకీయ నిపుణులు భావిస్తున్నారు. నేపాల్ ప్రధానమంత్రి కేపీ శర్మ ఓలీ నేతృత్వంలోని సీపీఎన్–యూఎంఎల్, మాజీ ప్రధాని ప్రచండ నేతృత్వంలోని సీపీఎన్–మావోయిస్టు సెంటర్ కలసి డిసెంబర్‌లో జరిగిన ఎన్నికల్లో పోటీ చేసిన సంగతి తెలిసిందే. 275 మంది సభ్యుల పార్లమెంట్‌లో ఈ కూటమి 174 స్థానాలను దక్కించుకుని అధికారాన్ని కైవసం చేసుకుంది.

మోదీజీ.. నీరవ్‌ను తీసుకురా: రాహుల్

షిల్లాంగ్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవినీతిలో చురుగ్గా పాల్గొంటోందని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ విమర్శించారు. బ్యాంకులను వేల కోట్లు మోసగించిన విజయ్ మాల్యా, నీరవ్ మోదీ లాంటి పారిశ్రామికవేత్తలు దేశం దాటిపోయేలా సహకరించిందని మండి పడ్డారు. త్వరలో ఎన్నికలు జరగబోయే మేఘాలయాలోని తురా, షిల్లాంగ్‌లో ఆయన మంగళవారం ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి, భద్రత కల్పించడానికి బదులు కేంద్రం నిరుద్యోగం, విద్వేషాలతో భయపెడుతోందని అన్నారు. ప్రధాని మోదీ విదేశీ పర్యటనకు వెళ్లినప్పుడు నీరవ్ మోదీని భారత్‌కు తిరిగి తీసుకురావాలని అందరి తరపున విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. కష్టపడి సంపాదించుకున్న డబ్బుని తిరిగి తెస్తే దేశమంతా ప్రభుత్వానికి రుణ పడి ఉంటుందని అన్నారు. ఫిబ్రవరి 27న జరిగే ఎన్నికల్లో బీజేపీకి గుణపాఠం చెప్పాలని మేఘాలయ ఓటర్లకు పిలుపునిచ్చారు.

మంగళవారం కర్ణాటకలోని హాసన్ జిల్లా శ్రావణ బెళగొళలో వింధ్యగిరిపై గోమటేశ్వరుడికి పసుపుతో మహా మస్తకాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం.

సీఎం సమక్షంలో నన్ను కొట్టారు

ఆప్ ఎమ్మెల్యేలు దాడి చేశారు: ఢిల్లీ సీఎస్ అన్షు ప్రకాశ్

- ప్రచార ప్రకటనలు విడుదల చేయాలని ఒత్తిడి తెచ్చారని ఆరోపణ
- నిరాధార నిందలు.. రేషన్ సరుకుల గురించే ఆయనను పిలిచాం: ఆప్
- లెఫ్టినెంట్ గవర్నర్ వద్ద ఐఏఎస్ సంఘాల నిరసన

ఢిల్లీ సీఎస్ ప్రకాశ్

రాజ్‌ఘాట్ వద్ద ఐఏఎస్ అధికారులు, సిబ్బంది కొవ్వొత్తుల ర్యాలీ

న్యూఢిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎమ్మెల్యేలు ఢిల్లీ ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో, సీఎం సమక్షంలోనే తనపై భౌతిక దాడికి పాల్పడ్డారని ఢిల్లీ ప్రధాన కార్యదర్శి (సీఎస్) అన్షు ప్రకాశ్ తీవ్ర ఆరోపణలు చేశారు. అయితే ఈ ఆరోపణలను ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కార్యాలయం ఖండించింది. ఆధారాల్లేకుండానే తమ ఎమ్మెల్యేలపై విపరీత నిందలు వేస్తున్నారని పేర్కొంది. మరోవైపు మొత్తం ఘటనపై నివేదిక ఇవ్వాల్సిందిగా ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ అనిల్ బైజల్‌ను కేంద్ర హోం శాఖ ఆదేశించింది.

అసలేం జరిగింది?

సీఎస్ అన్షు ప్రకాశ్ దాడిపై ఢిల్లీ ఉత్తర డీసీపీకి ఫిర్యాదు చేశారు. ‘సోమవారం రాత్రి 8.45 గంటలకు సీఎం సలహాదారు నాకు ఫోన్ చేసి అర్ధరాత్రి సీఎం నివాసంలో సమావేశానికి హాజరుకావాలని చెప్పారు. ఆప్ ప్రభుత్వ మూడేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా కొన్ని ప్రచార కార్యక్రమాలు, ప్రకటనల గురించి మాట్లాడేందుకు ఆ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. నేను సీఎం నివాసానికి వెళ్లేటప్పటికి అక్కడ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాతోపాటు మరో 11 మంది ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. నేను వెళ్లాక తలుపులు మూసి నన్ను ఎమ్మెల్యే అమానతుల్లా ఖాన్, మరో ఎమ్మెల్యే మధ్య కూర్చోబెట్టారు. ప్రచార ప్రకటనల విడుదలకు సంబంధించి ఎమ్మెల్యేల ప్రశ్నలకు సమాధానాలివ్వాల్సిందిగా సీఎం నన్ను ఆదేశించారు. నేను నిరాకరించడంతో నన్ను తప్పుడు కేసుల్లో ఇరికిస్తామని ఎమ్మెల్యేలు బెదిరించారు. నాకు ఇరువైపులా కూర్చున్న ఎమ్మెల్యేలు అకారణంగా నా తలపై కొట్టారు. నా కళ్లద్దాలు కూడా కింద పడిపోయాయి. నేను ఎలాగోలా అక్కడ నుంచి బయటపడగలిగాను’ అని సీఎస్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ సమయంలో అక్కడున్న అందరూ ముందుగానే కుట్ర పన్ని, పక్కా ప్రణాళికతో తనపై దాడి చేశారనీ, వారందరిపై చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులను కోరారు. తర్వాత లెఫ్టినెంట్ గవర్నర్‌ను కలసి ఈ విషయం ఆయనకు చెప్పానన్నారు.

ఖండించిన ఆప్..

మరోవైపు సీఎస్‌పై దాడి ఆరోపణలను ఆప్ ఖండించింది. తమ ప్రభుత్వంపై నిరాధారమైన, విపరీత నిందలు వేస్తున్నారని ముఖ్యమంత్రి కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. ఢిల్లీలో రేషన్ సరుకులు సరిగ్గా అందడం లేదని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తుండటంతో దానిపై మాట్లాడేందుకే సీఎస్‌ను పిలిచామంది. ప్రచార కార్యక్రమాల గురించి మాట్లాడేందుకు ఆయనను పిలిచామనడం అబద్ధమని ఆప్ అంటోంది. ఎమ్మెల్యే అజయ్ దత్ సీఎస్‌పై పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తూ అన్షు తనను, మరో ఎమ్మెల్యేను కులం పేరుతో దూషించారన్నారు. తన నియోజకవర్గంలో రేషన్ సరుకులు సరిగా అందడం లేదంటూ వచ్చిన ఫిర్యాదులపై ప్రశ్నించగా.. సీఎస్ తనతో పాటు మరో ఎమ్మెల్యే ప్రకాశ్ జర్వాల్‌ను తిడుతూ సమావేశం నుంచి అర్థంతరంగా వెళ్లిపోయారని అజయ్ పేర్కొన్నారు. తాను ఎమ్మెల్యేలకు, సీఎంకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదనీ, లెఫ్టినెంట్ గవర్నర్‌కు మాత్రమే తాను జవాబు దారీనంటూ సీఎస్ అన్నారని అజయ్ ఆరోపించారు.

కేజ్రీవాల్ ఓ పట్టణ నక్సలైట్: బీజేపీ

ఆప్ ఎమ్మెల్యేలు గూండాలనీ, కేజ్రీవాల్ ఓ పట్టణ నక్సలైట్ అని బీజేపీ ఢిల్లీ అధ్యక్షుడు మనోజ్ తివారీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేజ్రీవాల్‌ను పట్టణ నక్సలైట్‌గా పేర్కొన్న తివారీ, ఆయన సీఎం పదవికి రాజీనామా చేయాలన్నారు. ప్రభుత్వం అన్ని అంశాల్లోనూ విఫలమై దాదాగిరికి పాల్పడుతోందని కాంగ్రెస్ ఢిల్లీ అధ్యక్షుడు అజయ్ మాకెన్ అన్నారు. సీఎస్‌పై దాడికి కేజ్రీవాల్ క్షమాపణ చెప్పాలన్నారు.

ఐఏఎస్‌ల నిరసనలు

ఈ ఘటనపై ఐఏఎస్‌ల ఉద్యోగ సంఘాలు నిరసన తెలుపుతున్నాయి. సంఘాల నాయకులు లెఫ్టినెంట్ గవర్నర్‌ను, కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్‌ను కలసి ఫిర్యాదు చేశారు. ఈ ఘటన తనకు బాధ కలిగించిందనీ, ప్రభుత్వోద్యోగులు గౌరవంగా, నిర్భయంగా పని చేసుకునే వాతావరణం ఉండాలని రాజ్‌నాథ్ అన్నారు. మరోవైపు మంత్రి ఇమ్రాన్ హుస్సేన్ సచివాలయంలోని తన కార్యాలయానికి వెళ్లేందుకు యత్నించగా దాదాపు వంద మంది ఉద్యోగులు ఆయనను ఘెరావ్ చేశారు. హుస్సేన్ వ్యక్తిగత సహాయకుడిని కొట్టారు. ఇందుకు సంబంధించి మంత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఎస్‌తో పాటు మంత్రి ఇమ్రాన్ హుస్సేన్‌ల ఫిర్యాదులపై రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని పోలీసులు చెప్పారు.

రోడ్డు, రైల్వే ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్

- బెంగళూరు–మైసూరు మధ్య ఎన్‌హెచ్–275 విస్తరణకు రూ.2,920 కోట్లు
- ‘నక్సల్’ మల్కన్‌గిరిలో తొలి రైల్వే లైన్
- కేంద్ర కేబినెట్ నిర్ణయాలు

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ మంగళవారం పలు రోడ్డు, రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. వీటిలో బెంగళూరు–మైసూరు మధ్య జాతీయ రహదారి విస్తరణ, ఉత్తరప్రదేశ్, మధ్య ప్రదేశ్, బిహార్‌ల్లో రైల్వే లైన్ల డబ్లింగ్, విద్యుదీకరణ పనులు, ఒడిశాలోని నక్సల్ ప్రభావిత మల్కన్‌గిరి జిల్లాలో తొలి రైల్వేలైను నిర్మాణం, చార్‌ధామ్ ప్రాజెక్టులో భాగంగా ధారసు, యమునోత్రిల మధ్య సొరంగ నిర్మాణాలు ఉన్నాయి.

4 రాష్ట్రాల్లో రూ.11,661 కోట్ల రైల్వే ప్రాజెక్టులు

త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న కర్ణాటకలో బెంగళూరు–మైసూరు మధ్య జాతీయ రహదారి– 275ను 61 కి.మీ. మేర విస్తరణకు రూ. 2,920 కోట్ల ఖర్చుకు ప్రధాని అధ్యక్షతన సమావేశమైన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. ఈ నిధులతో నిడగట్ట–మైసూరు సెక్షన్ మధ్య ఎన్‌హెచ్–275ను ఆరు లేన్లుగా విస్తరిస్తారని ఉపరితల రవాణా, జాతీయ రహదారుల శాఖ తెలిపింది. నాలుగు రాష్ట్రాల్లో రైల్వే లైన్ల డబ్లింగ్, ట్రాక్‌ల విద్యుదీకరణ, కొత్త రైల్వే లైన్ కోసం రూ. 11,661 కోట్ల విలువైన ఆరు ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఈ ప్రాజెక్టులు అమలైతే ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బిహార్, ఒడిశా రాష్ట్రాల్లో 2 కోట్ల పనిదినాల మేర ఉపాధి కల్పించవచ్చని రైల్వే శాఖ పేర్కొంది. ఈ నాలుగు రాష్ట్రాల్లో 881 కి.మీ. మేర ఈ ప్రాజెక్టుల్ని చేపట్టనున్నారు. వీటిలో ఝాన్సీ–మాణిక్‌పూర్, భీమ్‌సేన్–ఖైరార్ లైన్ల మధ్య 425 కి.మీ. మేర డబ్లింగ్, విద్యుదీకరణ కోసం రూ. 4955.72 కోట్లు ఖర్చు చేస్తారు. ఒడిశాలోని నక్సల్ ప్రభావిత జిల్లా మల్కన్‌గిరి నుంచి జయపూర్‌కు రైల్వే లైను నిర్మాణానికి రూ. 2676.11 కోట్ల ప్రాజెక్టుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

చార్‌ధామ్ ప్రాజెక్టులో సొరంగానికి పచ్చజెండా

ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్, బద్రీనాథ్, యమునోత్రి, గంగోత్రిని కలిపే చార్‌ధామ్ ప్రాజెక్టులో భాగంగా ధారసు–యమునోత్రి మధ్య రూ. 1,384 కోట్లతో సొరంగం నిర్మాణానికి కూడా గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ సొరంగం నిర్మాణంతో ఆ రెండు ప్రాంతాల మధ్య 20 కి.మీ. దూరం, గంట ప్రయాణ సమయం తగ్గుతాయి.

పీఎంఏవైకి అదనంగా రూ. 25 వేల కోట్ల సేకరణ

ప్రధానమంత్రి ఆవాస్ యోజన(అర్బన్) పథకం అమలు కోసం అదనపు నిధుల సేకరణకు కేబినెట్ అంగీకరించింది. ఈ పథకంలో భాగంగా పట్టణ పేదలకు 1.2 కోట్ల ఇళ్లు నిర్మించాలని పట్టణాభివృద్ధి శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. 2018–19 బడ్జెట్‌లో పీఎంఏవై(యు) కోసం రూ. 6505 కోట్లు కేటాయించగా.. రూ. 25 వేల కోట్లను ఇతర మార్గాల ద్వారా సేకరిస్తారు. మొత్తమ్మీద నాలుగేళ్ల వ్యవధిలో రూ. 60 వేల కోట్లు సేకరిస్తారు.

ముంబైలో బాలీవుడ్ హీరో షారుక్ ఖాన్‌తో జస్టిన్ ట్రూడో కుటుంబ సభ్యులు

సమైక్య భారత్‌కే మా మద్దతు: ట్రూడో

న్యూఢిల్లీ/ముంబై: కెనడా ప్రభుత్వం, తాను సమైక్య భారత్‌కే మద్దతు ఇస్తున్నట్లు ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో తెలిపారు. ఈ విషయంలో తమ వైఖరిలో ఎలాంటి మార్పులేదని స్పష్టం చేశారు. ఖలిస్తాన్ వేర్పాటువాదులకు ట్రూడో ప్రభుత్వం అండగా నిలుస్తోందన్న విమర్శల నేపథ్యంలో ఆయన స్పందించారు. మంగళవారం ముంబైలో జరిగిన ఓ సమావేశంలో ట్రూడో మాట్లాడుతూ.. భారత్–కెనడాల మధ్య సంబంధాలు కేవలం రాజకీయ పరమైనవి మాత్రమే కావనీ, సాంస్కృతిక, ఆర్థిక రంగాలతో పాటు ఇరుదేశాల ప్రజల మధ్య సత్సంబంధాలే లక్ష్యంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. అయితే ఖలిస్తాన్ వేర్పాటువాదులకు కెనడా ప్రభుత్వ మద్దతు వల్లే భారత్–కెనడా సంబంధాలు దెబ్బతిన్నాయని పలువురు కెనడియన్లు ఆరోపిస్తున్నారు.

లింగ అసమానతల్ని అంతం చేయాలి

ప్రపంచవ్యాప్తంగా లింగ అసమానత్వాన్ని అంతం చేయాలని కెనడా ప్రధాని భార్య సోఫీ గ్రెగొరీ ట్రూడో ప్రజలకు పిలుపునిచ్చారు. దీని వల్ల ఇప్పటికే ప్రపంచం చాలా నష్టపోయిందన్నారు. ముంబైలోని సోఫియా మహిళా కాలేజీలో ఆమె మాట్లాడారు.

మెరుగైన పరపతి, విస్తృత మార్కెటింగ్

- రైతుల ఆదాయం పెరుగుదలకు ఇవే కీలకం
- ‘రైతుల ఆదాయ పెంపు’ సదస్సులో మోదీ

న్యూఢిల్లీ: మెరుగైన రుణ పరపతి, మార్కెటింగ్ సౌకర్యాలు సులువుగా అందుబాటులోకి వస్తే రైతుల ఆదాయం పెరుగుతుందని ప్రధాని మోదీ అన్నారు. ‘2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేయడం’పై నిర్వహించిన జాతీయ సదస్సు ముగింపు సమావేశంలో ఆయన మంగళవారం ప్రసంగించారు. వ్యవసాయ అభివృద్ధికి నిపుణులు చేసిన సిఫార్సులను పరిశీలిస్తామని, నీతి ఆయోగ్ ఇందుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తుందని తెలిపారు. వ్యవసాయ మార్కెటింగ్‌ను ఉమ్మడి జాబితాలో చేర్చడం, భూమి పట్టాల డిజిటలైజేషన్, వ్యవసాయ వ్యర్థాల నుంచి తయారైన వస్తువులపై జీఎస్టీ తగ్గింపు, గ్రామీణ వాణిజ్య కేంద్రాల ఏర్పాటు లాంటివి ఈ సదస్సులో తెరమీదికి వచ్చిన కొన్ని సూచనలు.

2.3కోట్ల టన్నులు పెరిగిన పప్పు దినుసుల రాబడి

వ్యవసాయ పరపతి సదుపాయాన్ని రూ.8 లక్షల కోట్ల నుంచి రూ. 11 లక్షల కోట్లకు పెంచినట్లు మోదీ తెలిపారు. ఈ ఏడాది బడ్జెట్‌లో వ్యవసాయాభివృద్ధికి ప్రకటించిన చర్యలను ప్రముఖంగా ప్రస్తావించారు. ఏడాది కాలంలోనే దేశంలో పప్పు దినుసుల ఉత్పత్తి 1.7 కోట్ల టన్నుల నుంచి 2.3 కోట్ల టన్నులకు పెరిగిందన్నారు. యూరియాకు వేప పూత కోటింగ్ వల్ల ఎరువు సామర్థ్యం పెరిగిందని తెలిపారు. భూసార కార్డులతో రసాయన ఎరువుల వాడకం 8–10 శాతం తగ్గిందన్న ప్రధాని..పంట ఉత్పత్తి 5–6 శాతం పెరిగిందని వెల్లడించారు.

విపుల్ అంబానీ అరెస్ట్

సీబీఐ అదుపులో నీరవ్ కంపెనీ ఫైనాన్స్ ప్రెసిడెంట్

- అభిషేక్ సింఘ్వీ భార్యకు ఐటీ నోటీసులు
- ఆర్థిక మోసగాళ్లను పట్టుకునేందుకు తుదిదాకా పోరాడతాం: జైట్లీ
- రొటొమ్యాక్ బ్యాంకు ఖాతాలు అటాచ్

విపుల్ అంబానీ

న్యూఢిల్లీ/ముంబై: పంజాబ్ నేషనల్ బ్యాంకు(పీఎన్‌బీ) కుంభకోణం కేసులో సీబీఐ కొరడా ఝుళిపించింది. ఇంతవరకూ పీఎన్‌బీ అధికారుల అరెస్టుతోనే సరిపెట్టిన సీబీఐ.. నీరవ్ మోదీ కంపెనీ ‘ఫైర్ స్టార్ డైమండ్’లో అత్యున్నత హోదాలో కొనసాగుతున్న కంపెనీ ప్రెసిడెంట్(ఫైనాన్స్) విపుల్ అంబానీని అదుపులోకి తీసుకుంది. ఆయనతోపాటు మరో నలుగురు ఎగ్జిక్యూటివ్‌లను కూడా అరెస్టు చేసింది. ప్రముఖ వ్యాపారవేత్త దివంగత ధీరూభాయ్ అంబానీకి విపుల్ బంధువని తెలుస్తోంది. మరోవైపు ఆదాయపు పన్ను శాఖ ఈ కేసులో కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ సింఘ్వీ భార్య అనితా సింఘ్వీకి నోటీసులు జారీచేసింది.

నీరవ్ కంపెనీలకు చెందిన 8 మంది, గీతాంజలి గ్రూపునకు చెందిన 10 మంది ఉన్నత స్థాయి అధికారుల్ని సీబీఐ సుదీర్ఘంగా విచారించింది. అనంతరం విపుల్ అంబానీతో పాటు నీరవ్ కంపెనీలకు చెందిన ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ కవితా మన్కికర్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ అర్జున్ పాటిల్, నక్షత్ర గ్రూపు, గీతాంజలి గ్రూపుల సీఎఫ్ఓ కపిల్ ఖండేల్‌వాల్, గీతాంజలి గ్రూపు మేనేజర్ నితెన్ షాహిలను అరెస్టుచేసింది. అలాగే పీఎన్‌బీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌తో పాటు మరో 9 మంది సీనియర్ అధికారుల్ని విచారించింది. మోదీ, చోక్సీలకు చెందిన 13 ప్రాంతాల్లో ఈడీ సోదాలు నిర్వహించి రూ. 10 కోట్ల ఆస్తుల్ని సీజ్ చేసింది. పన్ను ఎగవేత కేసులో గీతాంజలి జెమ్స్ ప్రమోటర్ మెహుల్ చోక్సీ, అతని అనుబంధ కంపెనీలకు చెందిన 20 ప్రాంతాల్లో ఆదాయపు పన్ను శాఖ దాడులు నిర్వహించింది. గీతాంజలి జెమ్స్ మూసివేతకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. దాదాపు 5 వేల మంది ఉద్యోగులను రాజీనామాలు ఇవ్వాలని కోరుతూ యాజమాన్యం పింక్ స్లిప్‌లు జారీ చేసింది. కాగా, నీరవ్ కేసును సిట్‌తో దర్యాప్తు చేయించాలంటూ దాఖలైన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు బుధవారం విచారించనుంది.

నీరవ్ కంపెనీతో సంబంధం లేదు: సింఘ్వీ

అభిషేక్ సింఘ్వీ భార్య, కుమారుడు డైరెక్టర్లుగా ఉన్న కంపెనీకి ఈ కేసుతో ప్రమేయముందని బీజేపీ ఇప్పటికే ఆరోపించగా.. నాలుగేళ్ల క్రితం మోదీ షోరూం నుంచి రూ. 6 కోట్ల ఆభరణాలు కొనుగోలుకు ఎంత నగదు చెల్లించారు? చెక్కు రూపంలో ఎంత ఇచ్చారు? వాటి ఆదాయ మార్గాలు చెప్పాలని అనితా సింఘ్వీని ఐటీ శాఖ కోరింది. చెక్కు ద్వారా రూ. 1.5 కోట్లు, నగదు రూపంలో రూ4.8 కోట్లు అనిత చెల్లించినట్లు ఐటీ అంచనాకు వచ్చింది. నోటీసుపై సింఘ్వీ ట్వీటర్‌లో స్పందిస్తూ.. నగదు రూపంలో కొనుగోలుకు ఎలాంటి ఆధారం లేదని, మొత్తం రూ. 1.56 కోట్లు చెక్కు రూపంలోనే చెల్లించామని చెప్పారు.

స్కాంను గుర్తించడంలో విఫలం: జైట్లీ

పీఎన్‌బీ కుంభకోణంపై ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ఎట్టకేలకు మౌనాన్ని వీడారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. ‘ఆర్థిక నేరగాళ్లను పట్టుకునేందుకు చివరిదాకా చట్టబద్ధంగా పోరాడడం ప్రభుత్వ భాధ్యత’ అని చెప్పారు. నీరవ్ మోదీ, పంజాబ్ నేషనల్ బ్యాంకు కేసును ప్రస్తావించకుండా.. ఏడేళ్ల నుంచి కుంభకోణం జరుగుతున్నా బ్యాంకు ఆడిటర్లు ఎందుకు గుర్తించలేకపోయారని ప్రశ్నించారు. ‘మేనేజ్‌మెంట్లకు అధికారం కట్టబెట్టినప్పుడు.. ఆ అధికారాన్ని సమర్థంగా, సరైన పద్ధతిలో వినియోగిస్తారని ఆశిస్తాం. మేనేజ్‌మెంట్‌లు విఫలమయ్యాయా? అని ప్రశ్నించుకుంటే సమాధానం అవుననే అనిపిస్తోంది. ఎవరు దారితప్పారో గుర్తించడంలో విఫలమయ్యారు.’ అని జైట్లీ పేర్కొన్నారు.

ఆరోపణల్ని నిరూపించలేరు..

నీరవ్ దేశం వదిలి పారిపోయారన్న వార్తల్ని అతని తరఫు న్యాయవాది విజయ్ అగర్వాల్ తోసిపుచ్చుతూ.. రూ. 5–6 వేల కోట్లకు పైగా ఆస్తుల్ని వదిలి ఎవరైనా ఎందుకు దేశం వదిలి పారిపోతారని ప్రశ్నించారు. ప్రస్తుతం నీరవ్, చోక్సీలు ఎక్కడున్నారు? భారత్‌కు ఎప్పుడు వస్తారన్న ప్రశ్నలకు మాత్రం ఆయన సమాధానం దాటవేశారు. ‘నేను కేసును అధ్యయనం చేశాను. ఈ కేసుకూ 2జీ, బోఫోర్స్ గతే పడుతుంది. ఆరోపణల్ని కోర్టులో నిరూపించలేరు. అందుకు ఎలాంటి ఆధారాలు లేవు’ అని చెప్పారు.

రొటొమ్యాక్‌కు చెందిన 14 బ్యాంకు ఖాతాలు అటాచ్

రొటొమ్యాక్ కుంభకోణంలో ఆ కంపెనీ, దాని ప్రమోటర్లకు చెందిన 14 బ్యాంకు ఖాతాల్ని ఆదాయపు పన్ను శాఖ అటాచ్ చేసింది. పన్ను ఎగవేత ఆరోపణల మేరకు ఈ చర్యలు తీసుకుంది. 11 ఖాతాల్ని సోమవారం రాత్రి అటాచ్ చేయగా.. మరో మూడు ఖాతాలు గత నెలలోనే అటాచ్ చేసింది. విక్రమ్ కొఠారి, మరో ఇద్దరు కుటుంబసభ్యులు దేశం వదిలి పారిపోకుండా ముందు జాగ్రత్తగా అన్ని ఎయిర్‌పోర్టులు, నౌకాశ్రయాలకు ఈడీ సమాచారమిచ్చింది.

సెమీఫైనల్ ఆడదాం.. రండి

టీఆర్ఎస్‌కు కాంగ్రెస్ నేత షబ్బీర్ అలీ సవాల్

సాక్షి, హైదరాబాద్: టీఆర్ఎస్‌కు దమ్ముంటే కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి అమ్ముడుపోయిన ఎమ్మెల్యేలు, ఎంపీల చేత రాజీనామాలు చేయించి ఎన్నికలకు రావాలని, సార్వత్రిక ఎన్నికల ఫైనల్ ముందు సెమీఫైనల్ ఆడితే, ఎవరి సత్తా ఏంటో తేలుతుందని మండలిలో ప్రతిపక్ష నేత షబ్బీర్ అలీ సవాల్ చేశారు. తమ పార్టీకి ఏడు సీట్లు కూడా రావన్న టీఆర్ఎస్ వ్యాఖ్యలను ఎద్దేవా చేసిన ఆయన, రాబోయే రోజుల్లో సునామీ వస్తుందన్న విషయాన్ని ఆ పార్టీ నేతలు గ్రహించాలని కోరారు. 30–40 మంది టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను తెలంగాణ ప్రజలు, ఉద్యమకారులు తరిమికొట్టే రోజులు ఆసన్నమయ్యాయని వ్యాఖ్యానించారు. మైనార్టీ, గిరిజన రిజర్వేషన్ల పెంపు సాధ్యం కాదంటూ కేంద్ర ప్రభుత్వ పరిధిలోని డీవోపీటీ విభాగం రాష్ట్రానికి లేఖ రాసిందని వార్తలు వస్తున్నాయని, ఇందులో నిజమేంటో సీఎం కేసీఆరే చెప్పాలని షబ్బీర్ డిమాండ్ చేశారు. ప్రతిపాదన నిజంగానే వెనక్కు వచ్చిందా, అందులో ఏమేం అభ్యంతరాలున్నాయి, వాటిని ఎలా పరిష్కరించాలనే విషయాన్ని అధికారికంగా చెప్పే బాధ్యత సీఎంపైనే ఉందని ఆయన అన్నారు. లేదంటే గతంలో సీఎం చెప్పినట్టుగా జంతర్‌మంతర్ వద్ద ధర్నాకు సిద్ధం కావాలని, కాంగ్రెస్ పార్టీ కూడా మద్దతిస్తుందని షబ్బీర్ అన్నారు.

✦ అవి పిల్ల చేష్టలు

ఎన్నికల్లో సతీమణి పోటీ చేస్తారన్న వార్తలను ఖండించిన భట్టి

సాక్షి, హైదరాబాద్: వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసే కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా ఇదే అంటూ కొందరు వాట్సాప్‌లో పెట్టడాన్ని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లు భట్టి విక్రమార్క తప్పుబట్టారు. అలాంటి చర్యలు పిల్ల చేష్టల్లాంటివని పేర్కొన్నారు. ఆ జాబితాకు కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదని తెలిపారు. మంగళవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ ఖమ్మం లోక్‌సభ స్థానం నుంచి తన భార్య నందిని పోటీ చేస్తున్నారన్న వార్తల్లో నిజం లేదన్నారు. తాను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాష్ట్రమంతటా తిరుగుతున్నందువల్ల మధిర నియోజకవర్గ కార్యకర్తలకు తన భార్య అందుబాటులో ఉంటుందని వివరించారు. ఖమ్మం లోక్‌సభ స్థానానికి పోటీచేసేందుకు జిల్లాకు చెందిన సీనియర్ నేతలున్నారని వాళ్లకే అవకాశం ఇస్తామని స్పష్టం చేశారు.

✦ బ్యాంకింగ్ అక్రమాలపై కఠిన చర్యలు

బీసీ సంక్షేమ సంఘం నేత ఆర్.కృష్ణయ్య డిమాండ్

సాక్షి, హైదరాబాద్: దేశంలో వెలుగు చూసిన బ్యాంకింగ్ అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం నేత, టీటీడీపీ ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య మంగళవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. పంజాబ్ నేషనల్ బ్యాంకు కేసులో బ్యాంకు సిబ్బంది కూడా కుమ్మక్కైనట్లుందని ఆయన ఆరోపించారు. బ్యాంకుకు రూ.3,695 కోట్లు ఎగ్గొట్టిన రొటోమ్యాక్ కంపెనీ ప్రమోటర్ విక్రమ్ కొఠారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. పేదలకు రూ.లక్ష రుణం కావాలంటే అనేక కొర్రీలు పెట్టే బ్యాంకులు వ్యాపారులకు వేల కోట్ల అప్పు ఎలా ఇచ్చాయని ప్రశ్నించారు. కేంద్రం ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా వీటిపై విచారణ జరిపించాలని లేకపోతే బ్యాంకింగ్ వ్యవస్థపై ప్రజలు విశ్వాసం కోల్పోతారని, ఆర్థిక వ్యవస్థ కుప్పకూలే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

✦ జిల్లా సమితుల ఏర్పాటు పూర్తి

సాక్షి, హైదరాబాద్: జిల్లా రైతు సమన్వయ సమితుల ఏర్పాటు ప్రక్రియ ముగిసింది. ఇప్పటివరకు 22 జిల్లా సమితుల జాబితా వ్యవసాయ శాఖకు చేరగా, మంగళవారం నాటికి మిగిలిన జిల్లాల సమితుల జాబితా కూడా అందిందని ఆ శాఖ వర్గాలు తెలిపాయి. అన్ని జిల్లాల జాబితా ప్రస్తుతం సీఎం కేసీఆర్ వద్ద ఉంది. ఆయన ఆమోదం తెలిపిన వెంటనే ఉత్తర్వులు వెలువడతాయని సమాచారం. మరోవైపు జిల్లా సమితులకు సమన్వయకర్తలు ఎవరు నియమితులవుతారోననే ఉత్కంఠ నెలకొంది. ఒక్కో జిల్లాలో ఏడెనిమిది మంది వరకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆ జిల్లాకు చెందిన మంత్రి ఇష్టానుసారమే సమన్వయకర్తను నియమిస్తారని చెబుతున్నా ముఖ్యమంత్రి తుది నిర్ణయం కీలకం కానుంది. 25, 26 తేదీల్లో జరగబోయే ప్రాంతీయ రైతు సమితుల సదస్సుల్లోపే జిల్లా సమన్వయకర్తల పేర్లు ప్రకటించే అవకాశముంది. అలాగే రాష్ట్ర సమితి సభ్యుల నియామకం కూడా పూర్తి కానుందని సమాచారం.

డిసెంబర్‌లోనే ఎన్నికలు!

అదే మా అంచనా.. పార్టీని సిద్ధం చేస్తున్నాం: పీసీసీ చీఫ్ ఉత్తమ్

- ఎంఐఎంతో అమీతుమీ
- అందరి సూచనల మేరకే బస్సు యాత్ర
- కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాం
- పాదయాత్రలు ఏఐసీసీ పెద్దల నిర్ణయమని వ్యాఖ్య

సాక్షి, హైదరాబాద్: ''అటు దేశంలో, ఇటు రాష్ట్రంలోనూ ముందస్తు ఎన్నికలు వచ్చే అవకాశం ఉంది. ఈ ఏడాది డిసెంబర్‌లోనే ఎన్నికలు జరగొచ్చు. కాంగ్రెస్ అధిష్టానం కూడా ఇదే ఆలోచనలో ఉంది. రానున్న ఎన్నికల కోసం పార్టీని సిద్ధం చేస్తున్నాం''అని పీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈసారి ఎంఐఎంతో అమీతుమీ తేల్చుకునేందుకు నిర్ణయించామని, ఆ పార్టీ పోటీ చేసే అన్ని స్థానాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని వ్యాఖ్యానించారు. మంగళవారమిక్కడ ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ''ఈ నెల 26 నుంచి చేపట్టనున్న బస్సు యాత్ర రహస్య యాత్ర కాదు. అందరికీ చెప్పి వారి సూచనలు తీసుకున్న తర్వాతే షెడ్యూల్ ఖరారు చేశాం. యాత్రలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాం. ఇప్పటివరకు ఇచ్చిన హామీలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం తన చివరి బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదనే అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తాం. మేమేం చేస్తామన్న అంశాలను కూడా వివరిస్తాం. యాత్రకు సంబంధించి నేతలందరికీ మెయిల్స్ ద్వారా తెలియజేశాం. లక్ష మందికి ఎస్ఎంఎస్‌లు పెట్టి, వారి సూచనలు తీసుకున్న తర్వాతే ఖరారు చేశాం. కొందరు నేతల పాదయాత్రల విషయంలో మాత్రం ఏఐసీసీ పెద్దలు నిర్ణయం తీసుకున్నారు. పాదయాత్ర చేస్తామని కొందరు ఏఐసీసీని లిఖితపూర్వకంగా కోరారు. వారి విషయంలో అధిష్టానం సానుకూలంగా స్పందించింది. ఎవరైనా తాము కూడా చేస్తామని అడిగినా అనుమతి ఇచ్చేందుకు సిద్ధంగా ఉంది''అని ఆయన వివరించారు. 2004 ఎన్నికలకు ముందు దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేపట్టిన పాదయాత్ర కాంగ్రెస్ కేడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని, ఆ సెంటిమెంట్‌తోనే ఆయన యాత్ర చేసిన రూట్‌లోనే ఇప్పుడు బస్సు యాత్ర చేస్తున్నట్టు పేర్కొన్నారు.

డీసీసీ వదులుకోవాలి..

పార్టీ బలోపేతానికి పార్టీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ కొన్ని ఆలోచనలు చేస్తున్నట్టు ఉత్తమ్ చెప్పారు. ''డీసీసీ అధ్యక్షులు ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకూడదన్న ఆలోచనలో రాహుల్ ఉన్నారు. త్వరలోనే రాష్ట్రంలోని 10 డీసీసీల అధ్యక్షులలో కొన్ని మార్పులుంటాయి. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే వారిని తప్పిస్తాం. ఏఐసీసీలో ఈసారి యువతకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలనే ఆలోచనతో రాహుల్ ఉన్నారు. దీనిపై సంప్రదింపులు జరిపేందుకు బుధవారం రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి కుంతియా హైదరాబాద్ వస్తున్నారు. తెలంగాణ కోసం పోరాడిన వారంతా నిరాశలో ఉన్నారు. వ్యతిరేకులు మాత్రం అందలమెక్కారు. టీఆర్ఎస్ ఈ రాష్ట్ర ప్రజలకు ఏమీ చేయకపోగా.. కనీసం విభజన చట్టంలోని హామీలను కూడా నెరవేర్చుకునే ప్రయత్నం చేయలేదు. మోదీతో కొట్లాడే ధైర్యం కేసీఆర్‌కు లేదు. అరుణ్ జైట్లీ, అరవింద్ సుబ్రమణియన్‌లు కేసీఆర్ పాలన ఆహా.. ఓహో అంటున్నారు. అసలు కేసీఆర్ కిట్స్ బాగున్నాయని అంటున్నారో.. కేసీఆర్ కిడ్స్ బాగున్నారని అంటున్నారో వారికే తెలియాలి''అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. దేశంలో సంవత్సరం పాటు సచివాలయానికి రాని సీఎం.. కేసీఆర్ ఒక్కడేనన్నారు. కేసీఆర్‌కు ఇదే ఆఖరి బడ్జెట్ అని, వచ్చే ఎన్నికల్లో ఇంటికి వెళ్లడం ఖాయమని అన్నారు.

మంగళవారం గాంధీభవన్‌లో జరిగిన టీపీసీసీ ఎస్సీ విభాగం సమావేశంలో మాట్లాడుతున్న ఉత్తమ్. చిత్రంలో సర్వే, భట్టి తదితరులు

టీఆర్ఎస్ పాలనలో దళితులకు అవమానం

టీపీసీసీ ఎస్సీ విభాగం సమావేశంలో ఉత్తమ్

సాక్షి, హైదరాబాద్: టీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో దళితులకు అడుగడుగునా అవమానాలే ఎదురవుతున్నాయని టీపీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. సీఎం పదవి నుంచి డబుల్ బెడ్రూం ఇళ్ల వరకు దళితులను అవమానిస్తూనే కేసీఆర్ పాలన సాగిస్తున్నారని దుయ్యబట్టారు. మంగళవారం గాంధీభవన్‌లో జరిగిన పార్టీ ఎస్సీ విభాగం సమావేశంలో ఉత్తమ్ మాట్లాడుతూ, సీఎంగా దళితులకు అవకాశం ఇస్తామని చెప్పిన కేసీఆర్.. మాట నిలుపుకోకుండా దళితులను అవమానాల పాలు చేశారని మండిపడ్డారు. మాల, మాదిగలకు ప్రాతినిధ్యం లేకుండా కేబినెట్‌ను కూర్పు చేయడం అందులో భాగమేనని విమర్శించారు. నేరెళ్ల ఘటనలో దళితుల కన్నీళ్లను కూడా అవహేళన చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి మూడెకరాల చొప్పున భూమి కొనుగోలు చేసి ఇచ్చేందుకు ఆఖరి బడ్జెట్‌లోనైనా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కాగా సమావేశంలో ఆరేపల్లి మోహన్‌పై కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ మండిపడ్డారు. ఎస్సీ సెల్ సమావేశాలకు తనను ఎందుకు పిలవడం లేదంటూ నిలదీశారు. ఆరేపల్లి మోహన్ మాట్లాడుతూ ఎస్సీ సెల్ కమిటీ నేతలనే సమావేశాలకు ఆహ్వానిస్తూ వచ్చామని, భవిష్యత్తులో ఇబ్బంది కలగకుండా చూస్తానని బదులిచ్చారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లు భట్టి విక్రమార్క, ఏఐసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ ప్రసాద్, ఇతర నేతలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి

విదేశీ సంస్థల ప్రతినిధులకు మంత్రి తలసాని ఆహ్వానం

- మాంసం ఎగుమతి కేంద్రం ఏర్పాటుకు ముందుకొచ్చిన లూలూ సంస్థ
- దుబాయ్‌లో జరుగుతున్న గల్ఫ్‌పుడ్–2018 షోలో పాల్గొన్న మంత్రి

సాక్షి, హైదరాబాద్: మాంసం ఉత్పత్తి రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు తెలంగాణ అనుకూలంగా ఉంటుందని పశుసంవర్ధక, మత్స్య శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో మాంసం ఎగుమతి సంస్థలు ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని విదేశీ సంస్థల ప్రతినిధులను ఆహ్వానించారు. దుబాయ్‌లో 3 రోజులుగా జరుగుతున్న గల్ఫ్‌పుడ్–2018 ఫుడ్ ట్రేడ్ షోలో తలసాని పాల్గొన్నారు. మాంసం ఉత్పత్తి, పాల ఉత్పత్తి, పౌల్ట్రీరంగాల ఏర్పాటుకు రాష్ట్రంలో అనేక అవకాశాలున్నాయని వివరించారు. 100 ఎకరాల్లో మాంసం ఎగుమతి కేంద్రాన్ని నెలకొల్పేందుకు లూలూ ఇంటర్నేషనల్ సంస్థ ముందుకొచ్చిందని తెలిపారు. ఆ సంస్థ ప్రతినిధులు సీఈవో సలీం, కో–డైరెక్టర్ విజయ్‌కు మార్‌తో చర్చ సందర్భంగా అంగీకారం కుదిరినట్లు తెలిపారు.

5,800 మందికి ఉపాధి..

హైదరాబాద్‌లో ఏర్పాటు చేసే ఈ కేంద్రం ద్వారా 800 మందికి ప్రత్యక్షంగా, 5 వేల మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. భారత్ నుంచి మాంసం, చికెన్, కోడిగుడ్లు, పాల ఉత్పత్తులకు సంబంధించిన 100 స్టాళ్లను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. అపెడా (అగ్రికల్చర్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ), అల్‌కబీర్, చెంగిచర్లలోని మహ్మద్ సలీం అండ్ కంపెనీ తదితర సంస్థలు రాష్ట్రం నుంచి స్టాళ్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. 2017–18లో 420 టన్నుల గొర్రె మాంసం, 59,800 టన్నుల గేదె మాంసాన్ని విదేశాలకు ఎగుమతి చేసినట్లు చెప్పారు. డెయిరీ డెవలప్‌మెంట్ మేనేజింగ్ డైరెక్టర్ నిర్మల, పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, గొర్రెల అభివృద్ధి సమాఖ్య మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మారెడ్డి బృందం పాల్గొన్నారు.

వచ్చేవారం లేదా ఆ పైవారం విచారిస్తాం

పీఆర్ఎల్ఐఎస్ కేసులో నాగంకు హైకోర్టు స్పష్టీకరణ

సాక్షి, హైదరాబాద్: పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం (పీఆర్ఎల్ఐఎస్) ఎలక్ట్రో మెకానికల్ (ఈఅండ్ఎం) పరికరాల ధరల పెంపుపై మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి దాఖలు చేసిన పిల్‌పై వీలునుబట్టి వచ్చే వారం లేదా తర్వాతి వారం విచారణ జరుపుతామని హైకోర్టు స్పష్టం చేసింది. తాను దాఖలు చేసిన వ్యాజ్యం మంగళవారం నాటి విచారణ జాబితాలో ఉన్నప్పటికీ, విచారణకు రాకపోవడంతో నాగం.. తాత్కాలిక ప్రధాన న్యాయ మూర్తి (ఏసీజే) జస్టిస్ రమేశ్ రంగనాథన్, న్యాయమూర్తి జస్టిస్ కొంగర విజయలక్ష్మిలతో కూడిన ధర్మాసనం ముందు ప్రస్తావించారు. ఈ వ్యాజ్యంలో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిందని, ఆ కౌంటర్‌కు తాను సమాధానం కూడా ఇచ్చానని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ధర్మాసనం, ఇప్పటికిప్పుడు ఈ వ్యాజ్యంపై విచారణ జరపడం సాధ్యం కాదని స్పష్టం చేసింది.

కార్పొరేషన్, సమితి వేర్వేరు

- రైతు కార్పొరేషన్, రాష్ట్ర రైతు సమితిపై వ్యవసాయ శాఖ వెల్లడి
- రెండింటికీ ఒకరే చైర్మన్.. కార్పొరేషన్‌కు అదనంగా ఎండీ

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర రైతు సమన్వయ సమితి, రైతు కార్పొరేషన్ రెండూ వేర్వేరు వ్యవస్థలని వ్యవసాయ శాఖ స్పష్టం చేసింది. రాష్ట్ర రైతు సమితినే కార్పొరేషన్‌గా ప్రకటిస్తారన్న ప్రచారం నేపథ్యంలో గందరగోళానికి తెరదింపింది. రెండింటికీ చైర్మన్‌గా ఒకరే ఉంటారని.. కార్పొరేషన్‌కు ఐఏఎస్ లేదా ఆ స్థాయి అధికారిని ఎండీగా నియమిస్తారని ఆ శాఖ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్ర సమితి సభ్యుల్లో 15 మందిని కార్పొరేషన్ డైరెక్టర్లుగా నియమించే అవకాశముందని పేర్కొంటున్నాయి. డైరెక్టర్లు, ఇతర అధికారుల వ్యవస్థగా రైతు కార్పొరేషన్ ఉంటుందని వివరిస్తున్నాయి. రాష్ట్ర రైతు సమితి, రైతు కార్పొరేషన్ల మధ్య పనితీరు, పని విభజనపై త్వరలో మార్గదర్శకాలు జారీ చేసే అవకాశముంది.

సమితికి సలహాదారుగా స్వామినాథన్..!

రాష్ట్ర రైతు సమితిని 42 మందితో ఏర్పాటు చేయనున్నారు. వ్యవసాయ నిపుణులు, శాస్త్రవేత్తలు కూడా ఇందులో ఉండనున్నారు. సాగు చేసింది మొదలు మద్దతు ధర అందించే వరకు రైతులకు సమితులు అండగా ఉండాలి. వ్యాపారులు మద్దతు ధరకు పంట కొనకపోతే రైతు సమితులే కొనుగోలు చేయాలన్నది సీఎం ఉద్దేశం. ఈ నేపథ్యంలో రాష్ట్ర రైతు సమితిలో సలహాలిచ్చే వ్యవసాయ నిపుణులు, మేధావులను నియమిస్తామని ఇటీవల కేసీఆర్ ప్రకటించారు. రాష్ట్ర సమితిలో జాతీయస్థాయి వ్యవసాయ నిపుణులను నియమించుకోవాలని ప్రభుత్వం భావిస్తోందని వ్యవసాయ శాఖ వర్గాలు చెబుతున్నాయి. వీలైతే స్వామినాథన్ వంటి నిపుణులను సమితికి ప్రధాన సలహాదారులుగా నియమించుకోవాలన్న ఆలోచన ఉంది. ఆయనతోపాటు ఆ స్థాయి నిపుణులెవరున్నారో సర్కారు అధ్యయనం చేస్తోంది. మరోవైపు రాష్ట్రస్థాయి నిపుణులు, శాస్త్రవేత్తల పేర్లూ పరిశీలిస్తున్నారు. నిపుణులుంటేనే మద్దతు ధర, మార్కెటింగ్ అంశాలపై సమగ్ర సలహాలొస్తాయని.. అప్పుడే సమితులకు నిండుదనం వస్తుందని, రైతులకు ప్రయోజనముంటుందని సర్కారు భావిస్తోంది.

93వ రోజు

20–02–2018, మంగళవారం
తిమ్మపాలెం,
ప్రకాశం జిల్లా

మీ పాలనలోనే గిట్టుబాటు ధర ఎందుకు పతనమవుతోంది?

తాగునీటికి కటకటలాడుతూ గొంతెండిన తమ గ్రామానికి గుక్కెడు నీళ్లిప్పించండి మహాప్రభో.. అని వేడుకుంటుంటే దానిని పెడచెవిన పెట్టి, మద్యాన్ని మాత్రం ఏరులై పారిస్తున్న పాలకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు మాలపాడుకు చెందిన అక్కచెల్లెమ్మలు. 'అన్నా.. మా మగాళ్లు తాగి ఇళ్లకొచ్చి వీరంగం చేస్తున్నారు. అమ్మలేదు, ఆలిలేదు, బిడ్డలన్న లెక్కే లేదు.. అందర్నీ దుర్భాషలాడటం, చితకబాదడమే పనిగా పెట్టుకున్నారు. మా ఆడోళ్లం కూలి పనులకు పోయి నాలుగు డబ్బులు పట్టుకొస్తే.. వాటిని గుంజుకుని మద్యం షాపులకు తగలేస్తున్నారు. సంసారాలు నాశనమవుతున్నాయ్'అని ఆవేదన చెందారు. ఊళ్లో మద్యం షాపు వద్దంటూ మూడు నెలలుగా ధర్నాలు, ఆందోళనలు చేస్తున్నారట. కలెక్టర్‌కు, ఎక్సైజ్ అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేదట. గ్రామ సభ పెట్టుకుని మద్యం షాపు వద్దని తీర్మానం చేద్దామంటే.. టీడీపీ వాళ్లు అడ్డుకుంటున్నారట. మద్యం వద్దన్నందుకు మహిళలపై అక్రమ కేసులు బనాయించడం, వారి ఇళ్లకు మంచినీటి సరఫరా తొలగించడం, ఏ సంక్షేమ పథకాన్నీ వారికి అందకుండా చేయడం చూస్తుంటే.. ఏమిటీ అరాచక పాలన.. అనిపించింది. వారి మద్యనిషేధ ఉద్యమ స్ఫూర్తికి సంతోషించి, ప్రోత్సాహకాలు ఇవ్వాల్సిందిపోయి అక్రమ కేసులు పెట్టడాన్ని, దౌర్జన్యాలకు తెగబడటాన్ని ఏమనాలి? అందుకే మద్యాన్ని దశలవారీగా, సంపూర్ణంగా నిషేధించాలన్న నా సంకల్పం మరింత బలపడింది.

గార్లపేటకు చెందిన నరసింహారావన్న వ్యవసాయ అవసరాల కోసం ట్రాన్స్‌ఫార్మర్ సదుపాయానికి 2016లో దరఖాస్తు చేసుకున్నాడట. ఆ తర్వాత 2017లో శాంక్షన్ లెటర్ వచ్చిందట. వెంటనే రూ.15,000 డీడీ తీసి ఇచ్చాడట. కానీ, ఏడాది గడిచినా ఇప్పటికీ అతీగతీ లేదట. పొలం బీడు పెట్టుకుంటున్నానని వాపోయినా పట్టించుకోరట. పోనీ, కట్టిన డబ్బు తిరిగివ్వాలని కోరితే సమాధానం లేదట. ఇలాంటి రైతన్నలు ఈ జిల్లాలోనే నాలుగు వేల పైచిలుకు ఉన్నారట. ఇదీ.. వ్యవసాయంపై ఈ ప్రభుత్వానికున్న శ్రద్ధ. రైతన్నపై వారికున్న ప్రేమ.

చౌటపాలెం వద్ద జామాయిల్ రైతులు కలిశారు. రాష్ట్రంలోనే అత్యధికంగా జామాయిల్, సుబాబుల్ వేసింది ఈ జిల్లాలోనే. సాగునీటి సౌకర్యం లేక, వర్షాలు పడక ఈ మెట్టప్రాంత రైతులు జామాయిల్‌పై ఆధారపడితే.. దానికీ గిట్టుబాటు ధరలేక విలవిల్లాడుతున్నారట. నాన్నగారి హయాంలో టన్నుకు రూ.4,200 పలికిన ధర.. ఈ ప్రభుత్వ హయాంలో రూ.1,800కు పడిపోయిందట. రైతుల నుంచి ప్రభుత్వమే కొనుగోలు చేస్తే బాగుంటుందని ఆ రైతన్నలు ఆశిస్తున్నారు. కానీ.. దళారులకు, ప్రయివేటు వ్యాపారులకు కొమ్ముకాసే ఈ పాలకులను నమ్ముకోవడం అత్యాశేనేమో!

మధ్యాహ్నం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడిన పలువురు రైతన్నలు ఈ పాలనలోని తాగు, సాగునీటి సమస్యలను, ఫ్లోరైడ్ ఇబ్బందులను వివరించారు. పంటలకు గిట్టుబాటు ధరలు లేవని ఆక్రోశించారు. వ్యవసాయం భారమైన రీతిని, పాడిరైతుల ఇక్కట్లను ఏకరవు పెట్టారు. 'రైతన్న కన్నీరు రాజ్యానికి అరిష్టం. పాడిపంటలతో విలసిల్లే రాజ్యం సిరి సంపదలతో తులతూగుతుంది.. సుఖ సంతోషాలకు నిలయమవుతుంది'.. అంటారు పెద్దలు. కానీ, అటువంటి పాడి, పంట రెండింటినీ సర్వనాశనం చేసిన వ్యక్తి మన పాలకుడు కావడం రైతాంగానికి పట్టిన గ్రహణం.

ముఖ్యమంత్రిగారికి నాదో ప్రశ్న.. మీ పాలనలోనే పంటలకు గిట్టుబాటు ధర ఎందుకు పతనమవుతోంది? మీ హయాంలోనే వ్యవసాయం ఎందుకు భారమవుతోంది? మీ ఏలుబడిలోనే పాల సేకరణ ధర ఎందుకు పడిపోతోంది?

వైఎస్. జగన్.

రూ.2 లక్షల కోట్లు

ఏటేటా పెరిగిపోతున్న రాష్ట్రం అప్పు

నాలుగేళ్లలో మూడింతలైన రుణభారం

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై అప్పుల భారం అంతకంతకూ పెరిగిపోతోంది! రాష్ట్రం ఏర్పడే నాటికి వారసత్వంగా వచ్చిన రూ.70 వేల కోట్ల అప్పు నాలుగేళ్లలో మూడింతలకు చేరువైంది. మొత్తంగా తెలంగాణ రుణభారం రూ.2 లక్షల కోట్లకు చేరింది. తొలి ఏడాది రూ.9 వేల కోట్ల పైచిలుకుతో మొదలైన రుణ ప్రస్థానం.. రెండో ఏడాది రూ.18 వేల కోట్లు, మూడో ఏడాది రూ.35 వేల కోట్లకు చేరింది. నాలుగో ఏడాది 2017 డిసెంబర్ నాటికే రూ.24 వేల కోట్ల రుణం తీసుకుంది. దీంతో వారసత్వంగా వచ్చిన అప్పుతో కలిపి మొత్తం అప్పు సుమారు రూ.1.56 లక్షల కోట్లకు చేరింది. వీటికి విద్యుదుత్పత్తి, పంపిణీని మెరుగుపరిచే లక్ష్యంతో కేంద్రం అమల్లోకి తెచ్చిన ఉదయ్ పథకంలో చేరడంతో రూ.8,923 కోట్ల డిస్కంల అప్పు ప్రభుత్వ ఖజానాకు బదిలీ అయింది. కార్పొరేషన్ల పేరుతో అప్పులు తెచ్చేందుకు ముందునుంచీ ప్రభుత్వం ఉత్సాహం చూపడంతో రుణభారం తడిసి మోపెడైంది. ఈ ఏడాది మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్టు, డబుల్ బెడ్‌రూం ఇళ్లకు వివిధ బ్యాంకుల నుంచి దాదాపు రూ.65 వేల కోట్ల అప్పులు తీసుకుంది. వీటిలో కొన్నింటిని ఖర్చు చేయగా.. ఇంకొన్ని మంజూరు దశలో ఉన్నాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వ రుణభారం రూ.2 లక్షల కోట్లకు చేరింది.

కార్పొరేషన్ల పేరుతో..

కేంద్రం నిర్దేశించిన ఎఫ్ఆర్‌బీఎం చట్ట పరిధిలోకి లోబడే రాష్ట్రాలు రుణాలు తీసుకోవాల్సి ఉంటుంది. రాష్ట్ర జీఎస్‌డీపీలో 3.25 శాతం మేరకు రుణాలు తీసుకునే వెసులుబాటు ఉంటుంది. రెవెన్యూ మిగులు ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణను గుర్తించిన కేంద్రం గతేడాది మరో 0.25 శాతం రుణ సమీకరణకు వెసులుబాటు కల్పించింది. దీంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.26 వేల కోట్ల మేర అప్పు తెచ్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సెక్యూరిటీలను విక్రయించింది. కార్పొరేషన్ల పేరుతో అదనంగా తెచ్చిన అప్పులు పెరిగాయి. ఎఫ్ఆర్‌బీఎం పరిధిలోకి రాకుండా ప్రభుత్వం.. కార్పొరేషన్ల పేరుతో అప్పులు తెచ్చింది. మిషన్ భగీరథ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ప్రత్యేకంగా తెలంగాణ స్టేట్ వాటర్ గ్రిడ్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది. తొలిసారిగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి కార్పొరేషన్లను ఏర్పాటు చేసింది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ కార్పొరేషన్, పాలమూరు రంగారెడ్డి, లిఫ్ట్ ఇరిగేషన్ అథారిటీ ఈ కోవలోనివే. కాళేశ్వరం ప్రాజెక్టు కార్పొరేషన్‌కు ఈ ఏడాది రూ.24 వేల కోట్లు అప్పు తెచ్చింది. కొత్తగా తుపాకులగూడెం, దేవాదుల, సీతారామ ప్రాజెక్టులకు రుణాలు తెచ్చేందుకు దేవాదుల కార్పొరేషన్ ఏర్పాటుకు ఫైల్ సిద్ధం చేసింది. ఇంటింటికీ తాగునీటిని అందించే మిషన్ భగీరథకు రూ.44 వేల కోట్ల అంచనా వ్యయం అవుతుందని లెక్కలేసిన ప్రభుత్వం.. ఇప్పటి వరకు బడ్జెట్ నుంచి ఈ పథకానికి నిధులను కేటాయించలేదు. బడ్జెటేతర నిధులు తెస్తున్నామంటూ అప్పులతోనే 90 శాతం పనులు పూర్తి చేసింది. కానీ చివరి ఏడాది రుణ సంస్థలకు ప్రభుత్వ వాటా చెల్లించాల్సి ఉంటుందని, దీంతో వచ్చే ఏడాది మిషన్ భగీరథ నిధుల సమీకరణ ఇబ్బందిగా మారుతుందన్న అభిప్రాయాలున్నాయి. డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా హడ్కో ద్వారా దాదాపు రూ.10 వేల కోట్ల రుణం తీసుకుంది. కార్పొరేషన్ల పేరుతో వివిధ రుణ సంస్థల నుంచి అప్పులు తీసుకుంటే భవిష్యత్తులో రాష్ట్ర ఖజానాకే ముప్పు వస్తుందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. మిషన్ భగీరథ, సాగునీటి ప్రాజెక్టులకు తీసుకుంటున్న రుణం ఖర్చు చేయటమే తప్ప.. పన్నులు, బిల్లుల రూపంలో ప్రభుత్వానికి తిరిగి వచ్చేదేమీ ఉండదని అభిప్రాయపడుతున్నారు. దీంతో కార్పొరేషన్ రుణాలకు పూచీకత్తు ఇచ్చినందుకు వీటన్నింటినీ భవిష్యత్తులో ప్రభుత్వమే తిరిగి కట్టాల్సిన పరిస్థితి తలెత్తనుంది.

నాలుగేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అప్పులు (రూ.కోట్లలో)

సంవత్సరం	అప్పు
2014-15	9,410
2015-16	18,856
2016-17	35,741
2017-18	23,084
మొత్తం	87,091

వడ్డీల మోత..

ఇప్పటిదాకా చేసిన అప్పులు, వాటిపై వడ్డీలకు ప్రభుత్వం రుణ వాయిదాలు చెల్లిస్తోంది. ఈ ఏడాది రూ.11,138 కోట్ల రుణ వాయిదాలు చెల్లించనుంది. తొలి నాలుగేళ్లలో రైతుల రుణమాఫీకి నిధుల్ని సమీకరించేందుకు ప్రాధాన్యమిచ్చిన ప్రభుత్వం.. వచ్చే ఖరీఫ్ నుంచి వ్యవసాయ పెట్టుబడి పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఏటా దాదాపు రూ.12 వేల కోట్ల నిధులు ఈ పథకానికి అవసరం కావటంతో వచ్చే ఏడాది అప్పులు తీసుకోవడం అనివార్యంగా కనిపిస్తోంది.

వ్యవసాయాన్ని పండగ చేస్తాం..

- రైతుల ఆత్మీయ సమ్మేళనంలో ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్
- రైతు భరోసా కింద ప్రతీ రైతుకు ఏటా రూ.12,500
- ఉచితంగా బోర్లు.. ముందే గిట్టుబాటు ధర ప్రకటన
- రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి

ప్రజా సంకల్ప యాత్ర నుంచి
సాక్షి ప్రత్యేక ప్రతినిధి :

మనందరి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతన్నలకు అన్ని విధాలా అండగా ఉంటామని, వ్యవసాయాన్ని పండగ చేసి అన్నదాతల ముఖాల్లో చిరు నవ్వే లక్ష్యంగా పాలన సాగిస్తామని ఏపీ ప్రతిపక్ష నేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భరోసా ఇచ్చారు. సహకార రంగంలో మూత పడిన డెయిరీలన్నింటినీ రైతులకు మేలు చేసే విధంగా పునరుద్ధరిస్తామని, రైతుల కోసం ప్రకృతి వైపరీత్యాల నిధి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. వ్యవసాయ రంగానికి పగటి పూట 9 గంటల పాటు ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పారు. ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా మంగళవారం 93వ రోజు ప్రకాశం జిల్లా కొండెపి శాసనసభా నియోజకవర్గంలోని తిమ్మపాలెం వద్ద రైతుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు.

అన్నదాతల శ్రేయస్సే లక్ష్యం

''వ్యవసాయాన్ని పండుగ చేయాలనే ఆరాటంతో నవరత్నాల్లో భాగంగా కొన్ని కార్యక్రమాలను అమలు చేయాలని నిర్ణయించాం. రైతులు వ్యవసాయాన్ని మొదలు పెట్టేటప్పుడు ఇబ్బంది పడేది పెట్టుబడి కోసం. ఆ పెట్టుబడిని తగ్గిస్తే రైతులకు ఆదాయం ఎక్కువ అవుతుంది. పెట్టుబడి తగ్గించడం కోసం మొట్టమొదటిగా ప్రతి రైతుకు పగటి పూటనే 9 గంటల పాటు ఉచిత విద్యుత్ ఇస్తాం. రెండో కార్యక్రమంగా రైతులు తీసుకునే పంట రుణాలపై వడ్డీ లేకుండా చేస్తాం. ప్రభుత్వమే బ్యాంకులకు ఆ వడ్డీ కడుతుంది. మూడో కార్యక్రమంగా... మే నెలలో ప్రతి రైతు కుటుంబానికి రూ.12,500 ఇచ్చి వారికి తోడుగా ఉంటాం. దీంతో ఎకరం పొలం ఉన్న రైతన్నకు 85 నుంచి 90 శాతం ఖర్చులు దాదాపుగా వచ్చేసినట్లే. రెండెకరాలున్న ప్రతి రైతుకు ఈ పెట్టుబడి ఉపయోగపడుతుంది. అంతకన్నా ఎక్కువ భూమి ఉన్న రైతులకు కూడా ఈ మొత్తం కాస్తో కూస్తో ఉపయోగపడుతుంది. నాలుగో కార్యక్రమంగా రాష్ట్రంలోని రైతులకు ఉచితంగా మన ప్రభుత్వమే బోర్లు వేయిస్తుంది. ప్రస్తుతం రైతులు సొంత ఖర్చులతో బోర్ల మీద బోర్లు వేసుకుని వాటిలో నీళ్ల పడక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆర్థికంగా చితికిపోతున్నారు. ఈ పరిస్థితి నుంచి రైతులను విముక్తి చేయడానికే ఉచితంగా బోర్లు వేయించే పథకాన్ని ప్రవేశ పెడతాం. శనగ, కంది, మినుము, పొగాకు పంటలకు గిట్టుబాటు ధర లేక అవస్థ పడుతున్న పరిస్థితుల నుంచి ఆదుకుంటాం. రైతు పంట వేయడానికి ముందే వారి ముఖాల్లో చిరునవ్వులు కనిపించే విధంగా ఆ పంటను ఫలానా రేటుతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ముందుగానే ప్రకటిస్తాం. దాని కోసం రూ.3000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తాం. అకాల వర్షాలు, కరవు వచ్చినపుడు రైతులకు ఇపుడు ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ లభించడం లేదు. ఈ పరిస్థితిని మార్చేందుకు రూ.4000 కోట్ల(ఇందులో సగం కేంద్రం ఇస్తుంది)తో ప్రకృతి వైపరీత్యాల సహాయ నిధి ఏర్పాటు చేస్తాం'' అని జగన్ హామీ ఇచ్చారు.

మంగళవారం ప్రకాశం జిల్లా కొండెపిలోని తిమ్మపాలెంలో జరిగిన రైతుల ఆత్మీయ సమ్మేళనంలో ప్రసంగిస్తున్న ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్

మరిన్ని ఫొటోలు టాబ్లాయిడ్‌లో

సాక్షి ఫ్యామిలీ
నేను శక్తి సాక్షి
నల్లగొండ
బుధవారం, 21-2-2018

ప్రతీకాత్మక చిత్రం

కడుపులో బిడ్డ తిరగబడితే
అమ్మ పొట్ట కోస్తారు.
పెరిగిన బిడ్డ తిరగబడినా..
మళ్లీ అమ్మకే కోత! అది గుండెకోత!
అమ్మకు బిడ్డపై ప్రేమ ఉంటుంది.
అమ్మ ప్రేమకు నమ్మకద్రోహం చేసే
బిడ్డలూ ఉంటారు!!
అలాంటి కొడుకు కథ ఇది.
'పుత్రహింస' పడిన ఓ అమ్మ వ్యథ ఇది!

పెన్షన్‌కోసం వెళ్లేటప్పుడు కాసేపు కొత్త చీర చుడతారు. తిరిగొచ్చాక లాగేసుకుంటారు. తనను షెడ్డులో పారేస్తారు.

అమ్మకద్రోహం

అమ్మకే నమ్మకద్రోహం చేశాడు!

''సుచరితా.. అమ్మకు నెయ్యి తీసుకురా... ఇడ్లీ చల్లారిపోతోంది'' కేకేశాడు ఆనంద్ భార్యను.

''అత్తయ్యా.. ఇదిగోండి'' అంటూ పరుగుపరుగున వచ్చింది సుచరిత నెయ్యి తీసుకొని.

ఆ హడావుడి అంతా తనకు మామూలే అన్నట్టు ఏమీ పట్టించుకోకుండా తనకు కావల్సిందే తింటోంది సుధ.

టిఫిన్ తినడం అయ్యాక 'తన ఇంట్లోకి' వెళ్లబోతుంటే.. ''అత్తయ్యా.. ఈ చీర కట్టుకోండి'' అంటూ ఓ కొత్త చీరను చేతిలో పెట్టింది కోడలు. అదీ ఆశ్చర్యం అనిపించలేదు సుధకు. పెన్షన్ వెళ్లేప్పుడల్లా ఇలా కొత్త చీర చేతిలో పెట్టడమూ పరిపాటే. ఎలాంటి భావమూ లేకుండా ఆ చీర తీసుకొని తన ఇంట్లోకి వెళ్లిపోయింది ఆ పెద్దావిడ.

తన ఇల్లు ఏంటీ?

అవును. ఇందాక సుధ టిఫిన్ తిన్నది తన కొడుకు ఇంట్లో. ఇప్పుడు వెళ్తుంది ఆ ఇంటి ఆవరణలో ఉన్న తన ఇంటికి! రెండు గదుల రేకుల షెడ్డుకి. భర్త ఉన్నప్పుడు బాగా బతికిన సుధ.. ఆయన పోయిన ఈ అయిదేళ్ల నుంచి దాదాపు అనాథగానే జీవనం సాగిస్తోంది. కారణం.. ఆమె కొడుకు! భర్త గవర్నమెంట్ జాబ్. పెద్దగా ఆస్తులు కూడబెట్టకపోయినా.. ఉన్నదాంట్లో తనకేలోటూ రానివ్వలేదు. కొడుకునూ కష్టపడి చదివించాడు. మంచి ఇల్లు కట్టాడు. భవిష్యత్ ముందే ఊహించాడేమో ఆ ఇంటిని తన పేరుమీదే రిజిష్టర్ చేయించాడు. భర్త ఉన్నప్పుడు ఏ చింతా లేకుండా ప్రశాంతంగా గడిచింది. ఆయన హార్ట్‌ఎటాక్‌తో చనిపోయాడు. ఆయన బతికి ఉండగా కొడుకు ప్రేమించి పెళ్లి చేసుకున్నా కాదనలేదు. విడిగా ఉంటామన్నా వద్దనలేదు. తండ్రిపోగానే ఇల్లుచేరాడు. ఆపేక్షతో అనుకుంది కానీ, ఆశతో అని అంచనా వేయలేకపోయింది. యేడాదిలోనే ఆ కాంపౌండ్‌లో రేకుల షెడ్డు వేసి తల్లిని అందులోకి పంపించాడు. పూట పూటకు ఇంత తిండి పడేస్తారు అంతే. మందులు మాకులు ఇతర అవసరాలేవీ చూడరు. తండ్రి పెన్షన్‌ను తల్లి అందుకునే రోజు మాత్రం ఆమెను ఇంటికి పిలిచి సకల మర్యాదలూ చేస్తారు. మూడు నెలలకో కొత్త చీర ఇచ్చి మళ్లీ తీసేసుకుంటారు. ఇప్పుడు జరిగిందీ అదే.. ఆమె పెన్షన్ తీసుకునే రోజు అది!

ఏటీఎమ్ కార్డు

దగ్గరుండి మరీ పెన్షన్ ఆఫీస్‌కు తీసుకెళ్లాడు తల్లిని కొడుకు. డబ్బులు తీసుకొని వస్తూ తిరుగు ప్రయాణంలో అన్నాడు నెమ్మదిగా.. ''అమ్మా.. ఇక నుంచి ఇలా ప్రతి నెలా వచ్చి అంతంత పెద్ద క్యూల్లో నిలబడి పెన్షన్ తీసుకోవాల్సిన కర్మ లేకుండా నీ అకౌంట్‌లోనే డబ్బు పడేట్టు చూస్తాను. ఏటీఎమ్ కార్డ్ కూడా తీసుకుందాం. నువ్వు ఓ సంతకం చేస్తే చాలు'' అని! ఎప్పటిలాగే మారు మాటలేకుండా తలూపింది తల్లి. అన్నట్టుగానే నెల తిరిగేలోపు ఆ ఏర్పాట్లు అన్నీ చేశాడు కొడుకు. ఏటీఎమ్ కార్డూ వచ్చింది. అయితే అమ్మకివ్వకుండా తన దగ్గరే పెట్టుకున్నాడు.

అవుట్ హౌస్‌లో...

ఓ పని మీద అటుగా వచ్చిన సుధ చెల్లి కూతురు పెద్దమ్మను కలుద్దామని వాళ్లింటికి వచ్చింది. ఇల్లంతా కలియ తిరిగింది. ఆమాటా ఈ మాటా మాట్లాడుతూ పదిహేను నిమిషాలు గడిపింది. అయినా పెద్దమ్మ ఊసెత్తట్లేదెవ్వరు. దాంతో ''ఏ వదినా.. పెద్దమ్మ ఏది? కనపడట్లేదు?'' ప్రశ్నించింది సుధ చెల్లి కూతురు.

''అదీ... అత్తయ్యగారు.. మరి'' అంటూ భర్త వైపు చూసింది నసుగుతూ!

తల వంచుకున్నాడు అతను. ''నానీ అవుట్ హౌజ్‌లో ఉంటది అత్తా'' అన్నాడు సుధ మనవడు.

''అదేంటన్న య్యా.. పెద్దమ్మ అవుట్ హౌజ్‌లో ఉండటమేంటి?'' అంటూ విస్తు పోయింది ఆమె.

''అక్కడైతే అమ్మకు కంఫర్ట్ ఉంటుందని'' నసిగాడు సుధ కొడుకు.

అతని మోహం వంకైనా చూడకుండా గాబరాగా పెద్దమ్మ ఉండే షెడ్డు వైపు పరిగెత్తింది సుధ చెల్లి కూతురు.

వెళ్లడంతోనే ''పెద్దమ్మా'' అంటూ పెనవేసుకుంది. ఒళ్లంతా కాలిపోతూ సోయిలేకుండా పడుంది సుధ.

''ఇదేంటి పెద్దమ్మా.. ఒళ్లంతా కొలిమిలా కాలిపోతోంది? జ్వరమా? ఎప్పటినుంచి? మందులు వేసుకుంటున్నావా లేదా?'' ఆత్రం, కంగారు కలగలసి ప్రశ్నలు వేసింది.

వాటికి సుధ జవాబు చెప్పే పరిస్థితిలో లేదు. గ్రహించిన ఆ పిల్ల వెంటనే తన భర్తకు ఫోన్ చేసి పిలిపించి ఆసుపత్రికి తీసుకెళ్లింది.

వాళ్లు తన తల్లిని అలా తీసుకెళ్తుంటే భయంతో ''అయ్యో.. అమ్మకు జ్వరం వచ్చిన సంగతి నాకు తెలీదురా.. నేను తీసుకెళ్తాలే హాస్పిటల్‌కి. బావగారికెందుకు శ్రమ'' అంటూ వచ్చాడు సుధ కొడుకు.

''ఇందులో శ్రమేముంది అన్నయ్యా.. పెద్దమ్మ నాకూ అమ్మ లాంటిదే. మా అమ్మ ఇలా అవుట్ హౌజ్‌లో జ్వరంతో పడి ఉంటే చూస్తూ ఊరుకోను కదా అన్నయ్యా.. పర్లేదు మేం చూసుకుంటాం''అంటూ అతని మొహమ్మీదే కార్ డోర్ వేసేసింది ఆమె.

హింస నుంచి విముక్తి

సుధ ఇప్పుడు తన భర్త కట్టించిన ఇల్లును అద్దెకు ఇచ్చి, ఆ డబ్బు, పెన్షన్ డబ్బుతో ఓల్డేజ్ హోమ్‌లో హాయిగా, ప్రశాంతంగా సేద తీరుతోంది. ఎలా సాధ్యమైంది? తన చెల్లెలి కూతురు సలహాతో డొమెస్టిక్ వయొలెన్స్ ఆఫీస్‌లో కంప్లయింట్ ఇచ్చింది సుధ. విచారించిన ఆఫీసర్ కేస్‌ను కోర్టుకు పంపారు. సుధ పేరు మీదున్న ఇంటిని కొడుకు తక్షణం ఖాళీచేసి వెళ్లాలని, ఆమె ఏటీఎమ్ కార్డ్‌నూ ఆమెకు ఇచ్చేయాలని రెసిడెన్షియల్ ఆర్డర్స్‌ను జారీ చేసింది కోర్టు. సుధ లాంటి వాళ్లు పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్‌యాక్ట్ కింద కూడా కేస్ వేయవచ్చు.

- సరస్వతి రమ

ప్రాక్టికల్‌గా ఉండాలి

పెద్దవాళ్ల పట్ల నిర్లక్ష్యం, వివక్ష చదువుకోని కుటుంబాల్లోనే కాదు చదువుకున్న కుటుంబాల్లోనూ కనపడుతోంది. కారణం.. పెద్దతరం పిల్లల మీద ఆధారపడి ఉండడం. వాళ్ల బాధ్యత పిల్లలకు భారంగా మారడం. వృద్ధాప్యంలో పిల్లలే కదా తమల్ని చూసుకునేది అని కష్టపడి సంపాదించిందంతా పిల్లల పేరు మీద రాసేసి శేష జీవితాన్ని వాళ్ల చేతుల్లో పెట్టి పట్టెడు అన్నం కోసం ఎదురుచూడ్డం వల్ల ఇలాంటి పరిస్థితి వస్తుంది. అలాకాకుండా ప్రేమను, ప్రాక్టికాలిటీని వేరువేరుగా చూడాలి. తాము సంపాదించింది అంతా పిల్లల చేతుల్లో పెట్టకుండా పిల్లల వాటాతో పాటూ తామూ ఓ వాటా వేసుకోవాలి. వీలైతే తమ వాటా కింద కొంత ఎక్కువే ఉంచుకోవాలి. ప్రతి పేరెంట్స్ రిటైర్‌మెంట్ లైఫ్‌ను పిల్లల మీద ఆధారపడకుండానే ప్లాన్ చేసుకోవాలి. అంతా ఇచ్చేసి తర్వాత చట్టం ప్రకారం హక్కును పొందెందుకు కోర్టు చుట్టూ తిరిగి ప్రశాంతతను కోల్పోయేకంటే ముందు జాగ్రత్త తీసుకొని హాయిగా శేషజీవితాన్ని గడపడం మంచిది.

- కళ్యాణ్ చక్రవర్తి, సైకియాట్రిస్ట్

'న్యూ'స్

ప్రతీకాత్మక చిత్రం

యన్నీ మానండి స్లిమ్ అవండి!

స్థూలకాయులకు శాకాహారమే మేలని తాజా పరిశోధనలు చెబుతున్నాయి. మాంసాహారం అలవాటు ఉన్న స్థూలకాయులు శాకాహారానికి మళ్లినట్లయితే, వారికి టైప్–2 డయాబెటిస్ వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని అమెరికాలోని ఫిజీషియన్స్ కమిటీ ఫర్ రెస్పాన్సిబుల్ మెడిసిన్‌కు చెందిన నిపుణులు జరిపిన తాజా పరిశోధనలో వెలుగులోకి వచ్చింది. మాంసాహారానికి అలవాటుపడిన స్థూలకాయులు పూర్తిగా శాకాహారానికి మళ్లిన కొద్దికాలంలోనే బరువు తగ్గడాన్ని గుర్తించామని ఈ పరిశోధనకు నేతృత్వం వహించిన ఫిజీషియన్స్ కమిటీ ఫర్ రెస్పాన్సిబుల్ మెడిసిన్ నిపుణురాలు డాక్టర్ హానా కహ్లోవా తెలిపారు. టైప్–2 డయాబెటిస్ వల్ల పెద్దగా ముప్పు ఉండదని చాలామంది అపోహపడుతుంటారని, ఈ వ్యాధి సైలెంట్ కిల్లర్‌లాంటిదని డాక్టర్ కహ్లోవా చెబుతున్నారు. ఉండాల్సిన బరువు కంటే ఎక్కువ బరువు ఉన్న వారు మాంసాహారాన్ని మానేసి శాకాహారానికి మళ్లినట్లయితే టైప్–2 డయాబెటిస్ ముప్పును తప్పించుకోవచ్చని ఆమె అంటున్నారు.



> గృహహింస వల్ల శరీరానికి అయ్యే గాయాల కన్నా కూడా ఇంకా ఎక్కువగానే బాధ కలుగుతుంది. మనం ప్రేమించే మనుషులు మనల్ని హింసించడాన్ని మించిన బాధ లోకంలో ఏముంటుంది?
>
> **- డయాన్ ఫైన్‌స్టైన్,** యు.ఎస్. డెమొక్రాటిక్ సెనెటర్

చెట్టు నీడ

జీవితపు రుచి

> ప్రాణాలు పోయేంతటి విపత్కర పరిస్థితిలో కూడా జీవితాన్ని రుచికరంగా మలుచుకోగలిగే వెసులుబాటు ఉంది. కానీ నిజంగా ఆలోచిస్తే, మనకు ప్రాణాలు పోయేంత సందర్భాలు ఉంటాయా?

ఒకాయన ఒక మూలిక కోసం దట్టమైన అరణ్యానికి వెళ్లాడు. వెతుకుతూ నడుస్తుండగా– ఉన్నట్టుండి, వెనక నుంచి పులి గాండ్రింపు వినబడింది. ప్రాణాలు కాపాడుకోవడానికి తోచినదిక్కు పరుగెత్తాడు. అలా ఒక కొండ మీదికి చేరుకున్నాడు. ఆ భయంలో అక్కడ పట్టుజారడంతో కొండ కొమ్ముకు వేలాడసాగాడు. తిరిగి పైకి ఎక్కడానికి వీలు లేదు. అక్కడ పులి ఉంటే!

చూస్తే కొండలో మొలిచిన ఒక తీగేదో కనబడింది. దాన్ని పట్టుకుని కిందకు దిగాలన్న ఆలోచన వచ్చింది. నెమ్మదిగా తీగను అందుకున్నాడు. అలా గాల్లో వేలాడుతుండగా, హఠాత్తుగా కొండలో ఉన్న బొరియలోంచి వచ్చిన రెండు ఎలుకలు ఆ తీగను కొరకడం మొదలుపెట్టాయి. ఇప్పుడేం చేయాలి?

అప్పుడు ఆయన ఆ తీగకు ఒక చిన్న పండు ఉందని గమనించాడు. అది ఎర్రగా గుండ్రంగా ఉండి, నోరూరిస్తోంది. దాన్ని తెంపి నోట్లో వేసుకున్నాడు. అంతటి గొప్ప రుచి అతడు అంతకుముందెన్నడూ చూడలేదు.

ఇంతే కథ! ఆ బాటసారి ఆ తర్వాత ఏమయ్యాడు అన్నది మనకు చెప్పదు. కానీ ఈ చెప్పిన మేరలోనే ఎంత వెలుగు ప్రసరిస్తోంది! ప్రాణాలు పోయేంతటి విపత్కర పరిస్థితిలో కూడా జీవితాన్ని రుచికరంగా మలుచుకోగలిగే వెసులుబాటు ఉంది. కానీ నిజంగా ఆలోచిస్తే, మనకు ప్రాణాలు పోయేంత సందర్భాలు ఉంటాయా?

మరి ఎంతమేరకు జీవితాన్ని రుచికరంగా మలుచుకోగలుగుతున్నాం!

బిబ్లియో థెరపీ

డిప్రెషన్‌లో ఉన్నారా..? క్రైమ్ నవలలు చదవండి!

డిప్రెషన్‌లో ఉన్నారా? మానసికంగా తీరని కుంగుబాటుతో సతమతమవుతున్నారా? డిప్రెషన్ నుంచి బయటపడటానికి అనవసరంగా లేనిపోని మందులు మాకులు వాడేయకండి. ఒళ్లు గగుర్పొడిచే క్రైమ్ నవలలను విరివిగా చదవండి. క్రైమ్ సాహిత్యం చదవడం కొనసాగిస్తూ ఉంటే డిప్రెషన్ నుంచి క్రమంగా కోలుకోగలుగుతారని ఇటలీలోని ట్యూరిన్ యూనివర్సిటీకి చెందిన నిపుణులు సలహా ఇస్తున్నారు. కొన్ని మానసిక వ్యాధులను నిర్దిష్టమైన సాహిత్యం చదవడం వల్ల అధిగమించవచ్చనేది వీరి వాదన. ఎలాంటి మానసిక వ్యాధికి ఎలాంటి సాహిత్యం చదివితే ఉపయోగకరంగా ఉంటుందో చెప్పే శాస్త్రం కూడా ఒకటి పుట్టుకొచ్చింది. దీనినే 'బిబ్లియో థెరపీ' అంటున్నారు. తెలుగులో దీనిని పుస్తకపఠన చికిత్స అనవచ్చేమో! క్రైమ్, డిటెక్టివ్ సాహిత్యాన్ని విరివిగా చదవడం వల్ల డిప్రెషన్, యాంగ్జైటీ వంటి మానసిక సమస్యల నుంచి తేలికగా బయటపడవచ్చంటూ ట్యూరిన్ వర్సిటీ శాస్త్రవేత్తలు సమర్పించిన పరిశోధన వ్యాసం 'క్లినికల్ సైకాలజీ రివ్యూ' తాజా సంచికలో ప్రచురితమైంది. పుస్తక పఠనమేనా, టీవీలో నేరాలు, ఘోరాలు చూసినా.. మైండ్ రిలాక్స్ అవుతుందా?!

ధీరసుధ

కోతుల కాలేజ్‌లో.. తనొక్కతే ఆడపిల్ల

> “అమ్మాయిలు ధైర్యంగా ఉంటే, తమకు ఇష్టమైన రంగంలో ఎలాంటి అడ్డంకులను ఎదుర్కొనైనా గట్టిగా నిలబడవచ్చు”

స్త్రీ శక్తికి సుధామూర్తి ఒక ఎగ్జాంపుల్. ఇన్ఫోసిస్ ఫౌండేషన్ చైర్‌పర్సన్‌గా, ఉదార హృదయురాలైన సంపన్న మహిళగా మీకు ఆవిడ తెలిసే ఉంటారు. ఆమె జీవితంలో చాలా స్ట్రగుల్ ఉంది. అందులో కొంతభాగాన్నైనా మనం తెలుసుకోవాలి. ముఖ్యంగా మహిళలం తెలుసుకోవాలి. సుధ ఇంజినీరింగ్ చదువుతున్నప్పుడు కాలేజీలో తను ఒక్కతే అమ్మాయి. తండ్రిని తీసుకుని సీటు కోసం సుధ కాలేజీకి వెళ్లినప్పుడు ప్రిన్సిపాల్ 'కష్టం అవుతుంది కులకర్ణి గారూ' అన్నారు. సుధ తండ్రి కులకర్ణి.. డాక్టర్. ''డాక్టర్ సాబ్.. మీ అమ్మాయి ఇంటెలిజెంట్ అని నాకు తెలుసు. మెరిట్ కారణంగా సీటును ఇవ్వక తప్పడం లేదు. కానీ తనిక్కడ చదవడం కష్టమౌతుందని నా భయం. కాలేజీ మొత్తానికీ తనొక్కతే ఆడపిల్ల. ఇక్కడ లేడీస్ టాయ్‌లెట్స్ లేవు. లేడీస్ రెస్ట్‌రూమ్ కూడా లేదు. ఇక రెండో సంగతి. ఇక్కడి బాయ్స్! వయసు కదా, వాళ్లను అదుపు చెయ్యడం ఇబ్బందవుతుందేమో''అన్నారు ప్రిన్సిపాల్. సుధ వెనక్కు తగ్గలేదు. తనకు ఇంజినీరింగ్ అంటే ఇష్టం.పైగా తండ్రి సపోర్ట్ ఉంది. ఏమాత్రం సంకోచం లేకుండా కాలేజ్‌లో చేరింది. ప్రిన్సిపాల్ చెప్పినట్లే సుధ కాలేజ్ ఎంట్రీ.. కోతికి కొబ్బరిచిప్ప దొరికినట్లయింది.. బాయ్స్‌కి. ఆమెను చూసి విజిల్స్ వేసేవారు. కన్నడంలో పాటలేవో పాడేవారు. ఫస్ట్ బెంచ్ ఖాళీగా ఉండేది. అక్కడ కూర్చోడానికి లేకుండా ఇంకు పోసేవారు. అలా సుధ చాలా ఇక్కట్లు పడ్డారు. తొలి పరీక్షలో సుధ యూనివర్సిటీ ఫస్ట్ రావడంతో అబ్బాయిల వెర్రి వేషాలకు బ్రేక్ పడింది. ''అమ్మాయిలు ధైర్యంగా ఉంటే, తమకు ఇష్టమైన రంగంలో ఎలాంటి అడ్డంకులను ఎదుర్కొనైనా గట్టిగా నిలబడవచ్చు'' అని ఆనాటి సంగతులు కొన్నింటిని 'త్రీ థౌజండ్ స్టిచెస్' అనే తన పుస్తకంలో రాసుకున్నారు సుధామూర్తి. సాధారణ వ్యక్తులు, అసాధారణ జీవితాలు అనే అర్థం వచ్చే ట్యాగ్‌లైన్‌తో ఉన్న ఈ పుస్తకం గత ఏడాది జూలైలో విడుదలైంది. పెంగ్విన్ వాళ్లు అనుమతి ఇవ్వడంతో ఇందులోని విశేషాంశాలు ఇప్పుడు పత్రికల్లో కనిపిస్తున్నాయి. సుధ రచయిత్రి, సోషల్ వర్కర్ కూడా.

సాక్షి ఫ్యామిలీ
సినిమా
నల్లగొండ
బుధవారం
21-2-2018

లవ్ డాక్టర్

నన్నడగొద్దు ప్లీజ్

ప్రియదర్శిని రామ్
లవ్ డాక్టర్

హాయ్ అన్నయ్యా..! నేను ఒక అమ్మాయిని ప్రాణం కంటే ఎక్కువగా ప్రేమిస్తున్నా. తను కూడా నన్ను లవ్ చేస్తోంది. కానీ మా నేపథ్యాలు వేరు. పెళ్లి చేసుకుందామంటే తను చాలా భయపడుతోంది. మేమిద్దరం ఒకరిని విడిచి మరొకరం బతకలేం. ఏం చెయ్యాలో అర్థం కావడంలేదు. దీనికి మంచి సలహా ఇవ్వండి ప్లీజ్.

– భాస్కర్

నువ్వు వెళ్లి అమ్మాయి మమ్మీడాడీతో ఒక సిట్టింగ్ వేసుకో..

'సిట్టింగ్ అంటే ఏంటి సార్???'

ముగ్గురు కలిసి కూర్చోవడం నీలాంబరి

'సిట్టింగ్ కుదురుద్దా సార్???'

ప్యార్ కియాతో డర్నా క్యా?

'అంటే ప్రేమించినందుకు వాళ్లింటికెళ్లి గోడ కుర్చీ వెయ్యమంటారా సార్?'

సిట్టింగ్ అంటే నీకు అలా అర్థమైందా నీలూ..?!

'లేకపోతే ఏంటి సార్..? వాళ్ల అమ్మాయికి లైనేస్తున్నాడని తెలిస్తే సిట్టింగ్ ఎక్కడ సార్.. స్టాండింగ్. రన్నింగ్.. తన్నింగ్.. ఇరగ్గొట్టింగ్ తప్ప ఇంకేముండదు సార్.. మీరు అనవసరంగా అమాయకుడైన భాస్కరుణ్ని ట్రాప్‌లోకి పంపిస్తున్నారు సార్!!'

అలా ఎందుకు అనుకోవాలి నీలూ.. సిట్టింగ్ వేస్తేనే ఫిట్టింగ్ అవుతుంది. భాస్కరుడంటి అమాయకుణ్ని ఏ అత్తవారు వదులుకుంటారు చెప్పు. లెట్ హిం ట్రై. కావాలంటే నువ్వు కూడా తోడుగా వెళ్లు నీలూ...!

'ప్రేమలో థార్డ్ పార్టీ ఉండకూడదు సార్!'

భలే చెప్పావు నీలూ, భాస్కర్...! నువ్వు ముందు వెళ్లి అంకుల్, ఆంటీతో సిట్టింగ్ వేసి ఫిట్టింగ్ చేసేయ్. ఆల్ ది బెస్ట్.

ప్రేమ, ఆకర్షణ, టీనేజ్ అనుబంధాల్లోని అయోమయం మిమ్మల్ని గందరగోళపరుస్తుంటే ప్లీజ్ ఈ అడ్రస్‌కు మాత్రం అస్సలు రాయకండి.
లవ్ డాక్టర్, సాక్షి ఫ్యామిలీ, సాక్షి టవర్స్, రోడ్ నంబరు 1, బంజారాహిల్స్, హైదరాబాద్-34. lovedoctorram@sakshi.com

కాసుకో సుడోకు

			2			5	9	
	7		4	5	1	8	3	
		3						6
3	8		6	1	4	7		9
5		7	8	3	9		2	1
8						9		
	3	5	1	7	6		4	
	2	4			5			

నిబంధనలు: ప్రతి వరుసలో 1 నుంచి 9 అంకెలు నింపండి (అడ్డంగా, నిలువుగా). ఒక వరుసలో ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి. ప్రతి 3X3 చదరం లోనూ 1 నుంచి 9 అంకెలు రావాలి.

నిన్నటి జవాబు

1	8	3	2	7	4	5	9	6
2	5	7	9	3	6	4	8	1
6	9	4	5	1	8	3	7	2
8	7	1	4	2	3	9	6	5
9	6	2	1	5	7	8	4	3
4	3	5	8	6	9	1	2	7
7	2	8	3	4	1	6	5	9
5	1	9	6	8	2	7	3	4
3	4	6	7	9	5	2	1	8

మండే సూర్యుడిలా..

అల్లు అర్జున్

హడావిడిగా జిప్సీలో బయల్దేరారు సూర్య. గేర్లు మార్చుకుంటూ రయ్యిమని రోడ్డుపై దూసుకెళ్తున్న సూర్య సడన్‌గా బ్రేక్ వేశాడు. రోడ్డుపై ఫుల్ ట్రాఫిక్. జస్ట్.. అలా దిగాడు. నోట్లో సిగార్ కూడా ఉందట. అటు ఇటు చూశాడట. బడికెళ్లే పిల్లలు, ఆఫీసుకు వెళ్లే పెద్దలు అందరూ ఇబ్బంది పడుతున్నారు. అసలే... సూర్యకు కోపం ఎక్కువ. పైగా బోర్డర్ బ్యాగ్రౌండ్. ప్రాబ్లమ్ ఏంటీ అని ఆరా తీస్తే.. ఎవరో ఇద్దరు అమాయకుల్ని విలన్ రోడ్డుపై కొడుతున్నాడు. అంతే.. మండే సూర్యుడయ్యాడు సూర్య. ఆ తర్వాత హైవే పై ఏం జరిగింది? అంటే.. సిల్వర్ స్క్రీన్‌పై చూడాల్సిందే. ఇలాంటి సీన్ ఒకటి 'నా పేరు సూర్య– నా ఇల్లు ఇండియా' సినిమాలో ఉందట. అల్లు అర్జున్ హీరోగా వక్కంతం వంశీ దర్శకత్వంలో కె.నాగబాబు సమర్పణలో రామలక్ష్మీ సినీ క్రియేషన్స్ పతాకంపై శిరీషాశ్రీధర్ నిర్మిస్తున్న సినిమా 'నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా'. బన్నీ వాసు సహనిర్మాత. ఇందులో అనూ ఇమ్మాన్యుయేల్ కథానాయిక. సోల్జర్ సూర్య పాత్రలో అల్లు అర్జున్ నటిస్తున్నారు. ప్రస్తుతం క్లైమాక్స్ చిత్రీకరణ జరుగుతోంది. సెట్‌లో అల్లు అర్జున్ వాలీబాల్ ఆడుతున్న ఫొటోలు హల్‌చల్ చేస్తున్నాయి. ఏప్రిల్ 26న సినిమా రిలీజ్ చేయాలనుకుంటున్నారు.

ఎనర్జిటిక్‌గా...


బెల్లంకొండ సాయి శ్రీనివాస్

''దృశ్యం, గోపాల గోపాల, డిక్టేటర్' వంటి సినిమాలకు సహాయ దర్శకుడిగా పనిచేసిన శ్రీనివాస్ దర్శకునిగా పరిచయం అవుతున్నారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా వంశధార క్రియేషన్స్ ప్రొడక్షన్ నెం.1గా నవీన్ సొంటినేని (నాని) ఈ సినిమా నిర్మించనున్నారు. ఈ సందర్భంగా నిర్మాత నవీన్ మాట్లాడుతూ– ''ఎనర్జిటిక్ హీరో బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా తెరకెక్కనున్న చిత్రంతో మా బ్యానర్‌ను ప్రారంభిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది. శ్రీనివాస్ బాడీ లాంగ్వేజ్‌కి తగ్గట్టే ఈ సినిమా ఎనర్జిటిక్‌గా ఉంటుంది. దర్శకుడు శ్రీనివాస్ అద్భుతమైన కథను సిద్ధం చేశారు. ఈ చిత్రానికి ఛోటా కె.నాయుడు సినిమాటోగ్రాఫర్‌గా చేయనున్నారు. తమన్ స్వరాలు సమకూరుస్తారు. ఆర్ట్ డైరెక్టర్‌గా చిన్నాని ఎంపిక చేశాం. త్వరలోనే మిగతా నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు చెబుతాం. మా ప్రొడక్షన్ నెం.1 ప్రారంభోత్సవ వేడుకను ఈ గురువారం ఘనంగా నిర్వహించనున్నాం'' అన్నారు. ఈ చిత్రానికి సహ నిర్మాత: చాగంటి శాంతయ్య, నిర్మాణం: వంశధార క్రియేషన్స్.

కృష్ణ, విజయనిర్మల

ఆ మాట నాకు పద్మభూషణ్‌తో సమానం

– విజయ నిర్మల

''అక్కినేని నాగేశ్వరరావు, రజనీకాంత్, శివాజీగణేషన్ వంటి స్టార్ హీరోలతో సినిమా తీసిన ఏకైక లేడీ డైరెక్టర్ విజయనిర్మల. ఆమె దర్శకత్వంలో తెరకెక్కిన 44 చిత్రాల్లో సగానికిపైగా సినిమాల్లో నేను నటించినందుకు సంతోషంగా ఉంది'' అని సూపర్‌స్టార్ కృష్ణ అన్నారు. నటి–దర్శక–నిర్మాత విజయనిర్మల 73వ జన్మదిన వేడుకలు ఘట్టమనేని వంశాభిమానుల సమక్షంలో మంగళవారం జరిగాయి. కృష్ణ మాట్లాడుతూ– ''ప్రతి ఏడాది మా ఇంటికి విచ్చేసి, అభిమానాన్ని చాటుకొంటున్న అభిమానులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారు గౌరవించిన విజయనిర్మలను త్వరలోనే భారత ప్రభుత్వం తగిన రీతిలో సత్కరిస్తుందని ఆశిస్తున్నాను'' అన్నారు. ''ఒకసారి దాసరి నారాయణరావుగారు మా ఇంటికొచ్చారు. నా పుట్టినరోజు వేడుకలకు అభిమానులు రావడం చూసి.. 'ఏ స్టార్ హీరోయిన్‌కీ ఈ రేంజ్ క్రేజ్ లేదు' అన్నారు. ఆ మాట నాకు పద్మభూషణ్ అవార్డుతో సమానం'' అన్నారు విజయ నిర్మల. ''దాసరి, బాపు వంటి టాప్ డైరెక్టర్స్ తొలి హీరోయిన్ విజయనిర్మలగారు. విజయశాంతిలాంటి స్టార్ హీరోయిన్‌ని 'కిలాడి కృష్ణుడు'తో తెలుగు తెరకు పరిచయం చేసిన విజయనిర్మలగారి పుట్టినరోజు వేడుకల్లో భాగస్వాములవడం సంతోషంగా ఉంది'' అన్నారు నిర్మాత బి.ఏ.రాజు. 73వ పుట్టినరోజు సందర్భంగా 'మా' అసోసియేషన్‌కు విజయనిర్మల 73 వేల రూపాయల చెక్ అందించారు. నటుడు నరేశ్, హీరో నవీన్ విజయ్‌కృష్ణ, సీనియర్ జర్నలిస్టులు ప్రభు, సురేశ్ కొండేటి పాల్గొన్నారు.

నాగరాజు, 'నిధి' ప్రసాద్, సాక్షీ చౌదరి, రాజేంద్రప్రసాద్

వంద శాతం నవ్వులు పంచుతుంది

– రాజేంద్రప్రసాద్

రాజేంద్రప్రసాద్ ప్రధాన పాత్రలో సాక్షీ చౌదరి హీరోయిన్‌గా రూపొందిన సినిమా 'ఊ.పె.కు.హ'. 'ఊళ్ళో పెళ్ళికి కుక్కల హడావుడి' అన్నది ఉపశీర్షిక. 'నిధి' ప్రసాద్ దర్శకత్వంలో జెబి క్రియేషన్స్ పతాకంపై భాగ్యలక్ష్మి నిర్మించిన ఈ సినిమా ట్రైలర్‌ను రాజేంద్రప్రసాద్ విడుదల చేసి, మాట్లాడుతూ– ''సినిమాలు తీసేవాళ్లలో రెండు రకాలవారుంటారు. కడుపులో నీళ్లు కదలకుండా హ్యాపీగా సినిమా తీసేవాళ్లు ఒకరు. ఎన్ని కష్టాలైనా పడి ప్రేక్షకులకు వినోదం ఇవ్వాలనుకునేవాళ్లు ఇంకొకరు. 'నిధి' ప్రసాద్ తనను తాను కాంప్లికేట్ చేసుకుని ప్రేక్షకులకు వినోదం ఇవ్వాలనుకుంటాడు. తనతో షూటింగ్ జరిగినంత సేపు తిట్టుకుని, విడుదల తర్వాత హ్యాపీగా ఫీలయ్యేవాళ్లలో నేనూ ఒకణ్ణి. ఇంతమంది ఆర్టిస్టులతో సినిమా తీయడం చాలా కష్టం. ప్రేక్షకుల డబ్బుకి వంద శాతం నవ్వులు పంచుతుంది'' అన్నారు. ''స్క్రిప్ట్ పరంగా చాలా కాంప్లికేటెడ్ మూవీ ఇది. అందుకే చాలా హార్డ్ వర్క్ చేశా. చాలామంది నటీనటులు, హాస్యనటులు నటించారు. ప్రతి క్యారెక్టర్‌కి ఒక్కో క్యారెక్టరైజేషన్ ఉంటుంది. త్వరలో విడుదల చేస్తాం'' అన్నారు 'నిధి' ప్రసాద్. ''సినిమా అనేది ఒక బిజినెస్. ఆడియన్స్ అంటే ముఖ్యంగా నేల టికెట్, మిడిల్ క్లాస్ బ్యాచ్. సినిమా స్టార్ట్ చేసే ముందు వాళ్లను ఆకట్టుకుంటుందా? లేదా? అని ఆలోచించాం. తప్పకుండా అలరిస్తుంది'' అన్నారు జెబి క్రియేషన్స్ అధినేత విక్రమ్. సాక్షీ చౌదరి, ఎగ్జిక్యూటివ్ నిర్మాత నాగరాజు పాల్గొన్నారు.

యంగ్ అండ్ డైనమిక్

అల్లు శిరీష్

తెలుగులో పట్టుమని పది సినిమాలు నటించకుండానే మాలీవుడ్ ఇండస్ట్రీ గడప తొక్కారు హీరో అల్లు శిరీష్. అక్కడి ఫ్యాన్స్ కూడా మల్లుభాయ్ అదేనండీ.. అల్లు అర్జున్ తమ్ముడని ఈజీగా శిరీష్‌ను ఓన్ చేసుకున్నారు. కానీ '1971: బియాండ్ ది బోర్డర్స్' సినిమా తర్వాత శిరీష్‌కి సెపరేట్ ఐడెంటిటీ వచ్చింది. బన్నీ బ్రదర్ అని కాకుండా హీరో శిరీష్ అనడం మొదలుపెట్టారు. మోహన్‌లాల్, అరుణోదయ్ సింగ్, అల్లు శిరీష్ ముఖ్య తారలుగా మేజర్ రవి దర్శకత్వంలో రూపొందిన మలయాళ చిత్రం '1971: బియాండ్ ది బోర్డర్స్'. ఈ చిత్రాన్ని జాష్ రాజ్ ప్రొడక్షన్స్, శ్రీ లక్ష్మీ జ్యోతి క్రియేషన్స్ పతకాలపై 'యుద్ధభూమి' అనే టైటిల్‌తో ఏయన్ బాలాజీ తెలుగులోకి అనువదిస్తున్నారు. ప్రస్తుతం అల్లు శిరీష్ తెలుగులో డబ్బింగ్ చెబుతున్న ఈ చిత్రం పాటలను ఈ నెలాఖరులో రిలీజ్ చేసి, చిత్రాన్ని మార్చిలో రిలీజ్ చేయాలనుకుంటున్నారు. ''మేజర్‌గా మోహన్‌లాల్, ఎనర్జిటిక్ అండ్ యంగ్ డైనమిక్ సోల్జర్‌గా అల్లు శిరీష్ కనిపిస్తారు. గతంలో తమిళ్, హిందీ, మలయాళ చిత్రాలను తెలుగులో అనువదించాను. మంచి విజయాలు సాధించాయి. ఇప్పుడు ఈ సినిమా కూడా సక్సెస్ అవుతుంది. మార్చి ఫస్ట్ వీక్‌లో సినిమాను రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నాం'' అన్నారు బాలాజీ.

పాటకీ పేరుకీ సంబంధం లేదన్నారు

''మనీ కాదు. వర్క్ ముఖ్యం. స్టోరీ సూపర్ ఎగ్జైట్‌గా ఉంటే మ్యూజిక్ చేయడానికి రెడీ. ఏదైనా సమ్‌థింగ్ డిఫరెంట్‌గా ట్రై చేయాలనుకుంటాను. టైమ్ కేటాయించగలిగినప్పుడే సినిమా ఒప్పుకుంటాను. అప్పుడే మనపై ఇతరులు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేయగలమని నమ్ముతాను'' అన్నారు ర్యాప్ రాక్ షకీల్. శ్రీకాంత్, నాజియా జంటగా విజీ చెర్రిస్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'రా..రా'. శ్రీ మిత్ర చౌదరి సమర్పణలో విజి చెర్రీస్ విజన్స్ పతాకంపై విజయ్ నిర్మించిన ఈ చిత్రానికి ర్యాప్ రాక్ షకీల్ స్వరకర్త. ఈ నెల 23న ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా మ్యూజిక్ డైరెక్టర్ ర్యాప్ రాక్ షకీల్ చెప్పిన విశేషాలు....

ర్యాప్ రాక్ షకీల్

- ఫస్ట్ సాంగ్ విన్న తర్వాత శ్రీకాంత్‌గారికి నాపై నమ్మకం వచ్చింది. నేనిచ్చిన మెలోడి సాంగ్ విని 'నీ నేమ్‌కి, సాంగ్‌కి సంబంధం లేదు షకీల్' అన్నారు. హ్యాపీ ఫీలయ్యాను. శ్రీకాంత్‌గారికి చిరంజీవిగారు ఎలాగో నాకు శ్రీకాంత్‌గారు అలాగ. నా మీద నమ్మకం ఉంచిన దర్శక–నిర్మాతలకు థ్యాంక్స్. 'రా..రా' స్టోరీ విన్నప్పుడు డిఫరెంట్ అండ్ ఫ్రెష్‌గా అనిపించింది. ఫుల్ హారర్ మూవీకాదు. స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు నవ్వుతూ మూవీని ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారు. ఈ సినిమా సాంగ్స్ ఆడియన్స్‌కు బాగా కనెక్ట్ అయ్యాయి. ట్యూన్స్ విషయంలో ఇళయరాజాగారు, సౌండింగ్ విషయంలో రెహమాన్‌గారు, రిథమ్ విషయంలో కోటి అండ్ మైఖేల్ జాక్సన్ ఇష్టం. ప్రైవేట్ ఆల్బమ్స్ కూడా చేస్తున్నాను.
- నేను మ్యూజిక్ అందించిన సినిమా రిలీజ్ అంటే నాకు నిద్రపట్టదు. నెల్లూరులో పుట్టాను. ముంబైలో సంగీతంలో పట్టు సాధించాను. నేను సింగర్‌గా, మ్యూజిక్ డైరెక్టర్‌గా ఈరోజు మంచి స్థాయిలో ఉన్నానంటే స్కూలింగ్ టైమ్‌లో మా తెలుగు సార్ ప్రభాకర్‌గారి ప్రోత్సాహమే కారణం. తెలుగు, తమిళ్ అన్నీ కలిపి 8 సినిమాలు చేశాను. ప్రస్తుతం తెలుగులో సిక్స్ వర్కింగ్ ప్రాజెక్ట్స్ ఉన్నాయి.

భలే చాలెంజ్!

ఏంటి? ఏను? ఎక్కడ? అల్లి... ఏంటీ తికమకగా ఉందా? ఇప్పటినుంచి కొన్ని నెలల పాటు శ్రద్ధా దాస్ ఇలా తెలుగు, కన్నడ మాట్లాడబోతున్నారు. ఎందుకు? అంటే.. ఏక కాలంలో తెలుగు, కన్నడ భాషల్లో ఓ సినిమా అంగీకరించారామె. తెలుగులో సీన్ తీసిన వెంటనే కన్నడంలో అదే సీన్ తీసేలా షూటింగ్‌ని ప్లాన్ చేశారు చిత్రదర్శకుడు సునిల్‌కుమార్ దేశ్. చాలా గ్యాప్ తర్వాత తెలుగులో రాజశేఖర్ 'పీఎస్వీ గరుడవేగ 126.18ఎమ్'తో ఓ హిట్ అందుకున్నారు శ్రద్ధా. ఆ జోష్‌తో ఈ ద్విభాషా చిత్రం చేయడానికి రెడీ అయ్యారు. కన్నడ వెర్షన్‌కి 'ఉద్గర్ష' అని టైటిల్ ఖరారు చేశారు. ఇంకా తెలుగు చిత్రానికి పేరు పెట్టలేదు. ''ఉద్గర్ష' సినిమాలో మోస్ట్ గ్లామరస్ గర్ల్‌గా నటిస్తున్నా. కన్నడ–తెలుగు డైలాగ్స్‌ను బ్యాక్ టు బ్యాక్ చెప్పడం చాలెంజింగ్‌గా ఉంది. బట్ ఈ చాలెంజ్ భలేగా ఉంది'' అన్నారు శ్రద్ధాదాస్.

శ్రద్ధా దాస్

పరి పరిశోధన

పిండి పదార్థం పెరిగితే పిల్లల్లో ఎదుగుదల!

పిల్లల్లో ఎదుగుదల లోపాలను నివారించేందుకు రెసిస్టెంట్ స్టార్చ్ బాగా ఉపయోగపడుతుందని అంటున్నారు ఫ్లిండర్స్ యూనివర్శిటీ శాస్త్రవేత్తలు. ఆఫ్రికాకు చెందిన పిల్లల వ్యర్థాలను విశ్లేషించడం ద్వారా అరటిపండుతోపాటు వేర్వేరు బీన్స్‌ల ద్వారా శరీరానికి లభించే పిండిపదార్థం ఆరోగ్యానికి మేలు చేస్తుందని గుర్తించారు. పిల్లల్లోని బ్యాక్టీరియా ఈ రకమైన పిండిపదార్థం పూర్తిగా జీర్ణం కాకుండా పేవుల్లో పులియబెట్టి కొన్ని రకాల కొవ్వుల ఉత్పత్తికి సహకరిస్తాయని, ఈ కొవ్వులు కాస్తా కడుపులో వాపు/మంటలు రాకుండా నిరోధిస్తాయని ఈ పరిశోధనల్లో పాల్గొన్న శాస్త్రవేత్త ఒకరు చెప్పారు. గర్భంలో ఫలదీకరణం చెందింది మొదలు.. పుట్టిన తరువాత రెండేళ్ల కాలం వారి ఎదుగుదలకు ఎంతో కీలకమని.. ఈ తొలి వెయ్యి రోజుల కాలంలో పౌష్టికాహారం తీసుకుంటే జీవితాంతం మెరుగైన ఆరోగ్యాన్ని పొందవచ్చునని ఇప్పటికే జరిగిన అనేక పరిశోధనలు చెబుతున్నాయి. భారత్‌తోపాటు, ఆఫ్రికాలోనూ లక్షల సంఖ్యలో నవజాత శిశువులు పోషకాహార లోపం బారిన పడటమే కాకుండా.. పూర్తిస్థాయిలో ఎదగలేకపోతున్న నేపథ్యంలో ఈ అధ్యయనానికి ప్రాధాన్యం ఏర్పడింది. కడుపు/పేవుల్లో వాపు/మంటల్లాంటివి లేకపోతే పోషకాలు శరీరానికి ఒంటబట్టి ఎదుగుదల మెరుగవుతుందని అంచనా. పసిపిల్లలకు అందించే ఆహారంలో రెసిస్టెంట్ స్టార్చ్‌ను పెంచడమే కాకుండా.. వండే పద్ధతుల్లో మార్పులు చేయడం ద్వారా ఈ పిండిపదార్థం శరీరంలోకి ఎక్కువగా చేరేలా చేయవచ్చునని వీరు సూచిస్తున్నారు.

స్మార్ట్‌ఫోన్ కెమెరాను సూక్ష్మదర్శిని చేసే గాడ్జెట్

స్మార్ట్‌ఫోన్‌తో ఇప్పుడు బోలెడన్ని పనులు చేయవచ్చు. తాజాగా ఈ పనుల జాబితాలోకి చేరింది సూక్ష్మదర్శిని. ఆస్ట్రేలియాలోని ఏఆర్‌సీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ నానోస్కేల్ బయో ఫొటానిక్స్ శాస్త్రవేత్తల పరిశోధనల పుణ్యమా అని ఇప్పుడు ఓ చిన్న గాడ్జెట్‌ను తగిలించుకుంటే చాలు.. స్మార్ట్‌ఫోన్ కెమెరాతోనే అతిసూక్ష్మమైన బ్యాక్టీరియా, వైరస్‌ల వంటివాటిని చూసేయవచ్చు. కచ్చితంగా చెప్పాలంటే ఈ సరికొత్త సూక్ష్మదర్శిని మిల్లీమీటర్ కంటే రెండు వందల రెట్లు చిన్నవైనవాటిని చూడగలదు. వీటితో రక్తకణాలు, కణ కేంద్రకం వంటి సూక్ష్మమైనవాటినీ చూడవచ్చునని అంటున్నారు డాక్టర్ అంటోనీ ఓర్త్. పరిశోధనశాలలు అందుబాటులో లేని ప్రాంతాల్లోనూ దీని ద్వారా ఎన్నో విషయాలను తెలుసుకోవచ్చునని చెప్పారు. ఈ గాడ్జెట్ తయారీ వెనుక ఉన్న టెక్నాలజీని తాము అందరికీ అందుబాటులో ఉంచుతున్నామని తద్వారా ఎవరైనా దీన్ని తయారు చేసి వాడుకోవచ్చునని ఓర్త్ తెలిపారు.



కనుగుడ్డు ఫొటోలు చూసి.. గుండె జబ్బులు గుర్తిస్తుంది

కృత్రిమ మేధ కొత్త పుంతలు తొక్కుతోంది. గూగూల్ అభివృద్ధి చేసిన కృత్రిమ మేధ సాఫ్ట్‌వేర్ కేవలం కనుగుడ్ల ఫొటోలను చూడటం ద్వారా మనకు గుండెజబ్బులు ఉన్నాయా? లేదా? అన్నది తేల్చేస్తుంది. కనుగుడ్లలోని నాళాలకు, గుండెజబ్బులకు మధ్య సంబంధం ఉందని ఇప్పటికే కొన్ని పరిశోధనలు రుజువు చేసిన నేపథ్యంలో గూగుల్ శాస్త్రవేత్తలు ఈ అంశాన్ని కాస్తా కృత్రిమ మేధలోకి జొప్పించారు. ఏ వ్యక్తి అయినాసరే.. వచ్చే ఐదేళ్ల కాలంలో హార్ట్ అటాక్ లేదా గుండె పోటుకు గురయ్యే అవకాశాలను గూగుల్ కృత్రిమ మేధ 70 శాతం ఖచ్చితత్వంతో చెప్పగలదని ఈ ప్రాజెక్టుకు నేతృత్వం వహిస్తున్న శాస్త్రవేత్త లిలి పెంగ్ తెలిపారు. గుండెజబ్బులతో బాధపడుతున్న దాదాపు మూడు లక్షల మంది వివరాల ఆధారంగా కృత్రిమ మేధ ఈ అంచనాలను సిద్ధం చేసిందని వివరించారు. సాధారణ పద్ధతుల్లో గుండెజబ్బుల రిస్క్‌ను అంచనా వేసేందుకు చేసే రక్తపరీక్షలు కూడా తమ ఫలితాలను నిర్ధారించాయని వివరించారు. అయితే ఇది తొలి అడుగు మాత్రమేనని.. మరిన్ని విస్తృతస్థాయి పరిశోధనలు నిర్వహించిన తరువాత గానీ.. ఈ టెక్నాలజీని అందరికి అందుబాటులోకి తేలేమని స్పష్టం చేశారు. ప్రస్తుతానికి తాము గుండెజబ్బులకు మాత్రమే పరిమితమైనప్పటికీ భవిష్యత్తులో ఈ రకమైన కృత్రిమ మేధ టెక్నాలజీలు కేన్సర్ గుర్తింపు, చికిత్సలోనూ కీలకపాత్ర పోషించే అవకాశం లేకపోలేదన్నారు.



మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
టోల్ ఫ్రీ నం: 1800 270 1083

నల్లగొండ
బుధవారం
21-2-2018
సాక్షి ఫ్యామిలీ

అవకాశమే మహా ప్రసాదం!

ఫోటో: శివ మల్లాల

నేను నా దైవం

కె.విశ్వనాథ్

> **కళాతపస్వికి జీవితమే ఓ తపస్సు! క్రమశిక్షణ, కార్యదీక్ష ఉచ్ఛ్వాసనిశ్వాసలు! మనకు పూజంటే ధూప దీప నైవేద్యాలే కాని, ఆయనకు కళారాధనే ప్రార్థన.**

విశాలమైన ఆవరణ, ఏపుగా ఎదిగిన పచ్చని చెట్లు, కొమ్మల చివరన విరిసిన రంగుల పువ్వులు.. ఆ ఆహ్లాద ఆవరణలో కూర్చోవడానికి అనువుగా అరుగులు, వాటికి అందంగా తీర్చిదిద్దిన రంగవల్లికలు.. కళకళలాడుతున్న ఆ లోగిలిని చూస్తూ మెట్లు ఎక్కి పై అంతస్తుకు చేరుకున్నాక ఊయలలో కూర్చొని అభిమానులతో మాట్లాడుతూ కనిపించారు కళాతపస్వి కె.విశ్వనాథ్. హైదరాబాద్ ఫిల్మ్‌నగర్‌లోని వారి నివాసంలో కలిసి దైవం గురించి అడిగితే 'నా జీవితమే దైవ కృప' అంటూ వివరించారు.

● 88 ఏళ్ల మీ జీవితం దైవాన్ని ఏ విధంగా చూసింది?

తల్లి గర్భంలో బీజంగా చేరి బిడ్డ ఊపిరి పోసుకుంటుంది. ఆ బిడ్డకు రెండు చేతులు ఉండాలి, ఆ చేతులకు పది వేళ్లు ఉండాలనే నిర్ణయం ఎక్కడ జరిగింది. ఈ అవయం ఇక్కడే ఉండాలనే ఏర్పాటు ఎలా జరిగింది. ఆ పువ్వులను చూడండి. వాటికి ఆ రంగే ఉండాలని ఎవరు నిర్దేశించారు. ఈ పండులో ఈ రుచే ఉండాలని ఎవరు చెప్పారు. మనం పీల్చే గాలిలోనూ, చూసే కళలోనూ అంతటా ఆ దైవ శక్తి ఇమిడి ఉంది, నా బంధుమిత్రుల్లో కొందరు నాస్తికులు ఉన్నారు. కానీ, వారిలోనూ దైవత్వం కనిపించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. నాతో పనిచేసిన ప్రతివారిలో మంచిని చూశాను. లైట్ బాయ్ కావచ్చు, నాయకుడే కావచ్చు. స్థాయి బేధాలు లేవు. మంచి చిత్రాన్ని ఇవ్వాలి, మంచి నటన ఇవ్వాలి అనే నా తపనకు ఎందరో చేయూతనిచ్చారు. వారిందరిలో దైవత్వం ఉందని భావించాను. చూసే మనసును బట్టి దైవం కనిపిస్తుంది. మనం ఓ శక్తిని నమ్ముకుంటే అనుక్షణం ఆ శక్తి మనతోనే ఉంటుంది. అది ఏ రూపంగానయినా కావచ్చు.

● మీ పేరులోనే శివుడున్నాడు. ఈ పేరు వెనుక సంఘటన ఏమైనా ఉందా?

నేను మా అమ్మ గర్భంలో ఉండగా మా తాతగారు కాశీలో ఉన్నారట. అప్పుడు ఆయనకు ఈ శుభవార్త తెలిసి ఆ పరమశివుడికి నమస్కరించుకున్నారట. స్వామీ, నీ సన్నిధిలో ఉండగా ఈ వార్త తెలిసింది. పుట్టబోయే వారికి నీ పేరే పెట్టుకుంటాను అనుకున్నారట. ఆ విధంగా నాకు విశ్వనాథ్ అని పెట్టారు. మా ఇంటి పేరుతో కలిసి కాశీనాథుని విశ్వనాథుడు నా పేరులో కలిసిపోయాడు.

● కళారంగానికి రావాలనుకున్నది మీ అభీష్టమా? దేవుడి నిర్ణయమేనంటారా?

ముమ్మాటికి దైవనిర్ణయమే! యాదృశ్చికంగా ఈ రంగంలోకి వచ్చాను. ముందు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌ని కావాలనుకున్నాను. ఫైళ్ల మీద సంతకాలు చేస్తూ ఒక ఆఫీసర్ హోదాలో ఉండాలనుకునేవాణ్ణి. కానీ, ఇలా వచ్చాను. అయితే, ఈ రంగంలోకి వచ్చినందుకు ఎక్కడా విచారం లేదు. ఇందులో ఒకటీ రెండు కాదు దైవం ఎన్నో అవకాశాలను ఇచ్చింది. ఇచ్చిన ప్రతీ అవకాశాన్ని శ్రద్ధగా వాడుకున్నాను. ఆ పనితో మమేకం అయ్యాను. అదే నన్ను ఇలా మీ అందరి ముందు నిలిపింది,

● మీ సినిమాలో దైవానికి సంబంధించిన సన్నివేశాలు తీస్తున్నప్పుడు ఏవైనా ఊహించని ఘటనలు జరిగిన సందర్భాలు ఉన్నాయా?

సినిమాలో పలానా సన్నివేశం, ఫలానా నటుడి నటన అద్భుతమని ప్రేక్షకుడికి అనిపించాలి. అలా దర్శకుడిగా, నటుడిగా నా పనికి నేను న్యాయం చేయాలి. ఊహించని సన్నివేశాలతో అద్భుతం అనిపించాలి. అలా శ్రద్ధగా చేశానే తప్ప ఇదో మిరాకిల్ అన్నవి లేవు. ఈ ఫొటో చూడండి (ఆఫీసు గదిలోని తన ఫొటో చూపిస్తూ) బెంగుళూరులోని ఓ కళాకారుడు అద్భుతంగా చిత్రించి, ఫ్రేమ్ కట్టించి ఇచ్చాడు. ఇదిగో ఈ కళారూపం మా అమ్మానాన్నలది. ఓ చెక్కమీద అందంగా చెక్కి కళాకారుడు బహుకరించాడు. కళాకారుడిగా మా పనులకు జీవం పోయడానికే తపన పడుతుంటామే తప్ప అందులో అద్భుతాలను ఆశించం.

● కష్టాన్ని అధిగమించడానికి దైవాన్ని ఆసరా చేసుకున్న సందర్భాలు..

ఈ జీవితంలో దక్కాలనుకున్నది దక్కుతుందని ఓ నమ్మకం. కర్మ సిద్ధాంతాన్ని నమ్ముకున్నవారికి ఏడుపు ఉండదు. కష్టం అనిపించదు. కష్టం వచ్చినప్పుడు నేనేం పాపం చేశాను అని దేవుణ్ణి నిందించడం సరికాదు. అలాగే కాలం కలిసొచ్చినప్పుడు అంతా తమ ప్రతిభ అనుకోవడం సరికాదు. అలాంటి రెండు సందర్భాలు నాకు లేవు. కష్టానికి కుంగిపోయి, సుఖాలకు పొంగిపోయిన సంఘటనలు అస్సలు గుర్తులేవు.

● దైవం గురించి బాల్యంలో అమ్మానాన్నలు పరిచయం చేసినదానికి, ఇప్పుడు అర్థం చేసుకున్న దానికి చాలా తేడా ఉంటుంది...

మీరన్నట్టు అనుభూతి అనేది ఒక్కొక్క వయసులో ఒక్కో విధంగా ఉంటుంది. అప్పుడు దేవుడు ఏదో చేశాడు అనుకుంటాం. దేవుడంటే భయంగా ఉంటాం. పెద్దవుతున్న కొద్దీ మన ఆలోచనల్లో మార్పులు చోటు చేసుకుంటాయి. అవగాహన విస్తృతమవుతుంది. మనుషుల రూపంలోనే దేవుడు వస్తాడు సాయం చేయడానికి అని చాలా సందర్భాలలో తెలుస్తుంది. అయితే, దేవుడు దేవుడే! చిన్నప్పుడు నే చూసిన బాలాజీ అలాగే ఉన్నాడు. ఇప్పుడూ అలాగే ఉన్నాడు. అవే పూజలు, అభిషేకాలు. ఎప్పటికీ ఆయన అలాగే కనిపిస్తాడు.

> **● మీ దినచర్యలో ప్రార్థనాసమయం?**
>
> అమ్మానాన్నలు నేర్పించిన లక్షణాలలో పూజ ఒకటి. సంధ్యావందనం చేయనిదే ఎలాంటి పదార్థమూ తీసుకోను. పూజామందిరంలో దీపం వెలిగిస్తాం. అంతకు మించి పూజలు ఉండవు. మా ఇంటికి దగ్గరలో శివాలయంలో అభిషేకాలకు వెళుతుంటాను.

● సంగీతం, నృత్యం దైవారాధనకు దగ్గరి దారి అంటారు. మీ సినిమాలో సంగీతం, నృత్యం ప్రధానాంశంగా ఉంటాయి. ఈ కళను ఎలా వంటపట్టించుకున్నారు?

ప్రేమ, స్నేహం దగ్గర కావాలనుకున్నప్పుడు మనలో వారి కోసం ఓ తపన ఉంటుంది. ఆ అవసరం, తపన మనల్ని ప్రయత్నించేలా చేస్తుంది. అదృష్టం అంటే ఎక్కణ్ణుంచో రాదు. దేవుడు నీకు అవకాశాలు కల్పిస్తుంటాడు. వాటిని సద్వినియోగం చేసుకుంటూ ఉంటే అదే అదృష్టంగా నిన్ను వరిస్తుంది. మన ఎంచుకున్న వృత్తికి మనం నూటికి నూరు శాతం న్యాయం చేయాలి. అలా అనుకుంటే మనకేం అవసరమో అవే వంటపడతాయి.

● తరచూ దేవాలయ సందర్శన చేస్తుంటారా? ఏ దేవాలయం మీకు అమితంగా నచ్చుతుంది?

అష్టోత్తర నామాలలో ఏ నామం నచ్చుతుందంటే ఏమని చెబుతాం. ఆలయాలు కూడా అంతే! అయితే, ఫలానా చోటుకి వెళుతూ ఈ దరిద్రం ఏంటి అనుకుంటే స్వర్గమైనా నరకంలాగే ఉంటుంది. అంతా భగవతేచ్ఛ అనుకుంటూ స్మశానికి వెళ్ళినా ఆ అనుభూతి అలాగే ఉంటుంది. ఒక్క శివుడు అనేకాదు అన్ని దేవతలను ఆరాధిస్తాను. అన్ని దేవాలయాలను సందర్శిస్తాను. అంతేకాదు చర్చి, మసీదులకు వెళ్లిన సందర్భాలూ ఉన్నాయి. ఏ మతమైనా దేవుళ్లంతా ఒక్కటే.

● మీ మనవళ్లకి, మనవరాళ్లకి దైవారాధనను ఎలా పరిచయం చేస్తుంటారు?

మనం చెప్పింది వాళ్లు వినరు. మనం ఆచరించింది వాళ్లు చేస్తారు. మా అమ్మానాన్నలు విధిగా చేసిన కార్యక్రమాలను నేను ఆచరణలోకి తెచ్చుకున్నాను. ఆ ఆచరణ ఎలా ఉంటుందంటే వారి ఆశీర్వచనాలు ఇప్పటికీ నాతోనే ఉంటాయనే భావన కలిగిస్తుంది. మనసును దృఢం చేస్తుంది. అందుకే మన పెద్దలు పూజలను ఒక ఆచారంగా మనకు అందించారు. మనం భవిష్యత్తు తరాలకు అందించాలి.

- నిర్మలారెడ్డి చిల్కమర్రి

కిడ్నీ కౌన్సెలింగ్

ఫ్యామిలీ డాక్టర్

మూత్రంలో ఎరుపు కనిపిస్తోంది... కిడ్నీలకు ప్రమాదమా?

నా వయసు 28 ఏళ్లు. అప్పుడుప్పుడూ మూత్రం ఎరుపు రంగులో వస్తోంది. ఏడాదిన్నరగా ఇలాగే అప్పుడప్పుడూ వచ్చిపోతోంది. వచ్చినప్పుడల్లా రెండు నుంచి మూడు రోజుల పాటు వస్తోంది. ఆ తర్వాత తగ్గిపోతోంది. దీని వల్ల కిడ్నీలు ఏమైనా దెబ్బతినే అవకాశం ఉందా?

- నరేంద్రప్రసాద్, కాకినాడ

సాధారణంగా కిడ్నీలో రాళ్లు, ఇన్ఫెక్షన్ ఉండటం వల్ల కొందరికి ఇలాంటి సమస్య రావచ్చు. మీరు ఒకసారి అల్ట్రాసౌండ్ స్కానింగ్, యూరిన్ ఎగ్జామినేషన్ వంటి పరీక్షలు చేయించాలి. దాంతో మీ సమస్యకు అసలు కారణం ఏమై ఉంటుందో తెలుస్తుంది. అందుకే మీరు ఒకసారి డాక్టర్‌ను కలవడం మంచిది. సమస్య నిర్ధారణ అయితే దానికి తగిన మందులు వాడవచ్చు. మీకు సాధారణ ఇన్ఫెక్షన్ ఉంటే అది మామూలు యాంటీబయాటిక్ మందులతోనే తగ్గిపోతుంది. మీరు ఒకసారి యూరిన్‌లో ప్రోటీన్లు పోతున్నాయా అనే విషయాన్ని తెలుసుకునే పరీక్షలూ చేయించాలి.

కిడ్నీ రోగులు నీళ్లు తక్కువగా ఎందుకు తాగాలంటారు?

నా వయసు 47 ఏళ్లు. ఇటీవలే నాకు కిడ్నీలు సరిగా పనిచేయడం లేదని తెలిసింది. నేను నీళ్లు ఎక్కువగా తాగకూడదని మా డాక్టర్ చెప్పారు. మంచి ఆరోగ్యం కోసం అందరూ నీళ్లు ఎక్కువగా తాగమంటూ సలహాలిస్తారు కదా. మరి నా విషయంలో నీళ్లు తాగవద్దని ఎందుకు అంటున్నారు? దయచేసి చెప్పండి.

- గోపాలరావు, కర్నూలు

సాధారణంగా కిడ్నీ జబ్బులు ఉన్న వారిలోనూ నీరు తక్కువగా తాగాలంటూ ఆంక్షలు విధించరు. అయితే కిడ్నీ జబ్బుతో పాటు గుండెజబ్బు లేదా అలా నీరు తీసుకోవడం వల్ల హాని జరిగే అవకాశాలు ఉన్నప్పుడు మాత్రం రోగులు ఎంత నీరు తీసుకోవాలన్నది డాక్టర్లు చెబుతారు. మన భారతదేశంలాంటి ఉష్ణ దేశాల్లో మామూలు వ్యక్తి రోజుకు 5–6 లీటర్ల నీటిని తీసుకుంటాడు. అయితే కొందరు వ్యాధిగ్రస్తుల్లో కిడ్నీలు కేవలం ఒక్క లీటరు నీటిని ప్రాసెస్ చేయడానికే ఎంతో కష్టపడాల్సి వస్తుంది. అందుకే వారికి ఉన్న జబ్బు ఆధారంగా, వారి కిడ్నీ పని చేసే సామర్థ్యం ఎంతో తెలుసుకొని, దానికి అనుగుణంగా డాక్టర్లు వారు రోజూ తీసుకోవాల్సి నీటి మోతాదును నిర్ణయిస్తారు.

కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ తర్వాత జాగ్రత్తలేమిటి?

నాకు 45 ఏళ్లు. కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ ఆపరేషన్ చేయించుకున్నాను. నేను తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పండి.

- రామసుబ్బారెడ్డి, ఒంగోలు

కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ ఆపరేషన్ తర్వాత కూడా శరీరం దాన్ని నిరాకరించకుండా (రిజెక్ట్ చేయకుండా) ఉండటానికి కొన్ని మందులు జీవితాంతం వాడుతూ ఉండాలి. కొందరు రోగులు కిడ్నీ బాగానే పనిచేస్తుంది కదా అని మందులు మానేస్తుంటారు. ఇలా చేయడం వల్ల కిడ్నీని శరీరం రిజెక్ట్ చేస్తుంది. ఆ ప్రమాదం రాకుండా చూసుకోవాలి. కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ అయిన తర్వాత రోగుల్లో ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఎక్కువ. జలుబుగానీ, జ్వరం గానీ, ఇతరత్రా ఏ ఇబ్బంది తలెత్తినా తక్షణం డాక్టర్‌ను సంప్రదించాలి. డాక్టర్ పర్యవేక్షణలో లేకుండా ఎలాంటి ఇతర మందులూ వాడకూడదు. అప్పటికప్పుడు తాజాగా తయారు చేసుకున్న ఆహారం తీసుకోవాలి. కాచి చల్లార్చిన నీరు తాగాలి. ఇన్ఫెక్షన్ ఉన్న వ్యక్తుల నుంచి దూరంగా ఉండాలి. జనం ఎక్కువగా ఉన్న ప్రదేశాలకు వెళ్లకూడదు. ఇంటి పరిసరాలను చాలా పరిశుభ్రంగా ఉంచుకోవాలి. బీపీ, షుగర్ ఉన్నట్లయితే వాటిని నియంత్రించుకుంటూ ఉండాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.

డాక్టర్ విక్రాంత్‌రెడ్డి, సీనియర్ నెఫ్రాలజిస్ట్,
కేర్ హాస్పిటల్స్, బంజారాహిల్స్, హైదరాబాద్

మళ్లీ చెప్పుకుందాం! రీటోల్డ్ కథలు - 11

గుడ్డి వెలుతురు

● విమల



చీకటే గుర్తుంది మొదట.

'నువ్వు చీకట్లోనే దొరికావు' అంటుంది శారదా టీచర్.

చీకటి. రాత్రి. ఇల్లంతా చీకటై పోయిన రాత్రి. నాన్న చీకటిగా మారిన రాత్రి.

'అంత ఇష్టమైతే పెళ్లి చేసుకోవచ్చుగా' అనేదట అమ్మ.

'నేను పెళ్లయినవాణ్ణి. గవర్నమెంట్ ఉద్యోగిని. నిన్ను ఉంచుకుంటా' అన్నాడట నాన్న.

'పోనీ ఎవ్వరికీ తెలియకుండా నా మెడలో తాళైనా కట్టు'

ఆ మాత్రం కమిట్‌మెంట్ కూడా ఎందుకు.

'కట్టను. ఇష్టమైతే చెప్పు'

అమ్మ ఏమంటుంది. పేదరికం నోరు మూయించింది. అప్పటికే పాతికేళ్లు వచ్చేశాయి. దిక్కులేని ఇంటికి చాకిరీ చేసి చేసి అలసిపోయింది. మనిషి కదా తను. ఎముకలు, గుజ్జు, రక్తము, చలనము ఉన్న మనిషి. నాన్నతో వచ్చేసింది.

పెళ్లయిన స్త్రీకి అడ్రస్ ఉంటుంది. ఉంచుకున్న దానికి ప్రతి ఊరూ అడ్రస్సే.

ఇంట్లో తెలియకుండా ఉండాలని నాన్న అమ్మను ఊరూరు తిప్పేవాడు. అక్కడ కొన్నాళ్లు. అక్కడ కొన్నాళ్లు. ఇక్కడ కొన్నాళ్లు. ఇక్కడ కొన్నాళ్లు. ఎప్పుడో ఒకసారి వచ్చేవాడు. వచ్చినరోజు ఇంట్లో కోడికూర కుతకుత ఉడికేది. అమ్మ నవ్వేది. ఏదో అడుగుతుంది కాబోలు గుద్దులు తిని ఏడ్చేది. నవ్వో ఏడుపో. నాన్న వచ్చిన రోజు బాగుండేది.

నాన్న డబ్బులిచ్చేవాడు కాదు. ఉంచుకున్న ఆడదానికి డబ్బులిచ్చే బాధ్యత మగాడికి లేదు. అమ్మ బీడీలు చుట్టేది. ట్యూషన్లు చెప్పేది. ఇదిగో శారదా టీచర్ సాయంతో జీవితం లాక్కొచ్చేది. ఏమీ అనడానికి ఉండేది కాదు. నాన్న దగ్గర నాలుక అనే ఆయుధం ఉండేది.

'ఏమో.. నన్ను తగులుకునే ముందు ఎంత మందిని తగులుకున్నావో' అనేవాడు.

నాలుక కాదు అది. మలం. అమ్మ నోరుమూసుకుని ఉండేది. ఆ తర్వాత్తర్వాత నాన్న కోపంగా ఇంటికి రావడం మొదలెట్టాడు. ఇంట్లో తెలిసిపోయిందట. భార్య గొడవ చేస్తున్నదట. లంపటంలో ఇరుక్కున్నాను అన్నట్టు ఉండేవాడు. రాత్రయితే భయం. రాత్రయ్యాక తాగాక కొట్టాలి కదా మరి.

ఆ రోజు సాయంత్రం నాన్న ఇంట్లోనే ఉన్నాడు.

నేను స్కూలు నుంచి వచ్చి పెరడులో నీళ్ల తొట్టి దగ్గర స్నానం చేస్తున్నా.

పెద్ద పెద్దగా అరుపులు వినిపించాయి. ఇంటి ముందు రెండు కార్లు వచ్చి ఆగాయి. ఆడవాళ్లు మగవాళ్లు... చాలామంది ఇంట్లో దొమ్మిగా దూరారు. రావడం రావడం అమ్మను బూతులు తిడుతున్నారు. వాళ్లంతా నాన్న భార్య తరపు మనుషులట. ఇవాళ ఐసల్ ఫైసల్ తేల్చుకుందామని వచ్చారట.

కొన్ని విషయాలకు సంఘంలో పూర్తిగా అనుమతులు ఉంటాయి. లేకుంటే తీసుకుంటారు. ఉంచుకున్న మనిషిని దండించే అనుమతి వాళ్లు తీసుకున్నారు. ఒకరికి ఉంపుడుగత్తెగా ఉండి, పచ్చని కాపురం పాడుచేస్తుంటే ఊరుకుంటారా? ఒకడు జుట్టు పట్టుకునిలాగి కింద పడేశాడు. ఒకడు దవడ మీద బాదాడు. ఒకామె మాటలతో ఎగదోసింది. ఒకడు రోకలికర్ర ఎత్తి మీద వేశాడు. నాన్న మెదలకుండా చూస్తుంటే అందరూ గుమిగూడి కాళ్లతో చేతులతో కర్రలతో కట్టెలతో మీదపడి.. అమ్మా... అమ్మా....

ఎంత మనిషని? సున్నితంగా చక్కగ ఉన్న మనిషి.

శరీరంలోని ప్రతి అవయవం నలిగిపోయిందని తర్వాత పోస్టుమార్టం రిపోర్టులో చెప్పారట. పక్కటెముకలు, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు.... ఏ కూతురికైనా శాపం ఏమిటో తెలుసా? తల్లి ముఖం మామూలుగా కాక, నవ్వుతున్నట్టు కాక, వికృతంగా– తల పగిలి– రక్తం కారుతూ గుర్తుండిపోవడం.

తర్వాత ఏం జరిగిందో గుర్తు లేదు.

రాత్రి పదింటికి జ్వరంతో కాలిపోతూ పూర్తి చీకటిలో పెరడులోని నీళ్ల తొట్టె వెనుక శారదా టీచర్‌కు దొరికాను.

తనే పెంచింది నన్ను.

ఎంత చీకటిలో అయినా గుడ్డి వెలుతురు ఉంటుంది కదా. ప్రేమగా పెంచిన టీచర్. దయదలుస్తున్నట్టుగా కాక మానవ ప్రతిస్పందనగా పెంచిన టీచర్.

బాగా ఎదిగి కాలేజీకొచ్చాక అడిగాను–

'పెళ్లెందుకు చేసుకోలేదు శారదా టీచర్?'

'వెగటు పుట్టి తల్లీ. మగాడిలోని చీకటికి వెగటు పుట్టి'

మళ్లీ అంది–

'అన్నీ పడాల్సింది మనమే. ఒకతను పరిచయమయ్యాడు. ప్రేమించాను. చేయి వేశాడు. వద్దన్నాను. చేయి వేయనివ్వట్లేదంటే నీకు నా మీద ప్రేమ లేదన్నట్టే అన్నాడు. బ్లాక్‌మెయిలింగ్. ప్రేమ నిరూపించుకోవాలన్నమాట. వేయనిచ్చాను. పెళ్లి చేసుకోమన్నాను. నాకు లొంగిపోయావంటే ఇంకెంత మందికి లొంగిపోయావో అన్నాడు. లొంగదీసింది వాడే. నింద వేసిందీ వాడే. తగులుకోవడానికి నీకు ఎవరో ఒకరు దొరుకుతారులే అన్నాడు. మనసు విరిగిపోయింది'

ఎంత పెనుగులాడి ఉంటుందో.

మగాడు ఎందుకు పెనుగులాడేలా చేస్తాడో.

చీకటిగా ఉంది. చుట్టూ హాస్పిటల్ కారిడార్ అంతా పరుచుకున్న చీకటి.

శారదా టీచర్ ఇక్కడే ఉంది. కేన్సర్ అన్నారు. ఇప్పుడో మరి కాసేపో. వీడ్కోలు.

అమ్మ గుర్తుకొచ్చింది. ఆమె చూసిన జీవితం గుర్తుకొచ్చింది. అమ్మ... అమ్మలాంటి స్త్రీలు.. శారదా టీచర్ శారదా టీచర్‌లాంటి స్త్రీలు... ఎంతమంది ఉంటారు. అంతమంది ఎందుకు ఉండాలి అసలు. జీవితాలని ఎందుకు కోల్పోవాలి?

'ఇక్కడున్నావా తల్లీ' పిలుపు వినిపించింది.

శ్యామలా ఆంటీ. శారదా టీచర్ ఫ్రెండు. శారదా టీచర్‌లాగే.

'ఇక మీదట అన్నీ నీకు నేనేనమ్మా' అంది ఉదయమే అపేక్షగా.

'ఇక్కడ చాలా చీకటిగా ఉంటే ఏం చేస్తున్నావమ్మా. లోపలికి పోదాం పద' చేయి పట్టుకుంది.

తిరిగి ప్రయాణం మొదలైంది. ఒక గుడ్డి వెలుతురులోకి.

కథ ముగిసింది.

విమల రాసిన 'నీలా వాళ్లమ్మ మరికొందరు' కథ ఇది.

మగవాళ్ల వికల వ్యక్తిత్వం వల్ల తప్పిపోయిన స్త్రీ పాత్రలు చాలా ఉంటాయి సమాజంలో. ఎక్కడుంది లోపం? వ్యక్తిత్వం ఉన్న అబ్బాయిలు... వ్యక్తిత్వం ఉన్న యువకులు... వ్యక్తిత్వం ఉన్న అధికారులు... వ్యక్తిత్వం ఉన్న నాయకులు... అంతిమంగా వ్యక్తిత్వం ఉన్న భర్తలు వీళ్లను తయారు చేసుకోవడంలో వ్యవస్థ ఎక్కడ విఫలం అవుతూ ఉంది? భూమి రెండు అర్ధగోళాలు. స్త్రీ అనే అర్ధగోళం అర్థవంతంగా ఉండాలంటే పురుషుడి వ్యక్తిత్వం అర్థవంతంగా ఉండాలి. వెలగాలనుకుంటున్న స్త్రీలతో పాటు వెలుగుదామనుకునే పురుషుల వల్లే చీకటి పోతుంది. అందాక గుడ్డి వెలుతురే. ఇప్పుడున్నది అదే.

పునః కథనం: **ఖదీర్**

సూపర్ పేరెంట్స్‌కు సాక్షి ఆహ్వానం

● పోకడకు భిన్నంగా మీ అమ్మ నాన్న మిమ్మల్ని పెంచి పెద్దచేశారా? ● ఎటువంటి వివక్షా అంటకుండా ఎదగనిచ్చారా? ● అన్నింటా మీ అభిప్రాయాలను గౌరవించారా? ● మీ ఎదుగుదలకు ఆకాశమే హద్దని ప్రోత్సహించారా? ● అణచివేతలను అధిగమించే శక్తినిచ్చారా? ● మంచిని మంచనీ, చెడుని చెడు అనీ తేల్చుకోగలిగే నికార్సైన స్వభావాన్ని మీకు వారు అందించి ఉంటే వారే సూపర్ పేరెంట్స్. ● మీ సూపర్ పేరెంట్స్ గురించి మాకు రాయండి. మనమంతా కలిసి వారిని మార్చి 7న సత్కరించుకుందాం.
Mail ID : shakthi@sakshi.com

షార్ట్ ఫిల్మ్‌లకు 'సాక్షి' ఆహ్వానం

చూస్తున్నారుగా.. 'నేను శక్తి' పేరిట సాక్షి ప్రచురిస్తున్న కథనాలు. దానిలో మీరూ భాగస్వాములు కండి.

● లింగవివక్ష ● గృహహింస ● వేధింపులు ● సాధికారత

అంశాలపై 10 నిమిషాల నిడివిగల షార్ట్ ఫిల్మ్‌లను తీసి మాకు పంపండి. వచ్చిన వాటిలోంచి ప్రముఖ సినీదర్శకులు నాలుగింటిని ఎంపిక చేస్తారు. వాటిని మార్చి 7వ తేదీన ముగింపు ఉత్సవంలో ప్రదర్శిస్తాం. విజేతలకు తగిన ప్రోత్సాహకం ఉంటుంది. మీరు షార్ట్ ఫిల్మ్‌లను పంపాల్సిన మెయిల్ ఐడీ: Mail ID : shakthi@sakshi.com

వన్స్ మోర్

కొన్ని కాంబినేషన్లను మళ్లీ చూడాలనిపిస్తుంది అదొక మ్యాజిక్. ఆ కాంబినేషన్లు వచ్చినప్పుడు కొంతమందికి నూనూగు మీసాలు కూడా వచ్చి ఉండవు. ఈ కాంబినేషన్లు మళ్లీ వస్తున్నప్పుడు కొందరికి జుట్టు నెరిసిపోయి ఉంటుంది. ఏది ఏమైనా ఈ కాంబినేషన్లు వన్స్‌మోర్ అంటుంటే.. అందరి కళ్లు మెరిసిపోతున్నాయి.

నాగార్జున
రామ్‌గోపాల్‌వర్మ
శ్రీను వైట్ల
రవితేజ
నితిన్
'దిల్' రాజు

చైన్ పోయె... గన్ వచ్చె!

సిల్వర్ స్క్రీన్‌పై సైకిల్ చైన్ గిర్రున తిరిగి హీరో నాగార్జున చేతికొచ్చింది.. అంతే... బాక్సాఫీస్ గల్లాపెట్టె ఘల్లున మోగింది. అప్పట్లో సైకిల్ చైన్ ట్రెండ్ అయ్యింది. సినిమా ట్రెండ్‌సెట్టర్ అయింది. యస్.. ఇదంతా 29ఏళ్ల క్రితం నాగార్జున హీరోగా రామ్‌గోపాల్ వర్మ దర్శకత్వంలో వచ్చిన 'శివ' సినిమా గురించే. ఆ తర్వాత వీరి కాంబినేషన్‌లో 'అంతం, గోవిందా గోవిందా' సినిమాలు వచ్చాయి. మళ్లీ ఈ కాంబినేషన్ సెట్ కావడానికి ఆల్మోస్ట్ 24ఏళ్ల టైమ్ పట్టింది. రామ్‌గోపాల్ వర్మ దర్శకత్వంలో నాగార్జున హీరో గా ఓ చిత్రం రూపొందుతున్న సంగతి తెలిసిందే. ఈ ఇద్దరి ఫస్ట్ మూవీ 'శివ' రేంజ్‌లో ఈ రీ–యూనియన్ మూవీ ట్రెండ్ సెట్ చేస్తుందనే అంచనాలున్నాయి.నాగార్జున పోలీస్ పాత్రలో నటిస్తున్నారు.

ఈసారి అమెరికా నవ్వులు

'వెంకీ'గా రవితేజ ట్రైన్‌లో చేసిన అల్లరి అంతా ఇంతా కాదు. ఆ మాటకొస్తే ముంబైలోనే దుబాయ్‌కి వెళ్లిన 'దుబాయ్ శీను' తక్కువేం కాదు ప్రేక్షకులను గిలిగింతలు పెట్టడానికి. ఈ రెండు సినిమాలకు ముందు, కెరీర్ స్టార్టింగ్‌లో 'నీ కోసం' అంటూ లవ్‌స్టోరీలో రవితేజ మెస్మరైజ్ చేసిన విషయాన్ని మరచిపోలేం. నీ కోసం, వెంకీ, దుబాయ్ శీను.. ఈ మూడు సినిమాలు శ్రీను వైట్ల దర్శకత్వంలోనే రూపొందాయి. పదేళ్ల తర్వాత మళ్లీ ప్రేక్షకులకు కితకితలు పెట్టేందుకు రెడీ అవుతున్నారు శ్రీనువైట్ల, రవితేజ. ఈసారి.. వైజాగ్ కాదు. దుబాయ్ కాదు. అమెరికా బ్యాక్‌డ్రాప్. త్వరలో ఈ చిత్రం స్టార్ట్ కాబోతోంది.

మళ్లీ దిల్ కలిసింది

రామునికి పట్టాభిషేకం 14ఏళ్ల వనవాసం తర్వాత జరిగింది. కానీ సహవాసంగా ఉంటూనే నిర్మాత 'దిల్' రాజు, హీరో నితిన్‌ల కాంబినేషన్‌లోని 'శ్రీనివాస కల్యాణానికి' 14 ఏళ్ల టైమ్ పట్టింది. 'శతమానం భవతి' ఫేమ్ సతీష్ వేగేశ్న దర్శకత్వంలో నితిన్ హీరోగా 'దిల్'రాజు నిర్మాణంలో రూపొందనున్న సినిమా 'శ్రీనివాస కల్యాణం'. నితిన్ రెండో సినిమా 'దిల్'ని డిస్ట్రిబ్యూట్ చేసింది 'దిల్' రాజు. ఆ సినిమా సూపర్ హిట్ కావడంతో రాజు పేరు ముందు 'దిల్' చేరింది. 14 ఏళ్లుగా ఆ పేరు అలా సెటిలైపోయింది. ఆ సంగతలా ఉంచితే.. 'దిల్' రాజు, అల్లు అర్జున్ రీ–యూనియన్ గురించి గుర్తు చేయాలి. అల్లు అర్జున్‌తో 'ఆర్య', 'పరుగు' వంటి సూపర్ హిట్స్ తీసిన 'దిల్' రాజు దాదాపు తొమ్మిదేళ్ల తర్వాత బన్నీతో 'డీజే' తీశారు.

మళ్లీ మళ్లీ పాడాలి

ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం

కేజే ఏసుదాస్

27 ఏళ్లు పట్టింది వారిద్దరి స్వరాలు కలిసి మరో మధుర గానాన్ని ఆలపించడానికి. ఆ ఇద్దరూ యస్పీ బాలసుబ్రహ్మణ్యం, కేజే ఏసుదాస్. ఏమ్‌ఏ. నిషాద్ దర్శకత్వంలో జయప్రద, రేవతి, పశుపతి, అర్చన ముఖ్య తారలుగా తమిళ, మలయాళ భాషల్లో రూపొందుతున్న 'కినార్' లోని 'అయ్యా సామి' అనే పాటను ఈ ఇద్దరూ కలిసి పాడారు. ఆల్మోస్ట్ 27ఏళ్ల క్రితం మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన 'దళపతి'లో 'సింగారాల పైరుల్లోన బంగారాలే పండేనంట పాడాలి..' అనే పాట కోసం వీరి స్వరాలు ఏకమైయ్యాయి. ఇన్నేళ్ల తర్వాత ఈ ఇద్దరూ మళ్లీ పాట పాడటం విశేషం. మరోసారి మాత్రం ఇంత గ్యాప్ రాకుండా వీరు మళ్లీ మళ్లీ పాడాలని అభిమానులు కోరుకుంటున్నారు.

రెండో భారతీయుడి ఎంట్రీకి 23 ఏళ్ల టైమ్!

మరో భారతీయుడు తెర పైకి రావడానికి 23 ఏళ్లు పట్టింది. 1996లో కమల్‌హాసన్ హీరోగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'భారతీయుడు'. ఈ సినిమా సీక్వెల్‌కు శ్రీకారం చుట్టారు దర్శకుడు శంకర్. రీసెంట్‌గా తైవాన్‌లో 'ఇండియన్ 2' బెలూన్‌ను ఎగురవేసి అఫీషియల్‌గా ఈ చిత్రాన్ని ఎనౌన్స్ చేశారు శంకర్. భారతీయుడు చూపించిన ప్రభావం అంతా ఇంతా కాదు. ఈ చిత్రానికి సీక్వెల్ అంటే బోలెడంత క్రేజ్ నెలకొంది. దాదాపు 180 కోట్ల బడ్జెట్‌తో సినిమా తీయనున్నారు. ఈ సినిమాలో కథానాయికగా నయనతార పేరు వినిపిస్తోంది. అలాగే ఈ సినిమాలోని ఓ పోలీస్ క్యారెక్టర్ చేయమని అడగడం కోసం హిందీ హీరో అజయ్ దేవగన్‌ని అప్రోచ్ అయ్యారట దర్శకుడు శంకర్.

పదేళ్ల తర్వాత పాటలు

మూడేళ్ల తర్వాత కుదిరింది 'మారి' మూవీ సీక్వెల్. ధనుష్ హీరోగా బాలాజీ మోహన్ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ సినిమాలో సాయి పల్లవి కథానాయిక. ఈ ప్లేస్‌లోకి ఎవ్వరూ ఊహించని విధంగా యువన్ శంకర్ రాజా లైన్లోకి వచ్చారు. ఇక్కడ స్పెషల్ ఏంటంటే.. ఆల్మోస్ట్ పదేళ్ల తర్వాత ధనుష్ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు యువన్ శంకర్ రాజా. 2008లో తెలుగులో వచ్చిన 'ఆడవారి మాటలకు అర్థాలే వేరులే' తమిళ రీమేక్ 'యారడీ నీ మోహిని' చిత్రానికి కలిసి వర్క్ చేశారు ధనుష్ అండ్ యువన్.

మెగాఫోన్.. కీ-బోర్డ్‌కి మళ్లీ కుదిరింది

సంగీత సంచలనం ఏఆర్ రెహమాన్ చాలా బిజీ. అయినప్పటికీ మేనల్లుడు జీవీ ప్రకాశ్‌కుమార్ హీరోగా రూపొందుతోన్న 'సర్వమ్ తాళ మయమ్' చిత్రానికి రెహమాన్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఈ చిత్రానికి కెమెరామేన్ రాజీవ్ మీనన్ దర్శకుడు. రాజీవ్ దర్శకత్వం వహించిన తొలి చిత్రం 'మిన్‌సార కనవు', మలి చిత్రం 'కందు కొండేన్ కందు కొండేన్'కి రెహమానే స్వరకర్త. 17 ఏళ్ల తర్వాత మళ్లీ రాజీవ్ దర్శకత్వం వహిస్తున్న 'సర్వమ్ తాళ మయమ్'కి రెహమానే పాటలు ఇస్తున్నారు. ఆ విధంగా మెగాఫోన్‌కి, కీ-బోర్డ్‌కీ మళ్లీ కుదిరింది. వీరితోపాటు మరికొందరి కాంబినేషన్లు కనువిందు చేయనున్నాయి.

- ముసిమి శివాంజనేయులు

ఏఆర్ రెహమాన్
శంకర్
కమల్‌హాసన్
ధనుష్
మాధురీ దీక్షిత్
ఐశ్వర్యారాయ్
జూహీ చావ్లా
యువన్ శంకర్ రాజా

అనిల్ కపూర్

మాధవన్, రీమాసేన్

'చెలి' గుర్తుందా? బ్యూటిఫుల్ లవ్‌స్టోరీ. 17 ఏళ్ల క్రితం మాధవన్ హీరోగా గౌతమ్ మీనన్ దర్శకత్వం వచ్చిన ఆ చిత్రం ఇప్పటి కుర్రకారుకీ నచ్చుతుంది. ఇన్నేళ్ల తర్వాత మళ్లీ గౌతమ్ మీనన్–మాధవన్ ఓ సినిమా చేయనున్నారని టాక్.

లక్ష్మీరాయ్, జై

తొమ్మిదేళ్ల క్రితం జై, లక్ష్మీరాయ్ 'వామనన్' అనే చిత్రంలో నటించారు. ఇన్నేళ్ల తర్వాత ఈ ఇద్దరూ 'నీయా–2' లో నటిస్తున్నారు. ఇందులో కేథరిన్, వరలక్ష్మీ కూడా కథానాయికలుగా నటిస్తుండటం విశేషం.

అమితాబ్, రిషీ కపూర్

టాలీవుడ్‌లోనే కాదు.. బాలీవుడ్‌లోనూ రీ–యూనియన్ జరుగుతోంది. అప్పుడు అన్నదమ్ములు.. ఇప్పుడు తండ్రీకొడుకులు నలభై ఏళ్ల క్రితం 'అమర్ అక్బర్ ఆంటోనీ'లో అన్నదమ్ములుగా ఉన్నవాళ్లు ఇరవైఏడేళ్ల తర్వాత తండ్రీ కొడుకులుగా తెరపైకి తిరిగొచ్చారు. అదేనండీ.. అమితాబ్ బచ్చన్, రిషీ కపూర్ గురించి చెబుతున్నాం. 'ఓ మై గాడ్' ఫేమ్ ఉమేశ్ శుక్లా దర్శకత్వంలో ఈ ఇద్దరి కాంబినేషన్‌లో రూపొందిన చిత్రం '102 నాటౌట్'. దాదాపు 27 ఏళ్ల తర్వాత అమితాబ్, రిషి కలిసి నటించిన చిత్రమిది. ఇందులో తండ్రిపాత్రలో అమితాబ్ నటించారు. కొడుకు పాత్రలో రిషీ కపూర్ నటించారు. 'కూలీ, అజూబా' వంటి చిత్రాల్లో కూడా వీరిద్దరూ కలిసి నటించిన సంగతి తెలిసిందే. 'అజూబా' వీరిద్దరూ కలిసి చివరి సారిగా నటించిన చిత్రం.

మాధురి-ఐశ్వర్య-జూహి.. ఓ అనిల్

భలే కుదిరింది జోడి. కెమిస్ట్రీ అదిరింది... ఇదిగో ఇలాంటి మాటలే అనిల్‌కపూర్–మాధురి దీక్షిత్‌లను తెరపై చూసి బీటౌన్ ప్రేక్షకులు మాట్లాడుకున్నారు. ఆల్మోస్ట్ అరడజను సినిమాలకు పైగా కలిసి నటించిన అనిల్ –మాధురి కాంబో చివరిసారిగా 2000లో 'పుకార్' సినిమాలో కనిపించింది. ఈ ఇద్దరూ మళ్లీ నటించడానికి 17ఏళ్ల టైమ్ పట్టింది. ఇంద్రకుమార్ దర్శకత్వంలో 'ధమాల్' ఫ్రాంచైజీలో తెరకెక్కుతున్న మూడో పార్ట్ 'టోటల్ ధమాల్' చిత్రంలో అనిల్–మాధురి మళ్లీ జోడీగా నటిస్తున్నారు. సేమ్ టైమ్ హీరోయిన్ ఐశ్వర్యారాయ్‌తోనూ ఇదే సీన్ రీపీట్ అయ్యింది అనిల్‌కపూర్‌కు. 2000లో 'హామారా దిల్ ఆప్‌కే పాస్ హై' చిత్రంలో జంటగా నటించిన అనిల్ కపూర్, ఐశ్వర్యారాయ్ మళ్లీ స్క్రీన్ షేర్ చేసుకోవడానికి 17 ఏళ్ల టైమ్ పట్టింది. రాకేష్ ఓం ప్రకాశ్ దర్శకత్వంలో రూపొందుతున్న 'ఫ్యానీఖాన్' చిత్రంలో అనిల్‌కపూర్–ఐశ్వర్యారాయ్ కలిసి నటిస్తున్నారు. ఈ సినిమాను రంజాన్ సందర్భంగా రిలీజ్ చేయాలనుకుంటున్నారు. మాధురి–ఐశ్వర్య మాత్రమే కాదండోయ్.. జూహీతో కూడా అనిల్ రీ–యూనియన్ అయ్యారు. ఆల్మోస్ట్ 11ఏళ్ల తర్వాత జూహీ చావ్లాతో కలిసి నటిస్తున్నారు అనిల్‌కపూర్. ఆయన నటించిన '1942: ఎ లవ్‌స్టోరీ' మూవీలోని 'ఏక్ లడకీ కో దేఖాతో ఏసా లగా' చిత్రంలోని పాట గుర్తుండే ఉంటుంది. ఈ సినిమాకి ఆ టైటిల్‌నే పెట్టారు. షెల్లీ చోప్రా దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ చిత్రంలో అనిల్‌కపూర్ తనయ సోనమ్ కపూర్ నటిస్తున్నారు. ఇలా ఈ ఏడాది అనిల్‌కపూర్, ఐశ్వర్యారాయ్, మాధురి దీక్షిత్, జూహీ చావ్లాలకు మెమొరబుల్ ఇయర్ అని చెప్పాలి. ఈ కాంబినేషన్లే కాకుండా బాలీవుడ్‌లో పదేళ్ల తర్వాత ఇంతియాజ్ అలీ దర్శకత్వంలో షాహిద్ కపూర్ నటించనున్నారని, ఆల్మోస్ట్ 23 ఏళ్ల తర్వాత సంజయ్‌దత్, శ్రీదేవి సిల్వర్‌స్క్రీన్‌పై సందడి చేయనున్నారని బాలీవుడ్ టాక్.

పూజా హెగ్డే

ఎన్టీఆర్‌తో పూజ

'ఒక లైలా కోసం, ముకుంద, దువ్వాడ జగన్నాథమ్' వంటి చిత్రాలతో టాలీవుడ్‌లో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న బ్యూటీ పూజా హెగ్డే. 'దువ్వాడ జగన్నాథమ్' చిత్రం తర్వాత ఈ బ్యూటీకి యూత్‌లో మాంచి క్రేజ్ పెరిగింది. ప్రస్తుతం బెల్లంకొండ శ్రీనివాస్‌తో 'సాక్ష్యం'లో కథానాయికగా నటిస్తున్న పూజ 'రంగస్థలం'లో రామ్‌చరణ్‌తో ప్రత్యేక పాట చేశారు. వంశీ పైడిపల్లి దర్శకత్వంలో మహేశ్‌బాబు హీరోగా తెరకెక్కనున్న చిత్రంలోనూ ఈ బ్యూటీనే కథానాయిక. అయితే.. తాజా సమాచారం ప్రకారం మరో క్రేజీ ఆఫర్‌ని పూజా హెగ్డే అందుకున్నారని ఫిల్మ్‌నగర్ టాక్. ఎన్టీఆర్–త్రివిక్రమ్ కాంబినేషన్‌లో ఓ సినిమా రూపొందనుంది. ఈ చిత్రంలో ఎన్టీఆర్‌కి జోడీగా పూజని తీసుకున్నారట. ఎన్టీఆర్‌కి జోడీగా గతంలో నార్త్ బ్యూటీ శ్రద్ధాదాస్‌తో పాటు సౌత్ బ్యూటీ అనూ ఇమ్మాన్యుయేల్ పేర్లు వినిపించాయి. ఇప్పుడేమో వారిద్దరూ కాదు.. ఆ అవకాశం పూజా హెగ్డేని వరించిందనే వార్తలు వినిపిస్తున్నాయి. దాదాపు ఆమె ఎంపిక ఖరారు అయినట్టేనని టాక్. మార్చి నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానున్న ఈ సినిమాని హారికా అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై రాధాకృష్ణ (చినబాబు) నిర్మించనున్నారు.

ఫీల్ గుడ్ లవ్ స్టోరీ

అతుల్య, కేజీ

కేజీ, అతుల్య జంటగా శివరాజ్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'కాదల్ కన్ కట్టుదే'. తమిళంలో ఘన విజయం సాధించిన ఈ సినిమాని 'ప్రేమ పావురాలు' పేరుతో నిర్మాత శ్రీరామ్ తెలుగులో విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ –''మా శ్రీరామ్ సినిమా బ్యానర్‌లో వచ్చిన తొలి చిత్రం 'వాసుకి'. ఆ సినిమా తర్వాత వస్తోన్న రెండో చిత్రం 'ప్రేమ పావురాలు'. ఫీల్‌గుడ్ లవ్ స్టోరీగా రూపొందిన ఈ చిత్రం తమిళ ప్రేక్షకులను అలరించడంతో పాటు విమర్శకుల ప్రశంసలు అందుకుంది. తెలుగులో ఈ సినిమా రీమేక్ చేయాలనుకున్నాం. ఒరిజినల్ అంత ఫ్రెష్‌గా ఔట్‌పుట్ రాదని డబ్ చేస్తున్నాం. శివ రాజ్ కథ, కథనాలతో పాటు లీడ్ యాక్టర్స్ నటన ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. పవన్ సంగీతం, ఆర్.ఆర్. సినిమాకి హైలెట్. స్ట్రయిట్ తెలుగు సినిమా తరహాలో క్వాలిటీగా డబ్బింగ్ వర్క్ జరుగుతోంది. ఈ సినిమాని వేసవిలో విడుదల చేస్తాం'' అన్నారు.

HALAIPPULI S.THANU
PRESENTS
V CREATIONS
RESERVATIONS IN FULL SWING
CHIYAAN VIKRAM
TAMANNAAH
స్కెచ్
SKETCH
WRITTEN & DIRECTED BY VIJAY CHANDAR
M.SUKUMAR S.S.THAMAN RUBEN MAYAPANDI SUPREME SUNDAR
SAHITHI ANANTH SRIRAM K RAVIVARMA BRINDA DASTHA NARENDRAN
V SHANMUGAM PERUMAL SELVAM AMRITHA PULAGAM CHINNARAYANA
S.PARTHI S.SEENA
ALL-OVER THE WORLD
FEB 23 RELEASE
MOVING FRAME

'మనూ'లో యూజీ, పీజీ, పీహెచ్‌డీ ప్రవేశాలు

హైదరాబాద్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ (ఎంఏఎన్‌యూయూ).. 2018-19కి గాను ఉర్దూ మీడియంలోని యూజీ, పీజీ, పీహెచ్‌డీ, డిప్లొమా/సర్టిఫికెట్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది. కోర్సులు, విభాగాలను బట్టి పదోతరగతి / ఇంటర్మీడియెట్/డిగ్రీ/పీజీ ఉత్తీర్ణులు అర్హులు. యూజీ, పీజీ కోర్సులకు అకడమిక్ మెరిట్ ద్వారా, మిగిలిన పోస్టులకు రాతపరీక్ష ద్వారా ఎంపిక నిర్వహిస్తారు. ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: రాతపరీక్ష కోర్సులకు మార్చి 26, 2018. మెరిట్ ఆధారిత కోర్సులకు జూలై 9, 2018. పార్ట్ టైమ్ ప్రోగ్రామ్స్‌కు ఆగస్టు 10, 2018. వెబ్‌సైట్: www.manuu.ac.in

నేటి టాబ్లాయిడ్ విద్య పేజీల్లో...
10th Class
SRIGAYATRI ACADEMY
సోషల్ స్టడీస్

మీ సలహాలు, సందేహాలు పంపాల్సిన చిరునామా

సాక్షి ఎడ్యుకేషన్ డెస్క్,
సాక్షి దినపత్రిక,
రోడ్ నంబర్-1, బంజారాహిల్స్,
హైదరాబాద్-34. ఈ-మెయిల్
sakshieducation@gmail.com

జాబ్ పాయింట్

టీఎస్ఎన్‌పీడీసీఎల్

2,553 ఖాళీలు

వరంగల్ ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న తెలంగాణ స్టేట్ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీఎస్ఎన్‌పీడీసీఎల్).. 2,553 జేఎల్ఎం ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టు:** జూనియర్ లైన్‌మ్యాన్ (జేఎల్ఎం).
- **వేతన శ్రేణి:** రూ.15,585–రూ.25,200.
- **సర్కిళ్ల వారీ ఖాళీలు:** వరంగల్–575, కరీంనగర్–674, ఖమ్మం–365, నిజామాబాద్–500, ఆదిలాబాద్–439.
- **అర్హతలు:** పదోతరగతి/తత్సమాన విద్యతోపాటు ఎలక్ట్రికల్/వైర్‌మ్యాన్ ట్రేడ్‌లో ఐటీఐ/ఎలక్ట్రికల్ ట్రేడ్‌లో రెండేళ్ల ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.
- **వయసు:** 2018, జనవరి 1 నాటికి 18–35 ఏళ్ల లోపు ఉండాలి. రిజర్వేషన్ కేటగిరీలకు నిబంధనల మేర గరిష్ఠ వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. తెలంగాణ విద్యుత్ సంస్థల్లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఔట్‌సోర్స్ ఉద్యోగుల వయసును.. కాంట్రాక్టులో చేరిన నాటి నుంచి పరిగణనలోకి తీసుకుంటారు.
- **ఎంపిక:** రాతపరీక్ష, పోల్ క్లైంబింగ్.
- **రాతపరీక్ష విధానం:** దీన్ని ఆబ్జెక్టివ్ విధానంలో 80 మార్కులకు నిర్వహిస్తారు. ఇందులో సెక్షన్ 'ఎ'లో 65 ప్రశ్నలు సంబంధిత ఐటీఐ ట్రేడ్ నుంచి సెక్షన్ 'బి' లో 15 ప్రశ్నలు జనరల్ అవేర్‌నెస్ అండ్ న్యూమరికల్ ఎబిలిటీ నుంచి ఇస్తారు. ప్రతి సరైన సమాధానానికి 1 మార్కు కేటాయిస్తారు. పరీక్ష వ్యవధి రెండు గంటలు. ఇన్ సర్వీస్ అవుట్ సోర్స్ అభ్యర్థులకు ఆయా కేటగిరీలను బట్టి గరిష్ఠంగా 20 మార్కుల వరకు వెయిటేజీ ఇస్తారు. రాతపరీక్షలో నిర్దేశిత మార్కులతో ఉత్తీర్ణులైన వారికి పోల్ క్లైంబింగ్ నిర్వహించిన అనంతరం తుది ఎంపిక ఉంటుంది.
- **దరఖాస్తు రుసుం:** రూ.220 (అప్లికేషన్ ఫీ–రూ.100+ఎగ్జామినేషన్ ఫీ–రూ.120); ఎస్సీ/ఎస్టీ/బీసీ కేటగిరీలకు ఎగ్జామినేషన్ ఫీజు నుంచి మినహాయింపు ఉంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్.
- **చివరి తేదీ:** మార్చి 19, 2018.
- **వెబ్‌సైట్:** tsnpdcl.cgg.gov.in

ఎంఆర్‌పీఎల్

17 ఖాళీలు

కర్ణాటకలోని మంగళూరులో ఉన్న మంగళూరు రిఫైనరీ అండ్ పెట్రో కెమికల్స్ లిమిటెడ్ (ఎంఆర్‌పీఎల్).. 17 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ఇది షెడ్యూల్ 'ఎ' మినీరత్న సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ సంస్థ.

- **పోస్టు–ఖాళీలు:** లేబొరేటరీ సూపర్‌వైజర్–7; ఇంజనీర్ (ఫైర్)–1; ఎగ్జిక్యూటివ్–9 (ఫైనాన్స్–8+ఇంటర్నల్ ఆడిట్–1).
- **వేతనశ్రేణి:** రూ.60,000–రూ.1,80,000.
- **అర్హతలు:** లేబొరేటరీ అసిస్టెంట్‌కు.. ఎంఎస్సీ (కెమిస్ట్రీ)/తత్సమాన విద్య. అలాగే కెమిస్ట్రీ అనుబంధ (అనలిటికల్/ఫిజికల్/...) విభాగాల్లో ఏదో ఒకటి స్పెషలైజేషన్‌గా ఉండాలి; ఇంజనీర్ (ఫైర్)కు.. ఇంజనీరింగ్ బ్యాచిలర్ డిగ్రీ (ఫైర్/ఫైర్ అండ్ సేఫ్టీ); ఎగ్జిక్యూటివ్‌కు.. డిగ్రీతోపాటు సీఏ/ఐసీడబ్ల్యూఏ/ఎంబీఏ (ఫైనాన్స్).
- **వయసు:** 28 ఏళ్లు మించకూడదు. రిజర్వేషన్లు వర్తిస్తాయి.
- **ఎంపిక:** రాతపరీక్ష, గ్రూప్ డిస్కషన్/గ్రూప్ టాస్క్, ఇంటర్వ్యూ.
- **రాతపరీక్ష విధానం:** దీన్ని ఆబ్జెక్టివ్ విధానంలో 150 మార్కులకు నిర్వహిస్తారు. ప్రశ్నపత్రంలో మూడు విభాగాలు ఉంటాయి. మొదటి విభాగంలో జనరల్ అవేర్‌నెస్ నుంచి 30, రెండో విభాగంలో సంబంధిత సబ్జెక్టు నుంచి 100, మూడో విభాగంలో ఆప్టిట్యూడ్ (రీజనింగ్, కాంప్రెహెన్షన్, వెర్బల్, నాన్ వెర్బల్..) నుంచి 20 చొప్పున మొత్తం 150 ప్రశ్నలు ఉంటాయి. పరీక్ష వ్యవధి 3 గంటలు.
- **దరఖాస్తు రుసుం:** జనరల్/ఓబీసీ–రూ.750; మిగిలిన కేటగిరీలకు ఫీజు లేదు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్.
- **చివరి తేదీ:** మార్చి 24, 2018.
- **వెబ్‌సైట్:** mrpl.co.in

ఐవోసీఎల్ రిఫైనరీస్ డివిజన్

201 ఖాళీలు

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐవోసీఎల్) రిఫైనరీస్ డివిజన్.. గ్రేడ్ 4 కేటగిరీలోని 201 ఎక్స్‌పీరియన్స్‌డ్ నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. దీనిద్వారా గువాహటి, బొంగైగావ్, గుజరాత్, హల్దియా, పారాదీప్, పానిపట్ రిఫైనరీల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయనుంది.

- **పోస్టు–ఖాళీలు:** జూనియర్ ఇంజనీరింగ్ అసిస్టెంట్–181 (ప్రొడక్షన్–119+ పీఅండ్‌యూ–10 +ఫైర్ సేఫ్టీ–3+ ఎలక్ట్రికల్–15+మెకానికల్–19+ ఇన్‌స్ట్రుమెంటేషన్–15); జూనియర్ క్వాలిటీ కంట్రోల్ అనలిస్ట్–10; జూనియర్ మెటీరియల్స్ అసిస్టెంట్–9; జూనియర్ నర్సింగ్ అసిస్టెంట్–1.
- **వేతనశ్రేణి:** రూ.11,900–రూ.32,000.
- **అర్హతలు:** సంబంధిత పోస్టులు, విభాగాలను అనుసరించి ఇంజనీరింగ్ డిప్లొమా/బీఎస్సీ (మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ/ఇండస్ట్రియల్ కెమిస్ట్రీ)/బీఎస్సీ (నర్సింగ్)/డిప్లొమా (నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ)/ పదోతరగతి/ఐటీఐ. అలాగే ఫైర్ సేఫ్టీ విభాగానికి అదనంగా సబ్ ఆఫీసర్స్ కోర్స్ (ఎన్ఎఫ్ఎస్‌సీ–నాగ్‌పూర్)+హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్, శారీరక ప్రమాణాలు.. ఎత్తు–కనీసం 165 సెం.మీ., బరువు–కనీసం 50 కిలోలు, ఛాతీ–81 సెం.మీ. (సాధారణం)–86.5 (గాలి పీల్చినపుడు) సెం.మీ. ఉండాలి. పీఅండ్‌యూ విభాగానికి బాయిలర్ కాంపిటెన్సీ సర్టిఫికెట్/ బాయిలర్ ట్రేడ్ అప్రెంటీస్‌షిప్ ట్రైనింగ్ ఉండాలి. అలాగే అన్ని పోస్టులకూ నిబంధనల మేర సంబంధిత రంగంలో అనుభవం తప్పనిసరి.
- **వయసు:** 2018, ఫిబ్రవరి 28 నాటికి 18–26 ఏళ్ల లోపు ఉండాలి. రిజర్వేషన్లు వర్తిస్తాయి.
- **ఎంపిక:** రాతపరీక్ష, ఎస్‌పీపీటీ (స్కిల్/ ప్రొఫిషియెన్సీ/ ఫిజికల్) టెస్ట్.
- **దరఖాస్తు రుసుం:** రూ.150; ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగ/మాజీ సైనికోద్యోగ కేటగిరీలకు ఫీజు లేదు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని, హార్డ్‌కాపీ ప్రింటవుట్‌కు సంబంధిత ధ్రువపత్రాల నకళ్లు జతచేసి దరఖాస్తు చేసుకున్న రిఫైనరీ చిరునామాకు గడువులోగా చేరేలా పంపాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేదీ:** మార్చి 10, 2018.
- **హార్డ్‌కాపీ చేరడానికి చివరి తేదీ:** మార్చి 24, 2018.
- **వెబ్‌సైట్:** www.iocl.com

సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్

128 ఖాళీలు

కేంద్ర ఆరోగ్య, కుటుంబ మంత్రిత్వ శాఖ పరిధిలోని సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ (సీజీహెచ్ఎస్).. అహ్మదాబాద్, ముంబై, నాగ్‌పూర్, పుణె విభాగాల్లోని 128 గ్రూప్ 'సి' పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టు–ఖాళీలు:** ఎంటీఎస్ (మెడికల్ అటెండెంట్)–77; ఎంటీఎస్ (లేడీ మెడికల్ అటెండెంట్)–51.
- **వేతనశ్రేణి:** రూ.18,000–రూ.56,900.
- **అర్హతలు:** పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు ఫస్ట్ ఎయిడ్‌లో సర్టిఫికెట్ ఉండాలి.
- **వయసు:** 18–25 ఏళ్ల లోపు ఉండాలి. రిజర్వేషన్లు వర్తిస్తాయి.
- **ఎంపిక:** రాతపరీక్ష.
- **దరఖాస్తు రుసుం:** రూ.200; ఎస్సీ/ఎస్టీ/ మాజీ సైనికోద్యోగ/దివ్యాంగ/ మహిళ అభ్యర్థులకు ఫీజు లేదు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్.
- **చివరి తేదీ:** మార్చి 3, 2018.
- **వెబ్‌సైట్:** cghsrecruitment.mahaonline.gov.in

ఐవోసీఎల్ ఈస్టర్న్ రీజియన్

175 ఖాళీలు

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐవోసీఎల్) ఈస్టర్న్ రీజియన్.. వివిధ విభాగాల్లోని 175 అప్రెంటీస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టు–ఖాళీలు:** ట్రేడ్ అప్రెంటీస్–113 (ఫిట్టర్/ఎలక్ట్రీషియన్/ఎలక్ట్రానిక్స్ మెకానిక్/ ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్/మెషినిస్ట్–38+ అకౌంటెంట్–75); టెక్నికల్ అప్రెంటీస్–62 (మెకానికల్/ ఎలక్ట్రికల్/ఇన్‌స్ట్రుమెంటేషన్/సివిల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్).
- **ఈస్టర్న్ రీజియన్‌లోని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల వారీ ఖాళీలు:** అండమాన్, నికోబార్–2; అరుణాచల్‌ప్రదేశ్–4; బిహార్–20; జార్ఖండ్–10; మణిపూర్–11; మిజోరం–2; నాగాలాండ్–4; ఒడిశా–19; సిక్కిం–2; త్రిపుర–7; పశ్చిమబెంగాల్–80; అసోం–14.
- **అర్హతలు:** టెక్నీషియన్ అప్రెంటీస్‌కు సంబంధిత విభాగాల్లో ఇంజనీరింగ్ డిప్లొమా; ట్రేడ్ అప్రెంటీస్‌కు పదోతరగతితోపాటు సంబంధిత ట్రేడ్ విభాగాల్లో ఐటీఐ.
- **వయసు:** 2018, జనవరి 31 నాటికి 18–24 ఏళ్ల లోపు ఉండాలి. రిజర్వేషన్లు వర్తిస్తాయి.
- **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ.
- **రాతపరీక్ష విధానం:** దీన్ని ఆబ్జెక్టివ్ విధానంలో నిర్వహిస్తారు. ట్రేడ్ అప్రెంటీస్‌లోని అకౌంటెంట్ విభాగానికి జనరిక్ ఆప్టిట్యూడ్ (క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్‌తో సహా), రీజనింగ్ ఎబిలిటీస్, బేసిక్ లాంగ్వేజ్ స్కిల్స్ నుంచి; మిగిలిన విభాగాలకు (ట్రేడ్/టెక్నీషియన్).. ఈ అంశాలతోపాటు సంబంధిత విభాగంలో టెక్నికల్ ఆక్యుమెన్ నుంచి ప్రశ్నలు ఇస్తారు. పరీక్ష వ్యవధి 90 నిమిషాలు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్.
- **చివరి తేదీ:** ఫిబ్రవరి 28, 2018.
- **వెబ్‌సైట్:** www.iocl.com

ఎయిర్ ఇండియా

500 ఖాళీలు

500 క్యాబిన్ క్రూ పోస్టులకు భర్తీకి పెళ్లి కాని యువతీ యువకుల నుంచి దరఖాస్తులు కోరుతూ ఎయిర్ ఇండియా ప్రకటన విడుదల చేసింది.

- **పోస్టు:** క్యాబిన్ క్రూ.
- **మొత్తం ఖాళీలు:** 500 (పురుషులు–163+ మహిళలు–337).
- **రీజియన్ల వారీ ఖాళీలు:** నార్తర్న్ రీజియన్ (ఢిల్లీ)–450 (పురుషులు–150+ మహిళలు–300); వెస్టర్న్ రీజియన్ (ముంబై)–50 (పురుషులు–13+ మహిళలు–37).
- **వేతనం:** శిక్షణలో స్టైపెండ్ నెలకు రూ.15,000; ఉద్యోగంలో చేరాక మొదటి ఏడాది రూ.18,400. దీంతోపాటు ఫ్లైయింగ్ అలవెన్సు–రూ.21,125, ఇంటర్నేషనల్ క్యూటీఏ తదితరాల కింద అదనపు చెల్లింపులు ఉంటాయి.
- **అర్హతలు:** ఇంటర్మీడియెట్/తత్సమాన విద్యతోపాటు ఏదైనా షెడ్యూల్డ్ ఎయిర్‌లైన్స్‌లో క్యాబిన్ క్రూగా పనిచేస్తూ, కనీసం ఏడాది అనుభవం కలిగి ఉండాలి. అలాగే ఏదైనా ఎయిర్‌బస్/బోయింగ్ ఫ్యామిలీ ఎయిర్‌క్రాఫ్ట్‌కు సంబంధించిన సెప్ (ఎస్ఈపీ) ఉండాలి. అలాగే ఇంగ్లిష్, హిందీ భాషల్లో పట్టు తప్పనిసరి.
- **శారీరక, ఆరోగ్య ప్రమాణాలు:** ఎత్తు–పురుషులు కనీసం 172 సెం.మీ., మహిళలు కనీసం 160 సెం.మీ. ఉండాలి. ఎస్సీ, ఎస్టీ కేటగిరీలతోపాటు ఈశాన్య రాష్ట్రాల అభ్యర్థులకు 2.5 సెం.మీ. సడలింపు ఇస్తారు; బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ)– పురుషులకు 18–25 లోపు, మహిళలకు 18–22 లోపు ఉండాలి. అలాగే తగిన దృష్టి సామర్థ్యం (ఎన్/5, ఎన్/6; 6/6, 6/9), ఇషిహార/టోక్యో మెడికల్ కాలేజ్ చార్ట్ మేరకు తగిన కలర్ విజన్ ఉండాలి. అలాగే స్పష్టంగా మాట్లాడగలగాలి.
- **వయసు:** దరఖాస్తు గడువు ముగిసే నాటికి 18–35 ఏళ్ల లోపు ఉండాలి. ఎస్సీ/ఎస్టీకి ఐదేళ్లు, ఓబీసీకి మూడేళ్ల గరిష్ఠ వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక:** మెడికల్ ఎగ్జామినేషన్, రాతపరీక్ష.
- **దరఖాస్తు రుసుం:** రూ.1,000; ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు ఫీజు లేదు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్.
- **చివరి తేదీ:** మార్చి 12, 2018.
- **వెబ్‌సైట్:** airindia.in

వైల్డ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా

5 ఖాళీలు

డెహ్రాడూన్‌లోని వైల్డ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఐఐ).. 5 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ఇది కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ పరిధిలోని స్వయంప్రతిపత్తి సంస్థ.

- **పోస్టు:** సైంటిస్ట్ 'సి'.
- **మొత్తం ఖాళీలు:** 5 (అన్‌రిజర్వుడ్–2+ ఓబీసీ(ఎన్‌సీఎల్)–1+ఎస్సీ–1+ఎస్టీ–1).
- **వేతన శ్రేణి:** రూ.67,700–రూ.2,08,700.
- **అర్హతలు:** వైల్డ్ లైఫ్ సైన్స్/లైఫ్ సైన్సెస్/ కంప్యూటర్ సైన్స్/వెటర్నరీ సైన్సెస్‌లో మాస్టర్ డిగ్రీ/పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి. మాస్టర్ డిగ్రీ అయితే వైల్డ్ లైఫ్ రీసెర్చ్‌లో కనీసం మూడేళ్ల అనుభవం/పీహెచ్‌డీ అయితే కనీసం ఏడాది అనుభవం ఉండాలి.
- **వయసు:** దరఖాస్తు సమర్పణ నాటికి మాస్టర్ డిగ్రీ ఉత్తీర్ణులకు 31 ఏళ్లు; పీహెచ్‌డీ అభ్యర్థులకు 34 ఏళ్లు మించకూడదు. రిజర్వేషన్లు వర్తిస్తాయి.
- **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ.
- **రాతపరీక్ష విధానం:** దీన్ని ఆబ్జెక్టివ్ విధానంలో 60 మార్కులకు నిర్వహిస్తారు. ప్రతి సరైన సమాధానానికి 1 మార్కు చొప్పున కేటాయిస్తారు. ప్రతి తప్పు సమాధానానికి 0.25 మార్కు చొప్పున కోత విధిస్తారు. పరీక్ష వ్యవధి 2 గంటలు. ఇందులో నిర్దేశిత మార్కులతో ఉత్తీర్ణులైన వారి మెరిట్ జాబితా నుంచి ఇంటర్వ్యూకు ఎంపిక చేస్తారు. అనంతరం తుది ఎంపిక ఉంటుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని, దరఖాస్తు హార్డ్‌కాపీకి సంబంధిత ధ్రువపత్రాలు జతచేసి కవరులో ఉంచి డెహ్రాడూన్‌లోని వైల్డ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ కార్యాలయ చిరునామాకు గడువులోగా చేరేలా పంపాలి.
- **దరఖాస్తు రుసుం:** రూ.1,000; ఎస్సీ, ఎస్టీ కేటగిరీలకు ఫీజు లేదు.
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** మార్చి 26, 2018.
- **దరఖాస్తు చేరడానికి చివరి తేదీ:** ఏప్రిల్ 9, 2018.
- **వెబ్‌సైట్:** www.wii.gov.in

ఐఐఎం లక్నో

10 ఖాళీలు

లక్నోలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎంఎల్).. 10 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టు–ఖాళీలు:** అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏవో)–1; ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ (ఎఫ్ఏఏవో)–1; అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ)–1 (సివిల్); అసిస్టెంట్–2; లోయర్ డివిజన్ క్లర్క్ (ఎల్‌డీసీ)–5.
- **వేతనం:** ఏవో, ఎఫ్ఏఏవో, ఏఈ– రూ.56,100; అసిస్టెంట్–రూ.29,200; ఎల్‌డీసీ– రూ.19,900.
- **అర్హతలు:** సంబంధిత పోస్టులను అనుసరించి ఎంబీఏ/సీఏ/ఐసీడబ్ల్యూఏ/ఎంబీఏ/బీటెక్/బీఈ/డిగ్రీ/మాస్టర్స్ డిగ్రీ. అలాగే నిబంధనల మేర మార్కుల శాతం, ఉద్యోగానుభవం తదితర అర్హతలుండాలి.
- **వయసు:** ఎల్‌డీసీకి 18–30 ఏళ్లు, అసిస్టెంట్–21–35 ఏళ్ల లోపు, మిగిలిన పోస్టులకు 45 ఏళ్లు మించకూడదు. రిజర్వేషన్లు వర్తిస్తాయి.
- **ఎంపిక:** పోస్టులను బట్టి రాతపరీక్ష/స్కిల్ టెస్ట్/రాతపరీక్ష+ఇంటర్వ్యూ.
- **దరఖాస్తు రుసుం:** రూ.500; ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగ/మహిళ అభ్యర్థులకు ఫీజు లేదు.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్.
- **దరఖాస్తు చేరడానికి చివరి తేదీ:** మార్చి 19, 2018.
- **వెబ్‌సైట్:** www.iiml.ac.in

- అర్హతలు
- వేతన శ్రేణి
- ఎంపిక విధానం
- పరీక్ష వివరాలు
- దరఖాస్తు విధానం
- ముఖ్య తేదీలు

డీఆర్‌డీవో ఎస్ఏఎస్ఈ

6 ఖాళీలు

చండీగఢ్‌లోని స్నో అండ్ అవలాంచె స్టడీ ఎస్టాబ్లిష్ మెంట్ (ఎస్ఏఎస్ఈ).. 6 జేఆర్ఎఫ్ ఖాళీలకు దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టు:** జూనియర్ రీసెర్చ్ ఫెలో (జేఆర్ఎఫ్).
- **స్టైపెండ్:** రూ.25,000+హెచ్ఆర్ఏ.
- **అర్హతలు:** సంబంధిత విభాగాలను అనుసరించి బీఈ/బీటెక్/ఎంఈ/ఎంటెక్/ ఎంఎస్సీ/ఎంఎస్సీ టెక్ ఉత్తీర్ణత. అలాగే కొన్నింటికి సంబంధిత రంగం ప్రత్యేకాంశాల్లో నైపుణ్యం, నెట్/గేట్ తదితర అర్హతలుండాలి.
- **వయసు:** 28 ఏళ్లు మించకూడదు. రిజర్వేషన్లు వర్తిస్తాయి.
- **దరఖాస్తు విధానం:** నిర్దేశిత విధానంలో దరఖాస్తు పత్రంలో వివరాలు నింపి, దానికి సంబంధిత ధ్రువపత్రాలు జతచేసి నేరుగా వాకిన్ ఇంటర్వ్యూకు హాజరుకావాలి.
- **వాకిన్ ఇంటర్వ్యూ తేదీ:** మార్చి 6, 2018.
- **వెబ్‌సైట్:** www.drdo.gov.in

సాక్షి బిజినెస్
బుధవారం 21-2-2018
WWW.SAKSHIBUSINESS.COM

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్	నిఫ్టీ
71 ▼	18 ▼
33,704	10,360

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

విదేశీ సూచీలు (రాత్రి రెండు రాత్రి 10.30కి)

● నాస్‌డాక్	7,290	▲ 51
● డోజోన్స్	25,130	▼ 89
● ఎఫ్‌టీఎస్ఈ 100	7,247	▼ 1
● డాక్స్	12,488	▲ 102
● షాంఘై (14 ముగింపు)	3,199	▲ 15
● నికాయ్	21,925	▼ 224

●అమెరికా ●బ్రిటన్ ●జర్మనీ ●చైనా ●జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			● కొనుగోలు	● అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	65.25	65.38
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	91.51	91.70
€	యూరో	ఎస్‌బీఐ	81.07	81.23
¥	జపాన్ ఎన్ (100)	ఎస్‌బీఐ	61.38	61.51
AUS	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	51.87	51.98
S$	సింగపూర్ డాలర్	ఎస్‌బీఐ	49.81	49.91
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	15.60	18.50
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	15.97	18.67
¥	చైనా యువాన్	థామస్‌కుక్	7.19	11.67

ఇక ప్రైవేటుకూ బొగ్గు మైనింగ్

- ఇప్పటిదాకా కోల్ ఇండియాకే ఈ అధికారం
- ఇక ప్రైవేట్ సంస్థలకూ మైనింగ్ కాంట్రాక్టులు
- కేంద్ర క్యాబినెట్ నిర్ణయం
- కోల్ ఇండియా గుత్తాధిపత్యానికి చెక్

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ దిగ్గజం కోల్ ఇండియా గుత్తాధిపత్యానికి చెక్ పెడుతూ బొగ్గు రంగంలో కేంద్రం మరిన్ని సంస్కరణలకు తెరతీసింది. ఇకపై వాణిజ్య అవసరాల కోసం బొగ్గును ఉత్పత్తి చేసేందుకు ప్రైవేట్ కంపెనీలకు కూడా కాంట్రాక్టులివ్వాలని నిర్ణయించింది. ప్రస్తుతం ప్రైవేట్ కంపెనీలు సొంత అవసరాల కోసం బొగ్గును ఉత్పత్తి చేయడానికి మాత్రమే అనుమతిస్తున్నారు. ప్రధాని మోదీ సారథ్యంలో మంగళవారం జరిగిన సమావేశంలో కేంద్ర క్యాబినెట్ ఆర్థిక వ్యవహారాల కమిటీ (సీసీఈఏ) ఈ నిర్ణయం తీసుకుంది. 1973లో బొగ్గు రంగాన్ని జాతీయం చేశాక మళ్లీ ఇన్నాళ్లకు ఈ నిర్ణయం తీసుకోవటం గమనార్హం. ఇది బొగ్గు రంగంలో అత్యంత కీలక సంస్కరణ అని సమావేశానంతరం బొగ్గు, రైల్వే శాఖల మంత్రి పీయూష్ గోయల్ చెప్పారు. దీంతో బొగ్గు రంగంలో సమర్థత మరింత పెరుగుతుందని, గుత్తాధిపత్య (కోల్ ఇండియా) ధోరణులకు చెక్ పెట్టినట్లవుతుందని ఆయన పేర్కొన్నారు. బొగ్గు రంగంలో పోటీతత్వం పెరిగేందుకు, చౌక విద్యుత్ టారిఫ్‌లు సాకారమయ్యేందుకు ఇది దోహదపడగలదని గోయల్ వివరించారు. 'బొగ్గు రంగంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగించడాన్ని ప్రోత్సహించేందుకు ఇది ఉపయోగపడుతుంది. భారీ పెట్టుబడులు రావడం వల్ల బొగ్గు నిల్వలున్న ప్రాంతాల్లో.. ముఖ్యంగా మైనింగ్ రంగంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా అనేక మందికి ఉపాధి కలుగుతుంది. ఆయా ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి కూడా ఇది దోహదపడుతుంది' అని గోయల్ పేర్కొన్నారు. బొగ్గు గనుల చట్టం (స్పెషల్ ప్రొవిజన్స్) 2015, గనులు.. ఖనిజాలు (అభివృద్ధి, నియంత్రణ) చట్టం 1957 కింద బొగ్గు గనులు/బ్లాకుల వేలంలో ఉపయోగించే ప్రక్రియను సీసీఈఏ ఆమోదించినట్లు కేంద్ర బొగ్గు శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

పోటీతో కోల్ ఇండియాకూ ప్రయోజనం..

బొగ్గు రంగాన్ని జాతీయం చేసిన అనంతరం బొగ్గు విక్రయించే అధికారాలు ప్రభుత్వ రంగ కోల్ ఇండియాకి (సీఐఎల్) మాత్రమే కట్టబెట్టారు. దేశీయంగా ఉత్పత్తయ్యే మొత్తం బొగ్గులో సీఐఎల్ వాటా 80 శాతం ఉంటుంది. తాజా సంస్కరణలతో కోల్ ఇండియా గుత్తాధిపత్యం తగ్గినప్పటికీ.. ఈ రంగంలో పోటీతత్వం పెరగడం ద్వారా ఆ సంస్థకూ ప్రయోజనం చేకూరగలదని మంత్రి గోయల్ వ్యాఖ్యానించారు. బొగ్గు ఉత్పత్తి దేశీయంగా పెరిగితే దిగుమతులపై ఆధారపడటం తగ్గుతుందని.. తద్వారా విలువైన విదేశీ మారక నిల్వలూ కూడా ఆదా చేసుకోవచ్చని ఆయన వివరించారు.

పారదర్శకతకు పెద్ద పీట..

బొగ్గు తవ్వకాల కోసం చిన్న, మధ్య స్థాయి, భారీ స్థాయి గనులన్నింటినీ కూడా ప్రైవేట్ కంపెనీలకు ఆఫర్ చేయడం జరుగుతుందని మంత్రి చెప్పారు. పారదర్శకతకు, సులభతరంగా వ్యాపారాల నిర్వహణ విధానాలకు పెద్ద పీట వేసేలా వేలం ప్రక్రియ ఉంటుందన్నారు. సహజ వనరులు దేశాభివృద్ధికే ఉపయోగపడేలా చూసేందుకు ఇది ఉపయోగపడగలదన్నారు. ఈ సంస్కరణలు బొగ్గు సరఫరాపై ఖచ్చితత్వం.. కేటాయింపుల్లో జవాబుదారీతనం పెరిగేందుకు, చౌకగా బొగ్గు లభ్యతకు దోహదపడగలవని, ఇంధన భద్రత సాధించేందుకు తోడ్పడగలవని గోయల్ పేర్కొన్నారు. ప్రతి టన్ను బొగ్గు ఉత్పత్తిపై ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలకు కంపెనీలు ఎంతెంత అధికంగా చెల్లిస్తాయన్న ప్రాతిపదికన వేలం ఉంటుందని ప్రభుత్వ ప్రకటన పేర్కొంది. ఆయా గనుల నుంచి ఉత్పత్తి చేసే బొగ్గు విక్రయం/వినియోగంపై ఎలాంటి ఆంక్షలు ఉండవని వివరించింది. దేశీయంగా 70 శాతం విద్యుదుత్పత్తి బొగ్గు ఆధారిత థర్మల్ పవర్ ప్లాంట్ల నుంచే జరుగుతున్న నేపథ్యంలో ఇంధన భద్రత సాధించేందుకు ఈ సంస్కరణలు దోహదపడగలవని తెలిపింది.

అయిదు బొగ్గు రాష్ట్రాలకు అత్యధిక లబ్ధి ..

బొగ్గు గనుల వేలం, విక్రయం ద్వారా వచ్చే మొత్తం ఆదాయం అంతా బొగ్గు నిల్వలున్న ఆయా రాష్ట్రాలకే చెందుతుందని ప్రభుత్వ ప్రకటన తెలిపింది. ఆర్థిక వృద్ధికి, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సదరు రాష్ట్రాలు ఈ ఆదాయాలను ఉపయోగించుకోవడం ద్వారా లబ్ధి పొందవచ్చని వివరించింది. ముఖ్యంగా తూర్పు రాష్ట్రాలకు అత్యధికంగా ప్రయోజనం చేకూరగలదని పేర్కొంది. భారత్‌లో 300 బిలియన్ టన్నుల మేర బొగ్గు నిల్వలు ఉన్నాయని అంచనా. వీటిలో అత్యధికంగా నిల్వలు అయిదు రాష్ట్రాల్లో.. పశ్చిమ బెంగాల్, ఒడిషా, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌లకు తాజా సంస్కరణలు ప్రయోజనం చేకూర్చనున్నాయి.

పోంజీ స్కీములపై కొరడా

- నిషేధానికి సమగ్ర చట్టం
- పథకాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు
- ప్రత్యేక బిల్లుకు క్యాబినెట్ ఆమోదం

చిట్టీలు, డిపాజిట్ల పేరుతో సామాన్యులు మోసపోకుండా ఉండేందుకు కేంద్రం రెండు కొత్త బిల్లులు తేనుంది. ఈమేరకు నియంత్రణ లేని డిపాజిట్ల వసూళ్లను నిషేధిస్తూ ప్రతిపాదించిన నూతన బిల్లును కేంద్ర కేబినెట్ మంగళవారం ఇక్కడ ఆమోదించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రి మండలి 'నియంత్రణ లేని డిపాజిట్ స్కీముల నిషేధ బిల్లు, 2018', 'చిట్‌ఫండ్స్(సవరణ) బిల్లు, 2018'ని ఆమోదించింది. అన్‌రెగ్యులేటెడ్ డిపాజిట్ స్కీమ్స్ నిషేధ బిల్లు 2018ని త్వరలో పార్లమెంటులో ప్రవేశపెట్టనుంది. 'కొన్ని సంస్థలు, కంపెనీలు..నియంత్రణ చట్టాల్లోని లొసుగులను వాడుకుంటూ, మోసపూరిత పథకాలతో సామాన్య ప్రజల కష్టార్జితాన్ని దోచుకుంటున్నాయి. దేశీయంగా ఇలాంటి అక్రమ డిపాజిట్ల సమీకరణ కార్యకలాపాల సమస్యను పరిష్కరించడం ఈ బిల్లు ప్రధానోద్దేశం' అని ప్రభుత్వం తెలిపింది. ఇలాంటి స్కీముల వల్ల మోసపోయే వారిలో అత్యధికులు పేదలు ఉంటున్నారు. నియంత్రణ సంస్థల కంటబడకుండా పోంజీ స్కీములు పలు రాష్ట్రాల్లో విస్తరించి ఉంటున్నాయి.

కఠిన శిక్షలు.. జరిమానాలు: తాజాగా రూపొందించిన బిల్లు ప్రకారం .. ఇలాంటి అనధికారిక డిపాజిట్ల సమీకరణపై పూర్తి నిషేధం అమల్లోకి రావడంతో పాటు, నిధులు సమీకరించే వారిపై కఠిన శిక్షలు ఉంటాయి. ఒకవేళ డిపాజిట్లు సమీకరించిన సంస్థ మూతబడితే.. ఇన్వెస్టర్లకు సక్రమంగా తిరిగి చెల్లింపులు జరిగేలా చూసేందుకు రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రత్యేకంగా అధికార యంత్రాంగాన్ని నియమించాల్సి ఉంటుంది. ఈ బిల్లు ప్రధానంగా మూడు రకాల నేరాలను ప్రస్తావించింది. అనధికారిక డిపాజిట్ల పథకాల నిర్వహణ, నియంత్రిత డిపాజిట్ స్కీములలో మోసపూరిత డిఫాల్ట్, అనధికారిక డిపాజిట్ పథకాల్లో చేరేలా ప్రేరేపించడం మొదలైన వాటిని నేరాలుగా పరిగణించడం జరుగుతుంది. ఇలాంటి విషయాల్లో కఠిన శిక్షలతో పాటు జరిమానాలు కూడా ఉంటాయి. స్కీము నడిపే సంస్థ గానీ మూతబడితే .. దాని ఆస్తులను అటాచ్ చేసి, డిపాజిటర్లకు తిరిగి చెల్లింపులు జరిపేందుకు స్పష్టమైన గడువు ఉంటుంది. దేశం మొత్తం మీద డిపాజిట్స్ సమీకరణ కార్యకలాపాల వివరాలను సమీకరించేందుకు, దర్యాప్తు సంస్థలతో పంచుకునేందుకు ఆన్‌లైన్ సెంట్రల్ డేటా బేస్ ఉంటుంది.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బొగ్గు, రైల్వే శాఖల మంత్రి పీయూష్ గోయల్

బిట్‌కాయిన్స్‌తో జాగ్రత్త!!

- పెట్టుబడుల్లో రిస్కులుంటాయి
- క్రెడిట్ కార్డు హోల్డర్లకు ఎస్‌బీఐ హెచ్చరిక

న్యూఢిల్లీ: బిట్‌కాయిన్స్ వంటి క్రిప్టోకరెన్సీల్లో పెట్టుబడులు పెట్టే విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని క్రెడిట్ కార్డుల సంస్థ ఎస్‌బీఐ కార్డు తమ యూజర్లను హెచ్చరించింది. వీటిలో ఇన్వెస్ట్ చేసేవారు క్రిప్టోకరెన్సీలతో ఉండే రిస్కులను కూడా దృష్టిలో ఉంచుకోవాలని సూచించింది. దేశీయంగా రెండో అతి పెద్ద క్రెడిట్ కార్డుల సంస్థ అయిన ఎస్‌బీఐ కార్డుకు దాదాపు 50 లక్షల పైచిలుకు యూజర్లు ఉన్నారు. 'దేశీయంగా, అంతర్జాతీయంగా బిట్‌కాయిన్స్ విషయంలో తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో క్రిప్టో కరెన్సీలు, వర్చువల్ కరెన్సీల్లో లావాదేవీలు నిర్వహించేటప్పుడు వాటి మూలంగా తలెత్తే ఆర్థికపరమైన, భద్రతాపరమైన, చట్టపరమైన రిస్కులు, కస్టమర్స్ ప్రయోజనాల పరిరక్షణలో ఎదురయ్యే సమస్యలు మొదలైనవి దృష్టిలో ఉంచుకోవాలి' అని తమ యూజర్లకు పంపిన సందేశంలో ఎస్‌బీఐ కార్డ్ పేర్కొంది. మరో బ్యాంకు సిటీ ఇండియా ఇప్పటికే తమ డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా బిట్‌కాయిన్లు, క్రిప్టో కరెన్సీల కొనుగోలు, ట్రేడింగ్‌ని అనుమతించరాదని నిర్ణయించిన విషయాన్ని ఎస్‌బీఐ కార్డ్ ప్రస్తావించింది. క్రిప్టో కరెన్సీల విషయంలో హెచ్చరించినప్పటికీ.. క్రెడిట్ కార్డుల ద్వారా వాటిల్లో ఇన్వెస్ట్ చేయకుండా ఎస్‌బీఐ కార్డ్ మాత్రం నిషేధం విధించకపోవడం గమనార్హం. క్రిప్టో కరెన్సీ స్కీములు, బిట్‌కాయిన్స్ వంటి వర్చువల్ కరెన్సీల్లో లావాదేవీల నిర్వహణకు ఎవరికీ లైసెన్సులు ఇవ్వలేదంటూ రిజర్వ్ బ్యాంక్ ఇప్పటికే ఆర్థిక సంస్థలు, సామాన్య ప్రజానీకానికి వెల్లడించిన సంగతి తెలిసిందే.

హైదరాబాద్‌లో డేటా సైన్స్ కేంద్రం

తెలంగాణ – నాస్కామ్ భాగస్వామ్యం

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఐటీ రంగంలో దూసుకెళ్తున్న భాగ్యనగరి మరో రికార్డు నమోదు చేయబోతోంది. డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో పరిశోధన, ఆవిష్కరణలకై సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ముందడుగు పడింది. మంగళవారం ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం, నాస్కామ్ భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. ఇక్కడి హెచ్‌ఐసీసీలో జరుగుతున్న నాస్కామ్ ఇండియా లీడర్‌షిప్ ఫోరం–2018లో భాగంగా తెలంగాణ ఐటీ, పరిశ్రమల మంత్రి కె.తారక రామారావు సమక్షంలో నాస్కామ్ ప్రెసిడెంట్ ఆర్.చంద్రశేఖర్, ఐటీ శాఖ కార్యదర్శి జయేశ్ రంజన్ ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం, నాస్కామ్ సంయుక్తంగా ఈ సెంటర్‌కు తొలుత రూ.40 కోట్లు వ్యయం చేస్తాయి. ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో తాత్కాలికంగా సెంటర్ ఏర్పాటు చేస్తారు. హైదరాబాద్ సమీపంలోని బుద్వేల్ వద్ద రానున్న ప్రతిపాదిత డేటా అనలిటిక్స్ పార్క్‌లో శాశ్వత కేంద్రాన్ని నెలకొల్పుతారు.

లక్షన్నర మందికి: డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగం భారత్‌లో 2025 నాటికి రూ.1,00,800 కోట్లు నమోదు చేయనుంది. 1,50,000 మందికి కొత్తగా ఉపాధి లభిస్తుందని కె.తారక రామారావు వెల్లడించారు. భవిష్యత్తును మార్చనున్న ఎనిమిది రకాల టెక్నాలజీల్లో డేటా సైన్స్, ఏఐ ఉన్నాయని చంద్రశేఖర్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఐటీ పాలసీలో భాగంగా ప్రోత్సహించనున్న 10 విభాగాల్లో ఈ రెండు కూడా చోటు దక్కించుకున్నాయని జయేశ్ రంజన్ చెప్పారు.

ఆర్‌బీఐ హెచ్చరికలు పట్టని బ్యాంకులు

ముందుగా చెప్పినా మొద్దు నిద్ర ● దాంతో మోసాలకు అవకాశం

న్యూఢిల్లీ: నీరవ్ మోదీ స్కామ్ బయటకు వచ్చే వరకు పంజాబ్ నేషనల్ బ్యాంకు ఏం చేసింది...? మొద్దు నిద్ర పోయిందా...? అంటూ తీవ్ర విమర్శలు వస్తున్నాయి. నిజానికి బ్యాంకుల పర్యవేక్షణను చూసే ఆర్‌బీఐ ఈ తరహా మోసాలపై గత రెండు సంవత్సరాలుగా హెచ్చరిస్తున్నా బ్యాంకు యాజమాన్యాలకు ఏ మాత్రం పట్టడం లేదు. రూ. 11,400 కోట్ల నీరవ్‌మోదీ స్కామ్‌లో పీఎన్‌బీ ఉద్యోగులు బ్యాంకుల మధ్య అంతర్గత సమాచార వారధి అయిన స్విఫ్ట్ వ్యవస్థను దుర్వినియోగం చేశారు. స్విఫ్ట్ దుర్వినియోగం పెరుగుతున్న ఘటనలను ఆర్‌బీఐ మాజీ డిప్యూటీ గవర్నర్ ఎస్ఎస్ ముంద్రా 2016 సెప్టెంబర్‌లోనే ఓ ప్రసంగంలో భాగంగా పేర్కొన్నారు. స్విఫ్ట్‌కు పూర్తి రూపం సొసైటీ ఫర్ వరల్డ్‌వైడ్ ఇంటర్‌బ్యాంక్ ఫైనాన్షియల్ టెలికమ్యూనికేషన్.

గతేడాది నివేదికలో ప్రస్తావన

మోసాల సంఖ్య, వాటి విలువ పెరుగుతుండటాన్ని 2017 జూన్ నాటి ఆర్‌బీఐ ఫైనాన్షియల్ స్టెబిలిటీ రిపోర్ట్ ప్రముఖంగా ప్రస్తావించింది. ఆర్థిక రంగంలో మోసాల కారణంగా నష్టాలు 2017 నాటికి ఐదేళ్ల కాలంలో 72 శాతం పెరిగి రూ.16,770 కోట్లకు చేరాయని తెలిపింది. ''స్విఫ్ట్ వ్యవస్థలో మోసపూరిత సందేశాలు వెళుతుండటం అంతర్గత నియంత్రణల వైఫల్యంతోపాటు 'నాలుగు కళ్ల సూత్రం'ను (కనీసం ఇద్దరి ఆమోదం) పాటించకపోవడం వల్లే. వేర్వేరు వ్యవస్థలపై ఆధారపడి ఉండటమే దీనికి కారణం. కోర్‌బ్యాంకింగ్ వ్యవస్థలో సంబంధిత లావాదేవీని నమోదు చేయకుండానే స్విఫ్ట్ లావాదేవీలు నిర్వహించవచ్చు'' అని ముంద్రా పేర్కొన్నారు. మరో వైపు ఆర్‌బీఐ హెచ్చరికలను పెడచెవిన పెట్టిన పీఎన్‌బీ కేసులో కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల శాఖ ఎస్ఎఫ్ఐవో విచారణకు ఆదేశించగా, కేంద్ర విజిలెన్స్ కమిషన్ సైతం బ్యాంకు ఉద్యోగులకు సమన్లు జారీ చేసింది. నిఘా లోపాలపై వారిని విచారించనున్నట్టు సమాచారం. కాగా, అన్ని ప్రభుత్వరంగ బ్యాంకులకు సీవీసీ మార్గదర్శకాలను విడుదల చేసింది. గత డిసెంబర్ 31 నాటికి మూడేళ్ల ఒకే చోట పనిచేస్తున్న అధికారులను, ఐదేళ్లుగా పనిచేస్తున్న క్లరికల్ ఉద్యోగులను బదిలీ చేయాలని ఆదేశించింది. ఇక ఈ కేసులో ఈడీ, సీబీఐ విచారణ చేపట్టిన విషయం తెలిసిందే.

విదేశీ మార్కెట్ల నుంచి నిధుల సమీకరణకు అనుమతించే విధానాన్ని ఆర్‌బీఐ మరింత కఠినం చేయనుంది. ప్రస్తుతం ఈ ప్రక్రియను ఆర్‌బీఐ సమీక్షిస్తోంది. ఒకవేళ రూపాయి మారకం విలువలో అస్థిరతలు పెరిగితే రుణం తీసుకున్న వారి తిరిగి చెల్లింపులపై ప్రభావం పడుతుందని భావిస్తున్నట్టు సమాచారం. అమెరికాలో వడ్డీ రేట్లు పెరగడం వల్ల మార్కెట్లు పడిపోతే సమస్యలు రాకుండా కంపెనీల హెడ్జింగ్ విధానాలను ఆర్‌బీఐ పరిశీలిస్తున్నట్టు వెల్లడించాయి. ఎక్స్‌టర్నల్ కమర్షియల్ బారోయింగ్ కింద విదేశాల నుంచి నిధుల సమీకరణకు కంపెనీలు ముందుగా రుణ నమోదు నంబర్ (ఎల్ఆర్ఎన్)ను పొందాల్సి ఉంటుంది. అయితే, కొందరికి ఆర్‌బీఐ ఎల్ఆర్ఎన్ జారీ చేయడం లేదని ఆ వర్గాలు తెలిపాయి. విదేశాల్లో భారత కంపెనీలు ఎగవేతదారులుగా మారకుండా నిరోధించడమే ఆర్‌బీఐ ప్రధాన ఉద్దేశమని విశ్లేషణ. ఈ ఏడాది ఇప్పటి వరకు రూపాయి పనితీరు ఆశాజనకంగా లేకపోగా, ఈ నెలలో విదేశీ బాండ్ల విక్రయాలు పూర్తిగా నిలిచిపోయాయి. గతేడాది 15.6 బిలియన్ డాలర్ల మేర మన కంపెనీలు విదేశీ మార్కెట్ల నుంచి నిధుల్ని సమీకరించాయి. ఒకవేళ ఆర్‌బీఐ రుణ సమీకరణ నిబంధనలను కఠినతరం చేస్తే భారతీ ఎయిర్‌టెల్, ఓఎన్‌జీసీ విదేశ్, ఆర్ఐఎల్ తదితర కంపెనీలపై ప్రభావం పడుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

విదేశీ రుణ సమీకరణ ఇక కష్టమే..!

ఆర్‌బీఐ అనుమతులు కఠినతరం!

పంజాబ్ నేషనల్ బ్యాంకులో భారీ స్కామ్‌పై పలు దర్యాప్తు సంస్థలు విచారణ జరుపుతుండగా, ఈ తరహా ఘటనలు చోటు చేసుకోకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఆర్‌బీఐ దృష్టి సారించింది. బ్యాంకుల్లో మోసాలు పెరిగిపోవడానికి అవకాశం కల్పిస్తున్న పరిస్థితులను అధ్యయనం చేసి, వీటి నివారణకు సూచనలు చేసేందుకు వైహెచ్ మాలేగమ్ అధ్యక్షతన నిపుణుల కమిటీని ఆర్‌బీఐ ఏర్పాటు చేసింది. అలాగే, ఆస్తుల వర్గీకరణ, వాటికి నిధుల కేటాయింపుల పరంగా బ్యాంకుల మధ్య అంతరాలకు గల కారణాలను కూడా ఈ కమిటీ పరిశీలించనుంది. మరో వైపు స్విఫ్ట్ ఇన్‌ఫ్రా దుర్వినియోగంతో వచ్చే సమస్యలపై 2016 ఆగస్ట్ నుంచి బ్యాంకులను మూడుసార్లు హెచ్చరించినట్టుఆర్‌బీఐ తెలిపింది. బ్యాంకులు తమ వ్యాపార అవసరాల కోసం ఏర్పాటు చేసుకున్న స్విఫ్ట్ ఇన్‌ఫ్రాను హానికారక ఉద్దేశాల కోసం దుర్వినియోగం చేసే అవకాశం ఉందని, వీటికి నివారణగా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించినట్టు తెలిపింది.

స్విఫ్ట్ ఇన్‌ఫ్రాపై మూడుసార్లు హెచ్చరించాం: ఆర్‌బీఐ

పీఎన్‌బీకి రేటింగ్ డౌన్‌గ్రేడ్ గండం

రేటింగ్ ఏజెన్సీలు మూడీస్, ఫిచ్



ముంబై: భారీ కుంభకోణం నేపథ్యంలో ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్‌బీ) రేటింగ్‌ను డౌన్‌గ్రేడ్ చేసే అవకాశాలున్నాయని అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీలు మూడీస్, ఫిచ్ హెచ్చరించాయి. భారీ నష్టాలు, బ్యాంకు నికర విలువ కరిగిపోవడం తదితర అంశాలను ఇందుకు కారణంగా పేర్కొన్నాయి. రూ.11,400 కోట్ల భారీ కుంభకోణం.. పీఎన్‌బీ అంతర్గత రిస్కు మేనేజ్‌మెంట్ వ్యవస్థ, నియంత్రణ సంస్థ పర్యవేక్షణపై సందేహాలు రేకెత్తించిన నేపథ్యంలో రేటింగ్ ఏజెన్సీల హెచ్చరికలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రేటింగ్ డౌన్‌గ్రేడ్‌కి సంబంధించి... ప్రధానంగా మోసపూరిత లావాదేవీలు చోటు చేసుకున్న తరుణం, ఆర్థిక ప్రభావ పరిమాణం, బ్యాంకు మూలధన పరిస్థితులను మెరుగుపర్చేందుకు యాజమాన్యం తీసుకున్న చర్యలు, బ్యాంకుపై నియంత్రణ సంస్థ తీసుకున్న చర్యలను పరిగణనలోకి తీసుకోనున్నట్లు మూడీస్ ఒక నివేదికలో పేర్కొంది. మరోవైపు, డౌన్‌గ్రేడ్ అవకాశాలను సూచిస్తూ.. బ్యాంకు వయబిలిటీ రేటింగ్‌కు నెగటివ్ వాచ్ ఇచ్చినట్లు ఫిచ్ సంస్థ తెలిపింది. రుణాలను తిరిగి చెల్లించడంలో ఆర్థిక సంస్థ సామర్థ్యాన్ని లెక్కించేందుకు ఫిచ్ వయబిలిటీ రేటింగ్‌ను పరిగణనలోకి తీసుకుంటుంది.

పీఎఫ్ వడ్డీరేటు 8.65 శాతం!

నేటి సమావేశంలో నిర్ణయం

న్యూఢిల్లీ: ప్రావిడెంట్ ఫండ్ డిపాజిట్లపై ఈ ఆర్థిక సంవత్సరానికి 8.65 శాతం వడ్డీనే కొనసాగించే అవకాశాలున్నాయి. నేడు(బుధవారం) జరిగే సమావేశంలో ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్(ఈపీఎఫ్ఓ) ఈ మేరకు నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయని సమాచారం. ఈపీఎఫ్ఓ ఈ నెలలో ఈటీఎఫ్‌లపై రూ.1,054 కోట్ల రాబడులు సాధించిందని దీంతో ఈ ఆర్థిక సంవత్సరానికి 8.65 శాతం వడ్డీరేటును ఇవ్వడం సాధ్యమవుతుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వడ్డీరేట్లపై నిర్ణయంతో పాటు నిర్వహణ చార్జీలను 0.65 శాతం నుంచి 0.50 శాతానికి తగ్గించే ప్రతిపాదనపై కూడా నేటి సమావేశంలో చర్చించే అవకాశాలున్నాయి. ఈపీఎఫ్ఓ 2015 ఆగస్టు నుంచి ఈటీఎఫ్‌ల్లో ఇన్వెస్ట్ చేస్తోంది. ఇప్పటివరకూ రూ.44,000 కోట్లు ఇన్వెస్ట్ చేసింది. ఇప్పటివరకైతే ఈ ఇన్వెస్ట్‌మెంట్స్‌ను విక్రయించలేదు. ఇప్పటివరకైతే ఈటీఎఫ్‌లపై 16 శాతం రాబడి వచ్చింది. కాగా గత ఆర్థిక సంవత్సరంలో వడ్డీరేటు 8.8 శాతంగా ఉంది.

రిలయన్స్‌కి ఈరోస్ ఇంటర్నేషనల్‌లో 5 శాతం వాటా

ముంబై: ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ కంపెనీ మీడియా సంస్థ, ఈరోస్ ఇంటర్నేషనల్‌లో 5 శాతం వాటాను కొనుగోలు చేయనున్నది. న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లిస్టయిన ఈరోస్ ఇంటర్నేషనల్‌లో 5 శాతం వాటాను ఒక్కో షేర్‌ను 15 డాలర్లకు (సోమవారం ఈరోస్ ఇంటర్నేషనల్ ముగింపు ధరతో పోల్చితే ఇది 18 శాతం అధికం)రిలయన్స్ ఇండస్ట్రీస్ తన అనుబంధ కంపెనీ ద్వారా కొనుగోలు చేయనున్నది. అన్ని భారత భాషల్లో సినిమాలు నిర్మించడానికి, అన్ని భారత భాషల్లో నిర్మితమవుతున్న సినిమాల డిజిటల్ హక్కులను పొందడానికి రిలయన్స్, ఈరోస్ ఇంటర్నేషనల్ కంపెనీలు చెరో రూ.500 కోట్ల మేర పెట్టుబడులు పెట్టనున్నాయి.

కెనడాలో బిలియన్ డాలర్ల పెట్టుబడులు

దేశీ కార్పొరేట్ల ఆసక్తి ◆ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడూ వెల్లడి

ముంబైలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడూ. ఫొటోలో సీఐఐ ప్రెసిడెంట్ శోభన కామినేని, ఐసీఐసీఐ బ్యాంక్ ఎండీ, సీఈఓ చందా కొచ్చర్ తదితరులు

ముంబై: దేశీ కంపెనీలు కెనడాలో దాదాపు బిలియన్ డాలర్లు (సుమారు రూ. 6,500 కోట్లు) ఇన్వెస్ట్ చేయనున్నాయి. తద్వారా 5 వేల ఉద్యోగాలు కల్పించనున్నాయి. భారత పర్యటనలో భాగంగా మంగళవారం దేశీ కార్పొరేట్ దిగ్గజాలతో భేటీ అయిన అనంతరం కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడూ ఈ విషయాలు వెల్లడించారు. భారత కార్పొరేట్లు తమ దేశంలో దాదాపు 1 బిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేసేందుకు ఆసక్తి చూపినట్లు ఆయన తెలియజేశారు. సహజవనరులు మొదలుకుని ఐటీ, ఫార్మా తదితర అంశాలన్నింటిలోనూ ఇరు దేశాల మధ్య పటిష్టమైన సంబంధాలు ఉన్నాయని కెనడా– ఇండియా బిజినెస్ ఫోరంలో పాల్గొన్న ట్రూడూ తెలిపారు. టాటా గ్రూప్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్, బిర్లా గ్రూప్ చైర్మన్ కుమార మంగళం బిర్లా, మహీంద్రా గ్రూప్ చీఫ్ ఆనంద్ మహీంద్రా, ఇన్ఫోసిస్ సీఈవో సలిల్ పారిఖ్, పల్లోంజీ మిస్త్రీ గ్రూప్ చీఫ్ సైరస్ మిస్త్రీ తదితరులతో ఆయన భేటీ అయ్యారు. అటు ఐసీఐసీఐ బ్యాంక్ చీఫ్ చందా కొచర్, పిరమాల్ గ్రూప్ చీఫ్ స్వాతి పిరమాల్ తదితర మహిళా కార్పొరేట్ దిగ్గజాలతో సుమారు గంటన్నర పాటు రౌండ్‌టేబుల్ సమావేశంలో ట్రూడూ పాల్గొన్నారు.

సాక్షి బిజినెస్ వెబ్‌సైట్‌లో...
- క్యాష్ ఉంటే కొనుక్కునే తరుణం
- ఒడిదుడుకుల మార్కెట్లో ఇవి బెటర్
- పతనంలో ఏస్ ఇన్వెస్టర్లు కొన్న షేర్ ఇదే
- ముందుంది మరింత అస్థిరత
- ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ ఎంపిక ఎలా ?
- జనవరిలో టాప్ ఫండ్స్ ఏం కొన్నాయ్ ?
- ఈ షేర్ల ఫలితాలు బాగున్నాయ్...

మరిన్ని ఆసక్తికర కథనాలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం..
WWW.SAKSHIBUSINESS.COM
SAKSHIBUSINESS యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి
GET IT ON Google Play | Available on the App Store

నిత్యావసరాల ధరలు (హోల్‌సేల్/క్వింటాల్‌కు)

పత్తి	(వరంగల్, వ్యాపారస్తులు)	-- --
మిర్చి	(వరంగల్, తేజ)	-- --
పసుపు	(నిజామాబాద్, కొమ్ము)	-- --
ఉల్లి	(కర్నూలు)	-- --
చక్కెర	(చెన్నై)	రూ.3,600
బియ్యం	(కరీంనగర్)	రూ. 3,800 (హెచ్ఎంటీ)
కందిపప్పు	(చెన్నై)	రూ.7,200
సుబాబులు	(కృష్ణా)	రూ.4,400 (టన్నుకు)
ఆయిల్ పామ్	(పశ్చిమ గోదావరి)	--





షేర్ల తనఖా తగ్గింది!

- క్యూ3లో తగ్గిన ప్రమోటర్ల తనఖా
- కోటక్ ఇన్‌స్టిట్యూషనల్ రీసెర్చ్ వెల్లడి

న్యూఢిల్లీ: ప్రమోటర్ల షేర్ల తనఖా గత ఏడాది డిసెంబర్ క్వార్టర్లో తగ్గింది. తనఖాలో ఉన్న ప్రమోటర్ల షేర్ల శాతం గత ఏడాది అక్టోబర్ క్వార్టర్లో సగటున 8.3 శాతంగా ఉంది. అది డిసెంబర్ క్వార్టర్లో 7.8 శాతానికి తగ్గినట్లు కోటక్ ఇన్‌స్టిట్యూషనల్ ఈక్విటీస్ రీసెర్చ్ తెలియజేసింది. డిసెంబర్ క్వార్టర్లో ప్రమోటర్లు రూ.1.98 లక్షల కోట్ల విలువైన షేర్లను తనఖా పెట్టారని, ఇది బీఎస్ఈ–500 సూచీ మార్కెట్ క్యాప్‌లో 1.47 శాతానికి సమానమని పేర్కొంది. ఈ సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం..,

- ☛ బీఎస్ఈ 500 సూచీల్లోని 129 కంపెనీల ప్రమోటర్లు తమ షేర్లను తనఖా పెట్టారు. వీటిల్లో తొమ్మిది కంపెనీల ప్రమోటర్లు తమ ప్రమోటర్ హోల్డింగ్స్‌లో 90 శాతం వరకూ షేర్లను తనఖాలో ఉంచారు.
- ☛ కొంతమంది ప్రమోటర్లు తమ మొత్తం వాటాలో 95 శాతం వాటా షేర్లను తనఖా పెట్టారు. బజాజ్ హిందుస్తాన్, సీజీ పవర్ అండ్ ఇండస్ట్రియల్, రిలయన్స్ నేవల్ అండ్ ఇంజినీరింగ్, జేబీఎఫ్ ఇండస్ట్రీస్, సుజ్లాన్ ఎనర్జీ, ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ ట్రాన్స్‌పోర్టేషన్ నెట్‌వర్క్స్, ఫోర్టిస్ హెల్త్‌కేర్ ఈ జాబితాలో ఉన్నాయి.
- ☛ కొన్ని కంపెనీల తనఖా షేర్ల వాటా తగ్గింది. గ్రాన్యూల్స్ ఇండియా, ఫ్యూచర్ లైఫ్‌స్టైల్, రిలయన్స్ కమ్యూనికేషన్స్, క్రాంప్టన్ గ్రీవ్స్ కన్సూమర్, బాంబే బర్మా కంపెనీలు ఈ జాబితాలో ఉన్నాయి.
- ☛ నిఫ్టీ సూచీలోని కొన్ని కంపెనీల ప్రమోటర్లు తమ తమ వాటాలో 5 శాతానికి పైగా షేర్లను తనఖా పెట్టారు. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ కంపెనీ ప్రమోటర్లు తమ వాటాలో 24.7 శాతం మేర తనఖా పెట్టారు. ఆ తర్వాతి స్థానాల్లో ఏసియన్ పెయింట్స్ (14 శాతం), ఇండియా బుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ (12.5 శాతం), మహీంద్రా అండ్ మహీంద్రా (5.8 శాతం), టాటా మోటార్స్ (5.3 శాతం), జీ ఎంటర్‌టైన్మెంట్ (4.57 శాతం) ఉన్నాయి.

చివర్లో అమ్మకాలతో నష్టాలు

- షార్ట్ కవరింగ్‌తో బ్యాంక్ షేర్ల రికవరీ
- ఐటీ షేర్ల లాభాలతో తగ్గిన నష్టాలు
- 71 పాయింట్ల పతనంతో 33,704కు సెన్సెక్స్
- 18 పాయింట్ల నష్టంతో 10,360కు నిఫ్టీ

చివరి గంటలో వెల్లువెత్తిన అమ్మకాల కారణంగా మంగళవారం స్టాక్ మార్కెట్ నష్టాల్లో ముగిసింది. స్టాక్‌సూచీలు వరుసగా మూడో ట్రేడింగ్ సెషన్‌లోనూ పతనమయ్యాయి. సెన్సెక్స్ 71 పాయింట్లు నష్టపోయి 33,704 పాయింట్ల వద్ద, నిఫ్టీ 18 పాయింట్లు క్షీణించి 10,360 పాయింట్ల వద్ద ముగిశాయి.

లోహ షేర్లకు లాభాలు..

అంతర్జాతీయ సంకేతాలు అంతంతమాత్రంగానే ఉండటం, డాలర్‌తో రూపాయి మారకం 58 పైసలు నష్టపోయి మూడు నెలల కనిష్ట స్థాయికి పడిపోవడం, విదేశీ ఇన్వెస్టర్లు అమ్మకాలు కొనసాగిస్తుండటం, పంజాబ్ నేషనల్ బ్యాంక్ కుంభకోణం ప్రకంపనలు ప్రతికూల ప్రభావం చూపాయి. అయితే ఐటీ కంపెనీలకు మంచి వ్యాపార అవకాశాలు వచ్చే విధంగా పరిస్థితులు కుదుటపడుతున్నాయని నాస్కామ్ వెల్లడించడం, డాలర్ పుంజుకోవడంతో ఐటీ షేర్లు లాభపడ్డాయి. లోహ షేర్లు కూడా లాభపడటంతో నష్టాలు పరిమితమయ్యాయి. పీఎన్‌బీ కుంభకోణం నేపథ్యంలో గత నాలుగు రోజులుగా పతనమవుతున్న ప్రభుత్వ రంగ షేర్లలో షార్ట్ కవరింగ్ జరగడం వల్ల కూడా నష్టాలు కొంత తగ్గాయి. సెన్సెక్స్ ఒక దశలో 186 పాయింట్లు లాభపడగా, మరో దశలో 117 పాయింట్లు నష్టపోయింది. మొత్తం మీద 303 పాయింట్ల రేంజ్‌లో కదలాడింది. గత మూడు ట్రేడింగ్ సెషన్లలో సెన్సెక్స్ 598 పాయింట్లు పతనమైంది.

ఒడిదుడుకులుంటాయ్..: షార్ట్ కవరింగ్ కారణంగా స్టాక్ మార్కెట్‌లో ఆరంభంలో లాభపడిందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ చెప్పారు. బాండ్ల రాబడులు పెరుగుతుండటంతో ప్రైవేట్ బ్యాంక్ షేర్లపై అమ్మకాల ఒత్తిడి అధికమైందని, దీంతో లాభాలు కొనసాగలేదని వివరించారు. మరో 2 రోజుల్లో ఫిబ్రవరి సిరీస్ ఫ్యూచర్స్, ఆప్షన్స్ కాంట్రాక్టులు ముగియనుండటంతో ఒడిదుడుకులు తప్పవని, మార్కెట్‌కు ఇన్వెస్టర్లు దూరంగా ఉండటమే మంచిదని సూచించారు. ప్రైవేట్ బ్యాంక్ షేర్లు–యాక్సిస్ బ్యాంక్, కోటక్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు 1.4% వరకూ నష్టపోయాయి. బొగ్గు గనుల వేలానికి ప్రభుత్వం ఆమోదం తెలపడంతో కోల్ ఇండియా 1.6% లాభంతో రూ.310 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లో బాగా లాభపడిన షేర్ ఇదే. గత నాలుగు ట్రేడింగ్ సెషన్లలో 28%కి పైగా నష్టపోయిన పీఎన్‌బీ షేర్ కోలుకుంది. ఇంట్రాడేలో తాజా ఏడాది కనిష్ట స్థాయి రూ.111కు పడిపోయిన ఈ షేర్ చివరకు స్వల్ప లాభంతో రూ.116 వద్ద ముగిసింది.

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	3,440
ఎన్ఎస్ఈ (ఈక్విటీ)	27,137
ఎన్ఎస్ఈ (డెరివేటివ్స్)	8,65,705
ఎఫ్ఐఐ	-850
డీఐఐ	1,437

మూడు నెలల కనిష్టానికి రూపాయి

58 పైసల నష్టంతో 64.79 వద్ద ముగింపు



ముంబై: డాలర్‌తో రూపాయి మారకం మంగళవారం మూడు నెలల కనిష్టానికి పడిపోయింది. 58 పైసల నష్టంతో 64.79 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో 64.86 కనిష్ట స్థాయికి పడిపోయింది. ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు, దిగుమతిదారుల నుంచి డాలర్లకు డిమాండ్ ఉండటంతో రూపాయి క్షీణించింది. రూపాయి ఒక్క రోజులో ఇన్ని పైసలు నష్టపోవడం ఈ ఏడాది ఇదే మొదటిసారి. ఈ ఏడాది అమెరికా ఫెడరల్ రిజర్వ్ మూడు సార్లు వడ్డీరేట్లను పెంచే అవకాశాలున్నాయన్న అంచనాలు రూపాయి హఠాత్ పతనానికి ప్రధాన కారణమని కరెన్సీ ట్రేడర్లు పేర్కొన్నారు. ట్రెజరీ రాబడులు పెరుగుతుండడం, విదేశీ ఇన్వెస్టర్లు ఈక్విటీ మార్కెట్లో అమ్మకాలు జరుపుతుండడం ప్రతికూల ప్రభావం చూపాయి.

27 దాకా మహీంద్రా మెగా సర్వీస్ క్యాంప్

హైదరాబాద్: మహీంద్రా అండ్ మహీంద్రా సంస్థ తమ వాహనాలు కొనుగోలు చేసిన వారి సౌలభ్యం కోసం ఈ నెల 27 దాకా ఎం–ప్లస్ పేరిట మెగా సర్వీస్ క్యాంప్‌లు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ా 350 పైగా వర్క్‌షాప్‌లలో వాహనాల చెకప్ సర్వీసులు ఉచితంగా అందిస్తోంది. స్కార్పియో, బొలెరో, ఎక్స్‌యూవీ 500, రెక్స్‌టన్, థార్ తదితర వాహనాల కొనుగోలుదారులు ఈ సేవలను అందుకోవచ్చని సంస్థ తెలిపింది. 75 పాయింట్ చెకప్‌ను ఉచితంగా అందించడంతో పాటు స్పేర్ పార్ట్స్, లేబర్ చార్జీలు మొదలైన వాటిపై డిస్కౌంటు కూడా ఇస్తున్నట్లు వివరించింది. ఎంఅండ్ఎం వాహనాల యజమానులు నేరుగా వర్క్‌షాప్‌కైనా రావొచ్చని.. లేదా విత్ యూ హమేషా హెల్ప్‌లైన్ 1800–209–6006కి కాల్ చేసి అపాయింట్‌మెంట్ కూడా తీసుకోవచ్చని ఎంఅండ్ఎం చీఫ్ ఆఫ్ సేల్స్ వీజే రామ్ నక్రా తెలిపారు.

పాలసీ లేదని అడ్డుకోవద్దు

ఎలక్ట్రిక్ వాహనాలపై కంపెనీల వ్యాఖ్య

ఆంజనేయులు కుటుంబానికి ఎన్టీఆర్ ట్రస్టు నుంచి ఏపీ సీఎం చంద్రబాబుతో మాట్లాడి 2 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇప్పించేందుకు కృషిచేస్తానని టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి పెద్దిరెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం ఆంజనేయులు కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. కాగా, ఆంజనేయులు కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటస్వామి అన్నారు.

రాజకీయ సంచలనం సృష్టిస్తాం

ప్రభుత్వాలు మారినా రైతు ఆత్మహత్యలు ఆగడం లేదు.. తమ్మినేని

సంగారెడ్డి క్రైం: రాబోయే రోజుల్లో రాష్ట్రంలో రాజకీయ సంచలనం సృష్టిస్తామని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ తమ్మినేని వీరభద్రం అన్నారు. బీఎల్ఎఫ్ ఆవిర్భావాన్ని పురస్కరించుకొని సంగారెడ్డిలో మంగళవారం భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారినా రైతు ఆత్మహత్యలు మాత్రం ఆగడం లేదన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే మూతపడిన పరిశ్రమలను తిరిగి తెరిపిస్తామని ప్రగల్బాలు పలికిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ ఒక్క పరిశ్రమను తెరిపించ లేకపోయారని విమర్శించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం లేదన్నారు. ప్రతి క్వింటాలుకు రూ.8 వేల నష్టం వాటిల్లుతోందని, అయినా ఎకరాకు రూ.4 వేలు ఇస్తామని చెప్పడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. బహుజన లెఫ్ట్ ఫ్రంట్ అధికారంలోకి వస్తే రైతు ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతామన్నారు. విద్య, వైద్యం ఉచితం చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 119 స్థానాల్లో పోటీ చేస్తామని తమ్మినేని స్పష్టం చేశారు. సామాజిక వర్గానికి సీట్లు ఇస్తాం, మీరు ఇస్తారా అని కాంగ్రెస్ నేతలకు సవాల్ విసిరారు. సభలో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ చైర్మన్ నల్లా సూర్యప్రకాశ్ రాష్ట్ర నాయకులు చుక్క రాములు, బీఎల్ఎఫ్ కన్వీనర్ మజీదు ల్లాఖాన్, బీఎల్ఎఫ్ రైతు చైర్మన్ వనజ, కన్వీనర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

భారత ప్రభుత్వం

రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ

బహిరంగ ప్రకటన

(తెలంగాణా రాష్ట్రంలోని కి.మీ.54/0 నుండి కి.మీ.76/8 వరకు NH 202 (కొత్త NH నం.163)లోని యాదగిరిగుట్ట–వరంగల్ సెక్షన్ ఫోర్ లేనింగ్ కోసం జాతీయ రహదారుల చట్టం 1956లోని సెక్షన్ 3–G క్రింద)

యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి రెవెన్యూ డివిజన్‌లో కి.మీ.54/000 నుండి కి.మీ.76/800 వరకు గల జాతీయ రహదారి 202 (కొత్త NH నం.163) వెడల్పు చేయుట కోసం భారత రాజపత్రం, విశేష పత్రం పార్ట్–II సెక్షన్ 3 సబ్ సెక్షన్ (ii) తేది: 22 డిసెంబర్, 2017లో ప్రచురించిన ప్రకటన S.O. 4017(E) ప్రకారం జాతీయ రహదారుల చట్టం 1956లోని సెక్షన్ 3డి (1) క్రింద కట్టడాలు మరియు చెట్లు మొదలైన వాటితోపాటు షెడ్యూలులో తెలిపిన భూములు తాకట్టు రుణభారాలు ఏమీ లేకుండా భారత కేంద్రప్రభుత్వం వారికి సంక్రమించాయి. అట్టి భూమిలో ప్రయోజనంగల వ్యక్తులందరూ తమ భూములకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్ మరియు డాక్యుమెంట్ల జిరాక్స్ కాపీలతో సమర్థ ప్రాధికారి మరియు రెవన్యూ డివిజినల్ ఆఫీసర్, భువనగిరి వారి సమక్షంలో ప్రతి తహసిల్ కార్యాలయానికి ఎదురుగా తెలిపిన తేదీన స్వయంగా లేదా ఏజెంట్ ద్వారా లేదా లీగల్ ప్రాక్టీషనర్ ద్వారా హాజరై, తమ భూములలో తమ సంబంధిత ప్రయోజనం స్వభావాన్ని తెలియజేయవలసిందిగా సూచించబడుచున్నారు.

క్ర.సం.	జిల్లా పేరు	మండలం పేరు	గ్రామం పేరు	విచారణ ప్రదేశం	తేదీ మరియు సమయం
1.	యాదాద్రి భువనగిరి	ఆలేరు	ఆలేరు	RDO కార్యాలయం, భువనగిరి	5–3–2018న ఉ.10.30 గం.లకు
2.		ఆలేరు	బహదూర్‌పేట్	RDO కార్యాలయం, భువనగిరి	5–3–2018న ఉ.11.00 గం.లకు
3		యాదగిరిగుట్ట	మాసాయిపేట్	RDO కార్యాలయం, భువనగిరి	5–3–2018న ఉ.11.30 గం.లకు
4		యాదగిరిగుట్ట	పెద్ద కందుకూర్	RDO కార్యాలయం, భువనగిరి	5–3–2018న మ.12.00 గం.లకు
5		యాదగిరిగుట్ట	వంగపల్లి	RDO కార్యాలయం, భువనగిరి	5–3–2018న మ.1.00 గం.లకు

షెడ్యూలు

భారత రాజపత్రం, విశేష పత్రం పార్ట్–II, సెక్షన్ 3 సబ్ సెక్షన్ (ii)లో ప్రచురించిన తెలంగాణ రాష్ట్రం Ref (1). 3A నోటిఫికేషన్ S.O. 1984(E) తేది:23 జూన్, 2017లోని జాతీయ రహదారి నం.202 (కొత్త NH నం.163)లో కి.మీ.54/0 నుండి కి.మీ.76/8 (యాదగిరి గుట్ట–వరంగల్ సెక్షన్) వరకు భూమి స్ట్రెచ్.

క్ర. సం.	సర్వే నం.	భూమి రకం	స్వభావం	విస్తీర్ణం (చ.మీ.లలో)	భూమి యాజమాని/ ప్రయోజనం గల వ్యక్తుల పేర్లు	పట్టాదారు (P) లేదా అనుభవదారు (E) లేదా (P&E)	భూమి ఇండివిడ్యువల్ విస్తీర్ణం చ.మీ.లలో	కట్టడాల రకం, బావులు, చెట్లు మొదలైనవి
1	2	3	4	5	6	7	8	9
ఆలేరు గ్రామం							**ఆలేరు మండలం**	
1	485	పట్టా	మెట్ట	1669.329	జెన్నే నర్సయ్య (P)	గాదెశ్రీ కార్తీక్ (E)	556.44325	
					గడియెల్ల మురళీధర్ (P)	దాసి సభిత (E)	556.44325	
					వల్పదాసు రామ్‌మనోహర్ (P)	మామిడాల రమాదేవి (E)	556.44325	
					జెన్నే రాములు (P)			
					జెన్నే అంజయ్య (P)			
					బూర సుధీర్ (P)			
బహదూర్‌పేట్ గ్రామం							**ఆలేరు మండలం**	
2	116	పట్టా	మెట్ట	1719.916	వాసరి లింగస్వామి తండ్రి ఎర్రమల్లయ్య (P)	వాసరి లింగస్వామి తండ్రి ఎర్రమల్లయ్య (E)	1011.715	
					మాదాని డోర్నిన్, మాదాని అల్ఫాన్స్ (P)	మాదాని డోర్నిన్, మాదాని అల్ఫాన్స్ (P)	505.8575	1 బావి, 1 వేపచెట్టు
					కుందె సిద్దయ్య తండ్రి రాజయ్య (P)	కుందె సిద్దయ్య తండ్రి రాజయ్య (E)	101.1715	
					రోడ్డు	రోడ్డు	101.1715	
మాసాయిపేట గ్రామం							**యాదగిరిగుట్ట మండలం**	
3	230	పట్టా	మెట్ట	1163.472	ఇమ్మడి రామచంద్రారెడ్డి తండ్రి నర్సింహారెడ్డి (P)	ఇమ్మడి రామచంద్రారెడ్డి తండ్రి నర్సింహారెడ్డి (E)	1163.47225	
4	233	పట్టా	మెట్ట	18817.899	గున్నం శ్రీలక్ష్మి భర్త మంగయ్య చౌదరి (P)	గున్నం శ్రీలక్ష్మి భర్త మంగయ్య చౌదరి (E)	18817.899	
					ముత్యాల రామచంద్రప్రసాద్ తండ్రి వెంకటశేషగిరిరావు (P)	ముత్యాల రామచంద్రప్రసాద్ తండ్రి వెంకటశేషగిరిరావు (E)		
					ఇమ్మడి రామచంద్రారెడ్డి తండ్రి నర్సింహారెడ్డి (P)	ఇమ్మడి రామచంద్రారెడ్డి తండ్రి నర్సింహారెడ్డి (E)		
5	రోడ్డు	పట్టా	మెట్ట	2782.216	రోడ్డు	రోడ్డు	2782.216	
6	235	పట్టా	మెట్ట	5362.089	పి.కావ్య భర్త రమేష్	పి.కావ్య భర్త రమేష్ (E)	5362.089	
పెద్ద కందుకూరు గ్రామం							**యాదగిరిగుట్ట మండలం**	
7	230/2	పట్టా	మెట్ట	1163.472	వెంగళ రమేష్ (P)	వెంగళ రమేష్ (E)	1163.47225	
వంగపల్లి గ్రామం							**యాదగిరిగుట్ట మండలం**	
8	27	పట్టా	మెట్ట	1338.735	గద్ద రామచందర్ తండ్రి ఇస్తారి (P)	గద్ద రామచందర్ తండ్రి ఇస్తారి (E)	1338.735	1 చింత చెట్టు, 5 వేపచెట్లు 1 తుమ్మ చెట్టు, 1 బోరు
9	28	చౌత ఇనాం	మెట్ట	1706.242	మెరుగుమల్ల బాలనర్సయ్య తండ్రి చంద్రయ్య (P)	మెరుగుమల్ల బాలనర్సయ్య తండ్రి చంద్రయ్య (E)	1706.242	
					మెరుగుమల్ల నర్సయ్య తండ్రి సర్వయ్య (P)	మెరుగుమల్ల నర్సయ్య తండ్రి సర్వయ్య (E)		
					గద్ద నరసింహా తండ్రి బిక్షపతి (P)	గద్ద నరసింహా తండ్రి బిక్షపతి (E)		
					మెరుగుమల్ల శైలేజార్ తండ్రి డేవిడ్ (P)	మెరుగుమల్ల శైలేజార్ తండ్రి డేవిడ్ (E)		
					మెరుగుమల్ల బెన్నే జంగమనియాల్ తండ్రి డేవిడ్(P)	మెరుగుమల్ల బెన్నే జంగమనియాల్ తండ్రి డేవిడ్(E)		
					మెరుగుమల్ల సామేల్ తండ్రి డేవిడ్ (P)	మెరుగుమల్ల సామేల్ తండ్రి డేవిడ్ (E)		
					మెరుగుమల్ల బిక్షపతి తండ్రి సర్వయ్య (P)	మెరుగుమల్ల బిక్షపతి తండ్రి సర్వయ్య (E)		
10	54	పట్టా	మెట్ట	257.249	బూషిపాక లక్ష్మీనారాయణ తండ్రి కిష్టయ్య (P)	బూషిపాక లక్ష్మీనారాయణ తండ్రి కిష్టయ్య (E)	25.292875	
					బూషిపాక మల్లేష్ తండ్రి కిష్టయ్య (P)	బూషిపాక మల్లేష్ తండ్రి కిష్టయ్య (E)	25.292875	
					కోకల బుచ్చి నరసింగరావు (P)	కోకల బుచ్చి నరసింగరావు (E)	50.58575	
					చల్లా వెంకటేశ్వరరావు (P)	చల్లా వెంకటేశ్వరరావు (E)	50.58575	
					సోమ మధుసూదన్ (P)	సోమ మధుసూదన్ (E)	50.58575	
					కోళ్ళ నాయన (P)	కోళ్ళ నాయన (E)	50.58575	
					తెలియని వ్యక్తులు	తెలియని వ్యక్తులు	4.32	
11	121	పట్టా	మెట్ట	607.029	గొంగిరెడ్డి వసంత భర్త రవీందర్ (P)	గొంగిరెడ్డి వసంత భర్త రవీందర్ (E)	505.8575	
					తెలియని వ్యక్తులు	తెలియని వ్యక్తులు	101.1715	
12	123	చౌత ఇనాం	మెట్ట	463.293	దొమ్మాట యాదగిరి తండ్రి రామస్వామి (P)	దొమ్మాట యాదగిరి తండ్రి రామస్వామి (E)	463.293	
13	156	పట్టా	మెట్ట	2588.601	జి.ప్రకాశ్ చల్లా తండ్రి గోవింద్ (P)	జి.ప్రకాశ్ చల్లా తండ్రి గోవింద్ (E)	2588.601	
					గజ్జెల శకుంతల భర్త క్రిష్ణారెడ్డి (P)	గజ్జెల శకుంతల భర్త క్రిష్ణారెడ్డి (E)		
					పొన్నాల అరుణదేవి భర్త లక్ష్మయ్య (P)	పొన్నాల అరుణదేవి భర్త లక్ష్మయ్య (E)		
14	95	పట్టా	మెట్ట	7891.377	తోట సురేశ్ (వెంచర్) (P)	తోట సురేశ్ (వెంచర్) (E)	7891.377	
15	101	పట్టా	మెట్ట	7.889	స్వామి వివేకానంద ఫార్మసీ కాలేజ్ (P)	స్వామి వివేకానంద ఫార్మసీ కాలేజ్ (E)	7.899	
16	122	ప్రభుత్వ భూమి	మెట్ట	400.026	పోరంబోకు	పోరంబోకు	400.26	
17	155	ప్రభుత్వ భూమి	మెట్ట	1324.234	పోరంబోకు	పోరంబోకు	1324.234	జి.పి. బోర్ వెల్ 1
18	57	ప్రభుత్వ భూమి	మెట్ట	579.913	గొంగిరెడ్డి వేదాదేవి (P)	టంబ్స్	579.913	టంబ్స్
19	60	పట్టా	మెట్ట	159.029	గొంగిరెడ్డి శేఖర్ రెడ్డి తండ్రి సుధాకర్‌రెడ్డి (P)	గొంగిరెడ్డి శేఖర్ రెడ్డి తండ్రి సుధాకర్‌రెడ్డి (E)	159.029	
20	104	చౌతా ఇనాం	మెట్ట	404.686	గుర్రం యాదగిరి తండ్రి పాపయ్య (P)	గుర్రం యాదగిరి తండ్రి పాపయ్య (E)	404.686	
					గుర్రం రాందాస్ తండ్రి పాపయ్య (P)	గుర్రం రాందాస్ తండ్రి పాపయ్య (E)		
					గుర్రం ఈశ్వర్ తండ్రి పాపయ్య (P)	గుర్రం ఈశ్వర్ తండ్రి పాపయ్య (E)		
					నమెలె వెంకటేశ్ తండ్రి ఇస్తారి (P)	నమెలె వెంకటేశ్ తండ్రి ఇస్తారి (E)		
21	18	పట్టా	మెట్ట	404.686	సయ్యద్ హిదార్యత్ మొహీద్దీన్ తండ్రి సయ్యద్ జహీరుద్దీన్ (P)	సయ్యద్ హిదార్యత్ మొహీద్దీన్ తండ్రి సయ్యద్ జహీరుద్దీన్ (E)	404.686	
22	111, 112	పట్టా	మెట్ట	910.575	వివాదం	వివాదం	910.575	
23	19	పట్టా	మెట్ట	1163.472	కబిత సత్యవతి భర్త అంజయ్య (P)	కబిత సత్యవతి భర్త అంజయ్య (E)	1163.472	బోర్
24	61	పట్టా	మాగాణి	404.686	గొంగిడి రంగారెడ్డి తండ్రి వెంకటపాపిరెడ్డి (P)	గొంగిడి రంగారెడ్డి తండ్రి వెంకటపాపిరెడ్డి (E)	404.686	
25	105	చౌతా ఇనాం	మెట్ట	101.171	గుర్రం యాదగిరి తండ్రి పాపయ్య (P)	గుర్రం యాదగిరి తండ్రి పాపయ్య (E)	101.1715	
					గుర్రం రాందాస్ తండ్రి పాపయ్య (P)	గుర్రం రాందాస్ తండ్రి పాపయ్య (E)		
					గుర్రం ఈశ్వర్ తండ్రి పాపయ్య (P)	గుర్రం ఈశ్వర్ తండ్రి పాపయ్య (E)		
26	కెనాల్	ప్రభుత్వ	మెట్ట	1802.808	ప్రభుత్వ భూమి	ప్రభుత్వ భూమి	1802.808	
	మొత్తం			**55194.094**				

సం/- రెవెన్యూ డివిజనల్ అధికారి, భువనగిరి

తెలంగాణ ప్రభుత్వం - రెవెన్యూ శాఖ

యాదాద్రి భువనగిరి

జిల్లా కలెక్టర్ ఫైల్ నెం. ఎ1/431/2018 తేది : 30-01-2018
ఫైల్ నెం. సి/1833/2017 తేది : 23-01-2018
గెజిట్ నెం. 7/2018 తేది : 30-01-2018

(చట్టంలోని సెక్షన్ 11 ప్రకారం 10ఎ మినహాయింపు అనుసరించి)
(నిబంధన 6/12 చూడుము)

ఫారము -సి :: ప్రకటన

తెలంగాణ ప్రభుత్వము / జిల్లా కలెక్టర్, యాదాద్రి-భువనగిరి గారి ఆదేశానుసారం **యాదాద్రి భువనగిరి** జిల్లా, **భువనగిరి** మండలం, **బొల్లేపల్లి** గ్రామములో **విస్తీర్ణం ఎ.12-14½ గుంటల** భూమి ప్రజా ప్రయోజనార్థం **కాళేశ్వరం ప్రాజెక్టు** క్రింద గ్రావిటీ కెనాల్ **కి.మీ.67.100 నుండి 69.829** పార్ట్ వరకు ప్రధాన కాలువ కోసం దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని భావించినందున సదరు భూసేకరణ ప్రకటన జారీచేయనైనది.

భూసేకరణలో సముచిత పరిహారము మరియు పారదర్శకత, పునరావాస, పునస్థాపన హక్కు చట్టం 2013 (నెం.30/2013) లోని సెక్షన్ 6(2) మరియు 10(4) ననుసరించి మినహాయించిన పరిధిలో ఉన్నందున చాప్టర్-2 లోని సామాజిక ప్రభావం అధ్యయన నివేదిక మరియు చాప్టర్-3 లోని ఆహార భద్రత పరిరక్షణ వంటి అంశములు వర్తించవు. రిక్విజిషన్ అథారిటీ లేఖ నెం. EE/KP/BNGR/DIV3/489 Dt.16.12.2016 ను సమర్పిస్తూ ఇట్టి ప్రాజెక్ట్ పర్యావరణ ప్రభావ లెక్కింపు (Environment Impact Assessment) చేయబడినది అని తెలిపినారు. కావున చట్టం 30/2013 లోని సెక్షన్6(2) ప్రకారం సామాజిక ప్రభావ లెక్కింపు (Social Impact Assessment) ను మినహాయించనైనది.

కావున ఈ ప్రాజెక్ట్ క్రింద **యాదాద్రి భువనగిరి** జిల్లా **భువనగిరి** మండలము **బొల్లేపల్లి** గ్రామములో **విస్తీర్ణం ఎ.12-14½ గుంటల** భూమి యొక్క వివరములు ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రకటన జారీచేయనైనది.

షెడ్యూల్

గ్రామము: బొల్లేపల్లి మండలము: భువనగిరి జిల్లా: యాదాద్రి-భువనగిరి

కాలువ : కాళేశ్వరం ప్రాజెక్టు క్రింద గ్రావిటీ కెనాల్,
కి.మీ. : కి.మీ. 67.100 నుండి 69.829 పార్ట్ వరకు

క్ర. సంఖ్య	సర్వే నెం.	[illegible]	[illegible]	[illegible]	పట్టాదారుని పేరు తండ్రి / భర్త పేరు	అనుభవదారుని పేరు తండ్రి / భర్త పేరు	[illegible]	భూమి సరిహద్దులు			
1	563	[illegible]	[illegible]	[illegible]	జిల్లాల పుల్లమ్మ భర్త చంద్రయ్య	జిల్లాల పుల్లమ్మ భర్త చంద్రయ్య		[illegible]	[illegible]	[illegible]	[illegible]
					రైల్వే లైన్ (దక్షిణ మధ్య రైల్వే)	రైల్వే లైన్ (దక్షిణ మధ్య రైల్వే)					
						ఫోడి వివరాలు					
2	564	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]		[illegible]	[illegible]	[illegible]	[illegible]
3	611	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]		[illegible]	[illegible]	[illegible]	[illegible]
4	625	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]		[illegible]	[illegible]	[illegible]	[illegible]
5	626	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]		[illegible]	[illegible]	[illegible]	[illegible]
					బుంగపల్లి సత్యనారాయణ తండ్రి భీమయ్య	బుంగపల్లి సత్యనారాయణ తండ్రి భీమయ్య					
					బుంగపల్లి శంకరయ్య తండ్రి భీమయ్య	బుంగపల్లి శంకరయ్య తండ్రి భీమయ్య					
					వనం లలిత భర్త యాదయ్య	వనం లలిత భర్త యాదయ్య					
					ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆ & సి.ఎ.డి.టి. సి.యస్.యస్.పి)	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆ & సి.ఎ.డి.టి. సి.యస్.యస్.పి)					
						ఫోడి వివరాలు					
						శేఖర్ గౌడ్ తండ్రి సత్యనారాయణ (రాములు) (ఎ. 0-12 గు)	[illegible]				
					మొత్తం విస్తీర్ణం	(ఎ. 12-14 ½ గు)					

భూసేకరణ పునరావాసం మరియు పునస్థాపనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన నష్ట పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం, 2016 (చట్టం 21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ పునరావాసం మరియు పునస్థాపనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన నష్ట పరిహారాన్ని పొందే హక్కు 2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11(1) యొక్క నిబంధనలను అనుసరించి సంబంధిత వ్యక్తులు అందరికీ తెలియజేయుటకుగాను ఈ ప్రకటన జారీ చేయడమైనది.

భూమి యొక్క ప్లాన్, ఏదైనా పని దినము మరియు పని వేళలలో జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి మరియు రెవిన్యూ మండలాధికారి, భువనగిరి, యాదాద్రి భువనగిరి జిల్లా వారి కార్యాలయములో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారు, రెవిన్యూ మండలాధికారి, భువనగిరి, యాదాద్రి భువనగిరి జిల్లా గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించిన సెక్షన్ 12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇతర పనులు చేయుటకొరకు అనుమతించనైనది.

సెక్షన్11(4) ప్రకారం జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి అనుమతి లేకుండా ఇట్టి ప్రకటన జారీ చేసిన తేదీ నుండి నోటిఫికేషనులో ప్రకటించిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి లావాదేవీలు/ఆక్రమణలు మొదలగు చర్యలు చేపట్టరాదు.

సదరు చట్టంలోని సెక్షన్(15) అనుసరించి ప్రతిపాదిత భూసేకరణపై ఏదైనా అభ్యంతరాలుగానీ, ఆక్షేపణలుగానీ ఉన్నట్లయితే సేకరణలో ఉన్న భూమితో ఏలాంటి సంబంధం ఉన్న వ్యక్తులైనా, పరిహారం నిర్ణయం కొరకు జరిపిన సంప్రదింపుల వల్ల ప్రభావితులయ్యే వారెవరైనా ఇట్టి ప్రకటన జారీ చేసిన తేదీ నుండి 60 (అరవై) దినములలోపు జిల్లా కలెక్టరు/అధీకృత అధికారి గారికి వారి అభ్యంతరములు వ్రాత పూర్వకంగా తెలియజేయవచ్చును.

సం/- భూసేకరణ అధికారి మరియు రెవిన్యూ మండలాధికారి భువనగిరి
సం/- జాయింట్ కలెక్టర్ యాదాద్రి భువనగిరి
సం/- కలెక్టర్ యాదాద్రి భువనగిరి

DIPR No. 1631/LA/PP/2017-18

సాక్షి స్పోర్ట్స్
బుధవారం 21-2-2018

మెయిన్ 'డ్రా'కు గురుసాయిదత్ అర్హత

స్విస్ ఓపెన్ గ్రేడ్-5 అంతర్జాతీయ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ ప్లేయర్ గురుసాయిదత్ మెయిన్ 'డ్రా'కు అర్హత సాధించాడు. స్విట్జర్లాండ్‌లోని బాసెల్‌లో మంగళవారం జరిగిన పురుషుల సింగిల్స్ క్వాలిఫయింగ్ మ్యాచ్‌ల్లో గురుసాయిదత్ 21-11, 21-15తో జాన్ ఫ్రొలిచ్ (చెక్ రిపబ్లిక్)పై, 21-7, 21-7తో సొరెన్ టాఫ్ట్ (డెన్మార్క్)పై గెలుపొందాడు. పురుషుల డబుల్స్ విభాగంలో కిడాంబి నందగోపాల్-ఫ్రాన్సిస్ ఆల్విన్ (భారత్) జంటకు నేరుగా ప్రి క్వార్టర్ ఫైనల్లో చోటు లభించింది. బుధవారం నుంచి మెయిన్ 'డ్రా' మ్యాచ్‌లు జరుగుతాయి.

కొట్టర కొట్టు... సిరీస్ పట్టు

పర్యాటక జట్టుది సంపూర్ణ ఆధిపత్యం... ఆతిథ్య జట్టుది ఆపసోపాల పయనం!
ఇటువైపు దుర్భేద్యమైన సేన... అటువైపు అనుభవం లేని బలగం!
ఒకరిది సిరీస్ గెలవాలన్న ఆరాటం... మరొకరిది పరువు నిలబెట్టుకోవాలనే పోరాటం!
ఈ నేపథ్యంలో భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య రెండో టి20 మ్యాచ్‌కు రంగం సిద్ధమైంది.

రాత్రి గం. 9.30 నుంచి సోనీ టెన్-1లో ప్రత్యక్ష ప్రసారం

18

మరో 18 పరుగులు చేస్తే టి20ల్లో 2 వేల పరుగులు పూర్తి చేసుకున్న మూడో బ్యాట్స్‌మన్‌గా కోహ్లి నిలుస్తాడు. న్యూజిలాండ్ క్రికెటర్లు గప్టిల్ (2,250), బ్రెండన్ మెకల్లమ్ (2,140) తొలి రెండు స్థానాల్లో ఉన్నారు.

3-3

ఈ వేదికపై దక్షిణాఫ్రికా ఆరు మ్యాచ్‌లు ఆడి మూడు గెలిచి, మూడు ఓడిపోయింది. భారత్ మాత్రం ఈ మైదానంలో తొలిసారి టి20 మ్యాచ్ ఆడనుంది.

నేడు భారత్, దక్షిణాఫ్రికా రెండో టి20

గెలిస్తే పొట్టి ఫార్మాట్ కూడా మనదే

సెంచూరియన్: ఈ పర్యటనలో సెంచూరియన్‌లో ఆడిన రెండు వన్డేల్లో ఘనవిజయాలు సాధించిన భారత్‌కు అదే వేదికపై టి20 సిరీస్‌నూ ఒడిసిపట్టేందుకు మంచి అవకాశం. కలిసొచ్చిన మైదానం, అద్భుత ఫామ్, బలహీనపడిన ప్రత్యర్థి ఇన్ని అనుకూలతల మధ్య పొట్టి ఫార్మాట్‌నూ చేజిక్కించుకునే అరుదైన సందర్భం. మ్యాచ్‌మ్యాచ్‌కు బలీయంగా మారుతున్న కోహ్లి సేన... సఫారీలను అంతకంతకూ కిందకునెడుతోంది. ఆడేది సొంతగడ్డపై అయినా, అసాధారణ ప్రతిఘటన చూపితే తప్ప ప్రొటీస్‌కు విజయం దక్కే సూచనలు కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో బుధవారం జరిగే రెండో టి20 లోనూ మన జట్టే ఫేవరెట్‌గా బరిలో దిగుతోంది.



విరాట్, కుల్దీప్ ఆడతారు...

వరుస విజయాల ఊపులో విదేశాల్లో గతంలో ఎన్నడూ లేనటువంటి సానుకూల దృక్పథంతో ఉంది ప్రస్తుత భారత జట్టు. అన్ని రంగాల్లో సమతూకంతో... ఓటమి అనే ఆలోచనే దరిదాపుల్లో లేనట్లుగా ఆడుతోంది. ఆటగాళ్ల ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచే ఇలాంటి స్థితిలో సిరీస్ విజయం ఖాయం చేసే రెండో టి20 బరిలో దిగనుంది. తొలి మ్యాచ్‌లో తుంటి గాయంతో ఇబ్బంది పడిన కెప్టెన్ విరాట్ కోహ్లి, వేలి గాయంతో దూరమైన చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ సెంచూరియన్‌లో ఆడటం ఖాయమైంది. పిచ్ పరిస్థితులరీత్యా చూసినా కుల్దీప్ తుది జట్టులో ఉండే అవకాశమే ఎక్కువ. దీంతో పేసర్ జైదేవ్ ఉనాద్కట్ తప్పుకోవాల్సి వస్తుంది. బ్యాటింగ్‌లో ఓపెనర్ శిఖర్ ధావన్ అద్భుత ఫామ్‌కు హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ తోడైతే శుభారంభం దక్కుతుంది. పునరాగమనంలో ఆశ్చర్యకరంగా మూడో స్థానంలో వచ్చిన సురేశ్ రైనాను మళ్లీ అక్కడే ఆడిస్తారా అనేది ఆసక్తికరం. లేదంటే కోహ్లి తనకిష్టమైన వన్‌డౌన్‌లో దిగుతాడు. కావాల్సినన్ని బంతులున్నా జొహన్నెస్‌బర్గ్‌లో వేగంగా ఆడలేకపోయిన మనీశ్ పాండేకు మరో అవకాశం దక్కొచ్చు. ధోనితో పాటు హార్దిక్ పాండ్యా రాణిస్తే జట్టు స్కోరు మరింత పైకెళ్తుంది. పేసర్లు భువనేశ్వర్, బుమ్రాల నిలకడకు లెగ్‌స్పిన్నర్ యజువేంద్ర చహల్ మాయాజాలం కలిస్తే ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్‌కు కష్టాలే. మొదట బ్యాటింగ్‌కు దిగితే ఈసారీ భారీ స్కోరు చేసి కఠిన సవాల్ విసరాలి. ఏదైనా ఇబ్బందని భావించి చివరి నిమిషంలో కోహ్లి ఈ మ్యాచ్‌కు దూరంగా ఉంటే మాత్రం లోకేశ్ రాహుల్‌తో ఆ స్థానాన్ని భర్తీ చేస్తారు. అయితే ఇందుకు అవకాశం తక్కువని తెలుస్తోంది.

సఫారీలు ఈసారైనా నిలుస్తారా?

కెప్టెన్ డుమిని, హిట్టర్ డేవిడ్ మిల్లర్, ఆల్‌రౌండర్ క్రిస్ మోరిస్ మినహా... పెద్దగా అనుభవం లేనివారితో ఆడుతున్న దక్షిణాఫ్రికాకు ఈ మ్యాచ్ చావోరేవో. గెలిస్తే సిరీస్‌ను మూడో మ్యాచ్ వరకైనా పొడిగించారని పేరు దక్కుతుంది. ఓడితే మాత్రం చివరి మ్యాచ్‌లో చేసేదేమీ ఉండదు. అన్నిటికిమించి రెండో, ఆరో వన్డేల్లో దారుణంగా ఓడిన సెంచూరియన్ వేదికలో ఆడాల్సి ఉండటమే ప్రత్యర్థి కంటే వారిని ఎక్కువగా భయపెడుతుండవచ్చు. ప్రత్యేక సన్నద్ధత ఏదైనా ఉంటేనే ఇక్కడి నెమ్మదైన పిచ్‌పై టీమిండియా మణికట్టు స్పిన్నర్లను ఎదుర్కోగలరు. దీంతోపాటు భువీ, బుమ్రాల బౌలింగ్‌ను ఆడటమూ వారికి భారంగా మారుతోంది. మొదటి మ్యాచ్‌లో బ్యాటింగ్‌లో ఓపెనర్ హెన్‌డ్రిక్స్, బెహర్డీన్ తప్ప ఎవరూ నిలవలేదు. బౌలింగ్‌లో షమ్సీ ఒక్కడే భారత ఆటగాళ్లను కొంత ఇబ్బంది పెట్టాడు. జూనియర్ డాలా రెండు వికెట్లు తీసినా పరుగులు భారీగా ఇచ్చాడు. ఫీల్డింగ్‌లోనూ జట్టు ప్రమాణాలు మెరుగు పడాల్సి ఉంది. ఏదేమైనా బ్యాటింగ్‌లో ఒకట్రెండు ధనాధన్ ఇన్నింగ్స్‌లు, బౌలింగ్‌లో అనూహ్య ప్రదర్శనలు తోడైతేనే విజయం గురించి ఆలోచించేందుకు వీలుంటుంది.

జట్లు (అంచనా)

భారత్: కోహ్లి (కెప్టెన్), రోహిత్, ధావన్, రైనా, మనీశ్ పాండే/దినేశ్ కార్తీక్, ధోని, పాండ్యా, భువనేశ్వర్, ఉనాద్కట్/కుల్దీప్, చహల్, బుమ్రా.

దక్షిణాఫ్రికా: డుమిని (కెప్టెన్), హెన్‌డ్రిక్స్, స్మట్స్, మిల్లర్, బెహర్డీన్, క్లాసెన్, మోరిస్, ఫెలుక్‌వాయో, జూనియర్ డాలా, డేన్ ప్యాటర్సన్, షమ్సీ/ఫాంగిసో.

పిచ్, వాతావరణం

గతంలో సెంచూరియన్ వేదికగా జరిగిన ఆరు టి20 మ్యాచ్‌ల్లో ఐదుసార్లు తొలుత బ్యాటింగ్ చేసిన జట్టునే విజయం వరించింది. ఇక్కడ మొదట బ్యాటింగ్ చేసిన జట్టు సగటు స్కోరు 186. ఈసారి కూడా బ్యాటింగ్ పిచ్ ఉండే అవకాశముంది. బుధవారం ఉదయం వర్షం కురుస్తుందని... సాయంత్రం, రాత్రి వేళల్లో ఆకాశం మేఘావృతంగా ఉండొచ్చని స్థానిక వాతావరణ శాఖ తెలిపింది.

రెండు జట్లూ గెలిచేయాలి

సునీల్ గావస్కర్

తొలి టి20లో ఘనవిజయం సాధించి భారత్ తమ ఆధిపత్యాన్ని మరోసారి చాటుకుంది. మరోవైపు పర్యాటక జట్టు జోరును ఎలా నిలువరించాలో దక్షిణాఫ్రికా జట్టుకు అర్థం కావడంలేదు. సఫారీ టి20 జట్టులో అనుభవంలేని బౌలర్లు ఉండటంతో భారత ఓపెనర్లు రోహిత్ శర్మ, శిఖర్ ధావన్ చెలరేగిపోయారు. గ్రౌండ్ షాట్‌లు ఆడటమే కాదు బంతిని గ్యాలరీల్లోకి కూడా పంపించగలనని కోహ్లి తన బ్యాటింగ్‌తో చూపించాడు. స్వతహాగా అత్యున్నత ఫీల్డింగ్ ప్రమాణాలు కలిగిన దక్షిణాఫ్రికా జట్టు క్యాచ్‌లు వదిలేయడం... తడబాటుతో ఫీల్డర్లు అదనపు పరుగులు ఇచ్చేయడం ఆశ్చర్యం కలిగించింది. ఆరంభం నుంచే ఓవర్‌కు పది అంతకంటే ఎక్కువ పరుగులు చేయాలంటే ఏ జట్టుకైనా కష్టమే. ఇక భువనేశ్వర్ కుమార్, జస్‌ప్రీత్ బుమ్రా పకడ్బందీ బౌలింగ్‌తో దక్షిణాఫ్రికాకు ఇబ్బంది తప్పలేదు. అయితే హెన్‌డ్రిక్స్, బెహర్డీన్ మంచి భాగస్వామ్యం నెలకొల్పినా చివరి వరకు దానిని కొనసాగించలేకపోయారు. రెండో టి20కు ఆతిథ్యమిస్తున్న సెంచూరియన్ పిచ్ స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుంది. ఇంతకుముందు ఇక్కడే జరిగిన వన్డేలో యజువేంద్ర చహల్ తన మాయాజాలాన్ని ప్రదర్శించిన సంగతి మరచిపోవద్దు. తొలి టి20లో గాయం కారణంగా కోహ్లి మధ్యలోనే మైదానం వీడినా రెండో మ్యాచ్‌కు అతను అందుబాటులో ఉంటాడని భావిస్తున్నాను. భారత, దక్షిణాఫ్రికా మహిళల మ్యాచ్‌లో స్మృతి మంధాన, హర్మన్‌ప్రీత్ కౌర్ అందించిన శుభారంభాన్ని తర్వాత వచ్చిన వారు సద్వినియోగం చేసుకోలేకపోయారు. ఏ క్రీడలోనైనా కొందరు తమ సత్తా ఏంటో తెలుసుకోవాలి. వేరే వాళ్లు చేశారని తాము అలా చేస్తామంటే ఫలితం ఉండదు. హర్మన్‌ప్రీత్, స్మృతి మంధాన భారీ షాట్‌లు అలవోకగా ఆడేస్తారు. మిగతా వారు వీరిద్దరిని అనుసరించడం... వారు కొట్టిన షాట్‌లు బౌండరీ దాటకుండా ఫీల్డర్ల చేతుల్లోకి వెళ్లిపోవడం జరిగింది. ఫలితంగా భారత మహిళల జట్టు నిర్ణీత ఓవర్లు ఆడకుండానే ఆలౌటైంది. నేడు సెంచూరియన్ వేదికగా భారత పురుషుల, మహిళల జట్లు దక్షిణాఫ్రికాతో ఆడనున్నాయి. ఈ మ్యాచ్‌లో మన రెండు జట్లూ విజయం సాధించి సిరీస్‌లను సొంతం చేసుకొని దక్షిణాఫ్రికాకు ఈ పరాజయం చిరకాలం గుర్తుండేలా చేయాలని ఆశిస్తున్నాను.

TAKE THE SRMJEEE (B.TECH) 2018
Online Exam Dates: April 16-30, 2018
To apply, log onto www.srmuniv.ac.in
SRM

మహిళలకూ మహదవకాశం

నేడు దక్షిణాఫ్రికాతో నాలుగో టి20 • గెలిస్తే 3-1తో సిరీస్ కైవసం

సెంచూరియన్: భారత మహిళల క్రికెట్ జట్టు ముంగిట అరుదైన ఘనత. దీనిని అందుకోవాలంటే మాత్రం బుధవారం దక్షిణాఫ్రికాతో ఇక్కడ జరిగే నాలుగో టి20లో విజయం సాధించాలి. తద్వారా సఫారీ గడ్డపై వన్డే, టి20 సిరీస్‌లు చేజిక్కించుకున్న తొలి జట్టుగా రికార్డు సృష్టిస్తుంది. భారత కాలమానం ప్రకారం సాయంత్రం 4.30కు ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది. అనంతరం ఇదే మైదానంలో పురుషుల జట్ల పోరాటం ఉంటుంది. యాదృచ్ఛికమే అయినా... గెలిస్తే రెండు భారత జట్లూ మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్‌లను సొంతం చేసుకుంటాయి. ఐదు మ్యాచ్‌ల మహిళల సిరీస్‌లో ప్రస్తుతం హర్మన్‌ప్రీత్ సేన 2-1 ఆధిక్యంలో ఉంది. తొలి రెండు అలవోకగా గెలిచినా... మూడో మ్యాచ్‌లో అనవసర షాట్లతో మన జట్టు తక్కువ స్కోరుకే పరిమితమైంది. దీంతో ప్రత్యర్థికి పుంజుకొనే అవకాశం చిక్కింది. ఈసారి అలాంటి ఉదాసీనతకు తావివ్వకుండా సామర్థ్యం మేరకు ఆడితే తిరుగుండదు.

జట్టులోకి ఎంపిక చేయలేదని...

పాక్ యువ క్రికెటర్ ఆత్మహత్య



ఇస్లామాబాద్: పాకిస్తాన్ మాజీ క్రికెటర్ ఆమిర్ హనీఫ్ కుమారుడు మొహమ్మద్ జరియాబ్ ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానిక అండర్-19 జట్టులో ఎంపిక కాలేకపోయాననే మనస్థాపంతో అతను బలవన్మరణానికి పాల్పడ్డాడు. గత జనవరిలో జరియాబ్ కరాచీ అండర్-19 జట్టుకు ప్రాతినిధ్యం వహించి లాహోర్‌లో జరిగిన ఓ టోర్నీలో పాల్గొన్నాడు. అయితే గాయపడ్డాడనే కారణంతో అతడిని టోర్నీ మధ్యలోనే ఇంటికి పంపించారు. మళ్లీ జట్టులోకి ఎంపిక చేస్తామని ఆ సమయంలో చెప్పినా ఓవర్‌ఏజ్ కారణంగా జరియాబ్ పేరును సెలక్టర్లు పరిగణలోకి తీసుకోలేదు. 'అండర్-19 జట్టులో అర్హత ఉన్నా వయసు పైబడిందని కోచ్‌లు, సెలెక్టర్లు నిరాకరించడంతోనే నా కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడు' అని హనీఫ్ ఆరోపించారు. హనీఫ్ 1990 దశకంలో పాక్ వన్డే జట్టుకు ప్రాతినిధ్యం వహించి ఐదు మ్యాచ్‌లు ఆడారు.

రామ్‌కుమార్ ఓటమి

న్యూఢిల్లీ: డెల్‌రే బీచ్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో భారత అగ్రశ్రేణి ఆటగాడు రామ్‌కుమార్ రామనాథన్ పోరాటం తొలి రౌండ్‌లోనే ముగిసింది. క్వాలిఫయర్ హోదాలో పురుషుల సింగిల్స్ మెయిన్ 'డ్రా'లో ఆడిన అతను తొలి రౌండ్‌లో 1-6, 2-6తో ప్రపంచ 75వ ర్యాంకర్ డొనాల్డ్ యంగ్ (అమెరికా) చేతిలో ఓడిపోయాడు. మరోవైపు ఫ్రాన్స్‌లో జరుగుతున్న ఓపెన్-13 ప్రావిన్స్ టోర్నీలో రోహన్ బోపన్న (భారత్)-రోజర్ వాసెలిన్ (ఫ్రాన్స్) జంట క్వార్టర్ ఫైనల్‌కు చేరింది. తొలి రౌండ్‌లో బోపన్న-వాసెలిన్ ద్వయం 2-6, 6-3, 10-6తో 'సూపర్ టైబ్రేక్'లో కెన్ స్కుప్‌స్కీ (బ్రిటన్)-స్టెఫానోస్ (గ్రీస్) జంటపై గెలిచింది.

లక్ష్యం... టాప్ ర్యాంక్

బ్యాడ్మింటన్ సంచలనం సింధు స్పష్టమైన లక్ష్యాలతో ముందడుగు వేస్తోంది. త్రుటిలో చేజారిన ఫలితాలను రాబట్టేందుకు సిద్ధమైంది. 'రియో'లో చేజారిన స్వర్ణం, గతేడాది ఫైనల్ ఓటములతో టాప్ ర్యాంక్‌ను అందుకోలేకపోయిన ఈ హైదరాబాదీ... మెగా ఈవెంట్లున్న ఈ ఏడాదిని విజయవంతంగా మలుచుకోవాలని పట్టుదలతో ఉంది.

• టోక్యో ఒలింపిక్స్‌లో పసిడి పతకం తెస్తా
11 పాయింట్ల పద్ధతి వద్దు • పీవీ సింధు మనోగతం

ముంబై: ప్రతిష్టాత్మక ఈవెంట్లున్న 2018లో భారీ విజయాలపై దృష్టి పెట్టింది బ్యాడ్మింటన్ స్టార్ పూసర్ల వెంకట (పీవీ) సింధు. ముఖ్యంగా ఈ సీజన్‌లోనే ప్రపంచ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం సాధిస్తానని, 2020 టోక్యో ఒలింపిక్స్‌లో పసిడి పతకం తెస్తానని చెప్పుకొచ్చింది. ఏడాదిలో తప్పనిసరిగా 15 టోర్నమెంట్‌లు ఆడాల్సిందేనన్న నిబంధన అమలవుతున్న నేపథ్యంలో శారీరక సామర్థ్యానికి ఈ సీజన్ పెద్ద పరీక్షలాంటిదని చెప్పింది. బ్రాండ్ అంబాసిడర్‌గా ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఇక్కడికి వచ్చిన ఈ తెలుగు తేజం పలు అంశాలపై మీడియాతో ముచ్చటించి వెలిబుచ్చిన అభిప్రాయాలు ఆమె మాటల్లోనే...

ఆల్ ఇంగ్లండ్ నుంచి...

గతేడాది కీలకమైన టోర్నీల్లో ఫైనల్‌కు చేరడం వల్ల టాప్ ర్యాంక్‌కూ చేరువయ్యా. కానీ తుదిపోరులో ఓడిపోవడం వల్ల అగ్రస్థానం అందకుండా పోయింది. ఈ ఏడాది మాత్రం తప్పకుండా నంబర్‌వన్ ర్యాంకు సాధిస్తా. ఆల్ ఇంగ్లండ్ చాంపియన్‌షిప్ నుంచే నా ప్రదర్శనకు 'నంబర్‌వన్' పట్టుదల కూడా జోడిస్తా. ఏడాది చివరికల్లా టాప్ ర్యాంకులో నిలుస్తా.

ప్రతీ టోర్నీ భిన్నమైంది...

ప్రతీ టోర్నీ ఒకలాగే సాగదు. నా వరకైతే ప్రపంచ చాంపియన్‌షిప్ ఫైనల్ పోరు కఠినమైంది. చాలా సుదీర్ఘంగా సాగింది ఆ మ్యాచ్. ఇలాంటి పోటీల్లో కడదాకా పోరాడాలంటే కేవలం ఫిట్‌నెస్ ఉంటే సరిపోదు. మానసిక స్థైర్యం కూడా చాలా ముఖ్యం. బీడబ్ల్యూఎఫ్ ఈ ఏడాది నుంచి ప్రతీ ప్లేయర్ 15 టోర్నీలు ఆడాలన్న నిబంధన అమలు చేస్తున్న దృష్ట్యా ఆటగాళ్లకు మెంటల్ ఫిట్‌నెస్ చాలా అవసరం.

పతకం వన్నె మారుస్తా...

రియో ఒలింపిక్స్‌లో పోరాడాను. క్వార్టర్ ఫైనల్లో తీవ్రంగా చెమటోడ్చాను. మొత్తానికి పతకం వేటలో నిలిచాను. తుదిపోరులో ఒకదశలో ఆధిక్యంలో నిలిచి పసిడి పతకానికి చేరువైనా... త్రుటిలో చేజార్చుకున్నాను. చిన్నపొరపాట్లతో రజతంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. టోక్యో ఒలింపిక్స్ (2020)లో మాత్రం అలా కానివ్వను. తప్పకుండా బంగారు పతకం గెలుస్తాను. ఇందుకోసం నిర్దిష్ట ప్రణాళికతో ముందడుగు వేస్తున్నాను.

21 పాయింట్లే ముద్దు...

ప్రస్తుతమున్న గేమ్ పాయింట్ల పద్ధతిని మార్చాల్సిన పనిలేదు. 21 పాయింట్లతో 'బెస్టాఫ్ త్రీ గేమ్స్' విధానమే బాగుంది. దీనికి బదులు 11 పాయింట్లతో 'బెస్టాఫ్ ఫైవ్ గేమ్స్' పద్ధతి తేవాలని యోచిస్తున్నట్లు తెలిసింది. దీంతో మ్యాచ్‌లో పుంజుకునేందుకు చాలా కష్టమవుతుంది. ఐదారు పాయింట్లు వెనుకబడినా... ఇంకా 15 పాయింట్ల దాకా ఉండే ఆటలో ముందంజ వేసే అవకాశముంటుంది. అదే 11 పాయింట్ల పద్ధతిలో ఈ అవకాశం చాలా తక్కువ.

కోహ్లి... మరో ఘనత

900 రేటింగ్ పాయింట్లను దాటేసిన భారత కెప్టెన్

- నంబర్‌వన్ బౌలర్‌గా బుమ్రా

దుబాయ్: భారత కెప్టెన్, బ్యాటింగ్ సంచలనం విరాట్ కోహ్లి మరో ఘనతకెక్కాడు. ఐసీసీ ర్యాంకుల్లో 900 రేటింగ్ పాయింట్లను దాటేశాడు. ఏకకాలంలో టెస్టు, వన్డే ఫార్మాట్‌లలో 900 రేటింగ్ పాయింట్లు సాధించి ఈ ఘనత పొందిన రెండో బ్యాట్స్‌మన్‌గా, తొలి భారత ఆటగాడిగా విరాట్ నిలిచాడు. ప్రస్తుతం వన్డే ర్యాంకింగ్స్‌లో భారత సారథి 909 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో... టెస్టు బ్యాట్స్‌మన్‌గా 912 రేటింగ్ పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. గతంలో డివిలియర్స్ (దక్షిణాఫ్రికా) మాత్రమే రెండు ఫార్మాట్‌లలో ఏకకాలంలో 900 రేటింగ్ పాయింట్లు సంపాదించాడు. మొత్తమ్మీద ఇప్పటివరకు వన్డేల్లో కేవలం ఐదుగురు క్రికెటర్లే అరుదైన ఈ 'రేటింగ్' క్లబ్‌లో ఉన్నారు. బ్యాటింగ్ ఎవరెస్ట్ సచిన్ టెండూల్కర్ (887) కూడా అందుకోలేకపోయిన రేటింగ్స్‌ను కోహ్లి చేరుకోవడం విశేషం. మరోవైపు భారత పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా తొలిసారి నంబర్‌వన్ బౌలర్ అయ్యాడు. తాజా వన్డే బౌలర్ల ర్యాంకింగ్స్‌లో అతను రషీద్ ఖాన్ (అఫ్గానిస్తాన్; 787 పాయింట్లు)తో కలిసి ఉమ్మడిగా అగ్రస్థానంలో ఉన్నాడు. పిన్న వయసులో (19 ఏళ్ల 153 రోజులు) నంబర్‌వన్ ర్యాంక్‌లో నిలిచిన బౌలర్‌గా రషీద్ ఖాన్ రికార్డు నెలకొల్పాడు.

బుమ్రా

చీరకు చెల్లుచీటీ...

కామన్వెల్త్ గేమ్స్ ప్రారంభోత్సవంలో తొలిసారి బ్లేజర్, ట్రౌజర్స్ ధరించనున్న భారత మహిళా అథ్లెట్లు

మేరీకోమ్ (ఫైల్)

న్యూఢిల్లీ: సంప్రదాయానికంటే మహిళా అథ్లెట్ల సౌకర్యానికే భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) జై కొట్టింది. ఆస్ట్రేలియాలోని గోల్డ్‌కోస్ట్ నగరంలో ఏప్రిల్‌లో జరగనున్న ప్రతిష్టాత్మక కామన్వెల్త్ గేమ్స్ ప్రారంభ వేడుకలో భారత బృందంలోని మహిళలు చీరలకు బదులు బ్లేజర్స్, ట్రౌజర్స్‌ను ధరించేందుకు ఐఓఏ అనుమతించింది. క్రీడాకారిణులు బ్లేజర్స్, ట్రౌజర్స్ ధరించి మార్చ్‌పాస్ట్ చేస్తారని ఐఓఏ ఒక ప్రకటనలో తెలిపింది. భారత ఒలింపిక్ సంఘం నిర్ణయాన్ని ఐఓఏ అథ్లెట్స్ కమిషన్ చైర్మన్ మాలవ్ ష్రాఫ్ స్వాగతించారు. కొత్త వస్త్రధారణ అమ్మాయిలకు సహజంగా, సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. కామన్వెల్త్ గేమ్స్ ఆరంభోత్సవం ఏప్రిల్ 4న కెర్రరా స్టేడియంలో జరుగనుంది.

పోలీస్ సిబ్బందికి తీపి కబురు

సాక్షి, హైదరాబాద్: పోలీస్ సిబ్బందికి ప్రభుత్వం మరో తీపి కబురు అందించింది. గతంలో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రకటించిన యూనిఫాం అలవెన్స్ పెంపునకు సంబంధించిన ఉత్తర్వులను ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి ఎన్.శివశంకర్ మంగళవారం విడుదల చేశారు. ప్రస్తుతం సిబ్బందికి ఏడాదికి రూ.3,500 యూనిఫాం అలవెన్స్ చెల్లిస్తున్నారు. సీఎం నిర్ణయంతో ఇక నుంచి రూ.7,500 చెల్లించనున్నారు. అలవెన్స్ పెంచడంపై పోలీస్ సిబ్బంది, అధికారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఉత్తర్వులు వెలువడేందుకు కృషిచేసిన డీజీపీతో పాటు ఇతర అధికారులకు పోలీస్ అధికారుల సంఘం కృతజ్ఞతలు తెలిపింది. పోలీస్ శాఖలోని గ్రేహౌండ్స్, స్పెషల్ బ్రాంచ్, సీఐడీ, స్పెషల్ ఇంటెలిజెన్స్ బృందాల్లో పనిచేస్తున్న సిబ్బంది మినహా మిగతా వారు పెంచిన యూనిఫాం అలవెన్స్‌ను పొందనున్నారు.

పాఠశాలల విద్యార్థులకు 'మిలటరీ' టూర్

సాక్షి, హైదరాబాద్: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో జాతీయ భావం పెంపొందించేందుకు విద్యాశాఖ చర్యలు చేపట్టింది. హైదరాబాద్‌లోని మిలటరీ శిక్షణ కేంద్రాల్లో పరిశీలన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా మిలటరీ శిక్షణ, ప్రాధాన్యం, సైన్యం ఎదుర్కొనే సమస్యలు, దేశ రక్షణ కోసం సైనికులు చేస్తున్న కృషి తదితర అంశాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించనున్నారు. ఇప్పటికే 20 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మిలటరీ టూర్ నిర్వహించగా, మరో 200 పాఠశాలల విద్యార్థులకు టూర్ నిర్వహించేందుకు చర్యలు చేపట్టింది.

పీజీటీ ఎంపిక జాబితాలో 3 మార్పులు

సాక్షి, హైదరాబాద్: గురుకులాల్లో పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్ (పీజీటీ మ్యాథమెటిక్స్, సోషల్ స్టడీస్) పోస్టులకు సంబంధించిన ఎంపిక జాబితాలో 3 మార్పులు చోటుచేసుకున్నట్లు టీఎస్‌పీఎస్సీ ఒక ప్రకటనలో తెలిపింది. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు, ఉన్నత విద్యా మండలి నివేదిక ప్రకారం మార్పులు జరిగాయని పేర్కొంది. దీనికి సంబంధించిన వివరాలను తమ వెబ్‌సైట్ www.tspsc.gov. in లో పొందవచ్చని వెల్లడించింది.

'అత్యంత వెనుకబడిన జాబితాలో చేర్చండి'

సాక్షి, న్యూఢిల్లీ: ఓబీసీ సబ్ కేటగిరీలో ఉన్న నాయీ బ్రాహ్మణులను అత్యంత వెనుకబడిన కులాల జాబితాల్లో చేర్చి న్యాయం చేయాలని తెలంగాణ నాయీ బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు ఓబీసీ కమిషన్ చైర్‌పర్సన్ జస్టిస్ రోహిణిని కోరారు. ఈ మేరకు మంగళవారం ఢిల్లీలో రాష్ట్రానికి చెందిన నాయీ బ్రాహ్మణుల సంఘం సమన్వయ కమిటీ ప్రతినిధులు అశోక్, వెంకటేశ్వరరావు, ఎం.రమేశ్ జస్టిస్ రోహిణిని కలిసి వినతిపత్రమిచ్చారు. బీసీల్లో ఏ, బీ, సీ, డీ కేటగిరీలను కొనసాగించాలని, ఉద్యోగాల్లో కేటగిరీల ఆధారంగా కల్పిస్తున్న రిజర్వేషన్లను రాజకీయాల్లోనూ కల్పించాలని కోరారు. ఇందుకు ఆమె సానుకూలంగా స్పందించి అన్ని వర్గాల వారికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

అధ్యాపక పోస్టుల భర్తీకి బ్రేక్!

సాక్షి, హైదరాబాద్: యూనివర్సిటీల్లో అధ్యాపక పోస్టుల భర్తీకి తాత్కాలికంగా బ్రేక్ పడింది. మళ్లీ ప్రక్రియ ప్రారంభించేందుకు మరింత సమయం పట్టనుంది. 1,061 పోస్టుల భర్తీకి త్వరలోనే నోటిఫికేషన్లు వస్తాయని భావించినప్పటికీ ఈ ప్రక్రియ ఆలస్యం కానుంది. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) 2018 విద్యా సంవత్సరానికి ఇటీవల అధ్యాపక పోస్టుల భర్తీకి కొత్త నిబంధనలను జారీచేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పాత నిబంధనల ప్రకారం పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లను జారీ చేయొద్దని ఉన్నత విద్యాశాఖ యూనివర్సిటీలను ఆదేశించినట్లు తెలిసింది. యూజీసీ జారీచేసిన కొత్త నిబంధనలపై పరిశీలన జరిపి, వాటి ప్రకారమే పోస్టులను భర్తీ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నట్లు సమాచారం. తాజా ఆదేశాల నేపథ్యంలో నోటిఫికేషన్ల జారీని యూనివర్సిటీలు వాయిదా వేయక తప్పని పరిస్థితి నెలకొంది. పైగా అవి డ్రాఫ్ట్ రెగ్యులేషన్స్ అయినందున, వాటి అమలుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేయాల్సి ఉంది. ఇందుకు కొంత సమయం పట్టనుంది. అందుకే కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చాక వాటి ప్రకారం అధ్యాపకుల భర్తీ చేయాలన్న నిర్ణయానికి ప్రభుత్వం వచ్చినట్లు తెలిసింది.



'చెట్టు'పట్టాల్ వేసుకోవిక్కడ..

ఏంరోయ్.. దగ్గరకు వస్తున్నావు..
నన్ను ముట్టుకోవద్దన్నానా.. చల్.. అలా జరుగు..
దూరంగా ఉండు.. డోంట్ టచ్..

ఇది మన వాయిస్ కాదు..ఈ చెట్ల ఇన్నర్ వాయిస్! వీటిపై ఓసారి లుక్కేసుకోండి. విషయం మీకే తెలుస్తుంది.. రేవులో తాటిచెట్టులా అంతెత్తున పెరిగాయి. కానీ ఎక్కడన్నా టచ్ అయ్యాయా? పై భాగంలో ఉన్న వాటి ఆకులు, కొమ్మలు అన్నిటి మధ్య అంతరం ఉంది గమనించారా.. కొన్ని ప్రాంతాల్లో.. కొన్ని రకాల వృక్ష జాతుల్లో.. ముఖ్యంగా ఒకే ఎత్తు ఉన్నవాటిల్లో ఈ చిత్రమైన విషయాన్ని మనం గమనించొచ్చు. కొన్నిసార్లు వేర్వేరు వృక్ష జాతుల్లోనూ ఇలా జరుగుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీన్ని 'క్రౌన్ షైనెస్'అంటారు. ఇలా జరగడం వెనకున్న అసలైన కారణం పూర్తిగా తెలియనప్పటికీ.. తుపానులు లేదా బలమైన గాలులు వీచినప్పుడు ఈ చెట్ల కొమ్మలు ఒకదాన్ని ఒకటి ఢీకొని.. విరిగిపోవడం జరుగుతుందని.. తద్వారా ఆ గ్యాప్ ఏర్పడుతుందని కొంతమంది శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అంతే కాదు.. ఈ తరహా పరిణామం చోటుచేసుకుంటున్న వృక్ష జాతులను పరిశీలిస్తే.. అవి బాగా ఎదిగిన తర్వాతే.. అంటే.. గాలికి ముందుకు వెనక్కు ఊగే స్థాయికి చేరుకున్నప్పుడే ఇలా జరుగుతోందని.. చిన్నగా ఉన్నప్పుడు తొలి దశల్లో ఈ 'క్రౌన్ షైనెస్' ఉండటం లేదని పేర్కొంటున్నారు. ఆకులను తినే లార్వా మరింత ప్రబలకుండా ఉండేందుకు ఆయా చెట్లే సహజ సిద్ధంగా తమ విస్తృతిని పరిమితం చేసుకుంటాయని చెబుతున్నారు. ప్రపంచంలో ఇలాంటి వృక్ష జాతులు ఉన్న ప్రాంతాలు చాలా పరిమితంగా ఉన్నాయి. అందులో ఒకటి కౌలాలంపూర్‌లోని ఫారెస్ట్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్. ఈ చిత్రాలు అక్కడివే. ఇవి కర్పూరం చెట్లలో ఒక రకానికి చెందినవి. ఇవి ఒకదాన్ని ఒకటి ముట్టుకోవడానికి అస్సలు ఒప్పుకోవట.

– సాక్షి, తెలంగాణ డెస్క్

తప్పుల తడకగా టీఆర్‌టీ హాల్‌టికెట్లు

సీజీజీ తప్పిదం.. అభ్యర్థుల్లో ఆందోళన

- ఆప్షన్ల ప్రకారం జరగని కేంద్రాల కేటాయింపు
- అన్ని జిల్లాల హాల్‌టికెట్లలో తప్పులు
- టీఎస్‌పీఎస్సీకి ఫిర్యాదు.. హాల్‌టికెట్ల లింకు తొలగింపు
- నేడు కొత్త హాల్‌టికెట్ల డౌన్‌లోడ్‌కు అవకాశం!

సాక్షి, హైదరాబాద్: ఉపాధ్యాయ నియామక పరీక్ష (టీఆర్‌టీ) హాల్‌టికెట్ల జారీ గందరగోళంగా మారింది. అభ్యర్థుల హాల్‌టికెట్లలో తప్పులు దొర్లడంతోపాటు పరీక్ష కేంద్రాల కేటాయింపులోనూ భారీ తప్పిదం జరిగింది. సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) సాంకేతిక తప్పిదంతో పరీక్ష కేంద్రాల కేటాయింపు తారుమారైంది. దరఖాస్తు సమయంలో ఇచ్చిన మూడు ప్రాధాన్య జిల్లాల్లో కాకుండా దూరంగా ఉన్న ఇతర జిల్లాల్లో కేంద్రాలను కేటాయించడంతో అభ్యర్థులు గగ్గోలు పెడుతున్నారు. మంగళవారం అనేక మంది టీఎస్‌పీఎస్సీ కార్యాలయం వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. పరిస్థితిపై టీఎస్‌పీ ఎస్సీకి ఫిర్యాదు చేశారు. దీంతో సీజీజీలో జరిగిన తప్పిదాన్ని గుర్తించిన టీఎస్‌పీఎస్సీ.. హాల్‌టికెట్ల డౌన్‌లోడ్ లింకును వెబ్‌సైట్ నుంచి తొలగించింది. అభ్యర్థులు ఆందోళన చెందొద్దని.. కొత్త హాల్ టికెట్లను త్వరలోనే వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని ప్రకటించింది. ఇప్పటికే హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్న వారితోపాటు మిగిలిన వారు కూడా కొత్త హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించింది. వీలైతే ఈ నెల 21న (బుధవారం) హాల్‌టికెట్ల లింకు అందుబాటులో ఉంచుతామని టీఎస్‌పీఎస్సీ వర్గాలు వెల్లడించాయి.

JLM NPDCL Posts : 2553
New Batch Starts From : 21-02-2018
SAIMEDHA
HYD, AMEERPET 9494941234 | DILSUKHNAGAR 9492641234

సీజీజీ వరుస తప్పిదాలు..

సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వరుస తప్పిదాలు నిరుద్యోగులకు శాపంగా మారాయి. గతంలో డిగ్రీ ఆన్‌లైన్ ప్రవేశాల కేటాయింపులో తప్పులు జరిగిన తర్వాత కూడా సీజీజీ జాగ్రత్త వహించిన దాఖలాలు లేవు. ఇటీవల గ్రూప్–1 పోస్టులకు పోస్టుల కేటాయింపే అందుకు ఉదాహరణ. సీజీజీ సాంకేతిక తప్పిదంతో అభ్యర్థుల పోస్టింగులు మారిపోయాయి. దీనిపై ఫిర్యాదులందడంతో ఎంపిక జాబితాను మళ్లీ రూపొందించారు. లెక్చరర్ పోస్టులకు సంబంధించి మెయిన్ పరీక్షకు 1:15 రేషియోలో అభ్యర్థులను ఎంపిక చేసే విషయంనూ మళ్లీ అదే తప్పు చేసింది. మెయిన్ జాబితాలో పేర్లు లేవని ఫిర్యాదులు అందడంతో.. అభ్యర్థుల ఎంపికలో పొరపాట్లు దొర్లినట్లు టీఎస్‌పీఎస్సీ గుర్తించింది. దీంతో ఈ నెల 19న జరగాల్సిన గురుకుల పోస్టుల మెయిన్ పరీక్షలు వాయిదా పడ్డాయి. అయినా జాగ్రత్త వహించకుండా టీఆర్‌టీ హాల్‌టికెట్లలో పొరపాట్లకు సీజీజీ కారణమైంది. హాల్‌టికెట్లలో తప్పులు తరువాత సరిచేసుకోవచ్చనుకున్నా.. అభ్యర్థి పరీక్ష కేంద్రం కోసం ఇచ్చిన మూడు జిల్లాల్లో కాకుండా దూరంగా ఉన్న జిల్లాల్లో పరీక్ష కేంద్రాలు కేటాయించింది. నల్లగొండ జిల్లా అభ్యర్థులకు ఆదిలాబాద్‌లో, మహబూబ్‌నగర్ అభ్యర్థులకు కరీంనగర్‌లో.. ఇలా అన్ని జిల్లాల అభ్యర్థుల పరీక్ష కేంద్రాల కేటాయింపుల్లోనూ పొరపాట్లు చేసింది.

ఆ పరిహారం వీసీ సొత్తు కాదు

రాధిక వేముల

సాక్షి, హైదరాబాద్: జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఆదేశాలతో తన కుమారుడు రోహిత్ వేముల మృతికి పరిహారంగా సెంట్రల్ వర్సిటీ అందజేసిన రూ.8 లక్షలను తాను స్వీకరించినట్లు రోహిత్ తల్లి రాధిక వేముల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమకు పరిహారంగా ఇచ్చిన డబ్బులు సెంట్రల్ యూనివర్సిటీ వీసీ పొదిలి అప్పారావు సొత్తు కాదని అన్నారు. తన కుమారుడి ఆత్మహత్యకు కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టేవరకు ఆందోళన విరమించబోమని తెలిపారు. వీసీ అప్పారావు, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ, కేంద్ర మాజీమంత్రి బండారు దత్తాత్రేయ తదితరులపై తాము చేపట్టిన న్యాయ పోరాటాన్ని చివరివరకు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా అనేక ర్యాలీలు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టినట్లు గుర్తుచేశారు.

SI-కానిస్టేబుల్స్
అతి త్వరలో రాబోతున్న నోటిఫికేషన్ల కొరకు
వర్రె సుధాకర్ సార్ ఆధ్వర్యంలో
న్యూబ్యాచ్‌లు : 22-2-2018 @ 2PM
యూనిక్ DILSUKHNAGAR, HYD 9492459622 9059949607

S.I. కానిస్టేబుల్
వెంకటరెడ్డి - అర్థమెటిక్ ఫేం, ఇసాక్ - రీజనింగ్, మల్లుపల్లి రాఘవేంద్ర - జి.కె., కాంతారెడ్డి - పాలిటీ, వెంకన్న - హిస్టరీ, KVR - ఇంగ్లీష్, సద్గుణరావు - జాగ్రఫీ, ఆడేపర్తి శ్రీనివాస్ - జనరల్ సైన్స్, రమేష్ - ఫిజిక్స్, వెంకటరెడ్డి - మ్యాథ్స్, గోవర్ధన్ - ఎకానమీ
తేది 22-02-18 నుండి కొత్తబ్యాచ్‌లు ప్రారంభం
HIP హైదరాబాద్ ఇన్‌స్టిట్యూట్
దిల్‌సుఖ్‌నగర్, Hyd. ☎ 9848262600, 9849771902

కేజీబీవీల్లో 12వ తరగతి

ఈ ఏడాది నుంచే ప్రారంభం.. కేంద్రం అంగీకారం

సాక్షి, న్యూఢిల్లీ: దేశంలో బాలికా విద్యను ప్రోత్సహించేందుకు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) ఈ ఏడాది నుంచి 12వ తరగతి వరకు విద్యను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. బాలికా విద్యపై పలు రాష్ట్రాల విద్యాశాఖ మంత్రులతో ఏర్పాటైన సబ్‌కమిటీ దేశంలో బాలికా విద్యను ప్రోత్సహించేందుకు, బాల్య వివాహాలను అరికట్టేందుకు, పాఠశాలల్లో బాలికల చేరిక సంఖ్యను పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సిఫార్సులు చేసింది. అందులో కేజీబీవీల్లో 12వ తరగతి వరకు విద్యను అందించడానికి కేంద్రం అంగీకరించింది. బాలికా విద్యపై సబ్ కమిటీకి నేతృత్వం వహిస్తున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి మంగళవారం కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి ప్రకాశ్ జవదేకర్‌ను ఢిల్లీలో కలసి సిఫార్సుల అమలుపై చర్చించారు. కమిటీ సిఫార్సులను అమలుచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జవదేకర్ హామీ ఇచ్చినట్టు కడియం తెలిపారు. ఈ ఏడాది నుంచే కేజీబీవీల్లో 12వ తరగతి వరకు విద్యనందించే ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారన్నారు. 'తెలంగాణలో ఇప్పటి వరకు కేజీబీవీల్లో 8వ తరగతి వరకే కేంద్రం ఆర్థిక సాయాన్ని అందిస్తోంది. 9, 10వ తరగతులకయ్యే వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోంది. 8వ తరగతి వరకు కల్పిస్తున్న మధ్యాహ్న భోజనం సౌకర్యాన్ని 12వ తరగతి వరకు కల్పించాలని, యూనిఫాంలను అందించాలి' అని విజ్ఞప్తి చేసినట్లు కడియం తెలిపారు.

హైదరాబాద్‌కు ఐఐఎం!

వచ్చే విద్యా సంవత్సరం హైదరాబాద్‌లో ఐఐఎం ప్రారంభానికి జవదేకర్ సానుకూలంగా స్పందించినట్టు కడియం తెలిపారు. హైదరాబాద్ నగరాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఐఐఎం మంజూరు చేయాలని కోరామని, ఈ ఏడాది ప్రకటించే ఐఐఎంల్లో తప్పకుండా ఒకటి ఏర్పాటు చేస్తామని జవదేకర్ హామీ ఇచ్చారన్నా రు. మహిళా వర్సిటీ ఏర్పాటుకు కేంద్రం ఆర్థిక సాయం చేయాలని, ఒక ట్రిపుల్ ఐటీని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు.

HONDA
The Power of Dreams
కలలను సాకారం చేస్తాం
చాలా పనికొచ్చే
CLIQ
SCOOTER OF THE YEAR
NDTV car and bike AWARDS
HET BS-IV
సూపర్ మైలేజ్
హోండా అంటే HONDA

సమర్పిస్తున్నాం హోండా క్లిక్
హెవీ డ్యూటీ, అనుపమానమైన స్టయిల్, సౌకర్యవంతం మరియు
హోండా అందించే నమ్మకం అవుతుంది అందరితో క్లిక్.
ఇండియాలో తయారుచేయబడిన చాలా పనికొచ్చే క్లిక్.

₹3,999# డౌన్ పేమెంట్
0 ప్రాసెసింగ్ ఫీజు#

#T&C Applied. Finance Scheme available through select preferred financiers at their sole discretion. Rs. 3999 down payment subject to financier policy. Finance Scheme is for limited time period & financier can withdraw scheme any time without giving prior notice. For more details please contact your nearest Honda dealership.

చాలా వినియోగకరం | చాలా నమ్మకం | చాలా సౌకర్యవంతం

అండర్ సీట్ స్టోరేజ్ మొబైల్ ఛార్జర్ సహితం
వెడల్పైన ఫ్లోర్ బోర్డు
అధిక లోడ్ క్యారియర్
గేర్‌లెస్ మరియు దమ్ము గల 110cc HET హోండా ఇంజన్
కాంబి బ్రేక్ సిస్టమ్ సహితం బ్లాక్ ప్యాటర్న్ ట్యూబ్‌లెస్ టైర్
సౌకర్యవంతమైన పొడవు మరియు వెడల్పు గల సీట్

*వాస్తవిక ఉత్పాదన ఈ చిత్రంలో చూపిన దానికి భిన్నంగా ఉండవచ్చు. **చిత్రంలో చూపిన యాక్సెసరీలు స్టాండర్డ్ ఉపకరణాలలో భాగం కాదు. ***షరతులు వర్తిస్తాయి.

HDFC BANK We understand your world
IndusInd Bank
L&T Financial Services

Honda Motorcycle and Scooter India Pvt. Ltd., Registered Office: Commercial Complex II, Sector - 49-50, Golf Course Extension Road, Gurugram - 122018 [Haryana], India; Website: www.honda2wheelersindia.com; Customer Care: customercare@honda2wheelersindia.com

Also available:
Annual Maintenance Contract**
Road Side Assistance**
Engine Health Assurance**

Follow us on

Honda Exclusive Authorized Dealerships: NALGONDA: Sri Vigneshwara Honda - 9290143623, 9290053788; Kushal Honda - 08682-248822/33, 9160644472/73/74; MIRYALGUDA: Mereddy Honda - 9618688155, 08689230666/7; KODAD: Mereddy Honda - 08683253925, 9618688177; SURYAPET: Sri Vigneshwara Honda - 8885312455, 8179181884; DEVARAKONDA: Sri Honda - 8688111770, 08691-252225; HALIA: Mereddy Honda - 9618688166, 08680278822; CHITYAL: Sri Laxminarasimha Honda - 9948537805; BHONGIR: Kushal Honda - 08685-243555, 9154308152; MOTHKUR: Kushal Honda - 08694-287999, 9949939988; THIRUMALGIRI: Saraswathi Honda - 08693-243243 9505243243; BIBINAGAR: Kakateeya Honda - 9949588911,9121886912; CHITIYAL: Sri Laxmi Narasimha - 9948537805, 9948138583; DEVARAKONDA: Sri Honda - 9603244477.
For Bulk/Institutional enquiries, please write us at: institutionalsales@honda2wheelersindia.com

Published and Printed by K. Ramachandra Murthy, Editorial Director on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, T.G., and Printed at Jagati Publications Limited, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, T.G., Editor: V. Murali, Phone No. 08682 248277, 248311, Fax No. 08682 247911. RNI Regn No. TELTEL/2008/23792